


RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

epaper.telanganapatrika.in

ఎడిటర్ : బుర్ర వెంకన్న    కరీంనగర్    సంపుటి : 17    సంచిక : 76    గురువారం , జూలై 03 , 2025 ,    పేజీలు -20    వెల : 5/-


## హిమాచల్‌లో భారీ వర్షాలు

■ 51 మంది మృతి చెందినట్లు ప్రకటన

**చండీఘడ్ :** హిమాచల్‌ప్రదేశ్ లో గత కొన్ని రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాలకు ఆకస్మిక వరదలు సంభవించాయి. ఎక్కడి కక్కడ కొండచరియలు విరిగిపడుతున్నాయి. ఈ వర్షాకాల సీజన్‌లో ఇప్ప టి వరకూ 51 మంది ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు తాజాగా వెల్ల డించారు. భారీ వర్షాలకు హిమాచల్ ప్రదేశ్‌లోని మండి జిల్లాలో బియాస్ నది ఉప్పొంగి ప్రమాదకరస్థాయిలో ప్రవహిస్తోంది. చండీగఢ్–మనాలీ హైవేలోని మండి–మనాలీ మార్గంలో అనేక చోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కొండచరియలు విరిగిపడిన కారణంగా రాకపోకలు నిలిచిపోయాయి.

## దేశానికి మోడల్‌గా తెలంగాణ డిజాస్టర్ మేనేజిమెంట్

- తెలంగాణ రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ పునర్వ్యవస్థీకరణ
- దీపరివాహక ప్రాంత నిర్వాసితులకు ఇందిరమ్మ ఇండ్లు
- రెవెన్యూ,సమాచార పౌరసంబంధాల శాఖమంత్రి పొంగులేటి



**హైదరాబాద్,(తెలంగాణ పత్రిక) :** ప్రకృతి వైపరీత్యాలను సమర్ధవంతంగా ఎదుర్కొని వీలైనంత వరకు ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా ఉండేలా తెలంగాణ డిజాస్టర్ మేనేజిమెంట్ అధారిటీని బలోపేతం మిగతా 2లో...

## ప్రతి విద్యార్థి ఇంటర్ పూర్తి చేయగలగాలి



- డ్రాపవుట్స్‌కు గల కారణాలను పరిశీలించండి
- చాకలి ఐలమ్మ వర్సిటీ నిర్మాణ టెండర్లు త్వరగా ఖరారు
- విద్యాశాఖపై సమీక్షలో సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,(తెలంగాణ పత్రిక) :** పదో తరగతిలో ఉత్తీర్ణులైన ప్రతి ఒక్క విద్యార్థి తప్పనిసరిగా ఇంటర్మీడియట్ పూర్తి చేసేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారు లను ఆదేశించారు. పదో తరగతిలో పెద్ద సంఖ్యలో ఉత్తీర్ణత కనిపిస్తోందని ఇంటర్మీడియట్ పూర్తయ్యే సరికి ఆ సంఖ్య గణనీయంగా తగ్గిపోవడానికి గల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచిం చారు. విద్యా శాఖపై కమాండ్ కంట్రోల్‌లో ముఖ్యమ ంత్రి ఏ.రేవంత్ రెడ్డి మంగళవారం సమీక్ష నిర్వహి ంచారు. విద్యార్థి జీవితంలో మిగతా 2లో...

## బిసి రిజర్వేషన్లతోనే స్థానిక ఎన్నికలు

- 17న రైలురోకో చేసి తీరుతాం
- ఖమ్మంలో పోస్టర్ ఆవిష్కరించిన కవిత



**ఖమ్మం,(తెలంగాణ పత్రిక) :** 42 శాతం బీసీ రిజర్వేషన్లు ఆమోదం పొందిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మిగతా 2లో...

## చేనేత కార్మికుల రుణమాఫీకి 33 కోటు

- 5691 మంది చేనేత కార్మికులకు లబ్ది
- పరిపాలన అనుమతులు జారీచేసినట్లు మంత్రి తుమ్మల వెల్లడి



**హైదరాబాద్,(తెలంగాణ పత్రిక) :** ముఖ్యమ ంత్రి ఇచ్చిన హామీ మేర కు, చేనేత కార్మికులకు లక్ష వరకు రుణమాఫీ కోసం రూ. 33 కోట్లకు పరిపాలన అనుమతులు జారీ చేయడం జరిగిందని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. దీంతో 5,691 మంది చేనేత కార్మికులకు లబ్ది చేకూరుతుందని ఆయన అన్నారు. ఇంతకుముందు జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం 2017 ఏప్రిల్ 1వ తేది నుండి 2024 మార్చి 31 వరకు అన్ని బ్యాంకులు మరియు మిగతా 2లో...




## తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ రూపొందిస్తున్నాం

- హెల్త్ టూరిజం హబ్‌గా హైదరాబాద్ అభివృద్ధి
- కార్పోరేట్ ఆస్పత్రులతో పోటీగా ప్రభుత్వాసుపత్రులు
- బంజరాహిల్స్‌లో ఎఐజి ఆస్పత్రిని ప్రారంభించిన సిఎం
- నాగేశ్వర్ వైద్య సేవలను అభినందించిన రేవంత్

**హైదరాబాద్,(తెలంగాణ పత్రిక) :** రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో ప్రభుత్వ ఆసుపత్రులు నిర్మాణంలో ఉన్నాయని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. కార్పొ రేట్ ఆసుపత్రులతో పోటీపడి ప్రభుత్వ ఆసు పత్రుల్లో వైద్యం అందిస్తామని మిగతా 2లో...

## మేడారం మహాజాతర తేదీలు ఖరారు....!

■ ప్రకటించిన పూజారుల సంఘం





- అన్ని బీమా క్లెయిమ్‌లు అందిస్తాం
- క్షతగాత్రుల వైద్య ఖర్చుల బాధ్యత మాదే
- ప్రమాదంలో 40 మంది మృతి..33మందికి గాయాలు
- ప్రభుత్వ దర్యాప్తుకు పూర్తిగా సహకరిస్తాం
- కంపెనీ సెక్రటరీ వివేక్ కుమార్ ప్రకటన

## మృతుల కుటుంబాలకు కోటి పరిహారం

**సంగారెడ్డి,(తెలంగాణ పత్రిక) :** పాశమైలారంలో జరిగిన ప్రమాదంపై సిగాచీ కంపెనీ స్పందించింది. పరిశ్రమలో పేలుడు కారణంగా 40 మంది మృతి చెందారని, మరో 33 మంది గాయపడినట్లు పేర్కొంది. మృతుల కుటు ంబాలకు రూ.కోటి చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. ప్రమాదంలో గాయపడిన వారికి పూర్తి వైద్యం అందిస్తామని, అన్ని బీమా క్లెయిమ్ ఇస్తామని స్పష్టం చేసింది. బాధిత కుటుంబాలకు మిగతా 2లో...

## ఫార్మా భూములపై కాంగ్రెస్ గద్దలు

- అడ్డంగా దోచుకుంటున్న నేతలు
- రైతులను మోసం చేస్తున్నా పట్టించుకోరా: కెటిఆర్



**హైదరాబాద్,(తెలంగాణ పత్రిక) :** హైదరాబాద్ ఫార్మా సిటీ భూములను కాంగ్రెస్ పార్టీ నేతల దోపిడి చేస్తున్నా రంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో మిగతా 2లో...

## తెలంగాణలో విస్తారంగా వర్షాలు

■ అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక



**హైదరాబాద్,(తెలంగాణ పత్రిక) :** తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో రెండురోజులు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశాలు ఉన్నాయి. కొన్ని జిల్లాల్లో ఈదురు గాలు లతో కూడిన వర్షం సైతం పడనుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం మంగళవారం ఓ ప్రకట నలో తెలిపింది. రాష్ట్రంలోని చాలా జిల్లాల్లో మంగళవారం ఉదయం నుంచి వర్షం మిగతా 2లో...



## వరుస గుడెపోటు మరణాలు

- కోవిడ్ వ్యాక్సినలతో సంబంధం లేదు
- పరిశోధనల వివరాలు వెల్లడించి ఆరోగ్య మంత్రిత్వ శాఖ

**న్యూఢిల్లీ,జులై2 (తెలంగాణ పత్రిక) :** కరోనా మహమ్మారి తర్వాత దేశంలో ఆకస్మిక మరణాల సంఖ్య పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. ముఖ్యంగా 40 ఏళ్ల లోపు వారు కూడా కార్డియాక్ అరెస్ట్‌తో ప్రాణాలు కోల్పోతుండటం కలవరపెడుతోంది. కర్నాటక లోని హసన్ జిల్లాలో వరుస గుండెపోటు మరణాలపై ఆందోళన మిగతా 2లో...

## ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

■ ముఖాముఖి కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరి

**హైదరాబాద్,(తెలంగాణ పత్రిక) :** అధికారంలో ఉన్నా లేకపోయినా, ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని మంత్రి వాకిటి శ్రీహరి చెప్పారు. పేదల ఆకలి తీర్చడం, బడుగు బలహీన వర్గాల అవసరాలను తీర్చడమే కాంగ్రెస్ అసలైన లక్ష్యమని అన్నారు. ప్రతి బుధవారం సీఎం రేవంత్ రెడ్డి, మిగతా 2లో...

## బనకచర్లపై దుష్ప్రచారాలు ఆపండి

- అసెంబ్లీలో మేం చర్చకు సిద్ధం..మీరు సిద్ధమా
- సిఎం రేవంత్‌కు బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు సవాల్



**హైదరాబాద్,(తెలంగాణ పత్రిక) :** బనకచర్లపై అసెంబ్లీలో చర్చ కు తాము రెడీ.. సీఎం రేవం త్‌రెడ్డి సిద్ధమా అని బిఆర్ ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు సవాల్ విసిరారు. మిగతా 2లో...

(మొదటి పేజీ తరువాయి)

## ప్రతి విద్యార్థి ఇంటర్ పూర్తి చేయగలగాలి

ఇంటర్మీడియట్ దశ కీలకమైనందున.. ఆ దశలో విద్యార్థికి సరైన మార్గదర్శకత్వం లభించాల్సిన అవసరం ఉందని సీఎం అభిప్రాయపడ్డారు. ఇతర రాష్ట్రాల్లో 9వ తరగతి నుంచి 12వ తరగతి వరకు ఉంటుందని.. అక్కడ డ్రాపౌట్స్ సంఖ్య తక్కువగా ఉందని అధికారులు సీఎంకు తెలియజేశారు. ఇంటర్మీడియట్ వేరుగా.. 12వ తరగతి వరకు పాఠశాలలు ఉన్న రాష్ట్రాల్లో అధికారులు అధ్యయనం చేసి ఈ విధానంపై సమగ్ర నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఈ విషయంలో విద్యా కమిషన్, ఆ విభాగంలో పని చేసే ఎన్జీవోలు, పౌర సమాజం సూచనలు, సలహాలను పరిగణనలోకి తీసుకోవాలని సీఎం సూచించారు. ఇంటర్మీడియట్ విద్య మెరుగుకు అన్ని దశల్లో చర్చించి శాసనసభలోనూ చర్చకు పెడతామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఇంటర్మీడియట్‌లో విద్యార్థుల చేరికతో పాటు వారి హాజరుపైనా దృష్టిపెట్టాలన్నారు. యంగ్ ఇండియా రెసిడెన్షియల్స్ స్కూళ్ల నమూనాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. ప్రతి పాఠశాల ఆవరణలో భారీ జాతీయ జెండా ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. పాఠశాలల నిర్మాణం ప్రక్రియను వేగవంతం చేయాలని , నిర్మాణాల ప్రగతిపై ప్రతి వారం తనకు నివేదిక సమర్పించాలని సీఎం అధికారులను ఆదేశించారు. ప్రతి నియోజకవర్గంలో బాలురకు ఒకటి, బాలికలకు ఒకటి యంగ్ ఇండియా రెసిడెన్షియల్స్ స్కూళ్ల నిర్మాణాలను చేపడతామన్నారు. ఇప్పటికే ఒక్కో పాఠశాలకు సంబంధించి స్థల సేకరణ పూర్తయినందున, రెండో పాఠశాలకు సంబంధించిన స్థల గుర్తింపు, సేకరణ ప్రక్రియపై దృష్టి సారించాలని సీఎం ఆదేశించారు. వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వ విద్యాలయం నిర్మాణ నమూనాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. పలు మార్పులను సూచించారు. సాధ్యమైనంత త్వరగా టెండర్ల ప్రక్రియను పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కేశవరావు, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి, సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన, విద్యా శాఖ ప్రత్యేక కార్యదర్శి హరిత, జేఎన్టీయూ రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మేడారం మహాజాతర తేదీలు ఖరారు....!

### ప్రకటించిన పూజారుల సంఘం



**హైదరాబాద్,తెలంగాణ పత్రిక బ్యూరో:** ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరొందిన మేడారం మహాజాతర తేదీలు ఖరారయ్యాయి. ములుగు జిల్లా,తాడ్వాయి మండలంలోని మేడార ంలో పూజారుల సంఘం సభ్యులు సమావేశమై జాతర తేదీలు ప్రకటించారు. 2026 జనవరి 28 నుంచి 31వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు మహాజాతర జరగనుంది. 28వ తేదీన సాయంత్రం సారలమ్మ అమ్మవారు, గోవింద రాజు, పగిడిద్దరాజు గద్దెలకు చేరుకుంటారు. 29వ తేదీన సాయంత్రం సమ్మక్క అమ్మవారు గద్దెకు చేరుకుంటారు. 30వ తేదీన సమ్మక్క,సారలమ్మ అమ్మవార్లకు మొక్కుల సమర్పణ ఉంటుంది. 31వ తేదీన సమ్మక్క,సారలమ్మ, గోవింద రాజు,పగిడిద్దరాజు వనప్రవేశం చేస్తారు. జాతర నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని మేడారం పూజారులు ప్రభుత్వాన్ని కోరారు. మేడారం మహాజాతర ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా ప్రసిద్ధి చెందింది. రెండేళ్లకు ఒకసారి ఈ జాతర జరుపుకుంటారు. లక్షలాది మంది భక్తులు హాజరవుతారు. మేడారం జాతర గిరిజనుల ఆచార సంప్రదాయాలకు ప్రతిబింబంగా నిలుస్తుంది. ఆదివాసీల సాహస, ధైర్యాలను గుర్తుచేస్తుంది. ప్రభుత్వం భారీ భద్రత,వసతులు,తాగునీరు, రవాణా,వైద్య సదుపాయాల ఏర్పాట్లు చేస్తుంది. ఈ జాతర గిరిజనుల సంస్కృతిని ప్రపంచానికి పరిచయం చేస్తూ,ప్రకృతి ప్రేమను, సామాజిక సమగ్రతను ప్రతిపాదిస్తుంది.

## బిసి రిజర్వేషన్లతోనే స్థానిక ఎన్నికలు

డిమాండ్ చేశారు. బుధవారం ఖమ్మంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విలేకర్లతో మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు వచ్చేందుకు జులై 17వ తేదీన రైలు రోకో కార్యక్రమానికి పిలుపు నిచ్చామని తెలిపారు. ఈ రైలు రోకోలో అత్యధిక సంఖ్యలో పాల్గొని.. బీసీ రిజర్వేషన్లు ఉద్యమానికి మద్దతు తెలపాలంటూ ఖమ్మం జిల్లా ప్రజలకు ఈ సందర్భంగా ఆమె పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్క బీసీ బిడ్డ పాల్గొనాలన్నారు. బీసీ రిజర్వేషన్ల అంశంలో కేంద్రాన్ని ఒప్పించే బాధ్యత తెలంగాణ రాష్ట్ర నూతన బీజేపీ అధ్యక్షుడిగా ఎన్నికైన రామచందర్‌రావుదే బాధ్యత అని కవిత స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా రైలు రోకోకు బీఆర్ఎస్ పార్టీ పిలుపు నిచ్చింది. అందులోభాగంగా ఇటీవల అందుకు సంబంధించిన పోస్టర్‌ను ఎమ్మెల్సీ కవిత విడుదల చేశారు. ఖమ్మం జిల్లా అంటేనే ఉద్యమాల ఖిల్లా అని గుర్తు చేశారు. అయితే వైరా నియోజకవర్గంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతున్నారంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల గురించి ఆలోచించండి.. అంతేకానీ బీఆర్ఎస్ నేతలపై అక్రమ కేసుల గురించి కాదంటూ కాంగ్రెస్ పార్టీ నేతలకు కవిత చురకలంటించారు. పోలవరం – బనకచర్ల నీటి విషయంలో ఖమ్మం జిల్లాలోని ముగ్గురు మంత్రులు మాట్లాడాలని ఈ సందర్భంగా కవిత డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ ఇస్తామని అనేక సభలలో ఆ పార్టీ నేతలు హామీలు ఇచ్చారని గుర్తు చేశారు. వైరా మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్ మరణం బీఆర్ఎస్ పార్టీతోపాటు ఖమ్మం జిల్లాకు తీరని లోటన్నారు. మదన్ లాల్ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని చెప్పారు.

## చేనేత కార్మికుల రుణమాఫీకి

జిల్లా సహకార కేంద్ర బ్యాంకుల్లో చేనేత వస్త్రాల ఉత్పత్తి, వృత్తి సంబంధిత కార్యకలాపాల కోసం తీసుకొన్న రూ. లక్ష వరకు రుణాల (అసలు, వడ్డీ కలిపి)కే మాఫీ వర్తిస్తుందని మంత్రి తెలిపారు. మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాల వారిగా లబ్దిదారుల వెరిఫికేషన్ ప్రక్రియ కొనసాగుతుందని, వెరిఫికేషన్ పూర్తయిన వెంటనే కార్మికుల ఖాతాలలో రుణమాఫిని జమ చేయడం జరుగుతుందని అన్నారు. రుణ మాఫీ జరిగిన అనంతరం చేనేత కార్మికులు కోరుకుంటే బ్యాంకర్లు మళ్లీ ఆ మేరకు రుణాన్ని బ్యాంకులు మంజూరు చేస్తాయని మంత్రిగారు పేర్కొన్నారు. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి చేనేత కార్మికుల సంక్షేమం కోసం దాదాపు 920 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. చేనేత కార్మికులకు ఎల్లప్పుడు పనికల్పించాలనే ఉద్దేశ్యంతో అన్ని ప్రభుత్వ శాఖలు ÷ఉఅక్ష నుండే వస్త్రాలు కొనుగోలు చేయాలని ఆదేశాలు ఇచ్చినట్టు, అందుకు అనుగుణంగా ఇప్పటికే 579 కోట్ల విలువైన వస్త్రాలకు వివిధ ప్రభుత్వ శాఖల నుండి ఆర&ర్డర్లు వచ్చాయని అన్నారు. ఇందిరా మహిళాశక్తి చీరల పథకం ద్వారా సిరిసిల్లలోని 16 వేల మరమగ్గాలకు నిరంతరం పని కల్పించడానికి చర్యలు తీసుకున్నామన్నారు. 193 కోట్లు చేనేత అభయహస్తం పథకాన్ని అమలు చేస్తున్నామని, గత ప్రభుత్వం కార్మికులకు చెల్లించకుండా వదిలేసిన 290 కోట్లను నేతన్నకు చేయూత పథకం కింద కార్మికుల ఖాతాలలో జమ చేశామన్నారు.

## రాష్ట్రానికి తగిన యూరియా కేటాయించండి

### కేంద్రానికి లేఖ రాసిన మంత్రి తుమ్మల

**హైదరాబాద్,జులై 2:** రాష్ట్రానికి సరిపడేంత యూరియాను కేటాయించాలని కోరుతూ కేంద్రానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లేఖ రాశారు. యూరియా కొరతను అధిగమించేందుకు తక్షణం చర్యలు చేపట్టాలని కేంద్ర మంత్రి జగత్ ప్రకాశ్‌నడ్డాకు, కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌కు మంత్రి లేఖలు రాశారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనందున రాష్ట్రంలో యూరియా అవసరం అంతకంతకు పెరిగిపోయిందని తెలిపారు. ఏప్రిల్, మే, జూన్ నెలలకు సంబంధించి రాష్ట్రానికి 5 లక్షల మెట్రిక్ టన్నుల కోటాను కేంద్ర ప్రభుత్వం నిర్దేశిరచిందని.. అందులో ఇప్పటి వరకు 3.06 లక్షల టన్నుల యూరియా రాష్ట్రానికి సరఫరా అయిందని చెప్పారు.

# దేశానికి మోడల్‌గా తెలంగాణ డిజాస్టర్ మేనేజిమెంట్

(మొదటి పేజీ తరువాయి)

చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. దేశానికి ఒక మోడల్‌గా ఉండేలా వ్యవస్థను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించి తెలంగాణ రాష్ట్ర విపత్తు నిర్వహణా సంస్థ ను పునర్‌వ్యస్థీకరించినట్లు వెల్లడించారు. ఈ సంస్థకు గౌరవ ముఖ్యమంత్రి ఛైర్మన్‌గా ఉంటారని ఇందులో రెవెన్యూ, హోమ్, ఆర్థిక, వైద్య ఆరోగ్యం, భారీ నీటిపారుదల, రహదారులు భవనాలు, పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రులు సభ్యులుగానూ, చీఫ్ సెక్రటరీ మెంబర్ కన్వీనర్‌గాను, రెవెన్యూశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ప్రత్యేక ఆహ్వానితునిగా ఉంటారని తెలిపారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో గోదావరి మరియు కృష్ణా నదీ పరివాహక జిల్లాల్లో వరద నిర్వహణపై ఆయా జిల్లాల కలెక్టర్లు , ఇతర ఉన్నతాధికారులతో చీఫ్ సెక్‌లటరీ కె. రామకృష్ణారావు, విపత్తుల నిర్వహణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్‌తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ 'వాతావరణ మార్పుల వల్ల ఆకస్మికంగా వచ్చే వరదలు, వర్షాల సమాచారాన్ని ఐఎండీతో సమన్వయం చేసుకొని శాస్త్రీయంగా విశ్లేషించుకొని ఎప్పటికప్పుడు పై స్థాయి నుంచి కింది స్థాయి వరకు అందించేలా వ్యవస్థను రూపొందించుకోవాలి. సమాచార వ్యవస్థ మరింత బలోపేతం కావాలని అన్నారు. రాష్ట్ర స్థాయిలో వర్షాలు, వరదలకు సంబంధం ఉన్న ఇరిగేషన్, విద్యుత్, హెల్త్, వ్యవసాయం, పోలీస్, రవాణా తదితర విభాగాలకు ప్రత్యేక నోడల్ అధికారులను నియమిస్తున్నాం. ప్రకృతి వైపరీత్యాలను మనం అడ్డుకోలేం కానీ వాటి ప్రభావాన్ని తగ్గించడానికి ముందస్తుగా పటిష్టమైన చర్యలు తీసుకుంటే నష్టాన్ని వీలైనంతవరకు తగ్గించగలుగుతాం. ప్రధానంగా కృష్ణా గోదావరి పరీవాహక ప్రాంతాల అధికార యంత్రాంగం వరద ముంపును ముందుగానే గుర్తించి ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలి. దీనివలన మనం నష్టాన్ని తగ్గించినవారమవుతాం అన్నారు. నదీపరివాహక ప్రాంతాల్లో ఏ మేరకు వరద ఉధృతి వస్తే ఏఏ గ్రామాలు ముంపునకు గురౌతాయోనన్న సమాచారాన్ని నీటిపారుదల శాఖ ముందుగానే అందించాలి. ఇతర రాష్ట్రాలలో వచ్చే వరద వివరాలు, స్థానికంగా పడిన వర్షం వివరాలు, ఎంత నీటిని విడుదల చే?స్తారనే విషయాలు సవివరంగా ఉండాలి. నదీ పరివాహక ప్రాంతాల్లోని నివాసితులను వరదలు వచ్చిన ప్రతిసారీ సురక్షిత ప్రాంతాలకు తరలించడం కంటే వారికి శాశ్వత నివాసం కల్పించాలి. ఇందుకు సంబంధించి నివాసితుల వివరాలను గుర్తిస్తే అదనపు కోటా కింద ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇస్తామని తెలిపారు. భారీ వర్షాలు, వరదల సమయంలో వాగుల్లో వంకల్లో చెరువుల్లో చిక్కుకున్నవారిని రక్షించడానికి ఎయిర్ లిఫ్ట్ మెకానిజాన్ని సిద్ధం చేసుకోవాలి. ఈ ఎయిర్ లిఫ్ట్ వ్యవస్థ సరిగా లేకపోవడం వల్ల గత ఏడాది నా నియోజకవర్గం పాలేరులో చిక్కుకున్న బాధితులను రక్షించుకోలేకపోయానని ఈ సందర్భంగా మంత్రిగారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎయిర్ లిఫ్ట్ మెకానిజం ఏవిధంగా ఉండాలి, విపత్తు సంభవించిన ప్రాంతానికి ఏవిధంగా చేరుకోవాలి వంటి అంశాలపై అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర విపత్తుల నిర్వహణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, సెక్రటరీ శివశంకర్, అగ్నిమాపక శాఖ డైరెక్టర్ జనరల్ నాగిరెడ్డి, హైడ్రా కమిషనర్ రంగనాథ్, పంచాయితీరాజ్ కమిషనర్ సృజన, సిపిడిసిఎల్ డైరెక్టర్ ముష్రాఫ్ అలీ, వ్యవసాయ సహకార శాఖ డైరెక్టర్ బి. గోపి. ఐఎండీ అధికారిణి నాగరత్నం.

# తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్

(మొదటి పేజీ తరువాయి)

స్పష్టంచేశారు .ఒకప్పుడు ఉన్న ఫ్యామిలీ డాక్టర్ వ్యవస్థపోయి ఇప్పుడు స్పెషలిస్ట్ డాక్టర్స్ రోజులు వచ్చాయన్నారు. హెల్త్ ప్రొఫైల్ క్రియేట్ చేయడం ద్వారా దీన్ని బ్రేక్ చేయొచ్చని సీఎం అన్నారు. ప్రపంచ దేశాలతో పోటీ పడగలుగుతున్నామని చెప్పడానికే మిస్ వరల్డ్ పార్టిసిపెంట్స్‌కు ఏఐజీ హాస్పిటల్ విజిట్ లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేశామని ముఖ్యమంత్రి తెలిపారు. గరంలోని బంజారాహిల్స్‌లో ఏఐజీ ఆస్పత్రిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. నగర ప్రజలకు రెండో అతిపెద్ద హాస్పిటల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చినందుకు డాక్టర్ నాగేశ్వర్ రెడ్డిని అభినందించారు. హైదరాబాద్, తెలంగాణకు నాగేశ్వర్ రెడ్డి గొప్ప పేరు తీసుకొచ్చారని.. ఆయన సేవలను గుర్తించి కేంద్రప్రభుత్వం పద్మవిభూషణ్ ఇచ్చిందని తెలిపారు. నాగేశ్వర్ రెడ్డి భారతరత్నకు అర్హులన్నారు. ఆయనకు భారతరత్న వచ్చేలా తెలంగాణ నుంచి తన వంతు ప్రయత్నం చేస్తానని చెప్పారు. 66 దేశాల నుంచి పేషంట్స్ ఏఐజీ ఆసుపత్రిలో చికిత్సకు వస్తున్నారని ఇది గర్వకారణమన్నారు. ఇకపోతే గోశామహల్ లో నూతన ఉస్మానియా ఆసుపత్రిని నిర్మించబోతున్నామని.. పనులు కూడా ప్రారంభమయ్యాయని అన్నారు. నిర్మాణంలో ఉన్న వివిధ ఆసుపత్రులు పూర్తయితే మొత్తం 7 వేల పడకలు అందుబాటులోకి



వస్తాయని చెప్పారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ రూపొందిస్తున్నామని.. అందులో హెల్త్ టూరిజం ఒక చాప్టర్‌గా ఉంటుందని సీఎం తెలిపారు. హైదరాబాద్‌ను హెల్త్ టూరిజం హబ్‌గా మార్చేందుకు ప్రయత్నిస్తున్నామని.. అందులో భాగంగానే డాక్టర్ నోరి దత్తాత్రేయుడిని క్యాన్సర్ కేర్ సలహాదారుడిగా నియమించామన్నారు. తెలంగాణ రాష్ట్రం చేపట్టే ప్రణాళికలో డాక్టర్ నాగేశ్వర్ రెడ్డిని కూడా భాగస్వాములు కావాల్సిందిగా ముఖ్యమంత్రి కోరారు. ఆరోగ్యశ్రీ ద్వారా రూ. 10 లక్షల వరకు ప్రభుత్వం పేదలకు ఉచిత వైద్యం అందిస్తోందన్నారు. సమస్య రాకుండా ముందు జాగ్రత్తలు చేపట్టాల్సిన అవసరం ఉందని.. ఇందుకు సరైన విధానంతో ముందుకు వెళుతున్నామని వెల్లడించారు. సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మహిళలకు హెల్త్ ప్రొఫైల్ కార్డును క్రియేట్ చేయాలని భావిస్తున్నామన్నారు. ఒక యూనిక్ ఐడీతో ఈ హెల్త్ ప్రొఫైల్ కార్డులు ఉంటాయని తెలిపారు. వైద్య రంగం అభివృద్ధికి రూ.11500 కోట్లు కేటాయించామని.. రూ.21500 కోట్లు విద్యా రంగం అభివృద్ధికి కేటాయించామని తెలిపారు. పేదలకు ఉచిత వైద్యం, నాణ్యమైన విద్య అందించాలనే ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నాని పేర్కొన్నారు. వైద్యులు ఏడాదిలో ఒక నెల రోజులు సామాజిక బాధ్యతగా ప్రభుత్వ ఆసుపత్రులలో సేవలందించాలన్నారు. సాంకేతిక రంగంలో ప్రపంచంలో హైదరాబాద్ కూడా ఒక వేదికగా మారిందని అన్నారు. మిడిల్ ఈస్ట్ దేశాల నుంచి హైదరాబాద్‌కు డైరెక్ట్ కనెక్టివిటీ పెంచేలా కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడుతున్నామని.. కనెక్టివిటీ పెరిగితే హైదరాబాద్ మరింత అభివృద్ధి చెందుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## మృతుల కుటుంబాలకు కోటి పరిహారం

అన్నివిధాలా అండగా ఉంటామని సిగాచీ కంపెనీ హామీ ఇచ్చింది. ఈ మేరకు సిగాచీ తరఫున కంపెనీ సెక్రటరీ వివేక్ కుమార్ ఓ ప్రకటన విడుదల చేశారు. 'ప్రమాదంలో 40 మంది మృతి చెందారు. 33 మందికి గాయాలయ్యాయి. మృతుల కుటుంబాలకు పరిశ్రమ నుంచి కోటి పరిహారంతో పాటు అన్ని రకాల బీమా క్లెయిమ్ చెల్లిస్తాం. గాయపడ్డ వారికి పూర్తి వైద్యం అందిస్తాం. బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం. పరిశ్రమ ప్రమాదంపై నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌కి లేఖ రాశాం. మూడు నెలల పాటు కంపెనీ కార్యకలాపాలు మూసివేస్తున్నాం. ప్రమాదానికి రియాక్టర్ పేలుడు కారణం కాదు. ప్రమాదంపై తెలంగాణ ప్రభుత్వం దర్యాప్తు చేస్తుంది. ప్రభుత్వం దర్యాప్తు నివేదిక కోసం వేచి చూస్తున్నాం' అని సిగాచీ కంపెనీ సెక్రటరీ వివేక్ కుమార్ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రమాదం ఘటనకు సంబంధించి దర్యాప్తుకు సహకరిస్తామని.. నిబంధనలు పాటిస్తాం అని ప్రకటనలో తెలిపింది. ప్రమాదంలో గాయపడిన వారికి సాయం చేయటంతో పాటు వారి కుటుంబాలకు పునరావాసం కల్పిస్తామని వివేక్ కుమార్ పేర్కొన్నారు. 35 ఏళ్లలో ఎలాంటి ప్రమాదం జరగలేదని.. ఇది ఘోర ప్రమాదని పేర్కొన్నారు. 3 నెలల పాటు కంపెనీని తాత్కాలికంగా మూసివేస్తున్నా ప్రకటించారు. కంపెనీని పదేళ్ల క్రితం ఎలాంగో గౌడకు లీజుకు ఇచ్చామని.. కంపెనీ బాధ్యతలు ఆయనే చూస్తున్నారని తెలిపారు. పేలుడు ఘటనలో ఎలాంగో గౌడ చనిపోవటంతో వివరాలు తెలియడం లేదని తెలిపారు. ప్రమాదంపై స్టాక్ ఎక్ఛేంజ్ కు సమాచారం ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఇక సిగాచి కంపెనీపై 4 సెక్షన్ల కింద కేసు నమోదైంది. కంపెనీ ఉద్యోగి యశ్వంత్ ఇచ్చిన కంప్లైంట్ తో కేసు నమోదయ్యింది. కంపెనీలో వాడుతున్న పాత మిషనరీ కారణంగా పేలుడు సంభవించినట్లు ఎఫ్ఐఆర్ లో పోలీసులు పేర్కొన్నారు.

## వరుస గుడెపోటు మరణాలు

వ్యక్తం అవుతోంది. ఈ నేపథ్యంలో ఐసీఎంఆర్, ఎయిమ్స్ వంటి సంస్థలు దీనిపై పరిశోధనలు చేపట్టి కీలక విషయాలు వెల్లడించాయి. ఈ మరణాలకు, కొవిడ్ వ్యాక్సిన్లతోఎలాంటి సంబంధం లేదని తమ అధ్యయనాల్లో తేలినట్లు స్పష్టం చేశాయి. మునుపటి అనారోగ్య సమస్యల ప్రభావమే ఆయా వ్యక్తుల మరణాల్లో కీలక అంశమని పేర్కొన్నాయి. ఈమేరకు అధ్యయనాల నివేదికలను కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తాజాగా ప్రకటించింది. జన్యుపరమైన సమస్యలు, జీవన శైలి, మునపటి అనారోగ్యాలు.. ఇలా ఏవైనా కావొచ్చు' అని అధ్యయనాల్లో తెలిపాయి. ఈ ఆకస్మిక మరణాలకు కొవిడ్ టీకాలే కారణమంటూ జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని, తప్పుదోవ పట్టించేవేనని పునరుద్ఘాటించాయి. ఆధారాల్లేకుండా చేసే ఇలాంటి ప్రచారాలు వ్యాక్సిన్లపై విశ్వసనీయతను దెబ్బతీస్తాయని ఆందోళన వ్యక్తంచేశాయి. కొవిడ్ మహమ్మారి సమయంలో ఈ టీకాల వల్లే ఎంతోమంది ప్రాణాలు నిలిచాయని గుర్తుచేశాయి. 18-45 ఏళ్ల వయసు వారిలో ఆకస్మిక మరణాలు సంభవించడంపై ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసీఎంఆర్), నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ (ఎన్‌సీడీసీ), ఎయిమ్స్ పరిశోధనలు చేశాయి. 2023 మే-ఆగస్టు మధ్య 19 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని పలు ఆసుపత్రుల్లో సర్వే చేశాయి. ఆరోగ్యంగా కన్పించినప్పటికీ 2021 అక్టోబరు నుంచి 2023 మార్చి మధ్య ఉన్నట్టుండి మరణించిన వారి డేటాను పరిశీలించాయి. వీటిని అధ్యయనం చేసిన తర్వాత.. ఈ ఆకస్మిక మరణాలకు కొవిడ్ వ్యాక్సిన్లతో ఎలాంటి సంబంధం లేదని గుర్తించినట్లు ఆయా సంస్థలు వెల్లడించాయి. 'భారత్‌లో కొవిడ్ వ్యాక్సిన్లు సురక్షితం, సమర్థవంతమైనవి. వీటివల్ల దుష్ప్రభావాలు చాలా అరుదైన సందర్భాల్లో మాత్రమే కన్పించాయి. గుండె సంబంధిత ఆకస్మిక మరణాలకు అనేక కారణాలు ఉన్నాయి.

## ఫార్మా భూములపై కాంగ్రెస్ గద్దలు

గెలవగానే ఫార్మాసిటీ ప్రాజెక్టును రద్దు చేసి, భూములను రైతన్నలకు తిరిగి ఇస్తామని చెప్పిన హామీ ఏమైందని కేటీఆర్ ప్రశ్నించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీని తుంగలో తొక్కిన ముఖ్యమంత్రి, తమ కాంగ్రెస్ లీడర్లతో కలిసి ఫార్మాసిటీ భూములను కొట్టేస్తున్నారు. ఫార్మాసిటీ భూములపై కాంగ్రెస్ నేతలు గద్దల మాదిరి వాలి దోచుకుంటున్నారు. ఫార్మాసిటీ కోసం భూములు ఇచ్చిన రైతన్నలకు నష్టపరిహారంగా కేటాయించిన ఇండ్ల స్థలాలను కాంగ్రెస్ నేతలు తమ పేర్లపై అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకుంటున్నారు. రైతన్నలకు దక్కాల్సిన ఇండ్ల స్థలాలను అతి తక్కువ రేట్లకు బలవంతంగా రిజిస్ట్రేషన్ చేసుకుంటున్నారు. రైతన్నలకు నష్టపరిహారం గా దక్కాల్సిన దానిని కాంగ్రెస్ నేతలు ఎందుకు దోచుకుంటున్నారని నిలదీసారు. రాష్ట్ర అభివృద్ధి కోసం భూములు ఇచ్చిన రైతన్నలను కూడా వదలకుండా, దోపిడి చేస్తున్న కాంగ్రెస్ పార్టీ తీరు సిగ్గుచేటు అని కేటీఆర్ మండిపడ్డారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు మరిచిపోయి, ఇప్పుడు రైతులకు ఇవ్వాల్సిన భూములను కాంగ్రెస్ నేతలు స్వాధీనం చేసుకుంటున్నారన్న ఆరోపణలు చేశారు. కేటీఆర్ ఎక్స్ వేదికగా చేసిన పోస్ట్‌లో, 'రంగారెడ్డి జిల్లాలో ఫార్మాసిటీ కోసం భూములు ఇచ్చిన రైతులకు ప్రభుత్వం ఇప్పటి వరకు హక్కుగా రావాల్సిన ఇంటి స్థలాలను ఇవ్వలేదు.

## బనకచర్లపై దుష్ప్రచారాలు ఆపండి

బనకచర్లపై అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్‌రెడ్డిని నిలదీస్తామని అన్నారు. బుధవారం తెలంగాణభవన్‌లో హరీష్‌రావు మీడియాతో మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. . అసెంబ్లీలో బనకచర్లపై చర్చ జరుగుతున్నప్పుడు తమ మైక్ కట్ చేయకూడదని కోరారు. రేవంత్‌రెడ్డి తెలంగాణ ఉద్యమ ద్రోహి.. సీఎం హోదాలోనూ రేవంత్‌రెడ్డి తెలంగాణకు అన్యాయం చేస్తున్నారని ఆరోపణలు చేశారు. రేవంత్‌రెడ్డి తెలంగాణకు పట్టిన అబద్దాల వైరస్ అని మాజీ మంత్రి హరీష్‌రావు ఎద్దేవా చేశారు. బయట వారికి సద్దులు కడుతూ.. ఇంటి మనిషి కేసీఆర్‌పై నిందలు వేస్తున్నారని ధ్వజమెత్తారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ .. హైదరాబాద్‌లో కాకుండా అమరావతి నుంచి ఇచ్చినట్లుందని విమర్శించారు. ఉత్తమ్ పీపీటీ.. ఏపీ సీఎం చంద్రబాబు తయారు చేశాడా అనే అనుమానం కలుగుతోందని అన్నారు. చంద్రబాబు తెలంగాణ ప్రాజెక్టులను అడ్డుకున్న విషయాన్ని పీపీటీలో ఎందుకు చూపించలేదని ప్రశ్నించారు. అహంకారంతో మాట్లాడితే.. రేవంత్‌ను ప్రజలు పాతాళానికి తొక్కుతారని హెచ్చరించారు. తెలుగుదేశం, చంద్రబాబుతో ఉన్న అనుబంధాన్ని రేవంత్‌రెడ్డి ఇంకా మర్చిపోలేకపోతున్నారని విమర్శించారు మాజీ మంత్రి హరీష్‌రావు. విభజన హామీల ముసుగులో ప్రజాభవన్ వేదికగా బనకచర్ల ఒప్పందం కుదిరిందని, ప్రజాభవన్ వేదికగా 2024 జులై 6వ తేదీన రేవంత్ తెలంగాణకు మరణశాసనం రాశారని మాజీ మంత్రి హరీష్‌రావు ఆరోపణలు చేశారు. సెప్టెంబర్ 23వ తేదీన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సతీసమేతంగా బెజవాడ పోయి బజ్జీలు తిని బనకచర్లకు పచ్చజెండా ఊపారని విమర్శించారు. బీఆర్ఎస్ పోరాటంతోనే కేంద్ర ప్రభుత్వం బనకచర్లకు అనుమతులు ఇవ్వలేదని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ చచ్చిన పాము అయితే.. ఎందుకు తమపై విమర్శలు చేస్తున్నారని నిలదీశారు. కేసీఆర్ పేరు ఎత్తకుండా ఒక్కసారైనా రేవంత్‌రెడ్డి ఉండగలరా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రిగా కాకుండా.. రేవంత్‌రెడ్డి ఇంకా ప్రతిపక్ష నేత మాదిరిగా మాట్లాడుతున్నారని విమర్శించారు. ఇరు రాష్ట్రాలు కూర్చుని ఆమోదయోగ్యంగా మాట్లాడుకుందామని మాత్రమే కేసీఆర్ అన్నారని తేల్చిచెప్పారు మాజీ మంత్రి హరీష్‌రావు. ఖఆర్ఎస్ హయాంలో బనకచర్లపై ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని మాజీ మంత్రి హరీష్‌రావు క్లారిటీ ఇచ్చారు. రేవంత్‌రెడ్డే సతీసమేతంగా ఉత్తమ్‌ను విజయవాడ పంపించారని ఆరోపించారు. చాలా రాష్ట్రాల్లో్ కాంగ్రెస్ పార్టీ ఒక్క ఎమ్మెల్యే, ఎంపీ సీటు కూడా గెలవలేదని.. అంతమాత్రాన ఆ పార్టీ చచ్చిన పాము అవుతుందా అని ప్రశ్నించారు. చచ్చిన పాము ముచ్చట్లు రేవంత్‌రెడ్డి రాహుల్ గాంధీకి చెప్పుకోవాలని ఎద్దేవా చేశారు. రేవంత్‌రెడ్డి చెప్పేవన్నీ అబద్దాలేనని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర హక్కుల కోసం కాకుండా.. రాజకీయ ప్రయోజనాల కోసమే రేవంత్ మాట్లాడుతున్నారని ÷ర్ అయ్యారు. బనకచర్లపై మంత్రి ఉత్తమ్ ఇచ్చిన పవర్ పాయింట్ ప్రెజెంటేషన్‌కు ప్రతిపక్ష పార్టీల ఎమ్మెల్యేలను ఎందుకు పిలవలేదని మాజీ మంత్రి హరీష్‌రావు ప్రశ్నల వర్షం కురిపించారు.

## తెలంగాణలో విస్తారంగా వర్షాలు

కురుస్తోంది. విత్తనాలు వేసి వర్షం కోసం వేయి కళ్లతో ఎదురుచూస్తున్న రైతులకు ఇది శుభవార్త అనే చెప్పాలి. ఆదిలాబాద్, మంచిర్యాల, కుమురంభీం ఆసిఫాబాద్, ములుగు, జయశంకర్ భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో ఈరోజు వర్షాలు కురవనున్నాయి. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో గంటకు 30-40 కిలో మీటర్ల వేగంతో ఈదురుగాలులు కూడా వీయనున్నాయి. హైదరాబాద్‌తో పాటు పరిసర ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షం పడనుంది. రాష్ట్రంలో ఉరుములతో కూడిన వర్షం పడనున్న నేపథ్యంలో జనాలు జాగ్రత్తగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. తెలంగాణ వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురిశాయి. మంగళవారం మహబూబాబాద్ జిల్లా గార్లలో 85.3 మిమీ వర్షం కురిసింది. భద్రాద్రి జిల్లా బుర్గంపహాడ్‌లో 72.3 మిమీ, ఖమ్మం జిల్లా సింగరేణి ప్రాంతంలో 62 మిమీ వర్షం పడింది. జీహెచ్ఎంసీ పరిధిలోని సెంట్రల్ / సౌత్ సిటీలో మోస్తరు వర్షాలు నమోదయ్యాయి. షేక్‌పేట 43.8 మిమీ, బంజారాహిల్స్ 43 మిమీ, ఖైరతాబాద్ 40 మిమీ, గన్‌ఫౌండ్రీ 37 మిమీ, మలక్‌పేట 37 మిమీ వర్షం కురిసింది.

## ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సూచన మేరకు మంత్రులతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇందులో ప్రజల నుండి వచ్చిన వినతులను స్వీకరించి, సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి ప్రయత్నించామని చెప్పారు. ప్రజా సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వ అభిమతాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో దాదాపు 90 వినతులు వచ్చినట్లు తెలిపారు. వీటిలో అధికంగా ధరణి బాధితుల సమస్యలే ఉన్నాయని చెప్పారు. ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వమంతా కృషి చేస్తోందని తెలిపారు. ఓ పేదవాడు నేరుగా మంత్రిని కలిసి సమస్య వినిపించడం కాంగ్రెస్ ప్రభుత్వంలోనే సాధ్యమవుతుందన్న సంగతి ప్రజలు గుర్తుపెట్టుకోవాలన్నారు.

RNI No. APTEL/2008/23088
తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
గురువారం,
జూలై 03, 2025
కరీంనగర్



# బుద్ధ గయ లోని మహాబోధి బుద్ధ విహార్ ను బేషరతుగా బౌద్ధులకు అప్పగించాలి



వాంకిడి జూలై 1 (తెలంగాణ పత్రిక) : బీహార్ రాష్ట్రంలోని గయ జిల్లా బుద్ధగయ లోని మహాబోధి బుద్ధ విహార్ ను బౌద్ధులకు అప్పగించాలని బౌద్ధ భిక్షులు జూలై 1న భారత్ బంద్ కు పిలుపు ఇవ్వగా, భిక్షుల మద్దతుగా వాంకిడి మండల కేంద్రంలో మంగళవారం బౌద్ధ ఉపాసకులు మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్ ఎదురుగా ఉన్న జాతీయ రహదారి సర్వీస్ రోడ్ పై నిరసన తెలిపారు.మహా బోధి బుద్ధ విహార్ ముక్తి ఆందోళన గత మూడు నెలలుగా కొనసాగుతున్నా బీహార్ పాలకులు పట్టించు కోవడం లేదని, దానికి నిరసనగా దేశ వ్యాప్తంగా బౌద్ధులు ఇందులో భాగస్వాములు చేయడానికి ఈ బంద్ కు పిలుపు ఇచ్చారని ఆసిఫాబాద్ జిల్లా భారతీయ బౌద్ధ మహాసభ అధ్యక్షులు అశోక్ మహుల్కర్, అంబేద్కర్ సంఘం వాంకిడి అధ్యక్షులు దుర్గం దుర్గాజి అన్నారు.బీహార్ రాష్ట్రంలోని పాలకులు ఒక వర్గానికి వత్తాసు పలికి 1949లో ఏర్పాటు చేసిన ఇందులో చాలా లోపాలు ఉన్నాయని ,దీనిని రద్దు చేయాలని లేకపోతే ఈ ఆందోళన ఇలానే కొనసాగుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం ప్రధాన కార్యదర్శి విజయ్ ఉప్రే, గౌరవ అధ్యక్షులు జయరాం ఉప్రే,బౌద్ధ సమాజం,అంబేద్కర్ సంఘం నాయకులు పాండుజి,రోషన్, అరుణ్ ,రాజేంద్రప్రసాద్ రమేష్, దుర్గం పెంటు, దుర్గం శ్రీనివాస్, మనోజ్,నూతన్ ,వివేక్ ఉప్రే, సురేందర్, దుర్గం చింటూ, దుర్గం ప్రశాంత్, స్వాగత్, ఇంద్రజీత్ తదితరులు పాల్గొన్నారు.జేత్వాన్ బుద్ధ విహార్ లో వర్ష వాస్ కమిటీ ఎన్నిక భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు మహుల్కర్, వాంకిడి మండల అధ్యక్షులు దుర్గం దుర్గాజి ,విజయ్ ఉప్రే సమక్షంలోమండలం వర్ష వాస్ కమిటిని జేత్వాన్ బుద్ధ విహార్ లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షులుగా జాడే పాండు,ఉపాధ్యక్షులుగా విక్రు,జాడే రోషన్, ప్రధాన కార్యదర్శిగా దుర్గం పెంటు , కార్యదర్శులుగా సెల్వట్కర్ పెంటు, చంద్రమణి, కోశాధికారిగా దుర్గం చింటూ, మరియు జాడే వెంకటి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# నల్లగొండ దేవస్థానం చైర్మన్ గా లక్ష్మణ్ నియామకం

★ పాత పాలకవర్గమే కొనసాగింపు
★ ఉత్తర్వులు అందజేసిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి



కరీంనగర్ టౌన్, జూలై 2(తెలంగాణ పత్రిక) :తిమ్మాపూర్ మండలం నల్లగొండ గ్రామంలోని శ్రీ సీతారామ లక్ష్మీనర్సింహస్వామి దేవస్థానం చైర్మన్ గా బండారిపెల్లి లక్ష్మణ్ తిరిగి నియామకమయ్యారు. లక్ష్మణ్ తోపాటు గత పాలకవర్గాన్నే కొనసాగిస్తూ రాష్ట్ర దేవాదాయశాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు బుధవారం ఎల్ఎండీ కాలనీలోని క్యాంపు కార్యాలయంలో బండారిపెల్లి లక్ష్మణ్ తదితరులకు ఉత్తర్వులను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధే ధ్యేయంగా ఆలయ పాలకవర్గం పని చేయాలన్నారు.గతేడాదిలో పాలకవర్గం పనితీరు ఆధారంగానే ఈ సంవత్సరం కూడా కొనసాగిస్తున్నామని, సంపూర్తి పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. పాలకవర్గ ప్రమాణ స్వీకారం అనంతరం పనులను వేగవంతం చేయాలని ఆయన సూచించారు.ఆలయ అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకోవాలని, దాతల నుంచి విరాళాలు సేకరించాలని, ఈ విషయంలో పారదర్శకత పాటించాలన్నారు. ఆలయానికి ఉన్న విశిష్టితను కాపాడుకుంటూ భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలన్నారు.ఆలయ అభివృద్ధికి తనవంతు కృషిని కొనసాగిస్తానని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బండారిపెల్లి లక్ష్మణ్, పాలకవర్గ సభ్యులు గాజుల అంజయ్య, బూత్కూరి శ్రీనివాస్, కవ్వంపల్లి మహేశ్, జినుక శ్రీనివాస్, గోలి లక్ష్మి, కందుకూరి లక్ష్మి రాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎస్ ఎల్ గౌడ్, మండల పార్టీ మాజీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, కొత్త తిరుపతిరెడ్డి, రొడ్డ సాగర్,చిట్టి బాబు, సురేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌కు అపురూప కానుక

★ అందించిన కాంగ్రెస్ యువనాయకుడు బుడిగె సతీష్‌గౌడ్





పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జూలై 02. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, అత్యంత ప్రతికూల పరిస్థితుల్లోనూ గుండెనిండా జెండా మోసిన కరుడుగట్టిన కాంగ్రెస్ కార్యకర్త.. పార్టీ డిజిటల్ సభ్యత్వ నమోదులో తెలంగాణలోనే మొదటి స్థానంలో నిలిచి, రేవంత్‌రెడ్డి మనసు గెలిచిన యువనేత.. భారత్ జోడో యాత్ర లోనూ అగ్రనేత రాహుల్‌గాంధీతో కలిసి అడుగేసిన, మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండలం, బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన బుడిగె సతీష్ గౌడ్. హైదరాబాద్‌లో టీపీసీసీ చీఫ్ బొమ్మగాని మహేశ్ కుమార్ గౌడ్ నివాసంలో కలిసి అపురూప కానుకను అందించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మహేశ్ కుమార్ గౌడ్ కలిసి ఉన్న డిజిటల్ ఆర్ట్ ఫొటో ఫ్రేమ్‌ను అందించి ఆశ్చర్యపర్చారు. తెలంగాణ రాష్ట్ర భవితకై అలుపెరుగక శ్రమిస్తున్న సూర్యచంద్రులు.. క్యాప్షన్‌తో ఉన్న ఈ ఫొటో ఫ్రేమ్‌ను టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అత్యంత ఆసక్తిగా తిలకించి, మంత్ర ముగ్ధులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తమ్ముడు సతీష్ పార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తున్న యువనాయకుడని, పార్టీ సభ్యత్వ సమయంలో తెలంగాణలోనే మొదటి స్థానంలో నిలిచి, అందరికీ ఆదర్శంగా మారాడని అభినందించారు. మండలంతో పాటు గ్రామ స్థాయిలోనూ అనేకసామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతూ.. పార్టీ శ్రేణుల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ ముందుకు దూసుకెళ్తున్న బుడిగె సతీష్ గౌడ్ లాంటి యువనాయకులు పల్లె పల్లెనా తయారుకావాలని పిలుపునిచ్చారు. పార్టీ కోసం కష్టపడేవారికి తప్పకుండా సముచిత స్థానం లభిస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత వేగంగా తీసుకెళ్లాలని ఈ సందర్భంగా సూచించారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించిన ఎమ్మెల్యే పోచారం



కోటగిరి తెలంగాణ పత్రిక జూలై 2 : కోటగిరి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి సందర్శించారు. కళాశాలలోని ప్రిన్సిపాల్ ను ఇంటర్మీడియట్ విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు కళాశాలకు హాజరు కాకపోవడంతో ప్రిన్సిపాల్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. కళాశాలలోని ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత శాతం ఏ విధంగా ఉందని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులను పర్సెంటేజీలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల నుండి సరైన సమాధానం రాకపోవడంతో పాఠశాల అధ్యాపకుల బృందం పై అసంతృప్తి వ్యక్తం చేశారు. కళాశాలలోని విద్యార్థులు రోజు కళాశాలకు హాజరై విధంగా చూడాలన్నారు. విద్యార్థుల పట్ల శ్రద్ధ వహించి ఉత్తీర్ణత శాతం పెంచాలని కళాశాల ప్రిన్సిపాల్ కు ఆదేశించారు. కళాశాలకు 30 లక్షల 50 వేల రూపాయలు మంజూరు అయ్యాయని తెలిపారు. ఆ నిధులను బాత్రూములకు టాయిలెట్స్ కు వాడాలని సూచించారు. బాలికల కొరకు ఐదు టాయిలెట్లను బాలురకు ఐదు టాయిలెట్లను స్లాబ్ కొరకు ఒకటి మొత్తం 11 బాత్ రూమ్ టాయిలెట్లను నిర్మాణం చేపట్టాలని పంచాయతీరాజ్ ఏఈకి ఆదేశించారు.నిర్మాణం చేపట్టే సమయంలో గదుల కొలతలను విశాలంగా ఉండాలని నాణ్యతగా గదులను నిర్మించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవికుమార్ కళాశాల ప్రిన్సిపాల్ కైసర్ పాషా రెసిడెన్షియల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మహమ్మద్ ముబీన్ ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి ఎమ్మార్వో గంగాధర్ కోటగిరి పోతంగల్ మండల విద్యాధికారి అధికారులు శ్రీనివాసరావు లోలా శంకర్ ప్రజా ప్రతినిధులు ఏఎంసీ చైర్మన్ గాయక్వాడ్ హనుమంతు సహకార సంఘం చైర్మన్ కూచి సిద్దు ఎంపీటీసీ గఫ్ఫార్ సునీల్ కుమార్ చౌదరి మాజీ జెడ్పీటీసీలు శంకర్ పటేల్ పుప్పాల శంకర్ మాజీ ఎంపీటీసీ కొట్టం మనోహర్ మాజీ సర్పంచులు పత్తి లక్ష్మణ్ ఎజాజ్ ఖాన్ మాజీ ఏఎంసీ చైర్మన్ గంగాధర్ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో సమీక్ష సమావేశం



తుర్కపల్లి, జూలై 2( తెలంగాణ పత్రిక) :తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలోని గ్రామపంచాయతీ ఆవరణలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో బుధవారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ దేశ్య నాయక్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు త్వరగా ముగ్గులు పోసుకొని ఇండ్లను నిర్మించుకోవాలని అన్నారు. మేస్త్రీలు మార్కెట్ ధర కంటే ఎక్కువగా లబ్ధిదారుల నుండి వసూలు చేయకూడదని
ఒకవేళ వసూలు చేసినట్లయితే చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రభుత్వం ఆదేశించిన కొలతల ప్రకారం బేస్మెంట్ 400 నుండి 600 అడుగుల వరకు మాత్రమే ఉండాలని, 12 ఎం ఎం స్టీల్ రాడ్లతో మాత్రమే పిల్లర్ నిర్మించుకోవాలని అన్నారు. లబ్ధిదారులకు ఇసుక కోసం ఇబ్బందులు పడవద్దని మండలంలో కాకుండా పక్క మండలం లో ఉన్న వాగులనుండి ఇసుక రవాణాకు అనుమతిని ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇండ్ల నిర్మాణానికి సిమెంటుకలను వాడుకోవచ్చని అన్నారు.
ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, హౌసింగ్ డిఇ శ్రీరాములు, హౌసింగ్ ఏఈ స్వర్ణ, పంచాయితీ కార్యదర్శి ఒగ్గు మధు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పాఖాల తూముల గేట్లు ఎత్తి నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి

★ రబీ సీజన్ ఆలస్యం కాకుండా జులైలోనే నీటిని విడుదల చేయడం సంతోషకరం ప్రొఫెసర్.జయశంకర్‌వ్యవసాయ
★ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్.డాక్టర్ జానయ్య





నర్సంపేట జూలై 02 తెలంగాణపత్రిక :నర్సంపేట నియోజకవర్గం ఖానాపూర్ మండలంలోని పాఖాల మైసమ్మకు పూజలు చేసి పాఖాల తూముల గేట్లను ఎత్తి నీటిని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి బుధవారం విడుదల చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలువలలోని చెత్త,చెదారాన్ని నిధులు కేటాయించి తొలగించడం జరిగిందని,వచ్చే సీజన్ వరకు మిగిలిపోయిన కాలువల లైనింగ్ కొరకు నిధులు విడుదల చేయించి చివరి ఆయకట్టు వరకు నీరు అందిస్తామని అన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డా.జనయ్య మాట్లాడుతూ రబీ సీజన్ పంట కోత దశకు చేరుకొనే నాటికి జూన్ మాసం రావడంతో అకాల వర్షాల కారణంగా రైతులు నష్టపోతు న్నారని గ్రహించిన ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి గత నెలలో రైతులు,వ్యవసాయ యూనివర్సిటీ శాస్త్రవేత్తలతో సమావేశం నిర్వహించి రైతుల నుండి అభిప్రాయాలు సేకరించి,రైతుల కోరిక మేరకు ఆగస్టు నెలలో కాకుండా జులై నెలలోనే పాకాల నీటిని అందిస్తే ఈ సమస్య ఉత్పన్నం కాదని తెలపడంతో చెప్పిన ప్రకారం బుధవారం రోజు దొంతి మాధవ రెడ్డి జులైలోనే నీటిని విడుదల శుభ పరిణామం అని రైతుల సంతోషాన్ని వ్యక్తం చేశారు.
ఈ కార్యక్రమంలో పాల్గొన్నందుకు సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో ప్రొఫెసర్, వెంకట నారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్,ఇరిగేషన్ ఈఈ సుదర్శన్, ఇతర అధికారులు,నాయకులు పాల్గొన్నారు.

జిల్లా అధికార యంత్రాంగం అంతా అప్రమత్తంగా ఉండాలి

# మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యే పద్మావతి



సూర్యాపేట జిల్లా బ్యూరో, జూలై 02 (తెలంగాణ పత్రిక):భారీ వర్షాలు ఉన్న నేపథ్యంలో సూర్యాపేట జిల్లా మరియు రెండు నియోజకవర్గలకు సంబంధించిన అన్ని శాఖలకు సంబం ధించిన అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ రాష్ట్ర భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి కోదాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఉత్తమ్ పద్మావతి రెడ్డి అధికారులకు చూసించారు గ్రామాలలో పట్టణాలలో అధి కారులు ప్రజలకు అందు బాటులో ఉండాలని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చూడాలని ఆదేశించారు రైతు సోదరులు కూలీలు పొలాల వద్ద విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు స్తంభాలు వైర్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు చిన్నపి ల్లలను వృద్ధులను తడిచిన స్తంభాలు ప్రమాదకరంగా ఉన్న వైర్ల వద్దకు వెళ్లకుండా చూడాలని తల్లిదండ్రులను కోరారు శిధిలమైన పురాతనమైన భవనాలలో నివసించేవారు సురక్షితమైన ప్రాంతాలకు వెళ్లాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి ప్రజలకు తెలిపారు.

# నాంపల్లి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి క్షేత్రంలో జిల్లా ఎస్పీ ప్రత్యేక పూజలు



వేములవాడ జులై 02 తెలంగాణ దినపత్రిక :జిల్లాలో ప్రసిద్ధి చెందిన నాంపెల్లి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంను జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయం, వేములవాడలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి అనుబంధంగా భావించబ డుతుంది. ఈ పుణ్యక్షేత్రాన్ని సందర్శించేందుకు ప్రతి రోజు వేలాదిమంది భక్తులు వస్తుంటారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీతో పాటు పట్టణ ఇన్‌స్పెక్టర్ వీరప్రసాద్ మరియు ఇతర పోలీస్ సిబ్బంది కూడా పాల్గొన్నారు. ఆలయ నిర్వాహకులు, ఆలయ ప్రధాన పూజారి ఎస్పీకి ఘన స్వాగతం పలికి స్వామి వారి ఆశీర్వచనం కల్పించారు. పూజా కార్యక్రమం అనంతరం స్వామివారి ఆశీస్సులు తీసుకుని, జిల్లా శాంతి భద్రతల కొరకు ప్రత్యేకంగా ప్రార్థించారు.

# బద్ది పోచమ్మ అమ్మవారికి బోనాలు సమర్పించిన భక్తులు



వేములవాడ జూలై 2 తెలంగాణ దినపత్రిక :వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి అనుబంధ దేవాలయమైన బద్ది పోచమ్మ ఆలయం మంగళవారం భక్తులతో కిటకిటలాడింది. ఆనవాయితీ ప్రకారం సోమవారం తమ ఇష్టదైవమైన రాజరాజేశ్వర స్వామిని దర్శించుకున్న వేలాది మంది భక్తులు మంగళవారం బద్ది పోచమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు తెల్లవారుజామునే భక్తిశ్రద్ధలతో నైవేద్యం వండి బోనం తయారుచేసి డప్పుచప్పుళ్లతో ఆలయం వద్దకు చేరుకున్నారు. బద్ది పోచమ్మ అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భారీ సంఖ్యలో జనం తరలి రావడంతో క్యూ లైన్లు కిక్కిరిసిపోయాయి. అమ్మవారి దర్శనానికి సుమారు రెండు గంటలకు పైగా సమయం పట్టింది.

# వరుణుడి కరుణతో రైతుల ముఖములో ఆనందం



తెలంగాణ పత్రిక రేగోడు జూలై 2: రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు రైతు ముఖాల్లో ఆనందం ఇటీవల నెల రోజుల నుంచి వర్షాలు లేకపోవడంతో రైతులు దిగులు చెందారు రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. తాము వేసిన విత్తనాలు మొలకలు మొలిచి మంచిగా మొలకలు కనబడడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇలాగే వర్షాలు పడి పంటలు బాగా పండాలని రైతులు కోరుతున్నారు.

# నీటి వనరుల సంరక్షణకు పకడ్బందీ చర్యలు : కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

★ దేశాయిపల్లి కొత్తచెరువు పరిశీలన



తెలంగాణ పత్రిక తంగళ్ళపల్లి జూలై 02 :జిల్లాలో నీటి వనరుల సంరక్షణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. తంగళ్ళపల్లి మండలం దేశాయిపల్లి కొత్తచెరువు, కట్ట పరిసరాలను బుధవారం ఉదయం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పరిశీలించారు. స్థానిక నక్కవాగు నుంచి దేశాయిపల్లి కొత్తచెరువులోకి వచ్చే ఫీడర్ చానల్ లో డీ సిల్టింగ్ పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. నీటి వనరుల సంరక్షణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఇరిగేషన్ ఆఫీసర్ కిషోర్, డివిజన్-7 ఈ.ఈ. ప్రశాంత్, డీ.ఈ.ఈ. సత్యనారాయణ, సాగర్ తదితరులు ఉన్నారు.

# జూలై 4 న దొడ్డి కొమరయ్య వర్ధంతిని జయప్రదం చేయండి

★ బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనుంజయ నాయుడు విజ్ఞప్తి



నేరేడుచర్ల:-జూలై 2 (తెలంగాణ పత్రిక) : తెలంగాణ తొలి అమరజీవి దొడ్డి కొమరయ్య 79వ వర్ధంతి కార్యక్రమాలను జయప్రదం చేయాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి చేశారు. బుధవారం నాడు ఆయన సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల లోని బీసీ హక్కుల సాధన సమితి కార్యాలయం శ్రీకాంతాచారి భవన్ లో నిర్వహించిన ఆ సంఘం ఆఫీస్ బేరర్ల సమావేశంలో పాల్గొన్నారు ఆయన మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం విముక్తి కోసం తెలంగాణ సాయుధ పోరాటంలో ఒరిగిన తొలి అమరవీరుడు దొడ్డి కొమరయ్య అని, కొమరయ్య చేసిన ఆత్మ బలిదానంతో తెలంగాణ పోరాటానికి శ్రీకారం చుట్టిందని నవాబును తరిమికొట్టిన చైతన్యాన్ని మరోసారి నేటితరం మననం చేసుకొని దేశ భవిష్యత్తును అంబానీ అదాని కాళ్ల దగ్గర తాకట్టు పెట్టిన నేటి దుర్మార్గాలను ఎండగట్టి మతం పేరుతో కులం పేరుతో దేశాన్ని విచ్ఛిన్నం చేస్తూ కేవలం అధికారం అనుభవించాలని కుట్రతో వ్యవసాయ ధ్వంసం చేసే పరిపాలన కొనసాగిస్తున్న నేటి నయవంచకుల నిజ స్వరూపాన్ని యువత అర్థం చేసుకుని నైజాముని తరిమినట్లుగా, ఈ మతోన్మాదులను కూడా దేశం నుంచి తరిమికొట్టాలని ట్రంప్ కలుసన్నలలోవారి జీవితాన్ని వెల్లబుచుకుంటునని ఆయన అన్నారు ఈ సమావేశంలో బీసీ హక్కుల సాధన సమితి జిల్లా గౌరవాధ్యక్షులు చిలక రాజు శ్రీను జిల్లా సహాయ కార్యదర్శి కొమ్రాజు వెంకట్, కీత సైదులు పరికె భరత్ పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
తెలుగు దిన పత్రిక
నిజం మా నినాదం



# విద్యాలయాల్లో విద్యార్థులకు సరైన బోధన అందించాలి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

★ కేంద్రీయ విద్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



తెలంగాణ పత్రిక తంగళ్ళపల్లి జూలై 02 :విద్యాలయాల్లో విద్యార్థులకు సరైన బోధన అందించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తంగళ్ళపల్లి మండలం పద్మనగర్ సమీపంలోని కేంద్రీయ విద్యాలయమును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యాలయం లోని ప్రతి తరగతి గదిని తిరిగి పరిశీలించి 9వ తరగతి విద్యార్థులకు సంస్కృతం, హిందీ పాఠాలు చదివించారు. ఇందులో కొంతమంది విద్యార్థులు సంస్కృత పాఠాలను చదవ లేకపోవడం గమనించారు. 10వ తరగతి విద్యార్థులకు మ్యాథ్స్ సబ్జెక్టులో లెక్కలు ఇచ్చి వారితో చేయించారు. 7వ తరగతి విద్యార్థులకు ఇంగ్లీష్, 8వ తరగతి విద్యార్థులకు సోషల్ బోధించారు. ప్రశ్నలు అడిగి వారి నుండి సమాధానాలు రాబట్టారు. కేంద్రీయ విద్యాలయంలో విద్యాబోధన దేశం మొత్తం ఒకే విధంగా ఉంటుందని పోటీ పరీక్షలకు ఎక్కువ మంది విద్యార్థులు హాజరవుతున్నందున ప్రతి సబ్జెక్టులో విద్యార్థులు అత్యుత్తమైన విద్యాభ్యాసన చేయాలని సూచించారు. అదే విధంగా పిల్లలకు సరైన విద్యాబోధన అందించాలని ఉపాధ్యాయులను కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపాల్ శేష ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మద్దిశెట్టి సామేలు ను కలిసిన ఆర్ఎస్ఎస్ నాయకులు



సత్తుపల్లి, జూలై 02 (తెలంగాణ పత్రిక) :ఎన్డీఏ పార్టీ, ఎన్డీఏ కూటమి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జ్ మద్దిశెట్టి సామేలును ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర హై కోర్టు అడ్వకేట్, ఆర్ఎస్ఎస్ నాయకులు చల్లా వెంకట సత్య శేష ప్రభాకరరావు, బీజేపీ మైనార్టీ మోర్చా రాష్ట్ర మాజీ జనరల్ సెక్రటరీ మత్తి జయ ప్రకాష్, ?రాజమండ్రి ఆర్ఎస్ఎస్ నాయకులు శ్రీనివాస్ జి తదితరులు బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం సరోజనాపురం గ్రామంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని సామేలు శాలువాలతో సత్కరించారు.

# జులై 9న సమ్మెను విజయవంతం చేయండి

★ ఏ ఐ టి యు సి జిల్లా నాయకుడు విట్టల్ గౌడ్



కోటగిరి తెలంగాణ పత్రిక జూలై 2 :కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా కోటగిరి తాహసిల్దార్ కార్యాలయం ముందు సమ్మెను జయప్రదం చేయండి ఏఐటీయూసీ జిల్లా నాయకులు ఏ విట్టల్ గౌడ్ పిలుపు నిచ్చారు. మండల కేంద్రంలో ఏఐటీయూసీ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా నాయకులు ఏ విటల్ గౌడ్ నల్లగంగాధర్ మాట్లాడుతూ..... ఈనెల 9న దేశవ్యాప్త సమ్మెలో భాగంగా కోటగిరి తాహసిల్దార్ ఆఫీస్ ముందు సమ్మె నిర్వహించడం జరుగుతుందన్నారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని కేంద్ర ప్రభుత్వం 11 సంవత్సరాలుగా కొనసాగుతున్న ఇప్పటివరకు కార్మిక సంక్షేమ బోర్డును నిర్వహించలేకపోవడం సిగ్గుచేటు అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను వ్యతిరేకంగా తీసుకొస్తుందని 8 గంటల పని విధానాన్ని రద్దు చేసి 12 గంటల పని చేయాలని కార్మికులకు ఆదేశాలు జారీ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. లేబర్ కోడ్స్ చట్టాలను రద్దుచేసి కార్మిక చట్టాలను పునర్నించాలన్నారు. ఈ సమ్మెలో మధ్యాహ్న భోజన కార్మికులు బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఆశా వర్కర్లు సివిల్ సప్లై కార్మికులు ప్రజా సంఘాలు నాయకులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడాల రాములు కప్ప హనుమల్లు ఎడ్లేటి దత్తు పాష గుడాల శివరాజ్ తదితరులు పాల్గొన్నారు

# మద్యపాన వ్యసనం నుండి విముక్తి పొందాలి

★ ప్రముఖ సైకాలజిస్ట్ పున్నం చందర్ పిలుపు





సిరిసిల్ల టౌన్ జూలై 2 (తెలంగాణ పత్రిక) :మద్యపాన వ్యసనం సైకో సోమాటిక్ డిసార్డర్ వ్యాధి అని, ఇది శారీరక మానసిక ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుందని ప్రముఖ సైకాలజిస్ట్ పున్నం చందర్ వివరించారు. సిరిసిల్ల ప్రభుత్వ సాధారణ వైద్యశాల లోని మైండ్ కేర్ అండ్ కౌన్సిలింగ్ సెంటర్ ఆధ్వర్యంలో బుధవారం కార్మికులకు మనోవికాస సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా పున్నం చందర్ మాట్లాడుతూ కార్మికులు మద్యపాన వ్యసనం నుండి విముక్తి పొందాలని పిలుపునిచ్చారు. ఈ వ్యసనం నుండి బయటపడేందుకు మైండ్ కేర్ కౌన్సిలింగ్ సెంటర్ సైకాలజిస్ట్ అలాగే సైకియాట్రిస్టులను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. మద్యపాన వ్యసన పరులకు కౌన్సిలింగ్, చికిత్స అందజేస్తున్నట్లు వెల్లడించారు. కాగ్నిటివ్ బిహేవియర్ థెరపీ ద్వారా మద్యపాన వ్యసనం నుండి బయటపడవచ్చునన్నారు. మా ఇంటికే సెంటర్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మైండ్ కేర్ సెంటర్ సిబ్బంది రాపల్లి లత, బూర శ్రీమతి, కొండ ఉమ, కార్మికులు పాల్గొన్నారు.

# యువకుడి దారుణ హత్య



రాజేంద్రనగర్ ప్రతినిధి, జూలై 02, తెలంగాణ పత్రిక : యువకుడు అతి దారుణంగా హత్యకు గురైన సంఘటన నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం ఉదయం పుప్పాలగూడలో చోటు చేసుకుంది. నార్సింగి పోలీసులు తెలియజేసిన వివరాల ప్రకారం.. వెస్ట్ బెంగాల్‌కు చెందిన రోషన్(35) వారం రోజుల క్రితం మణికొండ మున్సిపల్ పరిధిలోని పుప్పాలగూడకు వలస వచ్చాడు. పెయింటింగ్ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. మురళీధర్ అనే వ్యక్తి దగ్గర పని కూలీ పని చేస్తుండగా. మంగళవారం సుమారు అర్ధరాత్రి సమయంలో రోషన్ దారుణ హత్యకు గురయ్యాడు. స్నేహితుల మధ్య జరిగిన గొడవలో పుప్పాలగూడలోని ఒక గదిలో గొంతులో ఇనుప రాడ్డు దించి హత్య చేసి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. హత్యానంతరం రోషన్ స్నేహితుడు పరారయ్యాడు. అతడే రోషన్ ను చంపేసి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. క్లూస్ టీం, జాగిలాలను రప్పించి వివరాలు సేకరించారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్స్పెక్టర్ హరికృష్ణారెడ్డి తెలిపారు.

# దమ్మపేటలో సేమ్ టు సేమ్ అత్త సొమ్ము అల్లుడు దానమే నాట

★ గత సర్వీస్ కాలంలో తాసిల్దార్ పనితనం అంత డొల్లే
★ కల్లూరు మండలంలో నేటికీ చేదు జ్ఞాపకాలేనటా
★ భారీ కుంభకోణం, ఆపై రికార్డులు అగ్నికి ఆహుతి చేశారని ఆరోపణలు
★ అట్టి కేసులు నేటికీ ఎంక్వయిరీ అధికారి వద్ద పెండింగేనా
★ సారు వారి సర్వీసులు చూస్తే ఒళ్ళు గగ్గుర్లు పడవల్సిందేనా
★ విధి నిర్వహణ కంటే ముల్లా ఖాత్ ముఖ్యమా సారు
★ యూనియన్ పేరుతో మీడియాని బెదిరిస్తానికి సిద్ధపడ్డావా నాయనా




భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జూలై 2 (తెలంగాణ పత్రిక) : దమ్మపేట : ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కొందరి తాసిల్దార్ పనితనాలు చూస్తే ఒళ్ళు గగ్గులు పడాల్సిందే ప్రభుత్వ ఆస్తులు అంటే అత్త సొమ్ము అల్లుడు దానం అన్నట్లుగా ఉంటుంది. గత కాలంలో వారు చేసిన కార్యాలయంలోని సర్వీస్ కాలాన్ని పరిశీలన చేస్తే అంతా డొల్లే అన్నట్లుగా కనిపిస్తుంది భారీ కుంభకోణాలు ఆపై కొందరు వ్యక్తులు తో రికార్డుల రూములను సైతం అగ్నికి ఆహుతి చేసిన ఆరోపణల సైతం నేటికీ చేదు జ్ఞాపకాలు ఆయా మండలాల్లో చెక్కుచెదరని చెప్పుకోవచ్చు అటువంటి కేసులు విషయాల్లో నేటికీ ఎంక్వయిరీ అధికారి వద్ద పెండింగ్ పడి సంవత్సరాల కొద్దీ కాలయాపన కొనసాగుతూనే ఉంటాయి విధి నిర్వహణ కంటే ముల్లా ఖాత్ ముఖ్యమన్నట్లు సారు వారు నడుచుకోవడం ఆయా గ్రామాల్లో భారీ స్థాయిలో ప్రజలు ఆరోపణలు కొనసాగుతూనే ఉన్నాయి. అంతేకాకుండా యూనియన్ పేరుతో కొన్ని మీడియా సంస్థల ప్రతినిధులను సైతం బెదిరింపులకు పాల్పడినట్లు నేటికీ ఆయా ప్రాంతంలో సోషల్ మీడియా ప్రతినిధులు ఆరోపణలు కొనసాగుతూనే ఉన్నాయి. ప్రస్తుతం అట్టి అధికారులు వేరే ప్రదేశంలో కూడా ప్రభుత్వం భూములపై సవితి ప్రేమ చూపుతూ అత్త సొమ్ము అల్లుడు దానం అన్నట్లుగా వ్యవహరించటం యావత్తు మండలంలోని ప్రజలు భారీ స్థాయిలో విమర్శలను కొనసాగిస్తున్నారుగత సర్వీస్ కాలంలో భూమి వివాదం లో రికార్డులు తారుమారటా!ఖమ్మం జిల్లా అయిన కల్లూరు మండలం లోని 2015-16 సంవత్సరంలో దివంగ మూర్తి మాజీ ఎమ్మెల్యే కట్ట వెంకట నరసయ్య సమీప బంధువులు యొక్క వ్యతిరేకత వాళ్ళ వద్ద నుండి భారీ స్థాయిలో లక్షల రూపాయలు చేతులు మారినట్లు అప్పట్లో మండలంలో సంచలనం సృష్టించిందని గ్రామంలో భారీ స్థాయిలో ప్రచారాలు కొనసాగాయి అంతేకాకుండా అటువంటి భూము వివాదానికి సంబంధించిన



రికార్డులను స్థానిక రెవెన్యూ కార్యాలయంలోని పని చేస్తున్న ఓ చిరు ఉద్యోగి చేత రికార్డుల రూము అగ్నికి ఆహుతి అయినట్లు ప్రచారం సైతం కొనసాగుతుంది అంతేకాకుండా అప్పటి లో సంబంధిత కేసు ఖమ్మం కలెక్టర్ కార్యాలయం నందు పెండింగ్ లో ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం అంతేకాకుండా అధికారిపై కేసు నమోదు జరిపించటం దానిపై నేటికీ విచారణ అధికారైన సి వి ఆనంద్ విచారణ కొనసాగుతూనే ఉన్నట్లు ఖమ్మం పరిసర ప్రాంతాల్లో జోరుగా ప్రజలు గుసగుసలాడుతున్నారు.సారు వారు పనిచేసే కాల లో పలు వివాదాలు పలు గొడవలే నటా! సదరు ఉద్యోగి 2015- 16 సంవత్సరంలో భారీ స్థాయిలో ఒప్పందాలను కుదుర్చుకొని ములకాత్ అవటంతో అప్పటి కలెక్టర్ .2016-17 సంవత్సరంలో ఖమ్మం కలెక్టర్ కార్యాలయం నందు కేసులు నమోదు చేయడమే కాకుండా నేటికీ విచారణ కొనసాగుతూనే ఉన్నట్లు ప్రచారం కొనసాగుతుంది. అంతేకాకుండా కల్లూరు చుట్టుపక్కల ఉన్న ప్రభుత్వ భూములలో తలదూర్చి తనదైన శైలిని ప్రదర్శించి కబ్జా గురు కావటానికి కారుకులైనట్లు ఆయా గ్రామ ప్రజలు నేటికీ భారీ స్థాయిలో ప్రచారాలు కొనసాగిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఇంతటి ఘనత కలిగిన అధికారికి నేటికీ తమ సర్వీసులో అనేక మైలురాయిలు చోటు చేసుకున్న తమ తీరు మార్చుకోలేకపోవటం ప్రస్తుత భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం లోని దమ్మపేట ప్రజలు చేసుకున్న దురదృష్టకరమని మండల ప్రజలు భారీ స్థాయిలో విమర్శిస్తున్నారు ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి ఇటువంటి కేసులు కలిగిన అధికారులపై విచారణ త్వరగా ముగింపు దిశ కి చేరుకునే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని దోషి అని తెలిస్తే వెంటనే ఉద్యోగం నుంచి తొలగించే విధంగా కార్యచరణ రూపకల్పన చేయాలని అశ్వారావుపేట నియోజకవర్గం ప్రజలు కోరుకుంటున్నారు.

# అసత్య ప్రచారాలు, ఊహాజనిత ఆరోపణలు చేస్తే సహించేది లేదు

★ కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మెంగని మనోహర్



ముస్తాబాద్ ప్రతినిధి జూలై 02(తెలంగాణ పత్రిక) :ముస్తాబాద్ మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మెంగని మనోహర్ ఆధ్వర్యంలో పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీపైన ఫోన్ ట్యాపింగ్ విషయంలో అనవసరమైన అసత్య ప్రచారాలు,ఊహాజనిత ఆరోపణలు చేస్తున్న కొన్ని ఆంధ్ర మీడియా ఛానెళ్లకు కేటీఆర్ సేన, బీఆర్ఎస్ పార్టీ యూత్ తరుపున హెచ్చరిస్తున్నామని అన్నారు. ఆంధ్ర మీడియాలోని కొన్ని చానెళ్లు బీఆర్ఎస్ పార్టీపైన అక్కసుతో కేటీఆర్ పైన అక్కసుతో వారికి నచ్చినట్టుగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు పైన అసత్య ఆరోపణలు చేస్తున్న వారిని వదిలేది లేదని అన్నారు. బీఆర్ఎస్ అంటేనే ఉద్యమ నేపథ్యమని అసత్య ఆరోపణ చేస్తే ఎవ్వరిని వదిలిపెట్టమని తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజల దృష్టిని మళ్లించడానికి ప్రతివారం లేదా 15 రోజులకు సత్య దూరమైన విషయాలను తెరపైకి తెస్తూ అందరి దృష్టిని మరల్చడానికి ప్రయతి్నస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అధికారం ఇచ్చారు కాబట్టి మీరు ప్రజలకు ఇచ్చిన 420 హామీలు ఆరు గ్యారంటీలను అమలు పరచండి కానీ ఎప్పుడు బీఆర్ఎస్ పార్టీని అసత్య ఆరోపణలు తగదని తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు శీలం స్వామి,కేటీఆర్ సేన మండల అధ్యక్షుడు వంగూరి దిలీప్, నందగిరి భాస్కర్, నాయకులు యండి. జహింగీర్, మండల ఉపాధ్యక్షులు మామిడాల విజయ్, కేటీఆర్ సేన మండల ఇంచార్జ్ చందన అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాజంపేటలో అనుమానాస్పద స్థితిలో కార్మికుడు మృతి



సంగారెడ్డి జూలై 2 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :అనుమానాస్పద స్థితిలో కార్మికుడు మురికి కాలువలో పడి మృతి చెందిన సంఘటన, సంగారెడ్డి పట్టణంలోని రాజంపేట కాలనీలో మంగళవారం చోటు చేసుకుంది. మురుగు కాలువలో శవాన్ని చూసిన స్థానికులు ఆశ్చర్యపోయారు. ఆ నోట ఈ నోట అందరూ కలుసుకొని వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు వచ్చి సంఘటన స్థలాన్ని పరిశీలించారు.

మృతుడి జేబులో ఉన్న గుర్తింపు కార్డు ఆధారంగా విజ యనగర్ కాలనీకి చెందిన దుర్గా ప్రసాద్ గా గుర్తించారు. కేసు నమోదు చేసుకున్న పోలీ సులు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రమేష్ తెలిపారు.

# విలాసాగర్ గ్రామ బీరప్ప స్వామి యువజన సంఘం కార్యవర్గం ఏకగ్రీవం



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జులై, 02) : రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం విలాసాగర్ గ్రామంలో ఈ రోజు బీరప్ప స్వామి యువజన సంఘం కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, నూతన అధ్యక్షునిగా బొప్పెన రమేష్, ఉపాధ్యక్షుడిగా ఒల్లెం గంగ`రాజు,సెక్రేటరీగా బొప్పెన శ్రీకాంత్ లను ఏకగ్రీ వంగా ఎన్నుకున్నారు,ఈ కార్యక్ర మంలో యువజన సంఘం మాజీ అధ్యక్షులు, కురుమ యాదవ సంఘం నాయకులు,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఈనెల 9వ తేదీన జరిగే సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలి



సంగారెడ్డి జూలై 2 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :ఈనెల 9వ తేదీన జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని మెడికల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి యాదగిరి కోరారు. సిఐటియు తరఫున మెడికల్ యూనియన్ కార్యదర్శిగా యాదగిరి సంగారెడ్డి లోని జనరల్ ఆసుపత్రిలో కార్మికులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గంపై దాడికి ప్రయత్నిస్తుందని ఆరోపించారు. నాలుగు లేబర్ చట్టాలను వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ నాలుగు చట్టాల వల్ల కార్మికులు చాలా నష్టపోతున్నారని కార్మికులకు వేతనాలు ఇవ్వలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉందని ఇలాంటి కార్మిక చట్టాలు రాకుండా తొమ్మిదో తారీఖున జరిగే సర్వాత్రిక సమ్మను భారీ ఎత్తున జయప్రదం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. నాలుగు లేబర్ చట్టాలు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చినప్పటి నుంచి చాలామంది కార్మికులు పనుల నుండి వెళ్లిపోతున్నారని అలాంటప్పుడు మనము కేంద్ర ప్రభుత్వంపై కార్మిక వర్గం పై దాడికి ప్రయత్నిస్తుందని ఆరోపణలు ఇలాంటి ఆరోపణలను మనము దింపి కొట్టాలని ఇలాంటి అప్పుడు ప్రతి కార్మికులు 9వ తేదీన సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఆయన కోరారు.

# శ్రీ వారాహి ఉత్సవాలలో భాగంగా 6వరోజు ధూమ్ర వారాహి అవతారం

★ భక్తులు ధూమ్రవారాహి దేవికి చీరె సారెతో ఒడిబియ్యం
★ మంగళ నీరాజనంతో దీపాల కాంతులతో ప్రత్యేక హారతులు



తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా జులై 2: పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ ధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి సన్నిధానం నందు శ్రీ వారాహి దేవి ఉత్సవాలు ప్రారం భమయ్యాయి 6వ రోజు ధూమ్రవారాహి అవతారంతో అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చింది. ఈ ఉత్సవాలు పురస్కరించుకొని ఆలయ అర్చకులు గోవర్ధనా చార్యులు మాట్లాడుతూ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రతిష్ఠించిన శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి సన్నిధానంలో శ్రీ వారాహి దేవి నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా అమ్మవారికి ప్రతిరోజు సాయంత్రం 6:30 నిమిషాలకు పూజా కార్యక్రమాలు ప్రారంభమవుతాయని తెలియజేశారు. 6వ రోజు ధూమ్ర వారాహి అవతారం అమ్మవారికి పంచామృతాలతో అభిషేకాలు, అష్టోత్తరం, పారాయణం, కుంకుమార్చన వివిధ కార్యక్రమాలతో అమ్మవారికి ప్రత్యేక అలంకరణతో భక్తులు దర్శనం ఇచ్చిందని ఆలయ అర్చకులు తెలియజేశారు. భక్తులు ప్రతి రోజు సాయంత్రం అమ్మవారి పూజా కార్యక్రమంలో పాల్గొనవచ్చని ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు అమ్మవారికి భక్తి కీర్తనలు ఆలపిస్తూ చీరె సారెతో అమ్మవారికి ఒడిబియ్యం కార్యక్రమం ఏర్పాటు చేశారు. అనంతరం భక్తులందరూ కరములతో ఏకకాలం అమ్మవారికి మంగళ నీరాజనంతో హారతి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళలు, భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఉపసర్పంచ్ దుర్గయ్య ఘనంగా జన్మదిన వేడుకలు సందర్భంగా నోట్ బుక్స్ పంపిణి చేశారు



తెలంగాణ పత్రిక జూలై 02 :రాయికోడ్ మండల పరిధిలోని మహ్మదాపూర్ మాజీ ఉపసర్పంచ్ దుర్గయ్య పుట్టినరోజు సందర్భంగా ప్రభుత్వ పాఠశాల మహ్మదాపూర్ విద్యార్థిని విద్యార్థులకు షూ పంపిణి చేశారు ఆదేవిదంగా ఆదేవిదంగా సర్పంచ్ సంగమేశ్వర్ పాటేల్ విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణి చేశారు కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు సతీష్, సిద్దయ్య, దశరథ్,నాగేందర్ పాటేల్,నాగయ్య స్వామి, అంజి,రాజేందర్ పీ ప్రవీణ్, చెంద్రశేఖర్ ప్రవీణ్ శంకర్,వెంకట్,అంగన్వాడీ టీచర్ సంగీత,శ్రీకాంత్, బన్నీ, వినయ్ తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు పుస్తకాల పంపిణీ రావు రంగయ్య మెమోరియల్



**కోదాడ: జూలై 02(తెలంగాణ పత్రిక ) :**కోదాడ మండల పరిధిలోని చిమిర్యాల గ్రామంలో రావు రంగయ్య మెమోరియల్ ఆధ్వర్యంలో వారి కుమారుడు రావు రవీందర్ బుధవారం పాఠశాల ఆవరణలో విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రావూరి రంగయ్య ట్రస్ట్ పేరుతో పేద విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేయడం ఆనందంగా ఉందని తెలిపారు నాన్నగారు జ్ఞాపకార్థం ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తామని తెలిపారు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోని విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండా సైదమ్మ, మరియు రావు రంగయ్య మనవరాలైన హైందవి, మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరుణాకర్, ఉపాధ్యాయులు చీలుకుంట్ల నాగరాజు నాగవరపు ఇదమ్మ, మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## నారాయణ పాఠశాలలో “ఇంట్రో ఆఫ్ రెడ్ కలర్ డే సెలబ్రేషన్”



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూలై 02 :**ఆర్మూర్ పట్టణంలోని నారాయణ పాఠశాలలో బుధవారం ఈ కిడ్స్ “ఇంట్రో ఆఫ్ రెడ్ కలర్ డే” ని ఘనంగా జరుపుకొన్నారు. ఈ వేడుకలలో చిన్నారులందరు చక్కటి ఎరుపు రంగు దుస్తులతో విచ్చేసి అందరినీ అలరించారు. ఈ కార్యక్రమంలో నారాయణ పాఠశాలల జి.ఎం.గోపాల్ రెడ్డి,డి.జి.ఎం రమణ రెడ్డి,నిజామాబాద్ జిల్లా ఏజిఎం శివాజీ ,ప్రిన్సిపాల్ రజనీ కుమారి, కో-ఆర్డినేటర్ కల్పన వైస్ ప్రిన్సిపాల్ స్రవంతి పాల్గొని చిన్నప్పటి నుండే చిన్నారులకు ఇటువంటివి చేయించి వారికి బాగా అవగాహన అయ్యేవిధంగా బోధన చేయడం జరుగుతుందని తెలిపారు.

## అధిక ధరలకు ఎరువులు విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు జిల్లా పాలనాధికారి



**వాంకిడి జులై 2(తెలంగాణ పత్రిక) :**మండల కేంద్రంలోని రైతులకు విత్తనాలు, ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా పాలనాధికారి వెంకటేష్ ధోత్రే గారు అన్నారు. బుధవారం వాంకిడి లోని విత్తనాల ఎరువుల దుకాణాల్లో తనిఖీలు నిర్వహించారు. ఓ విత్తనాల,ఎరువుల దుకాణంలో స్టాక్ రిజిస్టర్ ఇతర రిజిస్టర్ లను ఆయన పరిశీలించారు . రైతులకు ప్రభుత్వం గుర్తింపు కలిగిన విత్తనాలు, ఎరువులు నిర్దేశించిన ధరలకు మాత్రమే విక్రయించాలని మండల దుకాణదారులకు ఆయన నిర్దేశించారు. తనిఖీల్లో పాలనాధికారి తో పాటు మండల వ్యవసాయ అధికారి గోపికాంత్ గారు,తహశీల్దార్ డి కవిత గారు. ఏ ఈ ఓ లు, తదితరులు పాల్గొన్నారు.

## దాతల సహకారంతో పాఠశాల విద్యార్థులకు బ్యాగుల పంపిణీ



★ ఎన్. శంకర్,మండల విద్యాధికారి, సదాశివపేట మండలం



**సదాశివపేట, జూన్ 2, (తెలంగాణ పత్రిక ) :**బుధవారం సదాశివపేట మండలంలోని నందికంది ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు గ్రామ మాజీ ఎంపీటీసీ జయశ్రీ-శ్రీనివాస్ లు ఉచితంగా స్కూల్ బ్యాగులు పంపిణీ చేయడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు. పాఠశాలలో ముందుగా వనమహోత్సవం భాగంగా మొక్కలు నాటడం జరిగిందని, అనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు స్కూలు బ్యాగులు అందించి, విద్యాభివృద్ధికి తనవంతు సహకారం అందించిన జయశ్రీ శ్రీనివాస్ లకు ధన్యవాదాలు తెలుపడం జరిగింది, ఇదేవిధంగా మండలంలోని గ్రామాల వారీగా ప్రభుత్వ పాఠశాలల చదివే పేద విద్యార్థులకు సహకారం అందించిడానికి దాతలు ముందుకు రావాలని తెలిపారు.

ఇట్టి కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్.ఎం వినయకుమార్, ఏఏపిసి చైర్ పర్సన్ హంసమ్మ, హెచ్.ఎం బసవయ్య, సిఆర్పిలు ఝాన్సీరాణి,రాజేశ్వర్, టీచర్స్ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.

## పూసల సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మ తల్లికి పూజలు నిర్వహించి వనభోజనాలు



**నర్సంపేట జులై 02 తెలంగాణపత్రిక :**వనభోజనాలకు పూసల సంఘం కులస్తులు చలపర్తి గ్రామంలో కుటుంబ సమేతంగా వెళ్లి పెద్దమ్మ తల్లి వద్ద పూజలు చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షులు ముదురుకోల కృష్ణ జిల్లా గౌరవ అధ్యక్షులు మధ్యబోయిన వెంకటేశ్వర్లు జిల్లా నాయకులు మద్దబోయిన ప్రశాంత్ మండల అధ్యక్షుడు ముదురుకోల కుమారస్వామి కుల పెద్దమనిషి బోశెట్టి సుధాకర్ ముదురుకోల రమేష్ బోశెట్టి రంజిత్ ముదురుకోల వెంకన్న, పట్టెం శ్రీనివాస్,రాజయ్య ,ముదురుకోల రాజు, అనిల్,శ్రావణ్, సురేష్, సామ్రాట్ ,అనిల్, హరీష్ ,అఖిల్ , రాకేష్, అక్షయ్, ఐలయ్య,నరేష్, సాయిరాం, విగ్నేష్, బిక్షపతి, రాజు, మహేష్, పిల్లి రాజు, పున్నం చంద్రుడు, రాజు, శ్రీను, రవి, సురేష్, సారయ్య, రమేష్ కుటుంబ సమేతంగా అందరూ పాల్గొన్నారు వనభోజనాలు విజయవంతం చేయడం జరిగింది.

## మండలంలో ఆర్ అండ్ బి శాఖ జాడ ఎక్కడ

★ బీటీ రోడ్డు గుంతలు ఆపై ప్రమాదాలు పట్టించుకోని వైనం
★ ప్రాణాల పోతున్న స్పందించని మండల ఏ ఈ
★ నిత్యం రద్దీ చెట్టుకొమ్మలే హెచ్చరిక బోర్డులు





**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జులై 2 (తెలంగాణ పత్రిక) :**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం లోని అన్నపరెడ్డిపల్లి మండల కేంద్రంలోని చెరువు కట్ట పక్కన ఆనుకొని ఉన్న కొత్తగూడెం రోడ్డులో భారీ గుంతల ఏర్పడి మనిషి ప్రాణాలను హరించి వేస్తున్న స్పందించాల్సిన శాఖ జాడలేదని చెప్పుకోవచ్చు మండల పరిధిలోని ఆర్ అండ్ బి శాఖ జాడ ఎక్కడ అనే పరిస్థితి ఏర్పడటం బీటీ రోడ్డు గుంతలుగా మారటం అనేక ప్రమాదాలు జరుగుతున్న పట్టించుకోని పరిస్థితి లేకపోవడం నిత్యం రద్దీ గా ఉండే ప్రాంతం కావడం కొందరు మానవ దృక్పథంతో చెట్టు కొమ్మలను హెచ్చరిక బోర్డులుగా మార్చడం అందర్నీ ఆశ్చర్యకరాన్ని గురిచేస్తుంది ఇప్పటివరకు అనేక యాక్సిడెంట్లు ప్రాణాలు కోల్పోవడం వంటి సంఘటనలు తరచూ జరుగుతున్న కనీసం హెచ్చరిక బోర్డులను సైతం ఆర్ అండ్ బి శాఖ మరిచారని కాంట్రాక్టర్ల కు భజన చేయడమే తప్ప ప్రజల భద్రతను కాపాడే పరిస్థితి ఆర్ అండ్ బి శాఖకు లేదంటూ భారీ స్థాయిలో విమర్శలు కొనసాగుతున్నాయి ఏది ఏమైనా అన్నపరెడ్డిపల్లి పట్టణ సమీపంలో జరుగుతున్న అధికారుల నిర్లక్ష్యం పట్ల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని వర్షాలు మొదలవడంతో గుంత మరింత పెరిగి వెడల్పుగా మారి రాత్రి సమయంలో తిరిగే టూ వీలర్ లో కానీ ఫోర్ వీలర్లు కానీ తరచు ప్రమాదాల బారిన పడే అవకాశం నిత్యం కొనసాగుతూనే ఉందని తక్షణమే మరమ్మతులు చేసి గుంటలను పూడిస్తే ప్రజల ప్రాణాలు పోకుండా కాస్తంత నివారణ చర్యలు చేపట్టినట్లు ఉంటుందని పాదచారులు సైతం కోరుతున్నారు. అన్నపరెడ్డిపల్లి పట్టణ సమీపంలో ఆర్ అండ్ బి శాఖ సంబంధించిన అధికార యంత్రాంగం అసలు ఉన్నదా ! లేకుండానే నెలసరి లక్షల రూపాయలు జీతాలు పొందుతున్నారా ? విధినిర్వాహన ఎక్కడ ? సంబంధిత శాఖ ఉన్నట్లయితే ప్రజలు ప్రాణాలు పోతున్న ఎందుకు స్పందించరు వంటి సందేహాలు సైతం అన్నపురెడ్డి పల్లె ప్రజలు లేవనెత్తుతున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఇటువంటి ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు కానీ గుంతల మరమ్మతులు గాని తక్షణమే చేపట్టే కార్యక్రమం కొనసాగించాలని పట్టణవాసులు కోరుకుంటున్నారు.

## 15 సంవత్సరాల తర్వాత తెరుచుకున్న సర్కార్ బడి



★ ప్రభుత్వ పాఠశాలల పై ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ప్రత్యేక దృష్టి

**తెలంగాణ పత్రిక జూలై 2 దండేపల్లి :**దండేపల్లి మండలం కొత్త మామిడిపల్లి గ్రామంలో గత 15 సంవత్సరాల క్రితం మూతబడిన సర్కార్ బడి బుధవారం పున ప్రారంభించడం జరిగింది. గ్రామస్తులు అంత ఏకమై మరల ఈ గ్రామంలో పాఠశాల పున ప్రారంభించాలని అధికారుల దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించి పాఠశాలను ప్రారంభించినారు గ్రామంలో ఉన్న నిరుపేద మధ్యతరగతి కుటుంబాల నుండి వచ్చే బడి పిల్లలు ఈ అవకాశాన్ని వినియోగించుకుంటున్నారు. ప్రజాపాలన కాంగ్రెస్ ప్రభుత్వం సర్కార్ బడిలో నాణ్యమైన భోజనం మౌలిక వసతులు మంచి విద్యను అందిస్తుంది మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి ఈ నియోజకవర్గంలో పెట్టడం తో ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరుగుతుంది వారి స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని కొత్త మామిడిపల్లిలో సర్కర్ బడి ప్రారంభించడం జరిగిందని గ్రామస్తులు తెలిపారు., ఈ కార్యక్రమంలో ఎంఈఓ దుర్గం చిన్నయ్య ఎస్సై తాసిన్ఉద్దీన్ జెడ్పిటిసి గడ్డం నాగరాణి. త్రిమూర్తి సర్పంచ్ గడ్డం రాజయ్య .గడ్డం రామచందర్ . బత్తుల రమేష్ అక్కల కృష్ణ తదితరులు పాల్గొన్నారు,,

## దాడికి పాల్పడ్డ ఇద్దరి వ్యక్తుల రిమాండ్



**రాయికల్ జూలై 2 (తెలంగాణ ప్రతిక):** జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని ఇటీవల ఇద్దరి యువకులపై దాడికి పాల్పడిన నిందితులైన పట్టణానికి చెందిన ఎల్ల అనిల్ కుమార్, పైడిమర్రి శ్రావణ్ అనే ఇద్దరిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ సుధీర్ రావు తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు నిందితులపై హత్యాయత్నం కేసు నమోదు చేసి అరెస్టు చేసి రిమాండ్ తరలించినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## శిథిలావస్థకు చేరిన ఆధార్ కేంద్రం

★ బిల్డింగ్ పెచ్చులు రాలిపోతున్న పట్టించుకునే నాథుడే లేడు
★ గదిలో చేరిన వర్షపు నీటితో విధులకు ఆటంకాలు



**మణుగూరు జులై 2/ తెలంగాణ పత్రిక న్యూస్ :**మణుగూరు ప్రభుత్వ ఆధార్ కేంద్రంలో వర్షపు నీరు చేరి విధులకు తీవ్ర ఆటంకాలు ఎదురవుతున్నాయి. ఈ సందర్భంగా వర్షాకాలం ప్రారంభం కావడంతో బిల్డింగ్ పైన పగులు ఏర్పడి గదిలోకి నీరు చేరడంతో ఎలక్ట్రానిక్ పరికరాలు తడిసి ముద్దయి షార్ట్ సర్క్యూట్ కారణంతో తీవ్ర ప్రమాదం ఏర్పడే అవకాశాలు ఉన్నాయి. గతంలో ప్రభుత్వ ఆధార్ కేంద్రానికి వచ్చిన వినియోగదారులపై బిల్డింగ్ పై పెచ్చులు రాలి తలలు పగిలిన సంఘటనలకు కూడా ఉన్నాయి. గదిలో గచ్చు అక్కడక్కడ పగిలి రాళ్లు పైకి తేలడంతో లోనికి వచ్చే కస్టమర్లకు కాళ్లకు దెబ్బలు తగిలిన సందర్భాలు కూడా ఉన్నాయి. కూతబెట్టి దూరంలో తాసిల్దార్ ఆఫీస్, ఆధార్ కేంద్రం ఎదురుగానే పోలీస్ స్టేషన్, ఎండిఓ ఆఫీస్ కు పక్కనే ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం, ఇవన్నీ ఉన్న సంబంధిత అధికారులు ప్రభుత్వ ఆధార్ కార్యాలయం వైపు కనీసం చూడకుండా ఉండడం ఆశ్చర్యకరం. శిథిలావస్థకు చేరిన ఆ బిల్డింగు ఏ క్షణాలను కోరుతుందో తెలియని పరిస్థితి. ప్రాణనష్టం జరిగితేనే సమస్యకు పరిషా ్కరం ఏర్పడుతుందా అప్పటివరకు ఆధార్ కేంద్రాన్ని పట్టించుకునే వారే లేరా అన్నది కస్టమర్లకు అంతు చిక్కని సమస్యగా మారింది. గదిలో వర్షపు నీరు వచ్చి చేరిన కూడా అందులోనే ఆధార్ సేవలు నిర్వహిస్తున్న నిర్వాహకులు. ఆధార్ కేంద్రంలోకి వెళ్లాలంటేనే భయభ్రాం తులకు గురవుతున్న కస్టమర్లు, ఆధార్ కేంద్రానికి



ప్రత్యామ్నాయ బిల్డింగు అయినా ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు. గత ఏడాది క్రితం అధికారులు మీసేవ కేంద్రాన్ని వేరే ప్రదేశానికి మార్చడం జరుగు తుందని హామీ ఇచ్చారు. కానీ ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ చొరవతో ఆధార్ కేంద్రంకు పక్క బిల్డింగు నిర్మాణం ఏర్పాటు చేయించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఎస్సై రమాకాంత్ కి శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ నాయకులు



**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జులై 2 :**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట ఎస్సైగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన రమాకాంత్ ని బుధవారం రోజున మండల బిఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ గౌరీనేని నారాయణరావు, మండల అధ్యక్షులు పాపగారి వెంకటస్వామి గౌడ్,గంభీరావుపేట పట్టణ అధ్యక్షులు పెద్దవేని వెంకటి యాదవ్, మాజీ ఎంపీటీసీలు గోగు లింగం యాదవ్, ఏగదండి స్వామి,సీనియర్ సిటిజన్ మండల అధ్యక్షులు బార ధనరాజ్, మైనార్టీ మండల అధ్యక్షులు యం ఏ వహీద్ తదితరులు ఉన్నారు

## ఘనంగా శ్రీ పోచ్చమ్మ తల్లి విగ్రహా ప్రతిష్ట





**రాయికల్ జూలై 2(తెలంగాణ ప్రతిక):**జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని కేశవ నగర్ లో బుధవారం వేద పండితులు మునుగోటి సత్యనారాయణ శర్మ ,మంగోళి సతీష్ శర్మ, మునుగోటి భరత్ శర్మ ,సాయి సుధీర్ శర్మ మంత్రోచ్చరణలుచే అంగరంగ వైభవంగా శ్రీ పోచమ్మ తల్లి విగ్రహ పునః ప్రతిష్ట మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా జరిపారు .సుగంధ పువ్వులతో అమ్మవారి ని అలంకరించగా ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదం మరియు మహా అన్న ప్రసాదన్న వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అమ్మవారి విగ్రహ దాత గంట్యాల ప్రసాద్- వరలక్ష్మి, గంట్యాల ప్రవీణ్ - లక్ష్మిశ్రీ, కేశవ్ నగర్ వాసులు మరియు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తొలకరి జల్లులతో పులకరించిన రైతన్న

★ వ్యవసాయ పనులలో నిమగ్నమైన రైతులు
★ గంభీరావుపేట తెలంగాణ పత్రిక జులై 2





**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూలై 2 :**రాజన్న సిరిసిల్ల గంభీరావుపేట మండలంలో రైతులు పూర్తిగా వరి ధాన్యం పండిస్తారు వర్షాల కోసం ఆకాశం వైపు నిరాశతో ఎదురుచూస్తున్న రైతులకు గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలు రైతు ముఖాల్లో ఆనందం కనబడుతుంది గడిచిన నెల రోజుల నుంచి వర్షాలు లేకపోవడంతో రైతులు దిగులు చెందారు నారు పోయడానికి కూడా వెనకడుగు వేసినా రైతులు ఈ రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. ఇలాగే వర్షాలు పడి పంటలు బాగా పండాలని రైతులు కోరుతున్నారు.

## సమాజానికి సేవ చేయడం ఎంతో గర్వకారణం

★ అక్కన్నపేట ఎంఈఓ రంగనాయక్
★ సోదరుని జ్ఞాపకార్థం మధ్యాహ్న భోజనానికి ప్లేట్లు వితరణ చేసిన హెడ్ కానిస్టేబుల్ మొగిలి నాయక్



**అక్కన్నపేట జూలై 2 (తెలంగాణ పత్రిక) :**సమాజంలో సేవ చేయాలనే గుణం చాలా గొప్పదని ఆ సేవ నలుగురికి ఉపయోగపడేలా ఉండాలని అక్కన్న పేట మండల విద్యాధికారి గుగులోతు రంగా నాయక్ అన్నారు. బుధవారం అక్కన్నపేట మండల పరిధిలోని మోతకులు పల్లె మండల పరిషత్ పాఠశాలలో స్టీల్ ప్లేట్లను విద్యార్థులకు పంపిణీ చేశారు. పెద్దతండా గ్రామానికి చెందిన గుగులోతు కాళిదాస్ విద్యుత్ శాఖలో పనిచేస్తూ గత సంవత్సరం ఆకస్మిక మరణం పొందడంతో అతని జ్ఞాపకార్థం సోదరుడు హుస్నాబాద్ పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న మొగిలి నాయక్, సుజాత దంపతులు విద్యార్థులకు 75 స్టీల్ ప్లేట్లను పంపిణీ చేసి తమ ఉదారతను చాటుకున్నారు. అనంతరం మొగిలినాయకను పాఠశాల సిబ్బంది శాలువతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా అక్కన్నపేట ఎంఈఓ రంగనాయక్, ఎం పీ పీ ఎస్ మల్లంపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బానోత్ సర్వన్ నాయక్ ,మాజీ సర్పంచ్ గొర్ల కుమార్ ,వేల్పుగొండ రవీందర్ కొలిపాక అశోక్, పంచాయతీ కార్యదర్శి జాటోత్ రవీందర్, పూర్వ విద్యార్థి ఈక్య నాయక్ ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుగులోతు శంకర్,ఉపాధ్యాయులు లావుడ్య గోపి ,శ్రీనివాస్ ,రఫీ , మరియు ప్రీ ప్రైమరీ టీచర్ భార్గవి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి తెలంగాణ రాష్ట్ర శాఖ నూతన అధ్యక్షుడిగా

★ నరపరాజు రామచంద్ర రావు



**బోయినిపల్లి(తెలంగాణ పత్రిక,జులై, 02) :**
రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకత్వం ప్రారంభించిన సంస్థాగత సంఘటన పర్వ కార్యక్రమ నేపథ్యంలో భాగంగా భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర శాఖ అధ్యక్షులుగా నూతనంగా నియమింపబడిన నరపరాజు రామచంద్ర రావు,కి భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు ఎడపల్లి పరుశరాములు, సారథ్యంలో బాణాసంచా పేల్చి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు చేసుకోని శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది .ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ... విద్యార్థి నాయకుడి గా, సీనియర్ న్యాయవాది గా, శాసన మండలి సభ్యుని గా, ప్రస్థానం సాగించి, పేద ప్రజల కోసం అహర్నిషలు శ్రమించే పోరాట యోధుడు నరపరాజు రామచంద్ర రావు,ను భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర శాఖ నూతన అధ్యక్షుడిగా నియమించడం హర్షనీయమని తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉదాహరి నరసింహాచారి, మాజీ మండల అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి , మండల సీనియర్ నాయకులు బొంగోని అశోక్ గౌడ్, కొండం శ్రీనివాస్ రెడ్డి, జువ్వెంతుల శ్రీనివాస్ రెడ్డి ,కొనుకటి హరీశ్,శరత్, గంగాధర్ చారి, సారంపల్లి రాజు, సుంకపాక ప్రభు, చిలుముల రమేష్, కందారపు వెంకటేష్, కళ్యాణం అనిల్, సింగరి వెంకటేష్, సాయికుమార్, రజనీకాంత్, పసికంటి వెంకటేష్ , రేగుల రమేష్, నవీన్ , సావన్ పెల్లి అనిల్, పబ్బాల వినోద్ ,రాచర్ల రాజేశం, ధర్మేంద్ర, కార్తిక్,ఆనంద్, నాయకులు , కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారులి.

RNI No. APTEL/2008/23088
తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్



## కీర్తిశేషులు ఎడమల మల్లారెడ్డి స్మారకార్థం



**గొల్లపల్లి జూలై 02 తెలంగాణ పత్రిక :**గొల్లపల్లి మండలం లోని శంకర్రావుపేట వాస్తవ్యులు కీర్తిశేషులు ఎడమల ఎల్లారెడ్డి స్మారకార్థం, అమెరికాలో సాఫ్ట్వేర్ ఇంజనీర్గా పనిచేస్తున్న మనవడు ఎడమల భోజేందర్ రెడ్డి తాను చదువుకున్న మల్లన్న పేట ఉన్నత పాఠశాల పైన మమకారంతో, గత సంవత్సరం 10వ తరగతి పరీక్షా ఫలితాలలో మల్లన్న పేట ఉన్నత పాఠశాలలో 544 మార్కులు సాధించి పాఠశాలలో మొదటి స్థానంలో నిలిచిన లక్కాకుల వైష్ణవికి 10,000/- రూపాయలు, మరియు 542 మార్కులతో రెండవ స్థానం సాధించిన చందనకు 5,000/- రూపాయలు ఇద్దరు విద్యార్థినిలకు ప్రోత్సాహకంగా అందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాళ్ళ అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల చదువుకు పేదరికం ఎప్పటికీ అడ్డు కారాదు అన్నారు. ఎడమల భోజేందర్ రెడ్డి అందించిన నగదు ప్రోత్సాహకం విద్యార్థులలో ఆత్మవిశ్వాసం నింపుతూ భవిష్యత్తులో తాము ఇంకా బాగా చదువుకోవాలనే తపన పెరుగుతుందన్నారు. గత మూడు సంవత్సరాల నుండి భోజేందర్ రెడ్డి మలన్నపేట పాఠశాలలో పదవ తరగతిలో అత్యున్నత మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు ఇదే విధంగా నగదు బహుమతి అందిస్తున్నారు అని తెలిపారు. ఈ సందర్భంగా భోజేందర్ రెడ్డి కి మరియు వారి కుటుంబ సభ్యులకు పాఠశాల పక్షాన ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో శంకర్రావుపేట గ్రామ మాజీ సర్పంచ్ తిరుపతి రెడ్డి, వారి బంధువులు మల్లారెడ్డి , కిషోర్, ఉపాధ్యాయులు కర్ణాకర్, రాజేశం, హరికృష్ణ, సత్య, రవీందర్, చంద్రశేఖర్, శరత్ చందర్, విజయ, ప్రకాష్, స్రవంతి, నందయ్య, రాజనర్సయ్య పాల్గొన్నారు

## నిజామాబాద్ కేర్ డిగ్రీ కళాశాలలో ప్రాంగణ నియామకాలకు అనుహ్య స్పందన



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూలై 02 :**నిజామాబాద్ నగరంలోని కేర్ డిగ్రీ కళాశాలలో మ్యాజిక్ బస్సు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాకు ఉద్యోగార్థుల నుండి అనూహ్య స్పందన వచ్చింది. దాదాపు 300 మంది ఇంటర్వ్యూలకు హాజరు కాగా అందులో నుండి దాదాపు 40 మందిని వివిధ ఉద్యోగాలకు సెలెక్ట్ చేయడం జరిగిందని కళాశాల డైరెక్టర్ నరాల సుధాకర్ తెలిపారు. ఇంటర్వ్యూలో వరుణ్ మోటార్స్, వైసిస్ క్లౌడ్ టెక్నాలజీస్,ముత్తూట్ ఫైనాన్స్, అపోలో ఫార్మసీ, 3జిఆర్ సర్వీసెస్,2050 హెల్త్ కేర్ సర్వీసెస్,హెచ్ డి బి ఫైనాన్షియల్ సర్వీసెస్ తదితర కంపెనీలు పాల్గొన్నాయి. మ్యాజిక్ బస్సు ఫౌండేషన్ నుండి రమేష్,నరేష్ లు ఈ జాబ్ మేళాను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ నరాల సుధాకర్ తో పాటు కళాశాల ప్రిన్సిపాల్ బాలకృష్,నరేష్,శంకర్, సందేష్,సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 16 నుంచి 21 వరకు దుర్గమ్మ జాతర బోనాల ఊరేగింపు

**సంగారెడ్డి జూలై 2 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :**సంగారెడ్డి పట్టణంలోని పాత బస్టాండ్ తాళ్లపల్లి రోడ్డులో దుర్గమ్మ జాతర ఏర్పాట్లను బుధవారం టి జి ఐ సి చైర్పర్సన్ నిర్మల జగ్గారెడ్డి పరిశీలించారు. ప్రతి సంవత్సరం జగ్గారెడ్డి ఆధ్వర్యంలో దుర్గమ్మ జాతరకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తూ వస్తున్నారు అందులో భాగంగా దుర్గమ్మ జాతర ఏర్పాట్లను కాంగ్రెస్ చేనులతో కలిసి నిర్మల జగ్గరెడ్డి పరిశీలించారు. ఈనెల 16వ తేదీ నుంచి 21 తేదీ వరకు దుర్గమ్మ తల్లి జాతర బోనాల ఊరేగింపు ఉంటుందని ఆమె తెలిపారు. ఊరు వాడ గల్లి అందరూ కలిసి చేసుకోవలసిన దుర్గమ్మ తల్లి జాతరను బోనాలను ఊరేగింపుగా ప్రశాంతంగా వాతావరణం లో జరుపుకోవాలని ఆమె తెలిపారు. ఈ సంవత్సరం పాత బస్టాండ్ తాళ్లపల్లి రోడ్డు దుర్గమ్మ జాతర ఏర్పాట్లు నిర్మల జగ్గరెడ్డి ఆధీనంలో జరుగుతాయని ఆమె తెలిపారు.



## నూతన దక్షిణ కోస్తా రైల్వే మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ సిహెచ్ శంకర్ రావు



**సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూలై 02 తెలంగాణ పత్రిక :** విశాఖపట్నం కేంద్రంగా నూతనంగా ఏర్పాటు అయిన సౌత్ కోస్టల్ రైల్వే జోన్ ఏర్పాటు నేపథ్యంలో ఆల్ ఇండియా రైల్వే మెన్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శివగోపాల్ మీశ్రా ఆధ్వర్యంలో శ్రామిక్ యూనియన్ ,మజ్దూర్ యూనియన్ ప్రతినిధుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన జోన్ లో విలీనం అయిన ప్రాంతాల ప్రతినిధులు హాజరై ఇప్పటికే ఏఐఆర్ఎఫ్ కోశాధికారిగా, మజ్దూర్ యూనియన్ జనరల్ సెక్రటరీగా డాక్టర్ శంకర్ రావును సేవలాందిస్తున్న నూతన జోన్ ప్రధాన కార్యదర్శి ఏకగ్రీవంగా ఎన్నుకున్న అయన ఎంపిక పట్ల సికింద్రాబాద్ డివిజన్ సెక్రటరీ కామ్రేడ్ రవీందర్ హర్షం వ్యక్తం చేస్తూ సుధీర్ఘ కాలం కార్మికోద్యంలో పని చేస్తున్న డాక్టర్ శంకర్ రావు నూతన జోన్ మొట్ట మొదటి ప్రధాన కార్యదర్శి గా ఎన్నిక కావడం,కార్మిక లోకానికి అదృష్టం అన్ని తెలియజేస్తూ డాక్టర్ సిహెచ్ శంకర్ రావుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో డివిజనల్ ప్రెసిడెంట్ ఖాజాబాబ,అసిస్టెంట్
డివిజనల్ సెక్రటరీ చిలుకుస్వామి,శ్రీనివాస్, నాగలక్ష్మి, రమేష్, కోశాధికారి
నర్సింహా రెడ్డి, జోనల్ వర్కింగ్ కమిటీ సభ్యులు బచ్చలి శ్రీనివాస్ తదితరులు పాల్గొని వర్షం వ్యక్తం చేశారు..

## పార్టీ విధేయులకే అధ్యక్ష బాధ్యతలు



★ నూతన అధ్యక్షులకి శుభాకాంక్షలు తెలిపిన సదానంద గౌడ్

**గజ్వేల్, జులై 02,(తెలంగాణ పత్రిక):**పార్టీ విధేయులకే రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు అప్పగించడం బీజేపీ పార్టీకే సాధ్యమని బీజేపీ సీనియర్ నాయకులు సదానంద గౌడ్ అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల నుంచి కొత్తగా ఎన్నిక అయినా బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలిపారు. యువత, ప్రజలు, రైతులు ప్రపంచంలో అతి పెద్ద పార్టీ అయినా బిజెపి పార్టీ వైపు ఉన్నారన్నారు. కావున రెండు రాష్టాలలో పార్టీనీ అన్ని ఎన్నికలలో విజయం దిశగా పార్టీ నీ గెలిపించాలన్నారు. రానున్న స్థానిక ఎన్నికలలో పార్టీని మండలం లో గెలుపు దిశగా నడిపించాలన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా సీనియర్ నాయకులు గౌరారం కృష్ణ, దొంతి సత్తయ్య, చందు, విహెచ్పి మండల అధ్యక్షులు నంద కిషోర్ శర్మ, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీలో దడ పుట్టిస్తున్న ఫైనాన్స్ దందాలు

★ అధిక వడ్డీలు లేకుంటే ఇల్లు స్వాధీనాలు
★ మనిషి అవసరాన్ని బట్టి వసూళ్లకు ప్రయత్నం
★ వడ్డీలు కట్టని యెడల కోర్కెలు తీర్చాలంటూ ఆంక్షలు
★ హద్దులు దాటి పోతున్న అక్రమ వడ్డీ వ్యాపారాలు







**అశ్వారావుపేట జూలై 2 (తెలంగాణ పత్రిక) :**ఏజెన్సీ ప్రాంతాల్లో ఫైనల్స్ బాబుల దందాలు దడ పుట్టిస్తున్నాయి. అధిక వడ్డీలు వసూళ్లకు పాల్పడుతూ అవసరాన్ని బట్టి ఇళ్లను సైతం స్వాధీనం చేసుకునే ఘటనలు చోటు చేసుకుంటున్నాయి కిస్తీలు కట్టని యెడల మహిళలు అనే చూడకుండా కోర్కెలను సైతం తీర్చాలంటూ ఆంక్షలు పెడతం మండలంలో సంచలన సృష్టిస్తుంది వీరు ఆగడాలు హద్దులు దాటి పోవటమే కాకుండా ప్రాణాలను సైతం విడిచిపెడుతున్న ఘటనలు లేకపోలేదు ఇటువంటి విధానాన్ని ఏజెన్సీలో కొందరు అనుసరిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలోని వినాయకపురం తిరుమల కుంట రెడ్డిగూడెం రామన్నగూడెం నారాయణపురం కావుడుగుడ్ల కంట్లం వంటి గ్రామీణ ప్రాంతాల్లో కొందరు బడాబాబులు వ్యవసాయం పేరుతో వడ్డీల వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. ఇటువంటి పరిస్థితులలో ఆయా గ్రామాల్లో నివసిస్తున్న గిరిజనలు తమ అవసరాలను బట్టి అప్పు తీసుకోవడం తిరిగి చెల్లించటం నిత్యం కొనసాగుతూనే ఉంటాయి కానీ కొన్ని ప్రాంతాల్లో కొందరు రహస్య వడ్డీ వ్యాపారాలు కొనసాగిస్తున్నామని ప్రచారం కొనసాగించి ప్రారంభం దిశలో వడ్డీ కేవలం నూటికి రెండు రూపాయల నుండి మూడు రూపాయల మాత్రమే అంటూ నమ్మబలికి చివరి దిశలో పది రూపాయల మేరకు వసూలు చేయడం అసలు కట్టలేక వడ్డీలకే చెల్లుబాటు కావడం మండలంలో సంచలన సృష్టిస్తుంది అంతేకాకుండా వ్యవసాయ పంటలను సైతం రైతుల ద్వారా సేద్యం చేయించి రేటు అధికంగా ఉంటే తనే కొనుగోలు చేసి వడ్డీలు కట్టించుకోవడం రైతుల పండించిన పంటకు గిట్టుబాటు ధర లేనియెడల పంటను రైతునే విక్రయాలు జరుపుకోవాలని తెలియజేసి తదుపరి అధిక మొత్తంలో అసలు వడ్డీలను గుంజుతున్నారు కొన్ని సందర్భంలో కొందరు తీసుకున్న ఫైనాన్స్ కట్టని యెడల ఇల్లు చివరికి మహిళలను సైతం కోర్కెలను తీర్చాలంటూ బెదిరింపులకు పాల్పడుతున్నట్లు తెలుస్తుందిఅవసరాన్ని బట్టి అధిక వడ్డీల బాదుడుప్రస్తుత పరిస్థితుల్లో డబ్బు ఏ పరిస్థితికైనా దారితీస్తోందన్నట్లుగా ఏజెన్సీ ప్రాంతంలో సగటు మనిషి అవసరం మరో వ్యక్తికి ఆదాయాన్ని సమకూర్చే వ్యాపారం లాగా ఫైనల్స్ వడ్డీ వ్యాపారాలు కొనసాగుతున్నాయి ఇటువంటి సందర్భంలో అవసరాన్ని బట్టి ప్రారంభం దిశలో తక్కువ వడ్డీ అని అంటగట్టి చివరిదిశలు అధిక మొత్తంలో వసూలు చేయడం సర్వసాధారణమైంది అంతేకాకుండా తీసుకున్న ధనాన్ని వ్యక్తి కట్టని యెడల ఒప్పందాల పత్రాలపై సంతకాలు సేకరణ చేసి తమకు నచ్చిన రీతిలో అంకెలను జతచేసి భారీగా అసలు వడ్డీలను వసూలు చేయటం సర్వసాధారణమైంది.గ్రామాల్లో తనిఖీలు నిర్వహిస్తే వందల్లో ఒప్పంద పత్రాలుఏజెన్సీ ప్రాంతాలైన వినాయకపురం నారాయణపురం ఆసుపాక అనంతారం రామన్నగూడెం కంట్లం కన్నాయిగూడెం వంటి ప్రాంతాలలో గిరిజన రైతులు ఫైనల్స్ కంపెనీలకు అనేక ఒప్పందాల పత్రాలను సమర్పించుకున్న సంఘటనలు అనేకంగా ఉన్నాయి ఏజెన్సీ ప్రాంతాల్లో అక్రమంగా నడుపుతున్న వడ్డీ వ్యాపారస్తుల ఇళ్లల్లో తనిఖీలు నిర్వహిస్తే పదుల సంఖ్య నుండి వందల సంఖ్య మేరకు పెరిగే అవకాశం ఉంటుంది అంతేకాకుండా నగదును సైతం తాకట్టు పెట్టుకొని వ్యాపారాలు సైతం అనధికారకంగా కొనసాగిస్తున్నారు.తీసుకున్న రుణానికి వడ్డీ కట్టని యెడల కోర్కెలు సైతం తీర్చాల్సిందేనా!భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలోని వినాయకపురం గ్రామంలోని ఓ బడా రైతు దగ్గర వడ్డీ వ్యాపారస్తులు తీసుకున్న రుణానికి వడ్డీ కట్టని యెడల మగులను సైతం కోర్కలను తీర్చాల్సిందే అంటూ ఆంక్షలు పెట్టడం గ్రామంలో సంచలన సృష్టిస్తుంది పంట రుణాల నిమిత్తం ఫైనాన్స్ కుబేరుల వద్ద ఇంటి యజమాని అప్పు తీసుకొని ప్రమాదవశాత్తు మరణించిన తెమ్మట తీసుకున్న రుణాన్ని చెల్లించిన యెడల వడ్డీ వ్యాపారస్తులు మగువలను అనేక రకాలుగా సంబోధించటం సభ్య పదజాలతో అవమానించిన వంటి సందర్భాలు అనేకంగా దర్శనమిస్తుంటాయి. ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి అశ్వారావుపేట మండల పరిధిలోని ఉన్న ఏజెన్సీ గ్రామాల్లో అక్రమంగా వడ్డీ ఫైనాన్స్ కుబేరులపై తక్షణమే దాడులు నిర్వహించాలని ఒప్పంద పత్రాలను స్వాధీనం చేసుకొని అమాయక ప్రజలకు విముక్తి కలిగే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మండల వాసులు కోరుకుంటున్నారు

## బాల కార్మిక వ్యవస్థను సమిష్టి కృషితో పూర్తిగా రూపుమాపుదాం

★ బాలల బాల్యం బడులకు అంకితం
★ నెల పాటు జిల్లాలో ఆపరేషన్ ముస్కాన్ కొనసాగనున్న కార్యక్రమాలు
★ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్

**తెలంగాణ పత్రిక-బోథ్ ఆదిలాబాద్ ఆర్సీ-జులై 02 :-** ఆదిలాబాద్ జిల్లాలో బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించడానికి అన్ని శాఖల సమన్వయం ఎంతగానో ఉపయోగపడుతుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలియజేశారు. బాలల బాల్యం బడులకు అంకితం కావాలని, బాలలు కార్మికులుగా, కర్షకులుగా కొనసాగరాదని తెలిపారు. చట్ట వ్యతిరేకంగా బాలలను పనులలో ఉంచుతున్న హోటల్లు, పెట్రోల్ బంకులు, ఇటుక బట్టీలు, దుకాణాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ కేసులు నమోదు చేయాలని సూచించారు. చట్ట వ్యతిరేకంగా బాలలను పిల్లలను కార్మికులుగా వినియోగిస్తున్న వారిపై కఠినంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. ప్రతిరోజు ప్రతి ఒక్క ప్రదేశంలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహిస్తూ బాల కార్మికులను నిర్మూలించాలని సూచించారు. ముఖ్యంగా పట్టణంలో యాచకులుగా ఉన్న చిన్నారులకు పట్ల ప్రత్యేకంగా వ్యవహరిస్తూ వారిని సంక్షేమ గృహాలకు లేదా బడులకు తరలించాలని సూచించారు. అదేవిధంగా గ్రామీణ ప్రాంతాలలోని ఆదివాసి ప్రజల పట్ల ప్రత్యేకంగా వ్యవహరిస్తూ వారి పిల్లలు బాల కార్మికులుగా ఉన్నట్లయితే తల్లిదండ్రులకు సరైన కౌన్సిలింగ్ ఇచ్చి వారిని బడిలో చేర్పించే విధంగా కృషి చేయాలని తెలిపారు. ముఖ్యంగా దాబాలలో ఎలాంటి పిల్లలు చిన్నారులు పనులలో ఉండకుండా పర్యవేక్షించాలని సూచించారు. సమిష్టి కృషితో విజయం సాధించవచ్చు అని బాల కార్మికుల వ్యవస్థను సమూలంగా శాశ్వతంగా నాశనం చేయవచ్చని ప్రతి ఒక్కరూ కృత నిశ్చయంతో పనిచేసి రాష్ట్ర పోలీసు వ్యవస్థకు సహకరించి ఉత్తమమైన ప్రతిభ కనబరచాలని తెలిపారు. అదేవిధంగా గత సంవత్సరం రక్షించిన పిల్లలను ప్రస్తుతంగా వారు ఎక్కడున్నారు వారి పరిస్థితి ఏంటి అనేది ఆరా తీయమని అధికారులకు సూచించారు. ప్రతి ఒక్క శాఖ పిల్లలు బడులకు వెళ్లే విధంగా బాధ్యతను వహించాలని తెలిపారు. జిల్లా పోలీస్ శాఖ తరపు నుండి సిసిఎస్ బృందం షీ టీం బృందం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఇద్దరు సిఐలతో కూడిన ముస్కాన్ బృందం సంసిద్ధంగా ఉంటూ బాల కార్మికుల వ్యవస్థను నాశనం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి సురేందర్ రావు, సిఐ లు ఎన్ చంద్రశేఖర్, గున్వంత్ రావు పద్మ, అంజమ్మ, జిల్లా సంక్షేమ అధికారి కే. మిల్కాసి డబ్ల్యూ సి చైర్మన్ వెంకట్ స్వామి సిడబ్ల్యుసి సభ్యులు సమీర్ ఖాన్, దశరథ్, డిసిపిఓ రాజేంద్రప్రసాద్, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్లు రాజలింగు, వినోద్ కుమార్, చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ సతీష్ కుమార్, ష్యూర్ ఎన్జీవో డిస్టిక్ కోఆర్డినేటర్ కె వినోద్, మహిత ఎన్జీవో ప్రతినిధి శ్రీకాంత్, చైల్డ్ హెల్ప్ లైన్, డిసిపియు సిబ్బంది ఉన్నారు.





## కోరుట్ల పట్టణంలో త్రిశక్తి మాత దేవాలయంలో వారాహి నవరాత్రి ఉత్సవాల భాగంగా అమ్మవారికి లక్ష పుష్పార్చన

**కోరుట్ల తెలంగాణ పత్రిక, జూలై 2 :**జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో గణేశ నవదుర్గ మండలి ఆధ్వర్యంలో త్రిశక్తి మాత దేవాలయంలో వారాహి నవరాత్రి ఉత్సవాలు నిరహిస్తున్నారు. ఇందులో భాగంగా వారాహి మాత కు మంగళవారం రాత్రి లక్ష పుష్పార్చన ఘనంగా నిర్వహించారు. వారాహి నవరాత్రులు ఆషాఢ మాసంలో 9 రోజుల పాటు జరుపుకునే ఒక ముఖ్యమైన పండుగ అని ఈ సమయంలో వారాహి దేవిని పూజించడం ద్వారా భక్తులు శత్రువుల నుండి రక్షణ పొందుతారని, కోరిన కోరికలు నెరవేరుతాయని నమ్ముతారు. ఈ నవరాత్రులు జూన్ 26 నుండి జూలై 4 వరకు జరుపుకుంటారు. వారాహి నవరాత్రుల ప్రత్యేకత ఏంటంటే శత్రువుల నుండి రక్షణ వారాహి దేవిని పూజించడం ద్వారా శత్రువుల నుండి దుష్ట శక్తుల నుండి రక్షణ లభిస్తుందని భక్తులు నమ్ముతారు. వారాహి దేవి అనుగ్రహంతో భక్తుల కోరిన కోరికలు నెరవేరుతాయని విశ్వసిస్తారు. ఆషాఢ మాసంలో వచ్చే ఈ నవరాత్రులు గుప్త నవరాత్రులలో భాగంగా జరుపుకుంటారని తెలిపారు.



గణేశ నవదుర్గ మండలి ప్రధాన కార్యదర్శి గజ్జల శంకర్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుండి వారాహి దేవి నవరాత్రులు జరుపుతున్నామని, కానీ ఈ సంవత్సరం నుండి ప్రత్యేకంగా అమ్మవారి విగ్రహం పెట్టి వారాహి పూజలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు.

వారాహి మాత నవరాత్రులు జరుపుకోవడం కోరుట్ల పట్టణంలో ఇదే మొదటి మొదటిసారి అని ప్రతిరోజు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. దసరా నవరాత్రులకు, వారాహి నవరాత్రులకు తేడా ఉంటుందని వారాహి నవరాత్రులను గుప్త నవరాత్రులు అంటారని, ఈ మాతకు రాత్రి వేళ పూజిస్తారని, వారాహి మాతకు రాత్రి వేళలో ధూపం, దీపం, నైవేద్యం అభిషేకం హెూమం ఉంటాయని, సూర్యాస్త సమయములో పూజ కార్యక్రమాలు జరుపుకుంటారని ఆయన తెలిపారు.

ఈకార్యక్రమంలో గణేశ నవదుర్గ మండలి గౌరవ అధ్యక్షులు కట్ట నారాయణ, అధ్యక్షులు కటుకం గణేష్, ప్రధాన కార్యదర్శి గజ్జల శంకర్, కోశాధికారి అదువాల ప్రభాకర్ కార్యవర్గ సభ్యులు గాజుల రమేష్, లక్కంపల్లి విజయ్, నవీన్ కార్యకర్తలు కటుకం గంగారాం, చింతకింది సత్యనారాయణ, కార్తీక్, ప్రవీణ్, రాము, కళ్యాణ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్స్ వెంటనే విడుదల చేయాలి

★ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్

**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జూలై 02 (తెలంగాణ పత్రిక) :**తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్స్ వెంటనే విడుదల చేయాలనీ పీ.డీ.ఎస్.యు చేపట్టిన రాష్ట్రవ్యాప్త 72గంటల బంద్ లో భాగంగా బుధవారం సిద్దిపేట జిల్లాలో ఉన్న పలు ప్రైవేటు డిగ్రీ, పీజీ, బీఈడీ, ప్రొఫెషనల్ కాలేజీలు స్వచ్ఛందంగా బంద్ పాటించాయి. తెరిచిన ఉన్న ఉస్మానియా యూనివర్సిటీ పీజీ సబ్ క్యాంపస్ మరియు ప్రభుత్వ డిగ్రీ,పీజీ కళాశాలలను తరగతులను బహిష్కరించి కళాశాల ఎదుట విద్యార్థులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా
పీ.డీ.ఎస్.యు సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు దేవులపల్లి రమేష్, ప్రధాన కార్యదర్శి గ్యార గణేష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఫీజు రియాంబర్స్మెంట్ బకాయిలు సుమారు ఏడువేల ఐదువందల కోట్ల రూపాయలు ఉన్నాయని తెలిపారు. బకాయిలు విడుదల చేయకపోవడం వల్ల రియాంబర్స్మెంట్ పథకం మీద ఆధారపడి చదువుకునే వేలాదిమంది విద్యార్థులు ఉన్నత విద్యను మధ్యలో విడిచి వెళుతున్నారని మరికొంతమంది ఉన్నత విద్యను అందుకోలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే అదునుగా భావించి అనేక ఉన్నత విద్యాసంస్థల యాజమాన్యాలు విపరీతమైన ఫీజులు పెంచి వసూలు చేస్తున్నట్లు ఆవేదన వ్యక్తంచేశారు. కాంగ్రెస్ హయాంలో తెచ్చిన ఈ పథకాన్ని నేడు అదే ప్రభుత్వం డబ్బులు చెల్లించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం సిగ్గుచేటని అన్నారు. దుబారా ఖర్చులకు దూరంగా ఉంటున్నామన్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందాల పోటీలను నిర్వహించి లక్షలాది రూపాయలు దుర్వినియోగం చేసిందని మండిపడ్డారు. ఇంజనీరింగ్ కళాశాలల యాజమాన్యాలు విపరీతంగా డొనేషన్ ఫీజులు వసూలు చేస్తున్నాయని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం వాటిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని, పెండింగ్ ఫీజు రియాంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ బకాయిలును చెల్లించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ నాయకులు శివ కుమార్, బన్నీ,ఆనంద్,రాజు తదితరులు పాల్గొన్నారు.






# 21 లక్షల 50 వేల ఎనిమిది వందల తొంబై విలువల మద్యం ధ్వంసం చేసిన అధికారులు

★ చింతల మానే పల్లి పోలీస్ స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్







**తెలంగాణ పత్రిక ( కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి ) :** తెలంగాణలో ఎమ్మెల్సీ ఎలక్షన్స్, మహారాష్ట్రలో అసెంబ్లీ ఎలక్షన్స్ సమయంలో గూడెం గ్రామ శివారు లలో నిల్వచేసిన 21 లక్షల 50 వేల ఎనిమిది వందల తొంబై రూపాయల విలువ గల మద్యాన్ని అధికారులు ధ్వంసం చేశారు. ఈ మద్యం పై విశ్వసనీయ సమాచారం ఆధారంగా స్వాధీనం చేసుకున్న అక్రమ మద్యాన్నీ ఆదిలాబాద్ జిల్లా ఎక్సైజ్ కమీషనర్ ఆదేశాల మేరకు 2025 ప్రకారం,జిల్లా ఎస్పీ శ్రీ కాంతిలాల్ పాటిల్ ఆధ్వర్యలో, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్, రెవెన్యూ పంచుల స్థానిక పోలీసుల సమక్షంలో 21లక్షల, 50వేల890 విలువైన మద్యాన్ని, వీడియో రికార్డింగ్ చేయిస్తూ పూర్తిగా ధ్వంసం చేసారు . అనంతరం పోలీస్ స్టేషన్ అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తించే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు.
ఈ కార్యక్రమంలో కాగజ్నగర్ డీఎస్పీ రామానుజన్ ,కౌటాల సిఐ రమేష్ , ఎక్సైజ్ సూపరింటెండెంట్ జ్యోతి కిరణ్,ఎక్సైజ్ సిఐ రవి, ఎస్సై నరేష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# జోన్ 2 బాసర లెవల్ పోలీస్ డ్యూటీ మీట్ 2025 కార్యక్రమంను ప్రారంభించిన పోలీస్ కమీషనర్





**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూలై 2:** పోలీస్ విధినిర్వహణలో సామర్థ్యం పెంచడానికి తెలంగాణా రాష్ట్రంలో రెండవ పోలీస్ డ్యూటీ మీట్ నిర్వహణలో భాగంగా ఈ రోజు నిజామాబాద్ పోలీస్ కమిషనరేటులో కార్యాలయంలో జోన్ 2 బాసర లెవల్ పోలీస్ డ్యూటీ మీట్ - 2025 కార్యాక్రమం ( నిజామాబాద్, జగిత్యాల్, నిర్మల్, అదిలాబాద్ జిల్లాలు) పోలీస్ డిపార్ట్మెంట్ లో పోటీలు నిర్వహించినారు. ఈ పోటీల ద్వారా పోలీస్ విభాగంలో కానిస్టేబుల్ స్థాయి నుండి సి.ఐ స్థాయి వరకు పనిపద్ధతులు మెరుగుపడి ఇన్వేస్టిగేషన్ స్థాయిలు పెరుగుతాయి , పనిలో పోటీతత్వం అలవాటుపడు తుంది. సైంటిఫిక్ ఇన్వేస్టిగేషన్ , ఫొరంసిక్ , ఫింగర్ ప్రింట్ ఇన్వేస్టిగేషన్ కోసం ఎంపికలో భాగంగా నేడు నిజామాబాద్ పోలీస్ కమీషనరేటులో నేరాలు జరిగినప్పుడు అట్టి నేరస్థలంలో సేకరించవలసిన నేర సమాచారం కోసం " పోలీస్ క్లూస్ " ఏ విధంగా సేకరించాల అనేదాని కోసం ఎంపిక పరీక్షలు నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా పోలీస్ హెడ్క్వార్టర్స్ గ్రౌండ్, పోలీస్ కమాండ్ కంట్రోల్ కార్యలయం, పోలీస్ కార్యాలయం యందు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ పి. సాయి చైతన్య, ఐ.పి.యస్, సమక్షంలో సి.ఐలు, ఎస్.ఐలు మరియు సిబ్బందికి ఎంపిక పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఇందులో సైంటి ఫిక్ ఎయిడ్స్ టూ ఇన్వెస్టగేషన్, కంప్యూటర్స్, డాగ్ స్క్వాడ్ , ప్రొఫెషనల్ ఫోటోగ్రఫీ, ఎక్స్ ప్లోజింగ్ ,నార్కోటిక్, ఫింగర్ ప్రింట్స్, ఫోరెన్సిక్ మెడిసిన్ , తదితర అంశాల కోసం ఎంపికలు నిర్వహించడం జరిగింది. ఈ ఎంపికలు మూడు రోజులపాటు నిర్వహించడం జరుగుతుంది.
ఈ సందర్భంగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ సాయి చైతన్య, మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా చట్టాలను సైన్సు ఇన్వెస్టిగేషన్ టూల్ గా మార్చుకోవడం కోసం తమను తాము మెరుగుపరుచుకుని ఉత్తమ ప్రతిభ కనబరచడం కోసం తద్వారా కన్వెన్షన్ పెంచడం కోసం ఈ పోటీలు ఉపయోగపడతాయని తెలిపారు.ఇందులో మంచి ప్రతిభ కనబర్చిన వారిని రాష్ట్ర స్థాయిలో జరిగే డ్యూటీ మీట్ కార్యాక్రమానికి పంపడం జరుగుతుంది అని తెలియజేయడం జరిగింది.ఈ కార్యాక్రమంలో నిజామాబాద్ అదనపు డి.సి.పి (అడ్మిన్) శ్రీ బస్వారెడ్డి, అదనపు డి.సి.పి ( ఎ .ఆర్ ) శ్రీ రామ్ చందర్ రావ్, సి.సి.ఎస్. ఎ.సి.పి.శ్రీ నాగవేంద్ర చారీ, మరియు జగిత్యాల్ , నిజామాబాద్ , నిర్మల్ , అదిలాబాద్ సి.ఐల ఎ,ఎస్.ఐలు తదితరులు పాల్గొన్నారు.

# పీడీఎస్యూ ఆధ్వర్యంలో కళాశాలల బంద్ విజయవంతం



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూలై 02:** పెండింగ్ లో ఉన్న బిల్లు ఉన్నటువంటి ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్నిధులు 7500 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని రాష్ట్రవ్యాప్త డిగ్రీ, పీజీ,ఇంజనీరింగ్కళాశాలల మూడు రోజుల బంద్ పిలుపులో భాగంగా మొదటి రోజు నిజామాబాద్ నగరంలోగిరిరాజ్ కాలేజ్,నిశిత, నలంద,ఎస్ఎస్ఆర్, గౌతమి,కేర్,కళాశాలలు బంద్ చేయటంజరిగింది.మరి కొన్ని కళాశాలలు స్వచ్ఛందంగాబంద్ చేశారు.ఈ సందర్భంగా పి డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా ఫీజురియంబర్స్మెంట్ నిధులు రాష్ట్ర ప్రభుత్వంచెల్లించకపోవడం వలన పేద విద్యార్థుల సర్టిఫికెట్స్కళాశాలలలో ఉంటున్నాయని,చదువులకు పేద విద్యార్థులు ఉన్నత దూరం అవుతున్నారని తెలిపారు.ఫీజు రియంబర్స్మెంట్పథకన్నీ ప్రారంభించిన కాంగ్రెస్ ప్రభుత్వమే నేడురీయంబర్స్మెంట్ పథకాన్ని ఎత్తివేసే ఆలోచనలో ఉందని,ఇంజనీరింగ్ కళాశాలల బి కేటగిరి సీట్లను కన్వీనర్ కోటాలో భర్తీ చేయాలని డోనేషన్స్తీసుకునే కళాశాలపై చర్యలు తీసుకోవాలనిఅన్నారు.ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ జిల్లా సహాయ కార్యదర్శి ప్రిన్స్,జిల్లా నాయకులు మనోజ్,హుస్సేన్,నగర నాయకులు సాయికిరణ్, దుర్గాప్రసాద్,కృష్ణ,రాజు, తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ పట్టణ పరిధిలోని నాంపల్లి గ్రామ చెరువులో డిఆర్ఎఫ్ బృంద సభ్యులతో శిక్షణలో పాల్గొన్న జిల్లా ఎస్పీ

★ వర్షాకాల నేపథ్యంలో సంసిద్ధంగా ఉన్న జిల్లా డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ బృందం
★ ఇద్దరు ఎస్.ఐ స్థాయి అధికారులతో సహా 10 మంది సిబ్బందితో పటిష్టంగా డి ఆర్ ఎఫ్ బృందం
★ వరదలు,అగ్ని ప్రమాదాలు,రోడ్డు ప్రమాదాల ,ప్రకృతి వైపరీత్యాల సమయంలో తక్షణమే స్పందించేందుకు డిఆర్ఎఫ్ బృందం
★ వర్షాకాలం దృష్ట్యా జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
★ జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే







**వేములవాడ, జూలై, 02, తెలంగాణ పత్రిక :** వేములవాడ పట్టణ పరిధిలోని నాంపెల్లి గ్రామంలో గల చెరువులో భారీ వర్షాలు,వరదలు,ప్రకృతి వైపరీత్యాలు జరిగినప్పుడు తక్షణమే స్పందించి ఎలాంటి చర్యలు చేపట్టాలి అనే అంశాలపై ఇస్తున్న శిక్షణలో పాల్గొని టిఆర్ఎస్ బృందం సభ్యులతో కలిసి బోటు నందు ప్రయాణించి డిఆర్ఎఫ్ అధికారులకు,సిబ్బందికి పలు సూచనలు ఇచ్చి అత్యవసర సమయంలో వెంటనే స్పందించేందుకు సంసిద్ధంగా ఉండాలని సూచించారు. ఈసం దర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ వర్షాకాలం దృష్ట్యా జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండలని, భారీ వర్షాల దృష్ట్యా వరదలు ,ప్రకృతి వైపరీత్యాలు,అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు వెంటనే స్పందిచే అందుకు జిల్లా పోలీస్ తో పాటుగా అందుబాటులో జిల్లా డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ బృందం. జిల్లా డిఆర్ఎఫ్ బృందం వద్ద రెస్క్యూ బోటు,మోటార్ మిషన్, మెడికల్ స్ట్రక్చర్, లైఫ్ జాకెట్స్, లైఫ్ బాయ్స్,వుడ్ కట్టర్స్ మిషన్ లాంటి ఆధునిక పరికరాలతో ప్రజలకు ఆపత్కాల సమయంలో ప్రాణ నష్టం ఆస్తి నష్టం సంభవించకుండా 24/7 జిల్లా పోలీసు యంత్రాంగం, డిఆర్ఎఫ్ బృందం నిరంతరం ప్రజలకు అందు బాటులో ఉంటుందని తెలియజేసారు.ఎవరైనా ఆపదలో ఉంటే వెంటనే స్థానిక పోలీస్ అధికారులకు, డయల్100కి ఫోన్ చేసి సమాచారం అందిస్తే తక్షణమే సహాయక చర్యలు చేపడుతం. ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్, ఆర్.ఐ లు రమేష్, యాదగిరి, ఆర్.ఎస్.ఐ లు శ్రవణ్ యాదవ్, సాయి కిరణ్, రాజు,ఎస్.ఐ ఎల్లగౌడ్, డిఆర్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపీ రఘునందన్ రావును పరామర్శించిన బీజేపీ నేతలు



**నంగునూరు, జులై 02 (తెలంగాణ పత్రిక):** శస్త్ర చికిత్స జరిగి యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఎంపీ మాధవనేని రఘునందన్ రావును సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలానికి చెందిన బీ జే పీ నాయకులు బుధవారం పరామర్శించారు. బీజేపీ నాయకులు తుంగ కనకయ్య, వాసరి యాదమల్లు, అయిత రాజు ఉదయ ప్రకాష్ తదితరులు హైదారాబాద్ లోని యశోద ఆస్పత్రికి వెళ్లి ఎంపీ మాధవనేని రఘునందన్ రావును పరామర్శించారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## పలు వార్డుల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సంజయ్



**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూలై 2 :** జగిత్యాల పట్టణ 29,30, 31 ,3,6 8 వార్డుల్లో 80 లక్షలతో నూతనంగా నిర్మించనున్న సిసి రోడ్డు అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన జగిత్యాల శాసన సభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్.44 వ వార్డులో 35 లక్షలతో వేస్తున్న సి సి రోడ్డు పనులను పరిశీలించారు.30,8 వార్డులో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ స్పందన,డిఇ వరుణ్,ఎఇ శరన్,మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు,నాయకులు,మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక ట్రాక్టర్ పట్టివేత



**మల్లాపూర్ జూలై 2 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండలంలోని :** అక్రమ ఇసుక రవాణ తనిఖీలో భాగంగా ఈ రోజు దామరాజపల్లి గ్రామములో ఏ విధమైన అనుమతులు లేకుండా అక్రమంగా రవాణా చేస్తున్న ఒక ఇసుక ట్రాక్టర్ మరియు ఏ విధమైన అనుమతులు లేకుండా నిల్వ చేసిన సుమారు 20 ట్రిప్పుల ఇసుకను వెంకట్రావ్ పేట్ గ్రామ శివారులో తహశీల్దార్ పట్టుకున్నారు.

## మృతదేహానికి నివాళులు అర్పించిన సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబులి



**తెలంగాణ పత్రిక కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్నగర్ పట్టణం మార్కెట్ ఏరియాకు చెందిన టీవీ5 రిపోర్టర్ దాసరి లక్ష్మణ్ తండ్రి సోమయ్య రాత్రి పరమపదించారు.ఈ విషయం తెలుసుకున్న సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు వారి నివాసానికి వెళ్లి మృత దేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు.

## బోథ్ సి.హెచ్.సీ ని తనిఖీ చేసిన డా,, జాదవ్ ఉపేందర్



**బోథ్,జులై 02, తెలంగాణ పత్రిక :** మండలంలోని బోథ్ సామాజిక ఆసుపత్రిని (డి.సి.హెచ్.సీ) డాక్టర్ ఉపేందర్ తనిఖీ చేశారాని డా,, మితిలేష్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతు ఆసుపత్రి లోని అన్ని రికార్డులు, సిబ్బంది హాజరు నమోదు పుస్తకాలను పరిశీలించారని,అలాగే ఆసుపత్రిలోని అన్ని విభాగాలను సమగ్రంగా సందర్శించారని తెలిపారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, రిమ్స్ నుండి ఎనిమిది మంది వైద్యులను బోథ్ సివిల్ ఆసుపత్రి కి తాత్కాలికంగా నియమించడం జరిగిందని,ప్రస్తుతం ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న సీజనల్ (కాలానుగుణ) రోగుల సంఖ్యను దృష్టిలో ఉంచుకుని,అందరు వైద్యులు అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ ఉపేందర్ జాదవ్ సూచించారని తెలిపారు.ఈ సందర్భంగా ఆసుపత్రి సిబ్బందికి అవసరమైన సూచనలు ఆదేశాలు కూడా ఇచ్చారని,ప్రస్తుతం ఆసుపత్రి లో పీజీ శిక్షణ పొందుతున్న ఏస్పీ ఎమ్ డాక్టర్స్ వారి బాధ్యతలు పనితీరు సంబంధించి ఖచ్చితమైన మార్గదర్శకాలు, ఆదేశాలు ఇచ్చా రని, వెంటనే ఆసుపత్రి సిబ్బందితో సమావేశం నిర్వహించి ఈ సమావేశంలో సిబ్బంది సంబంధిత సమస్యలపై చర్చించి, సమస్యలు తెలుసుకొని వాటిపై ద్రుష్టి సారిస్తామమని తెలిపారని అన్నారు.

## ఆర్.టి.ఐ కమీషనర్ ను సన్మానించిన గ్రామీణ వైద్యులు



**తుర్కపల్లి, జూలై 2 (తెలంగాణ పత్రిక) :** తుర్కపల్లి మండల కేంద్రంలో ఆర్.టి.ఐ కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డిని సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు అంబటి చెన్న కిష్టయ్య బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోరెడ్డి అయోధ్య రెడ్డి గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి ఉన్నత పదవి వరకు వెళ్లడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షుడు పెండెం రవి పాల్గొన్నారు

## పాత దామరాజు పల్లి రైతు స్టార్టర్ లో పాము



**మల్లాపూర్ జూలై 2 (తెలంగాణ పత్రిక) :** మల్లాపూర్ మండలంలోని పాతదామ్రాస్ పల్లి గ్రామంలో రైతు నే దూరి నారాయణ రైతు పొలంలోని స్టార్టర్ లో పాము మంగళవారం ప్రత్యక్షమైంది.దీంతో రైతులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు

## సుధా బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి

★ సుధా బ్యాంకు మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్



**కోదాడ : జూలై 02 ( తెలంగాణ పత్రిక ) :** సుధా బ్యాంక్ అందిస్తున్న సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని బ్యాంకు మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్ అన్నారు. బుధవారం కోదాడ శాఖ ఆవరణలో ఏర్పాటు చేసిన రుణ మేళా కార్యక్రమాన్ని బ్యాంక్ అధికారులతో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఖాతాదారుల సంక్షేమం కొరకు తక్కువ వడ్డీకి అనేక రుణ పథకాలు అందిస్తున్నామని ఓపెన్ ప్లాట్లు, అపార్ట్మెంట్లు, ఇంటి విస్తరణకు, విద్యా, వ్యాపార, గృహ బంగారం, వాహన రుణాలు, వర్కింగ్ క్యాపిటల్ రుణాలు, గిడ్డంగి సర్టిఫికెట్ల రుణాలతో పాటు చిన్న తరహా పరిశ్రమలు స్థాపించుకొని ఉపాధి మార్గాలను పొంది ఆర్థికంగా స్థిరపడాలన్నారు. సుధా బ్యాంక్ తక్కువ వడ్డీకే అందిస్తున్న రుణాలను కోదాడ పట్టణ మరియు పరిసర ప్రాంతాల ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమం లో సుధా బ్యాంకు కోదాడ బ్రాంచ్ మేనేజర్ చెన్నూరు.రవికుమార్,బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

RNI No. APTEL/2008/23088
తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్



## మీడియా కార్యాలయం పై దాడి సిగ్గుచేటు : డాక్టర్ బండి కుమార్

★దాడి రాజ్యాంగ ఉల్లంఘనే

★పత్రిక స్వేచ్ఛ భారత రాజ్యాంగంలో ఒక భాగం



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జూలై 2) :హైదరాబాదులోని మహా న్యూస్ కార్యాలయంపై ఇటీవల జరిగిన బిఆర్ఎస్ కార్యకర్తలు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని "పీపుల్స్ డైరీ" దినపత్రిక ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో చీఫ్ డాక్టర్ బండి కుమార్ అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బండి కుమార్ మాట్లాడుతూ... వార్తలు ప్రసారం చేస్తే భౌతిక దాడులకు దిగడం రాజ్యాంగాన్ని ఉల్లంఘిం చడమే నన్నారు. కార్యాలయం మీద దాడి చేసిన వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉన్న నాలుగవ స్తంభమే మీడియా అన్నారు. ప్రభుత్వాలు పాత్రికేయులకు రక్షణ కల్పించాలని ఈ సందర్భంగా కోరారు.

దాడులతో ప్రశ్నించే గొంతును నొక్కే ప్రయత్నాలు చేయడం ఇప్పటికైనా మానుకోవాలన్నారు. ప్రజలకు అన్ని విధా లుగా సహకరించేందుకే పత్రికలు ఉన్నాయని పత్రిక స్వేచ్ఛ భారత రాజ్యాంగంలో ఒక భాగ మే నని.. అలాంటి పత్రికల మీద దాడి చేస్తే సరైన సమాధానం చెప్పవలసిందేనని వారు హెచ్చరించారు.

## డబ్బా కోట్లు తొలగించవద్దంటూ మున్సిపల్ కార్యాలయం ముందు ఆందోళన

★ డబ్బా కోట్లు తొలగించి మమ్మల్ని రోడ్డు నా పడవేయవద్దు

★ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించి తమకు కేటా ఇస్తామని రాతపూర్వకంగా హామీ ఇస్తేనే ఖాళీ చేస్తాం



కోదాడ : జూలై 02 ( తెలంగాణ పత్రిక ) :కోదాడ పట్టణ పరిధిలోని మున్సిపల్ కార్యాలయం చుట్టూ ఉన్న డబ్బా కొట్లు, మండపం ఏరియా లో ఉన్న డబ్బా కోట్లను తొలగించి తమను రోడ్డున పడవేయ్యా వద్దు అంటూ చిరు వ్యాపారలు మున్సిపల్ కార్యాలయం ముందు బుధవారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు చిరు వ్యాపారస్తులు మాట్లాడుతూ తాము గత 30 సంవత్సరాలుగా చిన్న, చిన్న డబ్బా కోట్లు ఏర్పాటు చేసుకొని చిరు వ్యాపారాలు చేసుకుంటూ బ్రతుకుతున్నామని ఇప్పటికిప్పుడు ఖాళీ చేస్తే తాము ఎలా బతకాలని ప్రశ్నించారు. మున్సిపల్ కమిషనర్ రాతపూర్వకంగా నూతనంగా నిర్మించే షాపింగ్ కాంప్లెక్స్ లో తమకు షాపులు కేటాయిస్తామని హామీ ఇస్తే సహకరించి ఖాళీ చేస్తామన్నారు. లేని పక్షాన బలవంతంగా ఖాళీ చేయించాలని చూస్తే అందరం కలిసిఅడ్డుకుంటామన్నారు

## మహిళా పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్







(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జూలై 2) :పోలీసు స్టేషన్ ఆశ్రయించే మహిళల ఫిర్యాదుల పట్ల తక్షణమే చర్యలు చేపట్టాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ అధికారులకుఆదేశించారు. బుధవారం మహిళా పోలీస్ స్టేషన్‌ను పోలీస్ కమిషనర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ నిర్వహణ, పెండింగ్‌లో ఉన్న కేసులు, దర్యాప్తు, చార్జిషిట్ రికార్డులు, సీడీ ఫైళ్లను పరిశీలించి అధికారులు పలు సూచనలు చేశారు. ఆనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ..మహిళల భద్రతకు మరింత ప్రాధాన్యత కల్పించాలని, వారు ఇచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, వారి రక్షణకై చర్యలు చేపట్టాలని అన్నారు. మహిళల సమస్య పరిష్కారంలో భాగంగా మహిళా పోలీసు స్టేషన్ ఆశ్రయించే మహిళలు, వారు చేసే ఫిర్యాదులపై తక్షణమే చర్యలు చేపట్టాలన్నారు. పోలీసు స్టేషన్లకు వచ్చే మహిళలతో మర్యాదగా మాట్లాడాలని, వారు చెప్పే విషయాలను శ్రద్ధగా వినాలని, ఫిర్యాదులపట్ల సానుకూలంగా స్పందించి, చట్ట పరిధిలో చర్యలు చేపట్టాలన్నారు.అదేవిధంగా విధిగా కళాశాలలు, పాఠశాలలను, మహిళలు ఎక్కువగా ఉండే ప్రాంతాలను మహిళా పోలీసు సిబ్బంది సందర్శించి, వారికి రక్షణగా నిలిచే చట్టాలు పట్ల అవగాహన కల్పించాలన్నారు. ఆపద సమయంలో పోలీసుల సహాయం పొందే విధానం పట్ల అవగాహన కల్పించాలని అన్నారు.

## రాష్ట్ర వ్యాప్తంగా ఒకే రోజు సీత్లా భవాని పండుగ జరుపుకోవాలి: బానోతు చంద్రు నాయక్



మఠంపల్లి జూలై 02(తెలంగాణ పత్రిక) : చాందినీ రాత్ రోజున రాష్ట్ర వ్యాప్తంగా జూలై 08న మంగళవారం ఒకే రోజు సీత్ల భవాని( గోర్ల దాటుడు) పండుగ జరుపుకోవాలని సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం దొనబండతండ గ్రామానికి చెందిన గ్రామ పెద్ద,బాణోతు చంద్రు నాయక్ కోరారు. లంబాడీలు జరుపుకోనే మొదటి పండుగ,ఏడు గురు అమ్మవార్లను సీత్ల మాత ఆధ్వర్యంలో కొలువు దీర్చి పంట పైరు బాగుండాలని,గోసంపద బాగుండాలని, తండాలో ఎలాంటి అంటూ రోగాలు రాకుండా, రాష్ట్ర వ్యాప్తంగ ఆషాఢ మాసంలో శుక్ల పక్షంలో మొదటి మంగళవారం కానీ రెండవ మంగళ వారం కానీ ప్రపంచ బంజారాలు జరుపుకునే పండగ సీత్ల భవాని పండుగని లంబాడీల ఆరాధ్య దైవాలు అయిన కంకాళీ (కాళిక మాత) యాడీ, తోల్జా (తులజ భవాని) యాడీ, మ్యారామ (జగదాంబ మాత) యాడీ, సీత్ల యాడీ(సీతమ్మ మాత), మంత్రాల్(మంత్రాల్ మాత) యాడీ, హింగ్లాజ్ యాడీ(హింగ్లాజ్ మాత), ద్వాల్ అంగల్ యాడీ ఇలా ఏడు అమ్మ వార్లను కొలిచే పండుగ సీత్ల భవాని పూజ. రాష్ట్రంలో ప్రతి తండా నాయకుల,జాతి పెద్దల, కుల పెద్దల,కుల సంఘాల నాయకులను సంప్రదించి ఈ సారి రాష్ట్రం మొత్తం మీద ఒకే రోజున చేయడానికి రాష్ట్ర లంబాడీ నాయకులు నిశ్చయించడము జరిగిందని,కావున రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 30 లక్షలపై చిలుకు జనాభా ఉన్న లంబాడీలు ఒకే రోజు జరిపి యూనిటీని నిరూపించాలని,రాష్ట్ర ప్రభుత్వం ఆ రోజు సెలవు ప్రకటించాలని చంద్రు నాయక్ కోరారు.

## ఆర్యవైశ్య సమాజాన్ని కించపరిచేల మాట్లాడినందుకు తక్షణమే క్షమాపణ చెప్పాలి

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) జూలై 02 : ఆర్యవైశ్య పట్టణ సంఘం ఎన్నికల సందర్భంగా అధ్యక్షా పదవికి పోటీ చేస్తున్న ధన్ పాల్ శ్రీనివాస్ గుప్తా ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన పత్రిక సమావేశంలో నిర్వహించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతు ఆర్యవైశ్య పట్టణ సంఘంనికి ఒక ఘనమైన చరిత్ర ఉందని, ఆర్యవైశ్య కుటుంబాల అభివృద్దే లక్ష్యంగా సేవే పరమవధిగా నిర్ణయం తీసుకొని తమ ఫ్యానల్ సభ్యులు పట్టణ సంఘం ఎలక్షన్స్ లో పోటీ చేయడం జరుగుతుందని అన్నారు.తమ ఫ్యానల్ సంఘ బాధ్యతలు స్వీకరిస్తే ప్రధానంగా పెట్టుకున్న లక్ష్యాలు (1) అర్హులైన పేద వైశ్యులకు 10 లక్షల యాక్సిడెంట్ బీమా ఉచిత మెడికల్ క్యాంపుల నిర్వహణ(2) ప్రస్తుతం 50 మందికి ఇస్తున్న 500 రూపాయల పెన్షన్ను అర్హులైన పేద ఆర్యవైశ్యులందరికీ అందెల కృషి చేస్తాం.(3) ప్రతి సంవత్సరము అర్హులైన పేద ఆర్యవైశ్య కుటుంబాలలో నుండి 50 మంది విద్యార్థులను చదివించడం. (4) పేద ఆర్యవైశ్యుల కుటుంబాలలో ఎవరైనా స్వర్గస్తులైనప్పుడు అంత్యక్రియలను నిర్వహించుటకు ఆర్థిక సహాయాన్ని అందించడం.(5) సొంత స్థలం కలిగి ఉన్నటువంటి అర్హులైన పేద ఆర్యవైశ్యులకు ఇంటి నిర్మాణ నిమిత్తం కొరకై ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం అందేలా కృషి చేస్తాం.ధన్ పాల్ అంటేనే నిజామాబాదు జిల్లాలో ఒక బ్రాండ్ ఉందని సేవకు మారు పేరుగా ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే చరిత్ర ఉన్న ఫ్యామిలీ నుండి వచ్చిన తను గతంలో నూతన వైశ్య ఉన్నత పాఠశాల అధ్యక్షునిగ,శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయ సంయుక్త కార్యదర్శిగా,రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ నందు పలు రకాల పదవులు నిర్వహించడమే కాకుండా 100 సంవత్సరాల చరిత్ర గల గోషాలా కోశాధికారిపని చేసిన నయ రూపాయి కరప్షన్ లేకుండా ఎన్నో సేవ కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు.ఆర్యవైశ్య కుటుంబాలకు, సమాజానికి మరింత సేవచేసే అవకాశం కల్పించాలని జులై 6 తారీఖున జరిగే పట్టణ ఆర్యవైశ్య సంఘ ఎన్నికల్లో తమ ఫ్యానల్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని వేడుకున్నారు.తన ప్రత్యర్థిగా పట్టణ సంఘ అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్న అర్వపల్లి పురుషోత్తం గుప్త గారు రెండు రోజుల క్రితం ఒక ప్రెస్ మీట్ నిర్వహించి ఓడిపోతున్నా అనే ఆవేశంలో నోటికొచ్చిన మాటలు మాట్లాడుతూ ఆర్యవైశ్య సమాజాన్ని అపహాస్యం చేసిందని మండిపడ్డారు.

పురుషోత్తం గెలిస్తే ఆర్యవైశ్య సమాజానికి ఏమి చేస్తారో చెప్పే




క్లారిటీ లేక సంఘ ఎన్నికలకు రాజకీయ రంగు పులమాలని చూస్తున్నాడని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నాం అని అన్నారు. రాజకీయ నాయకులు సంఘం ఎలక్షన్లలోకి ఎందుకు వస్తున్నారు? వారికి ఎందుకు గులగుల? మరియు వారికి ఫ్యూచర్ ఉండదు అనే అనవసరమైన ప్రసంగం చేయడం చుస్తే ఆయనకు ఓటమి భయం పట్టుకొని మతి తప్పి గతి లేని మాటలు మాట్లాడుతున్నట్లు అర్థం ఐతుంది అన్నారు.

పురుషోత్తం గుప్తా గారికి సూటిగా ప్రశ్నిస్తున్న అంటు రాష్ట్రవ్యాప్తంగా మన వైశ్య కమ్యూనిటీలో రాజకీయాలలో ఉన్నది ఇద్దరే ఇద్దరు డైనమిక్ లీడర్స్ ఒకరు ధన్ పాల్ సూర్యానారాయణ గుప్తా గారు.మరొకరు బిగాల గణేష్ గుప్తా గారు వీరిలో ఎవరిని ఉద్దేశించి మాట్లాడుతున్నారో స్పష్టం చేయాలన్నారు.ఆర్యవైశ్య సమాజం ఇప్పుడిప్పుడే రాజకీయంగా చైతన్యం అవుతుంటే అది చూసి ఓర్వలేక యావత్ మన ఆర్యవైశ్య సమాజాన్ని కించపరిచే మాటలు మాట్లాడటం తాము తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు.తక్షణమే పురుషోత్తమ్ గుప్తా ఈ మాటలను వెనక్కి తీసుకోవడమే కాకుండా క్షమాపణ చెప్పాలని నేను డిమాండ్ చేశారు.లేకపోతె రానున్న ఎలక్షన్ లో ఆర్యావైశ్య సోదరసోదరీమణులు ఓటుతో తగిన బుద్ది చెప్పడం ఖాయం అని హెచ్చరించారు.గతంలో మీరు జిల్లా అధ్యక్షులుగా ఉన్నప్పుడు చేసిన వాగ్దానాలలో భాగంగా జిల్లా స్థాయిలో ఒక కోటి రూపాయల విద్యానిధిని సమకూర్చలేని మీరు ఇప్పుడు పట్టణ స్థాయిలో రెండు కోట్ల రూపాయల అభయ నిధిని ఎలా సమకూరుస్తారు అని అందరూ చాలా అయోమయంలో ఉన్నారు.దానికి ముందు క్లారిటీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.కాబట్టి ఆర్యవైశ్య సోదర సోదరీమణులందరూ వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకొని,మా ఫ్యానల్ కి ఒక అవకాశం ఇచ్చి ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్ష పదవికి ఎన్నుకున్నట్లయితే ఇలా మాటలలో కాకుండా చేతలలో తన వంతు సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఇల్లెందుల ప్రభాకర్ గుప్తా, లాభిశెట్టి శ్రీనివాస గుప్తా, పెద్ది జగదీశ్వర్ గుప్తా, పబ్బ రాజగుప్త, బరుడువార్ అనిల్ గుప్తా, వీరమల్లి రమేష్ గుప్తా, దొంతుల రాజా ప్రతాప్ గుప్తా మరియు ప్యానల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శిథిలావస్థకు చేరుకున్న అంగన్వాడి భవనాన్ని పరిశీలించిన

★ మెదక్ జిల్లా ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ హైమావతి

★ రామయంపేట్ ప్రాజెక్టు డైరెక్టర్ స్వరూప













వెల్దుర్తిమండల ప్రతినిధి,జులై,02 (తెలంగాణ పత్రిక):మెదక్ జిల్లావెల్దుర్తి మండలం చేరిలాగ్రామంలో

గత 50 సంవత్సరాల క్రితం నిర్మించిన అంగన్వాడి భవనం పూర్తిగా శిథిలమై వర్షపు నీళ్ళు స్లాబ్ నుండి గోడల వరకు పూర్తిగా తడిసిపోయి స్లాబు పెచ్చులూడి కింద పడ్డ రోజులు ఉన్నాయి వెంటనే గ్రామస్తులు ఖాళీ చేయించి పక్క బీసీ కమ్యూనిటీ భవనంలో అంగన్వాడి సెంటర్ కొనసాగుతుంది పక్క భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్న సమాచారం తెలుసుకున్న మెదక్ జిల్లా ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ ఐ సి డి ఎస్ రామయంపేట్ సిడిపిఓ సూపర్వైజర్ తో కలిసి శిధిలావస్థలో ఉన్న అంగన్వాడి భవనాన్ని పరిశీలించారు అనంతరం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ మాట్లాడారు 2 లక్షల రూపాయలు మరమ్మతుల కోసం నిధులు మంజూరయ్యాయి అని అన్నారు ఇంజనీర్ అధికారులకు మరమ్మతులు చేపట్టాలని సూచించడం జరిగిందన్నారు ఇంజనీర్ అధికారులు మరమ్మతులు చేస్తే భవనము ఉండదని పూర్తిగా తొలగించి నూతన భవనాన్ని ఏర్పాటు ఏర్పాటు చేయాలని ఇంజనీర్ అధికారుల సూచన మేరకు నిధులు మంజూరు కాగానే తొలగించి నూతన భవనాన్ని ఏర్పాటు చేస్తామని అన్నారు అనంతరం బీసీ కమ్యూనిటీ భవనంలో కొనసాగుతున్న అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించారు రిజిస్టర్లను తనిఖీ చేశారు గర్భిణీలు బాలింతల పిల్లల రిజిస్టర్లను తనిఖీ చేశారు భోజనాలను పరిశీలించారు అంగన్వాడి కి వచ్చే చిన్నారుల కిడ్స్ ను పరిశీలించారు ఈ నెలలో నేర్చుకున్న ఆటపాటలను చిన్నారులతో వల్లే వేయించారు ఏ నెలకు ఆ నెలలో చిన్నపిల్ల లో మార్పు తేవడానికి ఆటపాటల ద్వారా విద్యా బోధన చేయాలని సూచించారు చిన్న పిల్లలకు ఆటవస్తులు అందజేసి వారికి ఏ ఆట ఇష్టముంటే ఆట ఆడుకోవాలని సూచించారు ఏ నెలకు ఏ పాట పాడాలో ఆ పాట నేర్పించాలని అంగన్వాడి టీచర్ కు సూచించారు చిన్నారుల వయసుకు తగ్గ ఎత్తు ఎత్తుకు దగ్గర బరువు కొలతలు తీసి పరిశీలించారు అంగన్వాడి కేంద్రంలో ఏర్పాటు చేసిన చార్ట్స్ చూసి సంతృప్తి వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ హైమావతి ఐసిడిఎస్ రామయంపేట్ ప్రాజెక్టు అధికారిని స్వరూప ఐసిడిఎస్ వెల్దుర్తి సూపర్వైజర్ వరలక్ష్మి చేరిలా అంగన్వాడి టీచర్ దేవలత పాల్గొన్నారు

## జులై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

★ కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం



సదాశివపేట,జూలై 2, తెలంగాణ పత్రిక :పెట్టుబడుదారుల కోసమే పనిచేస్తున్న కేంద్ర ప్రభుత్వంపెబ్స్ పెన్నార్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కార్మికులకు అనుకూలంగా ఉన్న 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చి పెట్టుబడుదారులకు అనుకూలంగా తయారు చేయడాని నిరసిస్తూ ఈనెల 9వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పెన్నార్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు.ఈరోజు స్థానిక సదాశివపేట చందాపూర్ గ్రామంలో ఉన్న పెన్నార్ పరిశ్రమలో కార్మికుల జనరల్ బాడీ సమావేశం నిర్వహించడం జరిగిందిఈ సందర్భంగా . ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారులకు వచ్చాక కార్మికుల అనుకూలంగా ఉన్న చట్టాలను మొత్తం మార్చేస్తుంది కార్మికులను కట్టు బానిసల్లాగా తయారు చేస్తుంది స్వాతంత్రం రాకముందు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను మొత్తం పెట్టుబడిదారులకు అనుకూలంగా తయారు చేస్తుంది కార్మికుల యొక్క పని గంటల సమయాన్ని పెంచడానికి ప్రయత్నం చేస్తుంది ఎనిమిది గంటల పని విధానం స్థానంలో మళ్లీ 12 గంటల పని విధానం తీసుకురావాలని ప్రయత్నం చేస్తుంది పరిశ్రమల్లో పని చేస్తే కార్మికులను పర్మినెంట్ చేయకుండా కాంట్రాక్టు క్యాజువల్ మ్యాప్స్ ఎఫ్ టి సి పేరుతో పని చేయించుకొని శ్రమ దోపిడీకి గురి చేస్తున్నారు. వీరికి పర్మనెంట్ ఉండదు చట్టపరమైన సౌకర్యాలు కూడా అమలు చేసే అవకాశం లేకుండా పోతుంది పెట్టుబడిదారుల కార్పోరేట్ సంస్థల లాభాలు పెంచడానికి కార్మికుల కు అనుకూలంగా ఉన్న చట్టాలను మార్చివేస్తుంది దేశంలో ఉన్న అన్ని కార్మిక సంఘాలు కలిపి ఈనెల 9వ తేదీన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె చేయాలని నిర్ణయం చేయడం జరిగింది అన్నారు ఈ సదాశివపేట ప్రాంతంలో ఉన్న కార్మికులందరూ సమ్మెలో పాల్గొనే జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు

ఈ కార్యక్రమంలో పెబ్స్ పెన్నార్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఎన్ మల్లేశం శ్రీనివాస్ మోహన్ చారి, రవి పాండురంగం శ్రీరామ్ మూర్తి శ్రీనివాస్ గౌడ్ ప్రసాద్ రవికుమార్, జావిద్ తదితరులు పాల్గొన్నారు

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీమంత్రి జీవన్ రెడ్డి



రాయికల్ జూలై 2 (తెలంగాణ ప్రతిక): జగిత్యాల జిల్లా రాయికల్ మండలం లోని బోర్నపల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు ఉప్పు లక్ష్మణ్ తండ్రి మరణించగా వారి పార్థివ దేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి పరామర్శించారు.మాజీ మంత్రి వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపి రాజిరెడ్డి , గుడిపల్లి ఆంజనేయులు , గుర్రం మహేందర్ గౌడ్ , మంద రమేష్ , రాగుల సత్యం , మాల్యాల జలపతి , ఆత్రం మధుకర్ , పాదం రాజు , మల్యాల మల్లారెడ్డి, మల్యాల శ్రీనివాస్ , బండ రమేష్ , బోదాస్ జలపతి ,కాశిరాం, మల్లయ్య గౌడ్ తదితర నాయకులు పాల్గొన్నారు...

# బయటికి రావాలంటేనే భయమేస్తుంది

- ★ రాత్రిళ్ళు స్వైర విహారం చేస్తున్న పాములు తేళ్లు
- ★ మురుగు కుంటలో నుండి గండు దోమలు, విషపురుగుల మోత
- ★ రాజీవ్ గాంధీ నగరవాసుల ఇక్కట్లను సమీక్షించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గురజాల గోపి





**మణుగూరు జులై 2/ తెలంగాణ పత్రిక న్యూస్ :**మేజర్ గ్రామపంచాయతీ సమితి సింగారం కు చెందిన రాజీవ్ గాంధీ నగర్ లో వర్షాకాలం వస్తుందంటే చాలు అక్కడి ప్రజలు ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని జీవించాల్సి వస్తుంది. మణుగూరు పట్టణానికి అతి సమీపంలో ఉన్న రాజీవ్ గాంధీ నగర్ ప్రాంతం ప్రతి సంవత్సరం వర్షాకాలంలో మురుగునీరు ఇలలోకి చేరి అక్కడ ప్రజలకు నిద్రాహారాలు లేకుండా చేస్తున్నాయి. ప్రభుత్వ నిత్యవసరాల గిరిజన స్టోర్ కు సంబంధించి బీడుగా ఉన్న భూమి క్రమక్రమేనా కుంటగా మారి చుట్టుపక్కల మురుగునీరు అంతా అక్కడే చేరి వర్షాకాలంలో పాములు, తేల్లు విషపురుగులు చేరి రాత్రి పగలు ఇళ్లలోకి జొరబడి నగరవాసులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఎన్నిసార్లు అధికారులకు, మండల కార్యాలయానికి విజ్ఞాపనలు చేసిన సంబంధిత అధికారులు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్య జటిలం కావడంతో విషయం తెలుసుకున్న స్థానిక కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గురజాల గోపి తన కార్యకర్తలతో బుధవారం రాజీవ్ గాంధీ నగర్ ప్రాంతాన్ని కలియతిరిగి పరిశీలించారు. ఈ సందర్భంగా గురజాల గోపి మాట్లాడుతూ రాజీవ్ గాంధీ నగర్ ప్రాంతం మొత్తం సైడ్ కాలువలు డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా అస్తవ్యస్తంగా పాడై పోయిందని అన్నారు. ప్రతి వర్షాకాలం లో ఇళ్లలోకి మురుగునీరు చేరడం వలన విషపురుగులు, దోమలు కుట్టి సీజనల్ వ్యాధులు అధికంగా వ్యాప్తి చెంది, అక్కడి ప్రజలకు మలేరియా డెంగ్యూ విరోచనాలు లాంటి జబ్బులు తరచూ వస్తున్నాయని అన్నారు. ముఖ్యంగా గిరిజన స్టోర్ కు సంబంధించి చెరువుకుంటల తలపించే మురుగు కుంటను వీలైనంత త్వరలో పూర్తిచేసి ప్రభుత్వ భవనాలు, లేదంటే పిల్లలు ఆడుకునే పార్క్ నిర్మాణం చేపట్టాలని అధికారులను కోరారు. ప్రస్తుతం సత్వర చర్యలో భాగంగా డ్రైనేజీ పూడికతీత చేపట్టి, సైడ్ కాలువల వెంట, ప్రతి వీధిలో బ్లీచగ్ పౌడర్ చల్లించాలని తెలిపారు.సమస్యపై వెంటనే అధికారులు స్పందించకపోతే సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని గురజాల గోపి హెచ్చరించారు. గురజాల గోపి వెంట,పూనెం సోరోజ, షబానా, శ్యామల, బొడ్డు సౌజన్య, రెడ్డిబోయిన రేణుక, నాంపల్లి రమణ, పార్టీ మైనారిటీ అధ్యక్షుల నూరిద్దీన్, సీనియర్ నాయకులు యండి. షరీఫ్, చారి, బాబు, యూత్ నాయకులు కిషన్, సనీల్, రామకృష్ణ, ఏరియా స్థానికులు మరియు సోషల్ మీడియా తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ మోసగాళ్ల ఉచ్చులో పడొద్దు అన్ని విద్యార్థులకు సూచించిన: ఏసిపి పి.గోపాల కృష్ణమూర్తి

★రోడ్ ప్రమాదాలు,డ్రగ్స్,సైబర్ నేరాలు,చట్టాలు పై అవగాహన కల్పించిన: ఇన్స్పెక్టర ఎన్.తిరుపతి రాజు



**సికింద్రాబాద్/కంటోన్మెంట్/ జూలై 02:** తెలంగాణ పత్రిక :వ్యక్తిగత బ్యాంక్ ఖాతా,ఏటీఎం పిన్ నెంబర్లు,ఓటీపీ వివరాలు ఎవరికి చెప్పవద్ద అన్ని ఏసిపి పి.గోపాల కృష్ణమూర్తి అన్నారు.న్యూ బోయినపల్లి బాపూజీనగర్ లోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో ప్రిన్సిపాల్ బానోతు లలూ నాయక్ ఆధ్వర్యంలో బుధవారంఅంతర్జాతీయ డ్రగ్స్,సైబర్ నేరాలు,మహిళల పైన నేరాలు.రోడ్ ప్రమాదాలు,చట్టాల పైన విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమానికి బేగంపేట్ ఏసీపీ పి.గోపాల కృష్ణ మూర్తి,బోయినపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర ఎన్.తిరుపతి రాజు ముఖ్య అతిథులుగా హాజరై వాల్ పోస్టర్ల, కర్ర పత్రలను విద్యార్థులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులకు పలు సూచనలు, సలహాలను తెలియజేశారు.ఈ సందర్బంగా ఏసిపి గోపాలకృష్ణమూర్తి మాట్లాడుతూ విద్యార్థులు ఇంటర్నెట్ను సద్వినియోగం చేసుకోవాలని, సైబర్ మోసగాళ్ల ఉచ్చులో పడొద్దని సూచించారు. వ్యక్తిగత బ్యాంక్ ఖాతా,ఏటీఎం పిన్ నెంబర్లు,ఓటీపీ వివరాలు ఎవరికి చెప్పవద్దన్నారు.మాదక ద్రవ్యాలను అలవాటు చేయడానికి చాక్ లెట్లు, కూల్డ్రింక్ ల రూపం లో ఆశచూపిస్తే వాటికి ఆకర్షితులు కావొద్దని సూచించారు .సైబర్ మోసాలకు గురైతే వెంటనే టోల్ఫ్రీ నెంబర్ 14446,1930 లకు కాల్ చేయాలని సూచించారు.వ్యక్తిగత ఫొటోలను డీపీలుగా పెట్టుకోవద్దన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేనివారు డ్రైవింగ్ చేయవద్దని, ట్రాపిక్ రూల్స్ పాటించాలని,డ్రగ్స్ వలన కలిగే దుష్ట పరిణామాలు చట్టపరమైన శిక్షలుసైబర్ నేరాలు ఆన్లైన్లో జాగ్రత్తలు, సోషల్ మీడియా వినియోగంలో భద్రత,రోడ్ సేఫ్టీ, ట్రాఫిక్ నియమాలు,హెల్మెట్,సీటుబెల్ట్ వినియోగలు ప్రాధాన్యత,మహిళలపై నేరాలు పై అవగాహన, చట్టాల గురించి సమాచారం,హెల్ప్ లైన్ వివరాల పైన విద్యార్థులకు అవగాహన కల్పించారు. తద్వారా విద్యార్థుల్లో చట్టపరమైన చైతన్యం,భద్రతపై అవగాహన పెంపొందించి,సమాజాన్ని సురక్షితంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పోలీస్ శాఖ పని చేస్తున్నది అన్ని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లాలూ నాయక్,బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ అముక్త మాల్యా,ఎల్లమ్మ, అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ అవినాష్ బాబు, గణేష్ గౌడ్,ఉపాధ్యాయులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రేణుకా ఎల్లమ్మ దేవాలయం లో ఆషాడ మాస తొలి మంగళవారపు ప్రత్యేక పూజలు





**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) జులై 03 :**యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజక వర్గం కాచారం (కైలాసపురం)శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయ ప్రాంగణంలో ఆషాడమాసం తొలి మంగళవారం పురస్కరించుకొని ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.కాకినాడ వాస్తవ్యులు సినీ యాక్టర్ కటకం సందీప్ కుమార్ దంపతులు ముఖ్యఅతిథిలుగా హాజరైన పూజా కార్యక్రమాల్లో కామారెడ్డి కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త సత్యా జనరల్ స్టోర్ అధినేత తోటపల్లి ప్రవీణ్ కుమార్ అమర జ్యోతి దంపతులు అమ్మవారికి చీర సారి వడి బియ్యం సమర్పించారు.పూజ కార్యక్రమాలకు హాజరైన భక్తులకు బాన్సువాడకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త పద్మావతి రైస్ మిల్ అధినేతలు సాయి స్వరూప్ ,హనుమండ్లు నుల ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మహిమాన్వితమైన శ్రీ కాచారం రేణుక ఎల్లమ్మ తల్లిని ఆషాడ మాసం తొలి వారంలో దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లే అని గత మూడు దశాబ్దాలుగా అమ్మవారి సేవలో నిమగ్నమైన ఆలయ వ్యవస్థాపకులు ధార్మికవేత్త డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి గారికి అభినందనలు తెలిపారు.కార్యక్రమంలో ఈసీఐఎల్ హైదరాబాదుకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త వై నరేందర్ రెడ్డి మరియు ఈసీఐఎల్ కు చెందిన వేముల ప్రభాకర్ గౌడ్ - పుష్పలత, ధర్మేంద్ర చారి - లక్ష్మి దంపతులు, ధర్మ వెంకట్ రెడ్డి , నల్గొండ జిల్లా రజక సంఘం నాయకులు రెడ్డిపల్లి సైదులు ,మార్కండేయ కమిటీ సభ్యులు పార్వతీ సోమరాజులు,,రఘునాథ పుర వాస్తవ్యులు బెజ్జాల విశ్వనాథం గుప్తా,చంద్రశేఖర్,గిరిపల్లి వాస్తవ్యులు పడకంటి శ్రీనివాస్ గుప్తా,కుమారుడు ప్రేమ్ కుమార్,రాజా మార్కండేయ సినిమా మేనేజర్ కాసం రాము దంపతులు తదితరులు పాల్గొన్నారు.

# దండోరా ప్రతినిధుల పల్లెబాటతో మాదిగ పల్లెలకు చాటింపు

- ★ గ్రామ గ్రామాన మరియు అనుబంధ సంఘాలకు నూతన కమిటీల ఏర్పాటు మరియు జెండా గద్దెల నిర్మాణం
- ★ జులై 7న ఎం ఆర్ పి ఎస్ 31వ వార్షికోత్సవ వేడుకలకు సిద్ధపడుతున్న పల్లెలు



**ధర్మసాగర్ జూలై 2 (తెలంగాణ పత్రిక):** ధర్మసాగర్ మండలం మల్లకపల్లి గ్రామంలో మాదిగ యువకులతో పెద్దలతో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా ధర్మసాగర్ మం డల ఇన్చార్జి గంగారపు శ్రీనివాస్ మాదిగ హాజరై ప్రసంగించి అనంతరం ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీ నియమించడం జరిగింది.ఎం ఆర్ పి ఎస్ కమిటీ గౌరవ అధ్యక్షులు మంద ఆరోగ్యం మాదిగ తాటికాయల కొమురయ్య మాదిగ అధ్యక్షులు తాటికాయల అశోక్ మాదిగ అధికార ప్రతినిధి తాటికాయల శంకర్ మాదిగ,ఉపాధ్యక్షులు బైరాపాక సురేష్ మాదిగ ఉపాధ్యక్షులు తాటికాయల అనిల్ మాదిగ ఉపాధ్యక్షులు తాటికాయల యాదగిరి మాదిగ ప్రధాన కార్యదర్శి బైరాపాక యాదగిరి మాదిగ ప్రచార కార్యదర్శి బైరాపాక సురేందర్ మాదిగ, కోశాధికారి తాటికాయల రవితేజ మాదిగ కార్యదర్శి తాటికాయల కనుకయ్య మాదిగ సహాయ కార్యదర్శి మునిగాల ఏలీయ మాదిగ సలహాదారులు బైరాపాక సుధాకర్ మాదిగ తాటికాయల కుమారస్వామి మాదిగ బైరాపాక శ్రీనివాస్ మాదిగ ఎం ఎస్ ఎఫ్ గ్రామా కమిటీఅధ్యక్షులు తాటికాయల సందీప్ మాదిగ అధికార ప్రతినిధి తాటికాయల శ్రవణ్ మాదిగ ఉపాధ్యక్షలు యాసారపు రాకేష్ మాదిగ ఉపాధ్యక్షులు బైరాపాక మనోజు మాదిగ ప్రధాన కార్యదర్శి తాటికాయల అజయ్ మాదిగ ప్రచార కార్యదర్శి ఆరూరి ప్రశాంత్ మాదిగ సహాయ కార్యదర్శి బైరాపాక శాంసన్ మాదిగకమిటీ మెంబెర్స్తాటికాయల ప్రణయ్బైరపాక ప్రవీణ్ తాటికాయల సునీల్ తాటికాయల సునీల్ తాటికాయల ప్రభుదాసు తాటికా యల శ్రవణ్ తాటికాయల వెంకటస్వామి తాటికాయల వెంకటస్వామి2 కట్కూరి సూరిబాబు యాసారపు రాజేష్ తాటికాయలు అంబేద్కర్ తదితరుల పాల్గొన్నారు.

# కష్టాల్లో తోడు నిలుస్తున్న కాంగ్రెస్ నేత

★ ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు ధరావత్ తిరుపతి నాయక్



**అక్కన్నపేట జూలై 2 (తెలంగాణ పత్రిక) :** అక్కన్నపేట మండలంలో పంతుల్ తండ గ్రామ పంచాయతీ పరిధిలోని దుబ్బ తండ కరేంట్ షాక్ తో భానోతు కిష్టు (45)మృతి చెందగా వారి పార్థివ దేహనికి పూలమాల వేసి నివాళి అర్పించి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపం తెలియజేస్తు మంత్రి పోన్నం ప్రభాకర్ అన్న గారి ఆదేశాల మేరకు దహన సంస్కారాలుకు 5000/- రూపాయలు ఖర్చుల కొరకు అందించిన ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షులు కాంగ్రెస్ నేత ధరావత్ తిరుపతి నాయక్ గారు మరియు స్థానిక నాయకులు మార్కెట్ డైరెక్టర్ కరంటోతు రవి భానోతు హేమ కోత్తకోండ దేవాలయం డైరెక్టర్ గుగులోతు రాజు భూక్య లాలు నాయక్ భూక్య రంగయ్య భూక్య శ్రీనివాస్ నాయక్ భానోతు శ్రీనివాస్ నాయక్ భానోతు రమేష్ నాయక్ వున్నారు

# స్పోర్ట్స్ దుస్తులు పంపిణీ



**ఇల్లంతకుంట జూలై 2 తెలంగాణ పత్రిక :**ఇల్లంతకుంట మండలం కందికట్కూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులకు ఆనం దరావు ఫౌండేషన్ చైర్మన్ వెంకటేశ్వరరావు సహకారంతో పాఠశాలలో ఉన్న 90 మంది విద్యార్థులకు ఆట దుస్తులు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆనందరావు ఫౌండేషన్ చైర్మన్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలని, చక్కని క్రమశిక్షణతో, విలువలతో కూడిన నడవడికను అలవర్చుకోవాలని తెలిపారు. జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలంటే గురువులు సూచించిన మార్గంలో నడవాలని, చెడు అలవాట్లకు, చెడు స్నేహాలకు దూరంగా ఉండాలని సూచించారు. పదవ తరగతి విద్యార్థులు పాఠశాల స్థాయిలో మొదటి, ద్వితీయ స్థానంలో నిలిచిన వారికి నగదు బహుమతిని ప్రకటించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి మాట్లాడుతూ ఆనందరావు ఫౌండేషన్ చైర్మన్ వెంకటేశ్వరరావు గురించి మాట్లాడుతూ అనేక సామాజిక కార్యక్రమాలు చేస్తున్నారు. అభివృద్ధిలో భాగమైన ఇలాంటి వ్యక్తులను పిల్లలు మార్గదర్శకంగా ఉపయోగించుకోవాలని జీవితంలో మీరు కూడా మంచి స్థానాల్లో ఉండాలని సూచించారు. ఆట దుస్తులు అందించిన వెంకటేశ్వరరావు కు ధన్యవాదాలు తెలియచేస్తు పాఠశాల తరపున చిరు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ప్రవీణ్, సుల్తానా, మల్లారెడ్డి, శంకరయ్య, రమాదేవి, రాజ్కుమార్, సాంబయ్య, సదానందం విద్యార్థులు పాల్గొన్నారు.

# బలహీన వర్గాల విద్యార్థులకు 25% సీట్ల కేటాయింపు విద్యాహక్కు చట్టాన్ని తుంగలో తొక్కుతున్న ప్రైవేటు విద్యాసంస్థలు

★ కురిమెల్ల శంకర్ బహుజన్ సమాజ్ పార్టీ అధ్యక్షులు



**భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ 02జులై ( తెలంగాణ పత్రిక) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రముఖ ప్రైవేటు కాలేజీలలో మరియు పాఠశాలల్లో యందు విద్యా హక్కు చట్టం ప్రకారంగా 25 శాతం సీట్లని ఎస్సీ ఎస్టీ, బిసి మైనారిటీ విద్యార్థులకు ఉచితంగా అడ్మిషన్స్ ఇవ్వాలని చట్టం చెబుతున్న ప్రైవేటు యాజమాన్యం అట్టి విద్యా హక్కు చట్టాన్ని తుంగలో తొక్కి తల్లిదండ్రుల శ్రమను దోచుకుంటున్నారని కొత్తగూడెం నియోజకవర్గ బహుజన్ సమాజ్ పార్టీ అధ్యక్షులు కురిమెళ్ళ శంకర్ తీవ్రంగా ఆరోపించారు ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యం ఫీజులు పెంచుతూ మధ్యతరగతి ప్రజల నడ్డి విరగ గొడుతున్నారు వారి స్కూల్లో ఏందే మెటీరియల్ పేరు తోటి యూనిఫార్మ్ పేరుతోటి వేలాది రూపాయలు కూడా పెట్టుకుంటున్నారని ఈ దుర్మార్గపు చర్యలపై జిల్లా విద్యాధికారులు మరియు జిల్లా కలెక్టర్ దృష్టి సారించాలని బహుజన్ సమాజ్ పార్టీ కోరుచున్నది లేనియెడల బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని పేర్కొన్నారు

# ఉత్తరాషాఢ నక్షత్రం లో పడిపూజ



**నర్సంపేట జులై 02 తెలంగాణపత్రిక :**నర్సంపేట పట్టణం యందు బుధవారం రోజున శ్రీ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయం ప్రాంగణం యందు ఆలయ సేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవ శంకర్ ఆధ్వర్యంలో ఆలయ అధ్యక్షులు సైఫా సురేష్ ఉత్తరాషాడ నక్షత్రంలో అయ్యప్ప స్వామి జన్మదిన వేడుక పడిపూజ ఏర్పాటు చేయగా వంగేటి గోవర్ధన్ పద్మావతి కిరణ్ దీప్తి కుటుంబ సభ్యులతో పూజలో పాల్గొనడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నవారు శింగిరికొండ మాదవశంకర్ గుప్తా సైఫా సురేష్ దొడ్డ రవీందర్ మాదారపు చంద్రశేఖరం శ్రీరాం ఈశ్వరయ్య ఇరుకుల్ల వీరలింగం దోమ కుంట్ల సదానందం వంగేటి రవీందర్ భూపతి లక్ష్మీనారాయణ శ్రీరాముల శంకరయ్య బండారుపల్లి చెంచారావ్ మల్యాల రాజు దొడ్డ వేణు ఆలయ కమిటీ గురుస్వాములు అర్చకులు గాన బృంద కళాకారులు భక్తులు పాల్గొన్నారు

# సైడ్ కాలువ నిర్మాణం చేయాలని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి వినతి



**నర్సంపేట జులై 02 తెలంగాణపత్రిక :**నర్సంపేట మున్సిపాలిటీ లోని 20 వ డివిజన్ లో చుక్క కనుకయ్య ఇంటి వద్ద నుండి గిరగాని మల్లయ్య ఇంటి వరకు సైడ్ కాలువ నిర్మాణం చేయాలని కోరుతూ ఎమ్మెల్యే దొంతి మాదవరెడ్డి కి మాజీ ఎంపీటీసీ రామగోని సౌందర్య-సుధాకర్ గౌడ్ బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్బంగా సౌందర్య మాట్లాడుతూ సైడ్ కాలువ ధ్వంసం కావడం వల్ల ఇండ్ల లోని మురికి నీరు ప్రవహించడం జరుగుతుంది. దీంతో దుర్గంధం కావడం, దోమలు స్వయరవిహారం చేస్తున్నాయన్నారు.ప్రజలు రోగాలబారిన పడుతున్నారన్నారు.ప్రజల బాధ గుర్తించి దయామయులైన ఎమ్మెల్యే సైడ్ కాలువ నిర్మాణం, సీసీ రోడ్డు నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయాలని, అలాగే మిషన్ భగీరధ శాంతి నగర్ వాటర్ ట్యాంక్ నుండి మంచినీటి సరఫరా చేయాలని సౌందర్య-సుధాకర్ గౌడ్ కోరారు. దీనికి స్పందించి ఎమ్మెల్యే మాదవరెడ్డి మంజూరు చేస్తానని హామీ ఇచ్చినట్లు సౌందర్య -సుధాకర్ గౌడ్ తెలిపారు.

# మొగిలిపాక కు బస్సు సౌకర్యం పునరుద్ధరణ




**తెలంగాణ పత్రిక వలిగొండ మండలం జూలై 2 :** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని మొగిలిపాక గ్రామానికి ఐదేళ్ల తర్వాత బస్సు సౌకర్యాన్ని అధికారులు పునరుద్ధ రించాలని, కాంగ్రెస్ నాయ ంకులు మీడియా ద్వారా మాట్లాడినారు, ముద్దసాని రామ చంద్ర రెడ్డి ప్రయత్నాలతో ఎమ్మె ల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చోరవతో బుధ వారం బస్సు సర్వీసు ప్రార ంభించారు, ఈ సందర్భంగా గ్రామస్తులు జిల్లా నాయకులు మామిడి సత్తిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కార్యకర్తలు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపినారు.

## పోషమ్మ గుడి నిర్మాణానికి రూ.1,11,000 విరాళం

- ★ లింగంధన గ్రామ దేవాలయానికి షాద్‌నగర్ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ వి.లక్ష్మీనారాయణ సహాయం
- ★ దేవస్థాన కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు
- ★ పోషమ్మ ఆలయ నిర్మాణానికి విశేష మద్దతు
- ★ దాతృత్వం కనబరిచిన వర్కాల. లక్ష్మీనారాయణ గౌడ్
- ★ గాఢమైన భక్తి, గొప్ప సేవా భావం కలగలసిన విరాళం
- ★ లింగంధన గ్రామస్తుల అభినందనలు, కమిటీ కృతజ్ఞతలు



**కేశంపేట, జూలై 2 (తెలంగాణ పత్రిక)** :రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలం లింగంధన గ్రామంలో నిర్మాణం జరుగుతున్న పోషమ్మ గుడికి సామాజిక సేవారత వ్యక్తుల నుంచి మద్దతు కొనసాగుతోంది. ఈ క్రమంలో షాద్‌నగర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ వర్కల లక్ష్మీనారాయణ దేవాలయ నిర్మాణానికి రూ.1,11,000 విరాళం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, దేవస్థాన కమిటీ సభ్యులు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. గ్రామానికి ఆలయ నిర్మాణం ఎంతో అవసరమని భావించిన లక్ష్మీనారాయణ తన సామాజిక బాధ్యతనంతటితో ముందుకొచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగిళ్ళ చిన్న రామస్వామి, ఎన్.కృష్ణయ్య, ఎన్.జంగయ్య, ఎన్.కృష్ణ, ఎన్.బాబు, ఎన్.ఇస్తారి తదితరులు పాల్గొన్నారు.
దేవస్థాన కమిటీ ఈ ఉదాత్తతను ప్రశంసించడంతో పాటు, ఇటువంటి మద్దతు మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు దోహదపడుతుందని తెలిపింది.

## కాసం ఫ్యాషన్ షాపింగ్ మాల్ ను ప్రారంబించిన జీవన్ రెడ్డి




**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూలై 2** :జగిత్యాల పట్టణంలోని రాంబజార్ రోడ్ లో కాసం ఫ్యాషన్ షాపింగ్ మాల్ ను బుధవారం మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి ప్రారంభించారు. షాపింగ్ మాల్ యాజమాన్యం కొత్త మోహన్ కుటుంబ సభ్యులకు ఈ సందర్భంగా జీవన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్స్ గాజుల రాజేందర్ ,మునిందర్ , కాంగ్రెస్ నాయకులు కమాటల శ్రీనివాస్ , జిల్లా గంగాధర్ , ప్రకాష్ యువజన నాయకులు రఘువీర్ గౌడ్ , గుండ మధు , తదితర నాయకులు పాల్గొన్నారు.

## బియ్యంతో పాటు నిత్యావసర సరుకులు అమ్మాలి



**బోథ్, జులై 2,తెలంగాణ పత్రిక** :బోథ్ మండల కేంద్రంలోని చౌక ధరల దుకాణాలలో రాయితీపై బియ్యంతో పాటు ఇతర నిత్యావసర సరుకులు ఇవ్వాలని బుధవారం మండల బిఆర్ఎస్ నాయకులు ఎమ్మార్వో కు వినతి పత్రం సమర్పించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ప్రస్తుతం చౌక ధరల దుకాణా లలో బియ్యం మాత్రమే ఇవ్వడం వలన ఇతర నిత్యావసర సరుకుల కోసం పేద ప్రజలు అష్ట కష్టాలు పడుతున్నారని. తమ సంపాదనంతా నిత్యావసర సరుకులు కొనుగోలు చేయటానికి సరిపోవటంతో పేద ప్రజలు ఆర్థికంగా చితికి పోతున్నారని, కావున రాయితీపై నూనె చక్కెర గోధుమ పిండి జొన్నలు పప్పు దినుసులు తదితర సరుకులు చౌక ధరల దుకాణాల ద్వారా ప్రభుత్వమే ప్రజలకు పంపిణీ చేయాలని తహసిల్దార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మ మాజీ చైర్మన్ మల్లెపూల సుభాష్ గ్రంథాలయ మాజీ డైరెక్టర్ వెంకటరమణ గౌడ్ బిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షులు భీమ బుచ్చన్న,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ భీమ్రావు, బండారి యానప్ప,బీరం పోశెట్టి,కుమ్మరి భోజన్న పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన సదస్సు





**జమ్మికుంట జూలై 02 (తెలంగాణ పత్రిక)** :ఏ ఐ ఆర్ ఎఫ్ జమ్మికుంట బ్రాంచ్ చైర్మన్ డి రాజేశ్వర్ అధ్యక్షతన ఆన్లైన్ నేరాలు సైబర్ పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది దీనిలో భాగంగా హెల్ప్ ఇండియా సంస్థ వారి సౌజన్యంతో స్టేట్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ పి శ్యామ్ అవగాహన కల్పించారు. ఈ అవగాహన సదస్సుకు కార్యదర్శి ఎం డి మొయినుద్దీన్, విద్యాసాగర్ ట్రెజరీ టి వెంకటస్వామి ఖాదర్ ఖాన్, శీలం మల్లేశం, కాజా మైనుద్దీన్, బి సమ్మయ్య, పరశురాములు, బి చంద్రయ్య, లక్ష్మి, రాధమ్మ, హుస్సేన్, ఎస్ పోచయ్య,శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎంపిడిఓ బాధ్యతలు స్వీకరించిన జక్కుల శ్రీనివాస్

- ★ శుభాకాంక్షలు తెలిపిన స్థంభంపెల్లి మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు దుబ్బ స్వామి





**వెల్గటూర్ జులై 02(తెలంగాణ పత్రిక)** :వెల్గటూర్ మండలంలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారి గా నూతన బాధ్యత లు తీసుకున్న జక్కుల శ్రీనివాస్ ని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన స్తంభంపల్లి కాంగ్రెస్ నాయకులు ఈ కార్యక్రమలో ఎఎంసి డైరక్టర్ సప్పా లింగయ్య,మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు,తాజా మాజీ వార్డు మెంబర్ పాదం దుబ్బ స్వామి,కాంగ్రెస్ పార్టీ ఉపధ్యక్షుడు హరి ప్రశాంత్, యాదవ సంఘం అధ్యక్షులు యాగాండ్ల గంగయ్య పాల్గొనడం జరిగింది.

# పార్టీలకు అతీతంగా పెబ్బేరులో తెలంగాణ కార్మిక సంఘం టి ఎఫ్ టి యు రెండవ మహాసభ

- ★ భారీగా తరలివచ్చిన కార్మికులు
- కార్మికులకు అండదండగా ఉంటాం రాష్ట్ర
- ★ అధ్యక్షులు కాచం సత్యనారాయణ




**తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా జూలై 02:** పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలో తెలంగాణ కార్మిక సంఘాల సమాఖ్య టి ఎఫ్ టి యు 2వ మహాసభ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం మొదటగా వ్యవసాయ మార్కెట్ యార్డ్ నుంచి కార్మికులతో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం సహారా ఫంక్షన్ హాల్ లో రెండవ మహాసభ ప్రారంభమైనది. ఈ కార్యక్రమంలో టి ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ టి ఎఫ్ టి యు అనే సంస్థ ఏ పార్టీకి సంబంధించింది కాదని రాజకీయ పార్టీలకు అతీతంగా కార్మిక వర్గం శ్రేయస్సు కోసం లక్ష్యంగా పనిచేస్తున్న సంస్థ అని వారు తెలియజేశారు. అలాగే తెలంగాణ ఉద్యమంలో పురుడు పోసుకున్ని కార్మికులకు భరోసాగా ఉంటూ ప్రభుత్వం నుంచి కార్మికులకు రావాల్సిన సంక్షేమ పథకాలు అమలుపై హమాలి బిల్డింగ్, ప్రైవేటు ట్రాన్స్పోర్ట్, తదితర సంఘటిత కార్మికులకు చట్టాలు కోసం స్కూల్ స్వీపర్లు కు కనీస వేతనం లేక రెగ్యులరైజ్డ్ లేక ఉద్యోగ భద్రత లేక రెక్కలు తప్పా ఆస్తులు లేని సకల కార్మికుల జీవితాలలో కన్నీళ్లతో జీవితం సాగుతుంది. కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దుచేసి 8 గంటల పని దినం కార్మిక షెడ్యూల్స్ అన్ని రద్దుచేసి, కార్మిక శాఖను నిర్వీర్యం చేసిందని అలాగే అంతర్రాష్ట్ర వలస కార్మికుల చట్టం జాడ లేకుండా చేసిందని భారతీయ ప్రభుత్వంపై మండిపడ్డారు. కరోనాకాలంలో వలస కార్మికులకు నడిరోడ్డుపై నిలబెట్టారు తప్ప కవితలు వ్యాసాలకు సోషల్ మీడియాలో సానుభూతి తెలిపారు తప్ప మౌలికంగా శ్రామికుల జీవితాలలో వెలుగు నింప లేక పోయారు మన దేశ, రాష్ట్ర ప్రభుత్వాలు. స్వతంత్ర ఉద్యమం నుండి నే టి వరకు ఆర్థిక రాజకీయ పోరాటాలలో కార్మిక వర్గం కీలక భూమిని పోషించిందని తెలియజేశారు. ఒకప్పుడు కార్మికుల్లో పనిచేస్తున్న వారు కులాలుగా శ్రామికులు విభజించబడ్డారు. ఇప్పుడు మతాలుగా విభజించబడుతున్నారని వారు ప్రభుత్వాలపై మండిపడ్డారు. ఇప్పటికైనా మా కార్మిక బిడ్డలపై ప్రభుత్వాలు చొరవ తీసుకొని కార్మిక చట్టాలను ఏర్పాటు చేయాలని టి ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు తెలియజేశారు. ఇక్కడికి ఇంత పెద్ద ఎత్తున తరలివచ్చిన కార్మికులకు మేము ఎప్పుడు అండదండగా ఉంటామని టిఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు, సభాధ్యక్షులు కావలి గోవింద నాయుడు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టి ఎఫ్ టి యు రాష్ట్ర అధ్యక్షులు కాచం సత్యనారాయణ, టి ఎఫ్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ఖలీల్, టి ఎఫ్ టి యు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు విజయ్ కుమార్, జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, సభ అధ్యక్షులు గోవిందు, పెబ్బేర్ అమాలి సంఘం సభ్యులు, ఇతర కార్మిక సంఘాలు, తదితరులు పాల్గొన్నారు.

# బీటీ రోడ్లతో ప్రజలకు తప్పనున్న తిప్పలు

- ★ఒకే రోజు 50 కోట్ల వ్యయంతో పంచాయతీ రాజ్ రోడ్లు నిర్మాణం కొరకు శంకుస్థాపన ప్రారంభోత్సవ కార్యక్రమం





**నర్సంపేట జులై 02 తెలంగాణపత్రిక** :నర్సంపేట నియోజకవర్గం బీటీ రోడ్లతో ప్రజలకు తప్పనున్న ఇబ్బందులు..
ఒకే రోజు 50 కోట్ల వ్యయంతో నిర్మించిన నిర్మాణం కానున్న ఆర్ అండ్ బి పంచాయతీ రాజ్ రోడ్ల నిర్మాణం కొరకు శంకుస్థాపన ప్రారంభోత్సవ కార్యక్రమం వివరాలు.....అమీనాబాద్ నుండి దీక్షకుంట వరకు వయా దుబ్బతండా వరకు 2 కోట్ల 10 లక్షల వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన. ఎల్లయ్యగూడెం నుండి బాపునగర్ వరకు 2 కోట్ల 60 లక్షలతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం. ఎల్లయ్యగూడెం ఎన్జీవో.02 కాలనీ నుండి అవుసలి తండా వరకు 2 కోట్ల 90 లక్షలతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన.పాపయ్యపేట నుండి అయోధ్యనగర్ వరకు 4 కోట్ల 50 లక్షలతో బీటీ రోడ్డు పునరుద్ధరణకు శంకుస్థాపన .అమీనాబాద్ నుండి శంకరమ్మ తండా వరకు 90 లక్షల వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణమునకు శంకుస్థాపన.గొల్లపల్లి నుండి ఈర్యా తండా వరకు 1 కోటి రూపాయల వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన. ఈర్యా తండా రోడ్డు నుండి బాల్యానాయక్ తండా వరకు 1 కోటి 50 లక్షల వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చెన్నారావుపేట నుండి కేసముద్రం రోడ్డు(తిమ్మరానిపహాడ్ క్రాస్ రోడ్డు నుండి చంద్రుతండా వరకు) బీటీ రోడ్డు విస్తరణ పనులు పూర్తయినాయి, ప్రారంభోత్సవం
నెక్కొండ నుండి సంగెం రోడ్డు ( చంద్రగొండ క్రాస్ నుండి గొల్లపల్లి వరకు) రోడ్డు విస్తరణ పనులు పూర్తయినాయి, ప్రారంభోత్సవం జల్లి నుండి లింగగిరి రోడ్డు రోడ్డు విస్తరణ పనులు పూర్తయినాయి, ప్రారంభోత్సవం.నెక్కొండ మండలం కేంద్రం ఆర్ అండ్ బి బైపాస్ రోడ్డు నుండి సాయిరెడ్డిపల్లి( వయా పత్తిపాక) వరకు 4 కోట్ల 30 లక్షల వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన.సూరిపెల్లి నుండి చిన్నకొరుపోలు వరకు 2 కోట్ల వ్యయంతో బీటీ రోడ్డు పునరుద్ధరణ పనుల ప్రారంభోత్సవం.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీటీ రోడ్ల నిర్మాణంతో ప్రజలను ఇబ్బందులు తప్పనున్నాయని , ప్రజా శ్రేయస్సే ప్రభుత్వ లక్ష్యమన్నారు.

# జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించిన

- ★ 1969 మలిదశ ఉద్యమకారుల సంఘం జిల్లా నాయకులు. కే జి ఎస్,మాథ్యూస్







**కొత్తగూడెం ఆర్ సి జూలై 2 (తెలంగాణ పత్రిక) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం జిల్లా ఎస్పీ కార్యాలయంలో 1969 ప్రత్యేక తెలంగాణ సమితి ఆ సంఘ కార్యదర్శి కే జి ఎస్ మాథ్యూస్ ఆధ్వర్యంలో 1969 ప్రత్యేక సభ్యుల బృందం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ని కలిసి వినతి పత్రం అందజేసి శాలువాలు పూలదండలతో ఘనంగా సత్కరించారు . ఈ సన్మాన కార్యక్రమం అనంతరం ఉద్యమకారులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో తొలి దశ ఉద్యమకారులందరూ ఎస్పీ కార్యాలయానికి రావడం వారందరి చేతుల మీదుగా ఈ సన్మానం అందుకోవడం ఆనందంగానూ , సంతోషంగాను ఉందని ఎస్పీ రోహిత్ రాజ్ అభిప్రాయం వ్యక్తం చేశారు . వృద్ధాప్యంలో ఉన్న మీరందరూ ఎటువంటి అవసరం ఉన్న నేరుగా తన కార్యాలయానికి వచ్చి కలుసుకోవచ్చని , ఉద్యమకారులకు ఎటువంటి సమస్యలు ఉన్న వాటిని తప్పకుండా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లే దిశలో సంబంధిత శాఖ అధికారులతో చర్చించి వారి సమస్యలను పరిష్కరించడంలో తమ వంతు కృషి చేస్తానని ఎస్పీ రోహిత్ రాజ్ హామీ ఇచ్చారు .
1969 ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి మాథ్యూస్ మాట్లాడుతూ 1969 ఉద్యమకారుల డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఈ సోమవారం నాడు ప్రజావాణిలో 1969 ఉద్యమకారులకు రావలసిన ప్రభుత్వ పథకాలను, ప్రతి ప్రతి ఫలాలను సంపాదించుకోవడానికి డిమాండ్స్ తో కూడిన వినతిపత్రం అందించడానికి 1969 ప్రత్యేక తెలంగాణ సాధన సమితి ఉద్యమకారులందరూ కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ నుంచి కలెక్టరేట్ వరకు బైక్ ర్యాలీగా వెళ్లనున్నట్లు కొత్తగూడెం నుంచి కలెక్టర్ రేటు వరకు కొనసాగే ఈ ర్యాలీకి పోలీస్ శాఖ నుండి సహకరించాలని కోరారు . సోమవారం జరిగే ఈ బైక్ ర్యాలీలో 1969 ఉద్యమకారులతో పాటుగా మలిదశ తెలంగాణ ఉద్యమ పోరాటవాదులు సైతం పాల్గొని యొక్క ర్యాలీని జయప్రదం చేయవలసిందిగా మాథ్యూస్ పిలుపునిచ్చారు . దీంతోపాటుగా 1969 తెలంగాణ తొలి దశ ఉద్యమ పోరాటంలో పాల్గొన్న తామంతా సింగరేణి సంస్థలలో వివిధ శాఖలలో ఉద్యోగాలు చేసి పదవి విరమణ పొంది ఇప్పుడు వృద్ధాప్యంలో ఉన్నామని అందరం కూడా 75 సంవత్సరాల నుండి 80 సంవత్సరాల లోపు పై పడ్డవారమని ఈ తెలంగాణ తొలి దశ ఉద్యమంలో పోరాటంలో పాల్గొని ప్రత్యేక తెలంగాణను సాధించుకోవడంలో వీరి పాత్ర కీలకమని అన్నారు. 1969 ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పడుటలో కొత్తగూడెం జిల్లాలో శ్రీ రామచంద్ర ఆడిటోరియం ముందు జరిగిన కాల్పుల్లో అమరులైన రామచందర్, దస్తగిరి లను గుర్తుచేసుకొని నివాళు లర్పించారు. రానున్న రోజుల్లో తెలంగాణ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పాటుపడిన వీరందరికీ ప్రభుత్వం నుంచి రావలసిన ప్రతి ఫలాలు వీరందరికీ అందేలా ప్రతి ఒక్కరు చివరి వరకు సహకరించాలని కోరారు . ఈ కార్యక్రమంలో 1969 ప్రత్యేక తెలంగాణ ఉద్యమకారుల సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి కేజీ ఎస్ మాథ్యూస్ , ఎండి గౌస్ , ఎన్ మంగపతి, జి లక్ష్మీనారాయణ, పి వీర స్వామి , కే కొమరయ్య , పి రామచందర్ , ఎన్ కామేశ్వరరావు మరియు ఆ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పేరుతో ఇసుక తరలింపులో ఇష్టారాజ్యం

- ★ టోకెన్ సాకుతో.. అధికారులకు టోకరా

**వీణవంక ప్రతినిధి,జులై 2( తెలంగాణ పత్రిక):** వీణవంక మండల పరిధిలోని గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల టోకెన్ల పేరుతో, అధికారులకు టోకర వేస్తూ. అక్రమ ఇసుక రవాణాకు తెర లేపుతున్నారు. వీణవంక మండలంలోని మల్లారెడ్డి పల్లి గ్రామంలో ప్రభుత్వ ఇసుక క్వారీ నుండి ఆన్లైన్లో నమోదు చేసుకున్న వినియోగదారుని ఇంటి వద్దకు ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తరలించడం జరుగుతుంది. కానీ, ప్రభుత్వం ఇటీవలే పేదల సంక్షేమానికి కట్టుబడి, ఇందిరమ్మ ఇండ్లను సాంక్షన్ చేయగా, ప్రభుత్వం ఫ్రీగా ఇసుక ను అందించడంతో, చల్లూరు, మల్లారెడ్డిపల్లి మానేరు తీరం నుండి లబ్ధిదారుల గృహ అవసరాల మేరకు టోకెన్ సిస్టం ద్వారా ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తరలించడానికి అనుమతించారు. ఇదే అదునుగా భావించిన ఇసుక బకాసురులు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఒక టోకెన్ పై,నాలుగుకి పైగా ట్రాక్టర్లతో ఇసుక అక్రమ రవాణా చేపట్టి, మానేరు తీరం నుండి ప్రక్క మండలాలకు అక్రమ రవాణాకు తెర లేపుతున్నారు. ఇటీవలే మైనింగ్, రవాణా అధికారులు కలిసి, ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసే విధంగా, రెడ్డిపల్లి గ్రామ ఎల్లమ్మ తల్లి గుడి ముందు చెక్ పోస్ట్ ను ఏర్పాటు చేసిన ప్రయోజనం లేనట్లే ఉంది...? చల్లూరు మానేరు తీరం నుండి ఎల్బాక, గంగారం గ్రామాల మీదుగా కేశవ పట్నం, హుజురాబాద్ కు పదుల సంఖ్యలో ఇసుక అక్రమ రవాణాను అడ్డు అదుపు



లేకుండా అక్రమ ఇసుక రవాణా చేస్తూ, పుష్ప సినిమాను తలదన్నే విధంగా, మైనర్ల డ్రైవర్ల అపీరెన్స్ మండల ప్రజలను భయభ్రాంతులను గురిచేస్తుంది. ఇప్పటికైనా జిల్లా మైనింగ్ అధికారులు, రెవెన్యూ అధికారులు, రవాణా శాఖ అధికారులు మేల్కొని మండలంలో రెండు చెక్ పోస్టులను ఏర్పాటు చేసి, ప్రకృతి సంపదను కాపాడాలని, ఇందిరమ్మ ఇండ్ల టోకెన్లపై గ్రామ కార్యదర్శులకు ప్రత్యేక బాధ్యత ఇవ్వాలని, లేదా ఇసుక క్వారీ వద్ద ప్రత్యేక సిబ్బందిని నియమించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# డాక్టర్స్ డే డాక్టర్ నిర్లక్ష్యానికి పసికందు మృతి

- → పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్స్ డే రోజున పసికందు మృతి
- → డాక్టర్ నిర్లక్ష్యం వల్లే పాప మృతి బంధువుల ఆరోపణ
- → ప్రైవేట్ హాస్పటల్ పై చూపించే శ్రద్ధ పేషంట్లపై చూపిస్తే బాగుండేది
- → నొప్పులు తట్టుకోలేక ఆపరేషన్ చేయమని ప్రాధేయపడిన పట్టించుకోని ఆసుపత్రి సిబ్బంది
- → డాక్టర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బంధువుల డిమాండ్
- → పాల్వంచ పోలీస్ స్టేషన్లో భర్త ఫిర్యాదు





**కొత్తగూడెం ఆర్ సి జూలై 2 (తెలంగాణ పత్రిక ) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. పాల్వంచ పరిధిలో ని.ప్రభుత్వ ఆసుపత్రి డ్యూటీలో ఉంటూనే ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లి చికిత్సలు చేస్తున్న డాక్టర్వైద్యో నారాయణ హరి అని వైద్యుని దేవుడితో పోలుస్తూ స్మరించుకునే రోజున పాల్వంచ పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రిలో ఓ నిండు గర్భిణీ మనోవేదన పలువురిని శోక సముద్రంలో ముంచింది. లక్ష్మీదేవి పల్లి మండలం తోక భాంధల గ్రామానికి చెందిన కరుణ (23) ప్రసవం కోసం వచ్చిన గర్భిణీని పలు విధాలుగా ఇబ్బందికి గురి చేస్తూ నొప్పులు వస్తున్నాయని తట్టుకోలేక ఆపరేషన్ చేయమని రెండు చేతులు జోడించి ప్రాధేయపడిన కనికరించని డాక్టర్ ఆసుపత్రి సిబ్బంది. ఆరోగ్యంగా ఉన్న పసికందు మరికొద్ది సేపట్లో ప్రసవించవలసి ఉండగా నిర్జీవంగా ఆ బిడ్డను తల్లికి అప్పగించారు.

తల్లి బిడ్డ ఇద్దరూ ఆరోగ్యంగా ఉన్నారని మానిటరింగ్ చేస్తూ నార్మల్ డెలివరీ చేయాలని చెప్పి డాక్టర్ అనూష ప్రభుత్వ ఆసుపత్రి నుండి బయటికి వెళ్లారని తరువాత నిండు గర్భిణీ అయిన కరుణాకు నొప్పులు రావడంతో భరించలేక తల్లడిల్లిన స్థితిలో హడావుడి చేసి ఆపరేషన్ థియేటర్ కు తీసుకెళ్లి బిడ్డ చనిపోయాడు అని బంధువులకు అప్పగించి చేతులు దులుపుకున్నారు. ఆపరేషన్ కి స్ట్రక్చర్ పై తీసుకు వెళుతున్న ఆయాలు డబ్బులు డిమాండ్ చేయడం కోసమేరుపు.ఇదేమిటని బంధువులు ప్రశ్నించగా నార్మల్ డెలివరీ కోసం ప్రయత్నించామని తప్పని పరిస్థితుల్లో ఆపరేషన్ చేశామన్నారు. కానీ పసికందు ప్రాణాలను కాపాడలేకపోయామని పలు కారణాలు చెబుతూ తప్పించుకునే ప్రయత్నం చేశారు.

కరుణ బంధువులు డాక్టర్ను నిలదీయగా సాధారణంగా ఇలాంటి సంఘటనలు జరగవని ఎక్కడో ఒకటి ఇలాంటి పరిస్థితి జరుగుతుందని సినిమాలో చెప్పిన రీతిగానే నిజజీవితంలో కూడా తెలియజేసిన డాక్టర్లు అందుకు మా బాధ్యత కాదంటూ నిర్లక్ష్యపు సమాధానం చెప్పారంటూ బంధువులు ఆరోపించారు.

గర్భిణీ స్త్రీ ప్రసవ నొప్పులు తట్టుకోలేక ఆపరేషన్ చేయమని ప్రాధేయపడిన డాక్టర్ ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యం వహించారని, జాగ్రత్త వహించి ఉంటే బిడ్డ చనిపోయేవాడు కాదని, డాక్టర్ నిర్లక్ష్యంతో తల్లికి కూడా ప్రమాదం జరిగి ప్రాణాలు కోల్పోతే ఎవరు బాధ్యత వహిస్తారు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. 9 నెలలు బిడ్డను మోస్తూ బిడ్డకు జన్మను ఇవ్వాలని ఎంతో ఆశతో వచ్చిన వారికి నిరాశ ఎదురయింది. నిర్జీవంగా ఉన్న శిశువును వారికి బహుమతిగా ఇచ్చారు.

ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించిన డాక్టర్ ఆసుపత్రికి సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని బంధువులు పాల్వంచ పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఇటువంటి సంఘటనలు మరల చోటు చేసుకోకుండా డబ్బు ఉన్నవారికి లేనివారికి ఒకే విధంగా వైద్యం చేయాలని, పసికందు మరణానికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని బంధువులు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం రాత్రి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఎఫ్ఐఆర్ నమోదు చేసిన స్టేషన్ సిబ్బంది. బుధవారం నిర్జీవ శిశువును పోస్టుమార్టం చేసి బంధువులకు అప్పగించారు. చనిపోయిన శిశువును తీసుకొని తిరుగు ప్రయాణమైన బంధువులు. భద్రాద్రి జిల్లా అంటేనే గిరిజన జిల్లా అటువంటి జిల్లాలో గిరిజనులకు అడుగడుగున అన్యాయమే జరుగుతుంది. కలెక్టర్ భార్య ఇక్కడ డెలివరీ అయింది మనల్ని కూడా మంచిగానే చూస్తారని ఆశతో ఇక్కడికి వచ్చిన వారికి చేదు అనుభవం ఎదురయింది. ఉన్నవారికి ఒక తీరుగా లేని వారికి ఒక తీరుగా ఇక్కడ చూస్తారు అని నిరూపించిన పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్లు సిబ్బంది. ఏది ఏమైనాపటికి ఇటువంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా డాక్టర్ పై హాస్పిటల్ సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్న బంధువులు స్నేహితులు. ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహించే డాక్టర్లు మాస్టర్ పడి వారి ప్రైవేట్ హాస్పటల్ కు వెళ్తున్నారని డ్యూటీలో ఉండి వారి ప్రైవేట్ ఆసుపత్రి పైనే ఎక్కువ శ్రద్ధ చూపిస్తారని. దాన్లో భాగంగానే చిన్నారి మృతి చెందిందని ఆరోపిస్తున్న బాధితులు.

# నాలుగు లేబర్ కోడులను వెంటనే రద్దు చెయ్యాలి

- → 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చెయ్యాలి
- → జీకేఓసి, ఏరియా స్టోర్స్ నందు గేట్ మీటింగ్
- → కార్మిక సంఘాల జేఏసీ పిలుపు



**కొత్తగూడెం ఆర్ సి జులై 2 (తెలంగాణ పత్రిక ) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.కొత్తగూడెం సింగరేణి, జూలై 02 () కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన లేబర్ కోళ్లను వెంటనే రద్దు చేయాలని ఏఐటియుసి, ఐఎన్టియుసి, సిఐటియు ల కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని జకే ఓసి, ఏరియా స్టోర్స్ ల వద్ద జరిగిన గేట్ మీటింగ్లో పాల్గొని వారు మాట్లాడారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి మల్లికార్జున్, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, సిఐటియు బ్రాంచ్ కార్యదర్శి విజయగిరి శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. ఏఐటీయూసీ సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ జి. వీరాస్వామి మాట్లాడుతూ కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా బ్రిటిష్ కాలం నుండి 44 కార్మిక చట్టాలను సాధించుకోవడం జరిగిందని అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఈ కార్మిక 44 చట్టాలను నాలుగు కోడులుగా విభజించి కార్మిక హక్కులను కాల రాస్తున్నాయని మండిపడ్డారు. ఈ కోడ్ ల విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ ఈ నెల 9 న నిర్వహించ తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను కార్మికులంతా అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ ఒక్కరోజు దేశవ్యాప్త సమ్మెతో కార్మిక శక్తి ఏంటో కేంద్ర ప్రభుత్వానికి తెలిసే విధంగా సింగరేణి సంస్థను పరిరక్షించే విధంగా జాతీయ సంఘాల జేఏసీ దేశవ్యాప్త సమ్మెకు పిలుపునివ్వడం జరిగిందన్నారు. ఈ నాలుగు లేబర్ కోడ్ ల వల్ల కార్మిక సంఘాలు ఉండకూడదని కుట్రతో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం లేబర్ చట్టాలను తెచ్చిందని, కార్పొరేట్ శక్తులకు లాభం చేసే ఈ నాలుగు కోడ్ల అమలు వెంటనే ప్రభుత్వం రద్దు చేయాలని కోరారు. కొత్తగూడెం ఏరియాలోని అన్ని సంఘాల నాయకులు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా జేఏసీ నాయకులు కార్మికులకు విజ్ఞప్తి చేశారు.

ఈ సమావేశంలో ఏరియా స్టోర్స్ పిట్ కార్యదర్శి కమల్, జీకేఓసి పిట్ కార్యదర్శి ఎంఆర్ కే ప్రసాద్, ఏఐటీయూసీ సీనియర్ నాయకులు బ్రాంచ్ సహాయ కార్యదర్శి గట్టయ్య, సాంబమూర్తి, శేషగిరిరావు, సందబోయిన శ్రీని వాస్, హీరాలాల్ ,కోటి, రవి, వింజపురి వినయ్, ప్రసాద్, దండ శ్రీనివాస్, సాగర్, సురేష్, సుబ్రమణ్యం, వెంకటేశ్వర్లు, అవినాష్, లిఖిత్, దీక్షిత్, నాగరాజు, రాజేష్, మొయినుద్దీన్, కుసన నరేందర్, వేముల నరేష్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మొట్టమొదటి ఇందిరమ్మ గృహప్రవేశంలో పాల్గొన్న మంత్రి లక్ష్మణ్

- → ఆగష్టు లో రెండో విడత ఇందిరమ్మ ఇళ్లు
- → పదేళ్లలో పేదలకు ఒక్క ఇల్లు ఇవ్వలేదు

ఇందిరమ్మ ఇళ్లు

- → లబ్ధిదారులకు పొట్టేలు పట్టు వస్త్రాలు పంపిణీ
- → మంత్రితో పాటు ప్రభుత్వ విప్,జిల్లా కలెక్టర్







**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధిజులై 02 (తెలంగాణ పత్రిక) :** గత ముఖ్యమంత్రి కే సీ ఆర్ అధికారం రాగానే డబల్ బెడ్ రూమ్ ఇస్తామని చెప్పి పదేళ్లు పరిపాలించి ప్రజలకు మొండి చేయి చూపించారని ఎస్ టి ఎస్ సి మైనార్టీ సంక్షేమ శాఖ ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జ్ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ విమర్శించారు.తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటగా ఇందిరమ్మ ఇల్లు ఆలేరు నియోజకవర్గం లోని సైదాపురం గ్రామంలో బుధవారం నాడు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యతో కలిసి ప్రారంభించి మాట్లాడారు.తెలంగాణ రాష్ట్రం వచ్చాక బి ఆర్ ఎస్ పాలనలో పదిసంవత్సరాలపాటు వెనుకబడింది అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానం ఇందిరమ్మ ఇల్లు తెలంగాణ రాష్ట్రంలోని ఆలేరు నియోజకవర్గం లో నిర్మాణం పూర్తి చేయడం పట్ల ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య. ఇల్లు లబ్ధిదారుడు బాల మల్లేష్ ను అభినందించారు.ఇదే స్ఫూర్తితో ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఇల్లు మంజూరైన లబ్ధిదారులందరూ త్వరితగతిన ఇళ్ళ నిర్మాణం చేపట్టాలన్నారు. వచ్చేనెల రెండో విడత ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయనున్నట్లు చెప్పారు.నియోజకవర్గంలోని గ్రామాల్లో మొట్టమొదటగా ఎవరు ఇల్లు నిర్మాణం పూర్తి చేసిన వారికి గొర్రె పొట్టేలుతో పాటు పట్టు వస్త్రాలు బహూకరిస్తానని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రకటించారు. రాష్ట్రంలో తొలి ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి చేసిన ఎగి డి మల్లేష దంపతులకు పట్టు వస్త్రాలు.గొర్రె పొట్టేలు పంపిణీ చేశారు.

నియోజకవర్గంలో మొదట ఏ గ్రామంలో నిర్మాణం పూర్తి చేసిన వారికి కూడా ఈ బహుమానం ఉంటుందన్నారు.ప్రభుత్వం నుండి ప్రతి సోమవారం బిస్మిట్ వరకు నిర్మాణం పూర్తి చేస్తే ఒక లక్ష స్లాబ్ లేవల్ వరకు పూర్తయితే 2 లక్షలు స్లాబ్ పోసే రోజు లక్ష తర్వాత మరో లక్ష చొప్పున వస్తాయని వివరించారు.ముందుగా యాదగిరిగుట్ట లోని లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు జరిపారు జిల్లా కలెక్టర్ హనుమంతరావు అడిషనల్ కలెక్టర్ భాస్కర్.దేవస్థానం ఈవో వెంకట్రావు అర్చకులు స్వాగతం పలికారు. సైదాపురం గ్రామంలో నియోజవర్గం నుండి తరలివచ్చిన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలతో గృహప్రవేశానికి రిబ్బన్ కట్ చేసి. పాలు పొంగించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డి సి బి అధ్యక్షుడు అన్యం సంజీవరెడ్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు జనగాం ఉపేందర్ రెడ్డి పల్లె శ్రీనివాసులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈరసారపు యాదగిరి నార్మల్ చైర్మన్ మధుసూదన్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి నాయకులు బిర్లా శంకర్ బుంబాల వెంకటరెడ్డి గుండ్లపల్లి భరత్ ముక్కెర్ల మల్లేష్ నీలం పద్మా వెంకటస్వామి ఆలేరు పట్టణ అధ్యక్షులు ఎం ఏ ఎజాజ్ మండల అధ్యక్షులు వెంకట్ రాజు ఎమ్.ఎస్ విజయ్ కుమార్ కట్టే గొమ్ముల సాగర్ రెడ్డి,కాసుల భాస్కర్ పాల్గొన్నారు.

# కరెన్సీ నోట్లపై డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఫొటోను ముద్రించాలి

- →బడుగులకు అవకాశాలు కల్పించిన వ్యక్తి అంబేద్కర్
- →బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఈరప్ప యాదగిరి యాదవ్



**మెదక్ జిల్లా :** రామాయంపేటలో బుధవారం రోజున అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ అధ్యక్షుడు జెర్రీపోతుల పరశు రాం ఆధ్వర్యంలో కరెన్సీ పై పోస్ట్ కార్డు ఉద్యమాన్ని అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రజలతో కలిసి ప్రారంభించారు.అంతనరం నోటుపై అంబేద్కర్ ఫోటో డిమాండ్ చేస్తూ పోస్ట్ కార్డు ఉద్యమం చేపట్టారు.దీనికి తెలంగాణ బిసి రాష్ట్ర సంఘం తరపున మెదక్ జిల్లా సంఘం తరపున సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామని బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఈరప్ప యాదగిరి యాదవ్ తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరెన్సీ నోట్లపై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫోటో ముద్రించాలని పోస్ట్ కార్డు ఉద్యమం జూన్ 23-2025 నుండి 26 జనవరి వరకు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారికి ఆర్.బి.ఐ స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 1921లో ఇంపీరియల్ బ్యాంక్ కుప్పకూలినప్పుడు రూపాయి దాని సమస్య పరిష్కార మార్గం అనే పుస్తకాన్ని రాసి ఇల్ టాన్ కమిషన్ రాయల్ కమిషన్ సైమన్ కమిషన్ బ్రిటిష్ ప్రభుత్వానికి ఇవ్వడం వల్ల ఇది వాస్తవానికి గమనించి 1935 ఏప్రిల్ ఒకటో తేదీన రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్బిఐ ఏర్పడిందని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వాళ్ళని ఆర్బిఐ ఏర్పడి ఇప్పటికి 90 సంవత్సరాలు గడుస్తున్న అంబేద్కర్ ఫోటో కరెన్సి పై ముద్రించకపోవడం చరిత్రను వక్రీకరించడమే అని ఇప్పటికైనా భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రత్యేక చొరవ తీసుకొని అంబేద్కర్ ఫోటో ముద్రించాలని అన్నారు.

# గడి మైసమ్మ మందిరం లో 31 వ బ్రహ్మోత్సవాలు



**సదాశివపేట, జూలై 2, ( తెలంగాణ పత్రిక ) :** బుధవారం నాడు సదాశివపేట పట్టణ ంలోని శ్రీ గడి మైసమ్మ మందిరం 31 బ్రహ్మోత్సవాల సందర్భంగా అమ్మవారికి సుప్ర భాత ధ్వజారోహణం, 108 కళాశాల ఊరేగింపు, శ్రీ సూక్తపూర్వక అభిషేకము అలంకార పూజ, శాంతి పాఠం, పుణ్యాహ వాచనము, చండీయావనము, జీర్లపల్లి వెంకటేశం దంపతుల ఆధ్వర్యంలో చేయడం జరిగింది. అదేవిధంగా లక్ష పుష్పార్చన కార్యక్రమం పూర్ణాహుతి, సుహాసిని పూజ, లలిత పారాయణం తదితర కార్యక్రమాలు చేయడం జరిగింది. రాత్రి 9 గంటల సమయంలో శ్రీ సంగమేశ్వర మందిర బృందం చే భజన కార్యక్రమం కూడా చేయబడింది. ఈ పూజా కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు తీసుకోవడం జరిగింది.

# ఎంపీడీవోను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు



**యాచారం జులై 02 (తెలంగాణ పత్రిక):-** యాచారం మండలంలో నూతన ఎంపీడీవో గా ఉద్యోగ భాద్యతలు చేపట్టిన రాధా రాణి ని కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధికా రప్రతినిధి వరికుప్పల సుధాకర్,మండల పార్టీ బి.సి సెల్ అధ్యక్షుడు వరికుప్పల తిరుమలేష్ తో వెళ్లి మర్యాద పూర్వకంగా కలసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వరికుప్పల సుధాకర్ మాట్లాడుతూ మండలంలోని గ్రామాల అభివృద్ధికి తోడ్పాటునందించాలని,ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నటువంటి సంక్షేమ పథకాలు పారదర్శకంగా అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చూడాలని ఎంపీడీఓ ను కోరారు.

# మల్లాపూర్ నుండి హైదరాబాదుకు బస్సు ప్రారంభం ఎమ్మెల్యే చొరవతో బస్సు ప్రారంభం



**మల్లాపూర్ జూలై 2 (తెలంగాణ పత్రిక) :** కోరుట్ల ఎమ్మెల్యే డా సంజయ్ కృషి వలన మల్లాపూర్ మండల0 కేంద్రాల నుండి హైదరా బాద్ కి బస్సు ప్రారంభం కానుంది. కోరుట్ల లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆర్టీసీ అధికారులతో ఎమ్మెల్యే రివ్యూ మీటింగ్ నిర్వా హించగా.. సానుకూలంగా స్పందించిన అధి కారులు మల్లాపూర్ మండల కేంద్రాల నుండి ప్రతిరోజు రాత్రి హైదరాబాద్ బస్సు నడపాలని ఎమ్మెల్యే కోరగా ఆర్ ఎం స్పందించి.మల్లాపూర్ నుండి ప్రతిరోజు రాత్రి 8.45 ని.లకు ఒక బస్సు ప్రారంభం కానున్నాయి.ఇట్టి బస్సులను ప్రజలు ఉపయోగించుకోవాలని ఎమ్మెల్యే కోరినారు..

# సిగాచి బాధితులను పరామర్శించిన దామోదర్ రాజనర్సింహ



**శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక జులై 2 :** పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని పాశమైలారం పారిశ్రామికవాడలోని 'సిగాచి కెమికల్స్' లో భారీ ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను మదీనాగూడ ప్రణామ్ హాస్పిటల్ లో ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజా నరసింహ , టీపీసీసీ ప్రెసిడెంట్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ , శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరేఖపూడి గాంధీ , ఎంబీసీ ఛైర్మెన్ జెరిపేటి జైపాల్ , తదితర డివిజన్ల కార్పొరేటర్లతో కలిసి పరామర్శించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. క్షతగాత్రులను పరామర్శించి వారికి మెరుగైన వైద్య సేవలు అందించమని డాక్టర్లకు సూచించామన్నారు. సిగాచి కెమికల్ ఫ్యాక్టరీలో జరిగిన అగ్ని ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. తమ ప్రియమైన వారిని కోల్పోయిన వారికి సంతాపం తెలిపారు. గాయపడ్డ వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకుంటుదన్నారు.

# సైబర్ నేరల పట్ల జాగ్రత్తగా ఉండాలి రేగోడు ఎస్ఐ పోచయ్య



**( తెలంగాణ పత్రిక రేగోడు జూలై 2):** సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలి అని ఎస్ఐ పోచయ్య అన్నారు. బుధవారం రేగోడు మాడల్ పాఠశాలలో విద్యార్థి విద్యార్థులకు సైబర్ నేరల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్సై పోచయ్య విద్యార్థులకు సూచించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరస్తుల పట్ల మోసపోకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అదేవిధంగా డిజిటల్ అరెస్ట్ ఆన్లైన్ ఫ్రాడింగ్ మోసపోకుండా ఉండాలని ఎస్సై తెలిపారు, వర్షాకాలంలో విద్యుత్ స్తంభాలు పట్ల విద్యుత్ వైర్ల పట్ల జాగ్రత్తగా ఉండాలని ఆయన విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి మున్సిపల్ కమిషనర్



**సంగారెడ్డి జూలై 2 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ .మాణిక్యం :** అధిక వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సంగారెడ్డి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సంగారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడుతూ, చెరువులు, కుంటల సమీపంలో ఉన్న నివాసాలకు వర్షం నీరు చేరకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇలలో కూడా వర్షపు నీటి నిల్వ ఉండకుండా ప్రజలు జాగ్రత్తగా చూసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఇంట్లో చిన్నవారైనా పెద్దవారైనా ఎవరు ఉన్న గాని కరెంటు వైర్లకు అనకుండా ఉండాలని కరెంటు వైర్లు తాగినట్టు ఉంటే కరెంట్ షాక్ వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని ఆయన తెలిపారు. రోడ్ల వెంబడి నీళ్లల్లో కూడా పిల్లలు ఆడుకో రాదని తల్లిదండ్రులు పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలి అని ఆయన సూచించారు. చెట్ల కింద గాని ప్రస్తుతం కుంటలల్ల గాని పిల్లలను తోలకొండ ఉంచాలని తెలిపారు. వర్షాలు నేపథ్యంలో ప్రజలకు జరాలు వచ్చే అవకాశం ఉంది కాబట్టి జాగ్రత్త వహించాలని ఆయన సూచించారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నినాదం



## రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా డాక్టర్ పెంటం స్వామి

→ జై గణేష్ భక్తి సమితి సిద్దిపేట జిల్లా ఇన్చార్జ్‌గా బాధ్యతలు



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జూలై 02 (తెలంగాణ పత్రిక):జై గణేష్ భక్తి సమితి వ్యవస్థాపకులు జైన్ కుమార్ చారి రాష్ట్ర కమిటీ నియామకంలో తెలంగాణ రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్ అండ్ సిద్దిపేట డిస్ట్రిక్ట్ ఇంచార్జ్‌గా డాక్టర్ పెంటం స్వామి నియమితులయారు. ఈమేరకు పెంటం స్వామి మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా ప్రతి ఒక్కరు పూర్తి బాధ్యతతో పర్యావరణ పరిరక్షణ దృశ్య వచ్చే వినాయక చవితి పండుగకు మట్టి వినాయకుని పూజించాలని... ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలు వాడకాన్ని తగ్గించాలి అని పిలుపునిచ్చారు. తనను ఈ పదవికి ఎంపిక చేసిన జై గణేశ భక్తి సమితి వ్యవస్థాపలకు కృతజ్ఞతలు, రాష్ట్ర కమిటీ సభ్యులందరికీ అభినందనలు తెలియజేశారు.

## రైతుల ముఖంలో ఆనందం.. జోరుగా వర్షాలు



ఏన్కూర్ (తెలంగాణ పత్రిక)జూన్ 2 :తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలతో రైతు ముఖంలో సంతోషాలు విరజల్లుతున్నాయి దింతో రైతులు తమ పంట పొలాల్లో మొక్కలు మొలకెత్తడంతో ఆనంద ఉత్సవాల్లో ఉన్నారు. ఇదేవిధంగా వర్షం కురిస్తే నీరు చిచ్చుపడే అవకాశం ఉంటుందని ఆందోళన చెందుతున్న రైతన్నలు

## గుండం పల్లిలో ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ



మల్లాపూర్ జూలై 2 (తెలంగాణ పత్రిక) :మల్లాపూర్ మండలం గుండంపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల కు కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు నిరుపేదలకు వరమని తెలిపారు. ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా నిర్వహిస్తున్నామని తెలిపారు. వీరి వెంట మండల కాంగ్రెస్ నాయకులు మరియు గ్రామ ప్రజలు మహిళలు యువకులు పాల్గొన్నారు.

## ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

→అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దు

→అత్యవసరమైతే డయల్ 100 నకు ఫోన్ చేసి పోలీస్ వారి సేవలు పొందండి : ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జులై 2 (తెలంగాణ పత్రిక) :కొత్తగూడెం : ఎడతెరిపి లేకుండా విస్తారంగా కురుస్తున్న వర్షాల వలన జిల్లాలోని నదులు,వాగులు,వంకలు,చెరువులు పొంగి ఉదృతంగా ప్రవహిస్తూ రోడ్లపైకి నీరు చేరే అవకాశం ఉన్నది. కావున కాలి నడకన మరియు వాహనాలతో ప్రజలు రోడ్లు దాటేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ సూచించారు. సెల్ఫీల కోసం ఉధృతంగా ప్రవహిస్తున్న ప్రదేశాలకు వెళ్లి ప్రమాదాలకు గురి కావద్దని తెలిపారు. జిల్లా పోలీసు యంత్రాంగం ఇతర శాఖలతో కలిసి ఇప్పటికే వర్షాల కారణంగా ప్రమాదకరంగా మారుతున్న రహదారులు మరియు చెరువులు,వాగులు,నదుల వద్ద ఎలాంటి ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలియజేసారు.వరదల్లో చిక్కుకుని ఆపదలో ఉన్న వారిని రక్షించడానికి జిల్లా పోలీస్ శాఖ తరపున 24ఐ7 అందుబాటులో ఉండే విధంగా డిడిఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచడం జరిగిందని తెలిపారు.ప్రజలు ఎవరైనా విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటున్నట్లయితే వెంటనే డయల్ 100 కి ఫోన్ చేసి సమాచారం అందించి పోలీసు వారి సేవలను పొందాలని కోరారు.ప్రమాదాలు వాటిల్లకుండా పోలీసు వారు చేపట్టే చర్యలకు ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ శాఖ మంత్రి కి ఘన సన్మానం



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూలై 02 (తెలంగాణ పత్రిక) :తెలంగాణ రాష్ట్ర మైనార్టీ ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్,ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ను కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం ఘనంగా సన్మానించారు. యాదగిరిగుట్ట మండలం సైదాపురం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవానికి వచ్చిన మంత్రిని కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మంత్రికి వినతి పత్రం అందజేశారు.రాజీవ్ యువ వికాసం,ఎస్సీ ,ఎస్టీ ,మైనార్టీ కార్పొరేషన్ ద్వారా ఆయా వర్గాల వారికి స్వయం ఉపాధి కొరకు నిధులు మంజూరు చేయాలని మంత్రిని కోరారు.రెండో విడత ఇందిరమ్మ ఇండ్లలో మైనార్టీ, ఎస్సీ , ఎస్టీలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్చార్జి మంత్రిగా బాధ్యతలు స్వీకరించి, తొలిసారి ఆలేర్ నియోజకవర్గంకు రావడం పట్ల వారు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.మంత్రి లక్ష్మణ్ కుమార్ ను సన్మానించిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బీజన భాస్కర్,ఎం డి సలీం, దూడల రాజు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనం తనిఖీ



గుండాల, తెలంగాణ పత్రిక: గుండాల మండలం లోని వెల్మజాల గ్రామంలో బీఆర్ఎస్వీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మండలాధ్యక్షులు కొమ్ము గళ్ల దయాకర్ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. సందర్భంగా దయాకర్ మాట్లాడుతూ మెనూ పాటించి విద్యార్థులకు రుచికరమైన భోజనాన్ని అందించాలని అన్నారు. అనంతరం పాఠశాలలోని మౌలిక వసతులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కోళ్ల పరశురాములు, సంపత్ రెడ్డి,మధు, నాగార్జున, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన విద్యుత్ సరఫరా తో "డిస్కం" లా సెస్ రూపాంతరం

→ దేశంలోనే ఉత్తమ సేవలతో నంబర్ వన్ గా నిలిచిన సంస్థ

→ నేతన్నల్లో ఒకడినై కడదాకా అండగా ఉంటా

→ సరిపడా లేని సబ్ స్టేషన్లు, ఉద్యోగుల కొరత ఉన్నా ఇబ్బందులను అధిగమిస్తున్నాం

→ సెస్ అభివృద్ధిపై మీడియా సమావేశంలో సెస్ చైర్మన్ చిక్కాల రామారావు

సిరిసిల్ల టౌన్ జూలై 2 ( తెలంగాణ పత్రిక ) :264 గ్రామాలలో నాణ్యమైన విద్యుత్ సరఫరాను అందిస్తూ సిరిసిల్ల సహకార విద్యుత్ సరఫరా సంస్థ(సెస్) ఒక "డిస్కం" లా రూపాంతరం చెంది దేశంలోనే ఉత్తమ సేవలతో నంబర్ వన్ గా నిలిచింది. సరిపోయేంత విద్యుత్ సబ్ స్టేషన్లు, సిబ్బంది లేకున్నప్పటికీ అభివృద్ధిలో ముందుకు దూసుకెళుతున్న నేపథ్యంలో బుధవారం సిరిసిల్ల సెస్ సంస్థ ప్రధాన కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో సెస్ అభివృద్ధి కార్యక్రమాలపై సెస్ చైర్మన్ చిక్కాల రామారావు వివరాలు అందించారు. దేశంలోని ఆరు రాష్ట్రాలలో ఉన్న విద్యుత్ సరఫరా సహకార సంఘాలలో కెల్లా తెలంగాణలోని ఏకైక సిరిసిల్ల సెస్ ఎన్పీడీసీఎల్ కంటే 100 శాతం నాణ్యమైన విద్యుత్తుతో మెరుగైన సేవలు అందిస్తున్నది. 2023 జనవరి 10వ తేదీన తమ పాలకవర్గం బాధ్యతలు చేపట్టగా అప్పటికి కేవలం 14 కోట్ల విద్యుత్ డిమాండ్ మాత్రమే ఉండగా దానిని 22 కోట్ల మేరకు పెంచామన్నారు. అలాగే రెవెన్యూ వసూలు రూ. 18 కోట్లకు తీసుకవచ్చామన్నారు. అయినప్పటికీ ఇంకా పూర్తిస్థాయిలో ముందుకు వెళ్లాల్సి ఉందని, వినియోగదారులకు కోరిన విధంగా నాణ్యమైన విద్యుత్ అందించడానికి కొత్త ట్రాన్స్ఫార్మర్లు, కండక్టర్లు, పోల్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. లైన్ లాస్ తగ్గించడానికి చర్యలు చేపట్టామని, వినియోగదారులకు ఇబ్బందులు తొలగించడానికి ఈ కార్యక్రమాలు ముందుకు తీసుకెళుతున్నామన్నారు. ప్రతి కొనుగోలు ఈ టెండర్ ద్వారానే చేపడుతున్నామని, ఇందులో ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా పోయిందన్నారు. వేములవాడ పరిధిలో మల్లారం, కొండగట్టు, నిమ్మ పెల్లి, సిరిసిల్ల మొదలైన నాలుగు వైపుల నుండి లైన్లు వేసి 24 గంటల పాటు విద్యుత్ సరఫరా అందిస్తున్నామన్నారు. సిరిసిల్ల పట్టణంలో టెక్స్టైల్ పరిశ్రమల కారణంగా విద్యుత్తు డిమాండ్ అధికంగా పెరిగిందని ఇందుకోసం ఎన్పీడీసీఎల్ కు పట్టణంలో సుభాష్ నగర్, శాంతినగర్, కొత్త బైపాస్ వద్ద మూడు విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటుకు ప్రతిపాదనలు చేశామన్నారు. వీటికి మరో 132 కెవి సబ్ స్టేషన్ కూడా అవసరమన్నారు. ఇది మంజూరు అయితే సిరిసిల్ల పట్టణంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉండబోతున్నారు. సిరిసిల్లలో రెండు సబ్ స్టేషన్లు మంజూరు అయ్యాయని, తగిన భూమి కోసం ప్రభుత్వం వద్ద ప్రయత్నాలు కొనసాగిస్తున్నామన్నారు. రెవెన్యూ శాఖ భూమి ఇస్తే నాలుగు నెలల్లో సబ్ స్టేషన్ ఏర్పాటు అవుతుందన్నారు. గతంలో 36



సబ్ స్టేషన్ లు మాత్రమే ఉండగా పదేళ్లలో 85 సబ్ స్టేషన్లు ఏర్పాటు చేశామన్నారు. తమ పాలకవర్గ హయాంలో ఇల్లంతకుంట మండలం గాలి పెల్లిలో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం పూర్తి అయిందని, అది ప్రారంభానికి సిద్ధంగా ఉందన్నారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చొరవతో వేములవాడ ప్రాంతానికి ఎనిమిది సబ్ స్టేషన్లు మంజూరి అయినట్టు తెలిపారు. సిరిసిల్ల నియోజకవర్గానికి ఇల్లంతకుంట మండలం తో కలిపి 16 సబ్ స్టేషన్లు అవసరం ఉన్నదని, వీటి అవసరం కోసం స్థానిక శాసనసభ్యులు కేటీఆర్, ఇన్చార్జి సహకారంతో ప్రభుత్వం వద్ద ప్రయత్నాలు సాగిస్తామన్నారు. రుద్రంగిలో 132 కెవి సబ్ స్టేషన్ కు సాంకేతిక మంజూరు లభించిందన్నారు. ప్రస్తుతం సెస్ సంస్థకు 132 కెవి సబ్ స్టేషన్లు ఎనిమిది అవసరం ఉండగా కేవలం ఆరు మాత్రమే ఉన్నాయన్నారు. నేతన్నల అభివృద్ధి కోసం వారిలో ఒకడినై కాటేజ్ ఇండస్ట్రీ కింద పది హెచ్ పీ లకే విద్యుత్ సరఫరా పరిమితి ఉండగా దానిని 25 హెచ్ పీ లకు పెంచుతూ ఆర్ ఈ సి ద్వారా కృషి చేశామన్నారు. పవర్లూమ్ రంగానికి, ఎస్ఎస్ఐ యూనిట్లకు అన్ని విధాల అండగా ఉంటానని, నేతన్నలకు తాను వ్యతిరేకం కాదని వీరిలో ఒకడిగా ఉంటూ వీరి కోసం కడదాకా శ్రమిస్తానని, పరిశ్రమకు అండగా ఉంటానని చైర్మన్ చుక్కాల రామారావు వెల్లడించారు. పదవి విరమణ పొందిన సెస్ ఉద్యోగులకు ఆర్ఈసి సర్క్యులర్ జారీ మేరకు వారికి మెడికల్ రియంబర్స్మెంట్ ఇవ్వలేకపోయామని, అది ఆగిపోవడంలో మా ప్రమేయం లేదన్నారు. ఇందులో ఎలాంటి అపోహలకు ఆస్కారం లేదన్నారు. ఈ సంస్థ మన అందరిదని, తమ పాలకవర్గంపై అందరూ సహకరిస్తేనే సంస్థ ముందుకు సాగుతుందన్నారు. దీనిని కాపాడుకునే బాధ్యత ఉద్యోగులతో పాటు అందరిపై ఉందన్నారు. తాము విద్యుత్తును కొనుగోలు చేసి వినియోగదారులకు సరఫరా చేస్తామని, ఇందులో రెవెన్యూ వసూలు బాగుంటేనే సంస్థ మనుగడ సాగుతుందన్నారు. ఉత్తమ సేవల కోసం గత రెండున్నర సంవత్సరాలుగా మంచి నిర్ణయాలు తీసుకుంటున్నామన్నారు. విద్యుత్ డిమాండ్ 35 కోట్లు సాధించాలని ఇందులో 30 కోట్ల మేర వసూళ్ల రాబట్టాలని ఆకాంక్షతో సాగుతున్నామన్నారు. ఒక గ్రామానికి ఒక హెల్పర్ ఉండాల్సింది కాగా నాలుగు గ్రామాలకు ఒక హెల్పర్ తో సేవలు అందిస్తున్నామన్నారు. ఏఈలు, హెల్పర్లు తగినంత మంది లేరని, తాము తమ పదవి కాలంలో ఎవరిని నియామకాలు చేయలేదన్నారు. అది తమ పరిధిలో లేదన్నారు. 150 మంది హెల్పర్లలో 40 మంది మేరకు అనారోగ్యాలు, కేసులు, ఇతరత్రా కారణాలవల్ల కేవలం 100 మంది మాత్రమే పనిచేస్తున్నారని, ఇందువల్లే ఇబ్బందులు ఏర్పడుతున్నాయన్నారు. సంస్థ పై ఆర్థిక భారం పడకుండా ఉండడానికి ఎండి, ఏడీలను డిప్యూటేషన్ లపై తెప్పుకున్నామన్నారు. సంస్థ ఉద్యోగులు మారాలని, వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించడం కోసం అభివృద్ధిలో పాలు పంచుకోవాలని, ఆ మార్పు దిశగా సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్లు దార్నం లక్ష్మీనారాయణ, వరుస కృష్ణహరి, రేగులపాటి హరిచరణ్ రావు, గౌరినేని నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకం

→ ఇబ్రహీంపట్నం ఏసిపి కేపీవి రాజు



యాచారం జులై 02 (తెలంగాణ పత్రిక):-నేరాల నియంత్రణ,కేసుల ఛేదనలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని ఇబ్రహీంపట్నం ఏసిపి కేపీవి రాజు అన్నారు.బుధవారం యాచారం మండలం నక్కెర్త సింగారం గ్రామంలో సీఐ నందీశ్వర్ రెడ్డి,ఎస్సై మధు ప్రజల సహకారంతో ఏర్పాటు చేసిన 10 సీసీ కెమెరాలను ఏసిపి రాజు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ ఒక సీసీ కెమెరా వంద మంది పోలీస్ సిబ్బందితో సమానమని,సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాల నియంత్రించవచ్చన్నారు.సీసీ కెమెరాల వల్ల దొంగతనాలు,అసాంఘిక కార్యక్రమాలు పాల్పడుతున్న వారిని తొందరగా గుర్తించే అవకాశం ఉంటుందని తద్వారా నేరాలు తగ్గుతాయని అన్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు,ప్రజాప్రతినిధులు ముందుకు రావాలని,గ్రామాల్లో విధిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.స్వీయ రక్షణ కోసం సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు.యువత అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని,గంజాయికి అలవాటు పడి బంగారు భవిష్యత్ నాశనం చేసుకోవద్దని అన్నారు.వారిని సక్రమమైన మార్గంలో నడిపించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు.మహిళలకు,బాలికలకు ఏమైనా ఇబ్బందులు తలెత్తితే డయల్ 100,షీటీమ్‌కు సంప్రదించాలని సూచించారు.ప్రతి ఒక్కరూ విధిగా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలన్నారు.అనంతరం సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన ఆదిరెడ్డి హరీష్ రెడ్డి,కదారి శ్రీశైలం,ఎండి హర్షద్,మక్క శివ లను ఏసిపి రాజు ప్రత్యేకంగా అభినందించారు.ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ వస్పుల అరుణ పాండురంగా రెడ్డి,చైతన్య యూత్ క్లబ్ అధ్యక్షులు వస్పుల రవీందర్ రెడ్డి,యువ నాయకులు కదారి శ్రీశైలం,ఆనంద్ శర్మ,రాఘవేందర్ రెడ్డి,శివ, ప్రకాష్,మాధవ్,చంద్రకాంత్,బాలకుమార్ గ్రామ యువజన సంఘాల నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం ఇల్లందు బైపాస్ రోడ్డుకి మోక్షం ఎప్పుడు

→ గుంటల మయంగా మారిన బైపాస్ రోడ్డు

→ వర్షం వస్తే రోడ్డంతా చిత్తడి చిత్తడి

→ పట్టించుకోని సింగరేణి ఆర్ అండ్ బి అధికారులు

→ చోద్యం చూస్తున్న స్థానిక శాసనసభ్యులు





కొత్తగూడెం ఆర్ సి జులై రెండు (తెలంగాణ పత్రిక) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పల్లి మండల కేంద్రంలోని. శేషగిరి నగర గ్రామపంచాయతీ కాకున్న ఉన్న బైపాస్ రోడ్డు. గుంతల మయంగా ఏర్పడి. ఆ రోడ్డు వెంట వెళ్తున్న వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఏ క్షణంలో ఏ యాక్సిడెంట్ జరిగిందో భయపడుతూ. వెళ్లాల్సివస్తుంది. గత నాలుగేళ్ల నుంచి. సర్వే పూర్తయినప్పటికీ. సింగరేణి అధికారులు ఆర్ అండ్ బి అధికారులు. టెండర్లు పిలిచినాము. అంటున్నారే తప్ప. ఏ అధికారి కూడా పట్టించుకునే నాధుడు లేడు. నిన్నగాక మొన్న. స్థానిక ఎమ్మెల్యే స్పందించి. సింగరేణి ఎదురునుంచి 10 లక్షలు శాంక్షన్ అయినాయని. అంటున్నారే తప్ప. ఇంత మటుకు పనులు ప్రారంభం కాలేదు. ఈ బైపాస్ రోడ్డుకు అనుకున్న ప్రజలు. దుమ్ము ధూళితో. జస్ట్ ఎలర్జీతో. అనేక సుఖ వ్యాధులకు లోనై ఇబ్బందులు పడుతున్నారు. శాసనసభ్యులు స్పందించి. ఈ రోడ్డుని తొత్వంగా పనులు ప్రారంభించాలని. స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు. వర్షాకాలం వస్తే. ఈ రోడ్డు గుంతల మయంగా బురద మయంగా ఏర్పడి. చిన్న చిన్న వాహనాలు వెళ్ళటానికి ఇబ్బందికరంగా మారింది. ఇకనైనా సింగరేణి అధికారులు ఆర్అండ్బి అధికారులు స్థానిక శాసనసభ్యులు పట్టించుకొని త్వరత్వరగా పనులు ప్రారంభించాలని ఈ ప్రాంత ప్రజలు కోరుకుంటున్నారు.

## కౌటాల,బెజ్జూర్ సిర్పూర్ టీ పోలీస్టేషన్ల ను తనిఖీ చేసిన ఎస్పీ కాంతిలాల్ పాటిల్



తెలంగాణ పత్రిక (కొమరంపూర్ ఆసిఫాబాద్ ప్రతినిధి):కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ బుధవారం కౌటాల,బెజ్జూర్ %a%సిర్పూర్ టీ పోలీస్టేషన్ల ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ల పరిసరాలను, స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న, నమోదైన కేసుల వివరాలు,స్టేషన్ రికార్డ్ లు తనిఖీ చేసి కేసుల దర్యాప్తు విషయంలో అలసత్వం వహించవద్దని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పిర్యాదుల పట్ల తక్షణమే స్పందించాలని,ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో ఉండాలని సూచించారు.బ్లూ కోల్ట్ సిబ్బంది 100 డయల్ కాల్ కి తక్షణమే స్పందిస్తూ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి చూపుతూ, స్టేషన్ పరిధిలోని గ్రామాలను తరుచూ సందర్శించాలన్నారు.పాత నేరస్తుల పై నిఘా ఉంచాలన్నారు. నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు, ప్రజలతో సత్సంబంధాలను మెరుగుపరచుకుంటూ ప్రజలకు, యువతకు ప్రత్యేకంగా, సైబర్ నేరాల నివారణ పై చైతన్యాన్ని తీసుకు రావాలని సూచించారు .
అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ... పోలీస్టేషన్ అంతా పరిశుభ్రంగా ఉంచుకో వాలని, ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని సూచించారు. పోలీస్టేషన్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బంది అందరు కృషి చేయాలని సిబ్బంది, అధికారులు అందరూ విధులు సక్రమంగా విధులు నిర్వహించడం ద్వారానే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని సూచించారు. అదేవిధంగా సరిహద్దుల నుండి అక్రమ రవాణా ను నియంత్రించేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ.. వాహనాల తనిఖీలు ముమ్మరం చేయాలని అన్నారు. సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, ఏమైనా ఉంటే తమ దృష్టి కి తీసుకొని రావాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో కాగజ్నగర్ డీఎస్పీ రామానుజన్, కౌటాల సిఐ రమేష్, కౌటాల ఎస్సై విజయ్, బెజ్జూర్ ఎస్సై ప్రవీణ్ పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి ఆడే గజేందర్

**తెలంగాణ పత్రిక-బోథ్ ఆదిలాబాద్ ఆర్సీ-జులై 02 :-** ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గంలోని వివిధ మండలాల అధ్యక్షులుతో ముఖ్య సమావేశంలో పాల్గొన్న బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు నాయకులు, కార్యకర్తలు, బూత్‌స్థాయి బాధ్యులు సిద్ధంగా ఉండాలని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ అన్నారు. అదే సమయంలో నాయకులంతా క్షేత్రస్థాయిలో పర్యటించి కార్యాచరణ గురించి వివరించాలని శ్రేణులకు సూచించారు. బుధవారం నేరడిగొండలోని ఆయన క్యాంప్ కార్యాలయంలో బోథ్ నియోజకవర్గంలోని వివిధ మండల అధ్యక్షులు నాయకులుతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం గ్రామాల్లో ప్రజలకు



అందుబాటులో ఉండాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇప్పటికే రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని, వాటిని ప్రజల్లోకి తీసుకువెళ్లే బాధ్యత నాయకులు, కార్యకర్తల దేనన్నారు. బోథ్ నియోజకవర్గంలోని మండల అధ్యక్షులు, ముఖ్యనాయకులు, కార్యకర్తలందరూ గ్రామాల అభివృద్దే లక్ష్యంగా కార్యక్రమాలను, అభివృద్ధిని వివరిస్తూ పనిచేయాలని శ్రేణులకు సూచించారు ఈ సమావేశంలో బోథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, వైస్ చైర్మన్%ഒ%నేరడిగొండ మండల కన్వీనర్ ఆడే వసంత్ ,తలమడుగు మాజీ జడ్పిటిసి గోక గణేష్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు గొర్ల రాజు యాదవ్, నారాయణ సింగ్, తలమడుగు మండల కన్వీనర్ %ഒ% మాజీ ఎంపీపీ కళ్యాణం రాజేశ్వర్, భీంపూర్ మండల కన్వీనర్ అశోక్ , తాంసి మండల కన్వీనర్ కౌడల నారాయణ,గుడిహత్నూర్ మండల కన్వీనర్ కరుణాకర్, సిరికొండ మండల కన్వీనర్ షేక్ ఇమామ్, బోథ్ నియోజకవర్గ మైనార్టీ ముస్తఫా, బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం పోత రెడ్డి, వివిధ మండల కార్యక ర్త లు, నాయకులు,యువ నాయకులు పాల్గొనారు పాల్గొన్నారులిబి

# జులై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

- → కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం
- → పెట్టుబడుదారుల కోసమే పనిచేస్తున్న కేంద్ర ప్రభుత్వం
- → పెన్నార్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్

**సంగారెడ్డి కాంసెన్సీ( తెలంగాణ పత్రిక ) జూలై 2 :**కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కార్మికులకు అనుకూలంగా ఉన్న 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చి పెట్టుబడుదారులకు అనుకూలంగా తయారు చేయడాని నిరసిస్తూ ఈనెల 9వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పెన్నార్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు. ఈరోజు స్థానిక సదాశివపేట చందాపూర్ గ్రామంలో ఉన్న పెన్నార్ పరిశ్రమలో కార్మికుల జనరల్ బాడీ సమావేశం నిర్వహించడం జరిగిందిఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం మూడోసారి





అధికారులకు వచ్చాక కార్మికుల అనుకూలంగా ఉన్న చట్టాలను మొత్తం మార్చేస్తుంది కార్మికులను కట్టు బానిసల్లాగా తయారు చేస్తుంది స్వాతంత్రం రాకముందు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను మొత్తం పెట్టుబడిదారులకు అనుకూలంగా తయారు చేస్తుంది కార్మికుల యొక్క పని గంటల సమయాన్ని పెంచడానికి ప్రయత్నం చేస్తుంది ఎనిమిది గంటల పని విధానం స్థానంలో మళ్లీ 12 గంటల పని విధానం తీసుకురావాలని ప్రయత్నం చేస్తుంది పరిశ్రమల్లో పని చేస్తే కార్మికులను పర్మినెంట్ చేయకుండా కాంట్రాక్టు క్యాజువల్ మ్యాప్స్ ఎఫ్ టి సి పేరుతో పని చేయించుకొని శ్రమ దోపిడీకి గురి చేస్తున్నారు. వీరికి పర్మనెంట్ ఉండదు చట్టపరమైన సౌకర్యాలు కూడా అమలు చేసే అవకాశం లేకుండా పోతుంది పెట్టుబడిదారుల కార్పొరేట్ సంస్థల లాభాలు పెంచడానికి కార్మికుల కు అనుకూలంగా ఉన్న చట్టాలను మార్చివేస్తుంది దేశంలో ఉన్న అన్ని కార్మిక సంఘాలు కలిపి ఈనెల 9వ తేదీన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె చేయాలని నిర్ణయం చేయడం జరిగింది అన్నారు ఈ సదాశివపేట ప్రాంతంలో ఉన్న కార్మికులందరూ సమ్మెలో పాల్గొనే జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో పెన్నార్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఎన్ మల్లేశం శ్రీనివాస్ మోహన్ చారి, రవి పాండురంగం శ్రీరామ్ మూర్తి శ్రీనివాస్ గౌడ్ ప్రసాద్ రవికుమార్, జావిద్ తదితరులు పాల్గొన్నారు

# ప్రైమరీ స్కూల్ కి పట్టిన గ్రహణం వీడేదెప్పుడో

- → 3 సంవత్సరాలైనా ఎక్కడి పనులు అక్కడే
- → నరక ప్రాయంగా ప్రైమరీ స్కూల్
- → అద్దె భవనాల్లో విద్యార్థుల అవస్థలు
- → డ్రైనేజీ క్లియర్ లేక నిత్యం దుర్గంధం
- → విద్యార్థులకు చెట్ల కింద తరగతులు
- → వర్షానికి నానిపోతున్న విద్యార్థులు
- → రేపటి పౌరులను తీర్చిదిద్దే,ఆ పాఠశాల సమస్యలతో

**నార్సింగి జులై 02 తెలంగాణ పత్రిక :**మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమం నిర్వహించి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచడానికి ప్రయత్నిస్తుండగా మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల లో కొత్త విద్యార్థుల మాట అటుంచితే సమస్యల వల్ల పాత విద్యార్థుల చదువులు అగమ్యగోచరంగా మారాయి. 2023 లో ప్రాథమిక పాఠశాల భవనం శిథిలావస్థలో ఉండి కూలి పోయే స్థితిలో ఉండడం తో పాఠశాల లో చదివే విద్యార్థుల తల్లిదండ్రులు స్థానిక నాయకుల తో కలిసి రాస్తా రోకో వంటి ఆందోళన కార్యక్రమాలు చేసారు. వారి నిరసనలతో అప్పటి మండల విద్య అధికారి బుచ్యా నాయక్ స్పందించి ప్రాథమిక పాఠశాలను దగ్గరలోని ఉర్దూ మీడియం ప్రాథమిక పాఠశాల భవనంలోకి మార్చారు. పాత పాఠశాల భవనం స్థానంలో నూతన భవన నిర్మాణం కొరకు మాజీ జెడ్పీటీసీ బాణాపురం కృష్ణా రెడ్డి చొరవ తో అప్పటి మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి స్పందించి "మన ఊరు మన బడి" లో భాగంగా 52 లక్షలు





మంజూరు చేశారు. నిర్మాణ పనులు వెంటనే జులై 2023 లో ప్రారంభం కాగా కొత్త ప్రభాకర్ రెడ్డి మండల పర్యటన కొరకు వచ్చినప్పుడు భవన నిర్మాణ పనులు పరిశీలించారు. మొత్తం భవనం నేల మట్టం చేసి,మంచి స్థితిలో ఉన్న రెండు గదులను వదిలేసి నిర్మాణం జరుగుతున్న విషయాన్ని గమనించి,పూర్తి భవనం నేల మట్టం చేసి నిర్మాణం చేయాలని,అవసరమైన నిధులు తాను మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. పాఠశాల గ్రామ పంచాయితీ ఎదురుగా,గ్రామ ప్రధాన రహదారి పై ఉండడం వాహనాల రాకపోకలు ఎక్కువ ఉండడం తో స్థానిక దాత ఒకరు ప్రాథమిక పాఠశాల నూతన భవన నిర్మాణం కోసం తన స్వంత స్థలాన్ని ఇవ్వటానికి ముందుకు వచ్చారు. నిర్మాణం శంకుస్థాపన జరగబోయే సమయంలో కొన్ని కారణాల వల్ల అక్కడ పాఠశాల నిర్మాణం జరగలేదు. అక్టోబర్ 2023 లో పాత భవనం స్థానంలోనే పునర్ నిర్మాణం మొదలు అయి బేస్మెంట్ వరకు జరిగింది. అనంతరం జరిగిన ఎన్నికలలో ప్రభుత్వం మారడం తో పాఠశాల నిర్మాణం ఆగిపోయింది. ఇప్పుడు మొత్తం ప్రాజెక్ట్ నే రద్దు చేశారని తెలుస్తోంది. ప్రాథమిక పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు ఎన్నో ఆశలతో ఎదురు చూసిన నూతన పాఠశాల నిర్మాణం నిలిచి పోవడం తో ఆవేదన చెందుతున్నారు. ప్రస్తుతం ఉర్దూ మీడియం ప్రాథమిక పాఠశాల లోకి మార్చినా సమస్య మాత్రం తీరలేదు. ప్రాథమిక పాఠశాల లో ప్రస్తుతం 130 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తుండగా, సరిపడా తరగతి గదులు లేక పోగా, భవనం కూడా శిథిలావస్థలో ఉండి కొద్ది పాటి వర్షానికే ఊరిస్తూ, పెచ్చులూడుతూ ఎప్పుడు కూలుతుందో తెలియక విద్యార్థులు, ఉపాధ్యాయులు భయాందోళనలు గడుపుతున్నారు. ఇటీవల ప్రభుత్వ పాఠశాల లలో మంచి ఫలితాలు వస్తుండగా ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చదివించడానికి ఆసక్తి చూపిస్తున్నారు. కానీ, ఇక్కడి పరిస్థితులు అనుకూలంగా లేక పోవడంతో, దిక్కు తోచని పరిస్థితిలో వేలకు వేలు ఫీజులు కట్టి ప్రైవేట్ పాఠశాలలో చదువులు చెప్పిస్తున్నారు. పాఠశాల నూతన భవన నిర్మాణం చేపట్టకపోగా, పాఠశాలను తాత్కాలికంగా తరలించిన భవనం కూడా శిథిలావస్థలో ఉండడం, సరి పడా తరగతి గదులు లేకపోవడం, కనీస వసతులు అయిన మూత్ర శాలలు,ప్రహరీ గోడ లేకపోవడం పై విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం తో ఉన్నారు. తమ పిల్లల మంచి భవిష్యత్తు కోసం జిల్లా కలెక్టర్,నాయకులు, సంభందిత అధికారులు స్పందించి నిలిచిపోయిన పాఠశాల భవన నిర్మాణ పనులు వెంటనే మొదలుపెట్టి నిర్మాణం పూర్తి చేయాలని డిమాండ్ చేస్తున్నారు. తమ పిల్లల బంగారు భవిష్యత్తు కోసం తోడ్పడాలని కోరుతున్నారు. పత్రికా విలేఖరులు సమస్య పరిశీలన గురించి వెళ్ళినప్పుడు విద్యార్థులు మూకుమ్మ డిగా"కలెక్టర్ సార్ మా స్కూల్ నిర్మించి మా సమస్యను తీర్చండి"అంటూ నినదించడం గమనార్హం.

# పేద ప్రజల జోలికి వస్తే ఖబర్దార్ యం సి పి ఐ (యు ) దశరథ్ నాయక్

**శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక జులై 2 :** ఇందిరమ్మ ఇండ్ల పేరు తో పేదల నివాస స్థలాలను పెద్దలకు కట్టబెట్టే ప్రయత్నాన్ని మానుకోవాలి, డబుల్ బెడ్ రూములు కట్టిస్తాము అన్న అధికారుల పై ఆగ్రహించిన ప్రజలు.

యం సి పి ఐ (యు) మియాపూర్ డివిజన్ కార్యదర్శి ఇస్లావత్ దశరథ్ నాయక్,చందానగర్ జి హెచ్ ఎం సి , రెవెన్యూ, హౌసింగ్ బోర్డ్ అధికారులు,మియాపూర్ పరిధిలోని నడిగడ్డ తాండ ఓంకార్ నగర్, ఎం. ఏ నగర్ తదితర పేదలు నివసిస్తున్న కాలనీలలో పర్యటించి మీ స్థలాలను ఖాళీ చేసి మాకు అప్పచెప్పండి ప్రభుత్వం మీకు ఇందిరమ్మ ఇండ్ల పథకంలోడబుల్ బెడ్ రూములు కట్టించి ఇస్తాము. అని మాయ మాటలు చెప్పి పేద ప్రజలు నివసిస్తున్న స్థలాలను స్వాధీన పరచుకుని పెద్దలకు అప్పచెప్పటానికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాన్ని ఆయా బస్తీల లోని ప్రజలు ఆగ్రహించి, వ్యతిరేకించి అధికారులను నిలదీసి తిరగబడి వెల్లగొట్టారు సంవత్సరాల తరబడి ఎన్నో కష్టనష్టాలకు ఓర్చుకొని పేదలు నివసిస్తున్న కాలనీలలో కనీస అవసరాలు, మౌలిక సదుపాయాలు కల్పించలేని ఈ అధికారులు,నిజంగా పేదలకు సహాయం చేయాలి అని భావిస్తే ఈ ప్రజా ప్రభుత్వం ఎన్నికల ముందు చేసిన వాగ్దానాలలో భాగంగా ఇందిరమ్మ ఇండ్లు అనే పథకం కింద పేదలు నివసిస్తున్న స్థలాలలో ఇండ్లు కట్టుకోవడానికి 500000/- ఐదు లక్షల రూపాయలు రూపాయలు ఇచ్చి ఇల్లు కట్టేస్తాం అన్న హామీని అమలు




చేయాలని అందులో భాగంగా కాలనీలలో ఉన్న పేద ప్రజల ఇండ్లకు ప్రతి ఒక్కరికి ఐదు లక్షల చొప్పున ఇచ్చి ఇంటి నంబర్లు పట్టాలు ఇవ్వాలని, భవిష్యత్తులో పేద ప్రజల ఇండ్ల జోలికొస్తే పేద ప్రజలను సమీకరించి ఆందోళన కార్యక్రమం చేపడతామని యం సి పి ఐ (యు) మియాపూర్ డివిజన్ కార్యదర్శి ఇస్లావత్ దశరథ్ నాయక్ డిమాండ్ చేశారు.

## ఎంపి పర్యటనను సక్సెస్ చేసిన అందరికి ధన్యవాదాలు

- → కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు,తూము చౌదరి
- →కొత్తగూడెం ఆర్ సి జూలై 2 తెలంగాణ పత్రిక



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :**కొత్తగూడెం ( ) మంగళవారం ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాంరెడ్డి పర్యటనను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తూము చౌదరి ధన్యవాదాలు తెలిపారు. ఉదయం నుండి సాయంత్రం వరకు ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న కాంగ్రెస్ కార్యకర్తలు, పార్టీ అభిమానులకు, ఆయా గ్రామాల్లో సమ్మేళన ఏర్పాట్లు చేసిన నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసిన పోలీస్ శాఖ అధికారులకు, కార్యక్రమాన్ని కవర్ చేసిన పాత్రికేయులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## రాయికల్ పట్టణంలో నేడే శ్రీ జగన్నాథ రథయాత్ర

**రాయికల్ జూలై 2 (తెలంగాణ ప్రతిక):**రాధా గోవర్ధనధారి మందిరం చౌలమద్ది ఇస్కాన్ టెంపుల్ మెట్ పల్లి వారి ఆధ్వర్యంలో రాయికల్ పట్టణంలో గురువారం రోజున సాయంత్రం శ్రీ జగన్నాథ రథయాత్ర మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని రాంనాథ్ అచ్యుత్ దాస్ (వాసం రమేష్) పేర్కొన్నారు. ఈ రథయాత్ర లో నరహరి ప్రభు నాగేంద్ర బలదేవ్ దాస్,ప్రేమానంద్ గోవింద్ దాస్,సూరనాథ శ్రీనివాస్ దాస్, రాం సేవక్ లక్ష్మణ్ దాస్, అశోక్ అభయ్ దాస్ పాల్గొంటారని ఆయన తెలిపారు .బ్రహ్మాండ పురాణం ప్రకారం జగన్నాథ రథయాత్ర లో పాల్గొన్న వారి జన్మ జన్మల పాపాలు పోతాయని వివరించారు. రథయాత్ర అనంతరం మార్కండేయ దేవాలయం ఫంక్షన్ హాల్లో మహా హారతి,అన్న ప్రసాద వితరణ ఉంటుందని అన్నారు.

## నర్సింగరావు ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్ష

- → వి6 జర్నలిస్ట్ రాజేష్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్





**షాద్‌నగర్, జూలై 2 (తెలంగాణ పత్రిక):**కేంద్ర ప్రభుత్వ ఉద్యోగిగా ప్రజాసేవలో తనదైన ముద్ర వేసిన నూలి నర్సింగరావు దశదినకర్మ బుధవారం షాద్‌నగర్ పట్టణంలోని రెడ్డి భవన్‌లో జరిగింది. కార్యక్రమానికి హాజరైన శాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, నర్సింగరావు కుమారుడు వి6 రిపోర్టర్ రాజేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నర్సింగరావు నిజాయితీ, క్రమశి క్షణకు నిలువెత్తు నిదర్శనం. ప్రభుత్వ ఉద్యోగిగా ఆయన అందరి అభిమానాన్ని చూరగొన్నారు. భగవంతుడు ఆయన ఆత్మకు శాంతిని ప్రసాదించాలని కోరుతున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జర్నలిస్టు సంఘ నేత కేపీ మాట్లాడుతూ నర్సింగరావు జీవిత ప్రయాణం ప్రతి ఒక్కరికీ ఆదర్శం. ఆయన సేవా ధ్యేయం, వృత్తినైపుణ్యం, నిజాయితీ శాశ్వతంగా నిలిచిపోతాయి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు:వీర్లపల్లి శంకర్, రాజేష్, దామోదర్ రెడ్డి, శివశంకర్, లింగారెడ్డిగూడెం అశోక్, రాజేందర్ రెడ్డి, మల్లేశం, విజయ్, రాఘవేందర్ గౌడ్, కేపీ, లక్కాకుల రమేష్ కుమార్, మామిడి రాజశేఖర్ గౌడ్, ఎం.డి. మస్తాన్, ఫయాజ్, గణేశ్, ప్రవీణ్ కుమార్, రాజు, రమేష్, ఇతర పత్రికా ప్రతినిధులు, బంధుమిత్రులు.

## ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ మేళాలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**ఊరుకొండ జూలై 2 (తెలంగాణ పత్రిక):** నాగర్ కర్నూలు జిల్లా ఊరుకొండ మండలంలో ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ మేళా మరియు ఆయిల్ పామ్ గెలల కోత పండగ మహోత్సవంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. బుధవారం రోజు మాదారం గ్రామనికి చెందిన రైతు నీల శ్రీకాంత్ తండ్రి వెంకటయ్య తన వ్యవసాయ క్షేత్రంలో 10.19 ఎకరాల విస్తీర్ణంలో మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ కార్యక్రమం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా చేపట్టడం జరిగింది. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సోదరులు వరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ పంటను సాగు చేసుకోవాలని, నెల నెల స్థిరమైన ఆదాయం ఆయిల్ పామ్ తో సాధ్యం అని, నీటి వినియోగం ఎక్కువగా ఉన్న పంటలవైపు రైతులు మరలకుండా ఆయిల్ పామ్ సాగుకు ప్రోత్సాహకాలు అందజేస్తున్నారు అని సూచించడం జరిగింది అంతేకాకుండా ఒక ఎకరం వరి సాగు చేసే నీటితో మూడు నుంచి నాలుగు ఎకరాల ఆయిల్ పామ్ సాగును చేపట్టొచ్చని తెలిపారు. పంట నాలుగో సంవత్సరం నుండి కాపు కొచ్చి 30 సంవత్సరాల వరకు దిగుబడి ఇస్తుందని తెలిపారు .




అకాల వర్షాలు గాని వడగండ్లు గాని ,కోతుల బెడద, పందుల బెడద ఈ పంటపై ప్రభావం చూపదని కావున ఆసక్తిగల రైతు సోదరులు ఆయిల్ పామ్ పంటను సాగు చేసుకోవాలని కోరారు. అదేవిధంగా మాదారం గ్రామంలో పామాయిల్ నాటి మూడు సంవత్సరాలు పూర్తి చేసుకుని తొలిసారిగా ఆయిల్ ఫామ్ మొదటి పంట గెలలను మలే కృష్ణ రెడ్డి తండ్రి ప్రతాప్ రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో జిల్లా కలెక్టర్ చే కోయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఎం వెంకటేశం కల్వకుర్తి ఉద్యాన శాఖ అధికారి కె.మహేశ్వరి ఎమ్మార్వో యూసఫ్ అలీ, ప్రీ యూనిక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సాంకేతిక నిర్వాహకుడు ఫణి కుమార్ జోనల్ మేనేజర్, క్లస్టర్ అధికారీ కె. మహేష్, క్లస్టర్ అధికారులు, ఊరుకొండ మండల ముక్య నాయకులు మరియు రైతులు పాల్గొనడం జరిగింది.

## అక్రమంగా ఏర్పాటు చేసుకున్న షాప్ లను తొలగింపు

- → ట్రాఫిక్ విరుద్ధంగా బ్రిడ్జి కింద షాపు లను ఏరివేత.
- → మున్సిపాలిటీ అభివృద్ధిలో అందరూ సహకరించాలని, అభివృద్ధిని అడ్డుకోవద్దు.
- → మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్..

**జమ్మికుంట జూలై 02 (తెలంగాణ పత్రిక)**







:జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో అక్రమంగా, ట్రాఫిక్ విరుద్ధంగా బ్రిడ్జి కింద షాపు లను ఏర్పాటు చేసుకొని, షాప్ లను తెలరవకుండా ఉన్న షాపులను బుధవారం మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ తొలగించారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ ఫ్రీ వెండింగ్ జోన్ పరిధిలో లేని చోట్లలో అక్రమంగా షాపులను ఏర్పాటు చేసి, ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం కలిగిస్తున్న షాపులను, వేరే వారి నుండి కిరాయికి షాప్ తీసుకొని, వాటిని తెరవకుండా ఎటువంటి అనుమతులు లేకుండా, ఎవరిని అడగకుండా షాపులను ఏర్పాటు చేసుకున్న వారి షాపులను తొలగించడం జరిగిందని ఆయన తెలిపారు. మున్సిపాలిటీ అభివృద్ధిలో అందరూ సహకరించాలని, అభివృద్ధిని అడ్డుకోవద్దని ఆయన తెలిపారు. బ్రిడ్జి కింద వ్యాపారులు తాత్కాలింగా షాపును ఏర్పాటు చేసుకోకుండా సిమెంట్ తో నిర్మిస్తూ, శాశ్వతంగా ఏర్పాటు చేసుకోవడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, ఏఈలు నరేష్, వికాస్, టిపివో శ్రీధర్, టిపిబిఒ దీపిక, ఆర్ఐ భాస్కర్, శానిటరీ ఇనస్పెక్టర్ మహేష్, సదానందం, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శ్రీకాంత్, టౌన్ ప్లానింగ్ అసిస్టెంట్లు రామరాజు, రాజు, మాధవ్, రాజు లతో పాటు మున్సిపల్ జవాన్లు, పరిశుద్య కార్మికులు పలువురు పాల్గొన్నారు.

## చిన్నంబావి లో చెరువులను తలపిస్తున్న రోడ్లు



వనపర్తి జిల్లా తెలంగాణ పత్రిక చిన్నంబావి తేదీ02: చిన్నంబావి మండల కేంద్రంలోని కొల్లాపూర్ ప్రధాన రహదారి వర్షపు నీటితో చెరువులను తలపిస్తుంది.డ్రైనేజి వ్యవస్థ లేకపోవడం వల్ల కొద్దిపాటి వర్షానికి రోడ్లన్నీ జలమయమయ్యి వాహనాదురులు ఇబ్బందులు ఎదురుకుంటున్నారు. రోడ్డుకిరువైపుల కొంతమంది షాపుల వాళ్ళు ఎత్తుగా మట్టి పోసుకో వడంతో కూడా నీరు నిలిచిపోతుంది.నియోజకవర్గానికి వెళ్లే ప్రధాన రహదారి అవడం వల్ల నిత్యం రద్దీగా ఉండడం ద్విచక్ర వాహనాలు అదుపుతప్పడం సర్వ సాధారణమయ్యాయి.అధికారులు పట్టించుకోవాల్సినదిగా ప్రజలు కోరారు.

## నడుచుకుంటూ స్వగ్రామానికి వెళ్తున్న సమయంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని మృతి



గొల్లపల్లి జూలై 02 తెలంగాణ పత్రిక :గొల్లపల్లి మండలం లోని రాఘవపట్నం గ్రామానికి చెందిన రాగం సత్తయ్య సం 44 గొల్లపల్లి నుండి తన స్వగ్రామానికి నడుచుకుంటూ వెళుతున్న సమయంలో గొల్లపల్లి గ్రామ శివారులో మంగళవారం రాత్రి గుర్తుతెలియని వాహనం ఢీకొనీ మృతి చెందడంతో అతని భార్య రాగం రాజవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తులో చేస్తున్నట్లు ఎస్ఐ ఎం.కృష్ణసాగర్ రెడ్డి తెలిపారు

## ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల సర్వే లో గ్రామ పంచాయతీ అధికారుల నిర్లక్ష్యం



తెలంగాణ పత్రిక జూలై 2 :ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రం లోని బుధవారం ఎంపీడీఓ ఆఫీస్ ఆవరణంలో తెలంగాణ ఎమ్మార్పీఎస్ మండలం అధ్యక్షులు యాసం రాజు మాదిగ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టంకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పతకం నిరుపేద వాళ్ళని మరియు ఇండ్లు లేని వాళ్లని గుర్తించి పంచాయతీ అధికారులు మరియు ఎంపీడీవో లు సర్వే చేయాలని యాసం రాజు మాదిగ డిమాండ్ చేశారు. మహబూబాబాద్ పార్లమెంట్ ఎంపీ బలరాం నాయక్ కోట నుంచి 50 ఇందిరమ్మ ఇండ్ల లిస్ట్ రాగా అందులో 30 డాబాలు ఉన్న వాళ్ళకే ఇచ్చారు. అయినా ఈ విషయం పై ఎంపీడీవో మరియు పంచాయతీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ప్రభుత్వ ఆదేశాల మేరకకు అర్హులకి ఇండ్లు వచ్చేలచేయమని డిమాండ్ చేశారు మరియు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్లను అర్హులకు కాకుండా అనర్హులకు రావటం పట్ల దీనిపై జిల్లా కలెక్టర్ గారు స్పందించి వెంకటాపురం మండల అధికారుల పై పూర్తి విచారణ జరిపి పేదలకు న్యాయం జరిగేలా చూడాలని వేడుకుంటున్నాం. ఈ కార్యక్రమంలో. చెన్నం ఇసాక్,కాంత, నాగమణి, కోకిల మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు

## కూసుమంచి ఉన్నత పాఠశాలలో కరాటే క్లాసులు ప్రారంభం





కూసుమంచి, జూలై 2 ( తెలంగాణ పత్రిక న్యూస్ ) :ఖమ్మం జిల్లా ,కూసుమంచి మండలం, కూసుమంచి గ్రామంలో గల ఉన్నత పాఠశాలలో కరాటే క్లాసులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరస్వామి ఘనంగా ప్రారంభించడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆరవ తరగతి నుండి తొమ్మిదవ తరగతి వరకు అమ్మాయిలకు ఈ శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు, ఈ శిక్షణ కాలం మూడు నెలలు ఉంటుందని అన్నారు. ఇలాంటి మంచి అవకాశాలు ప్రభుత్వం ద్వారా ప్రభుత్వ పాఠశాలలో రావటం సంతోషకరమని, తల్లిదండ్రులు కూడా ఈ విషయాన్ని అర్థం చేసుకొని మీ పిల్లలను పరాటే నేర్చుకునే విధంగా ప్రోత్సహించాలని కోరారు. ఇంకా కరాటే గురించి అనేక విషయాలు వివరించడం జరిగింది. ఈ క్లాసులకి కరాటే మాస్టర్ శివ క్లాసులు బోధించడంతొ పాటుగా కరాటే శిక్షణ ఇవ్వడం జరిగినది, ఈ సందర్భంగా కరాటే మాస్టర్ శివ మీడియాతో మాట్లాడుతూ, విద్యార్థుల మనోధైర్యం కోసం, అదే విధంగా ఉత్సాహంగా ఉండటం కోసం, ఆత్మ రక్షణ కోసం, మానసిక ఉల్లాసం కోసం, ఇంకా అనేక రకాల ఉపయోగాలు కరాటే నేర్చుకోవడం వల్ల ఉంటాయని తెలిపారు, ఈ కార్యక్రమంలో విద్యార్థినిలతో పాటుగా పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శ

→ యూత్ కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు



హుజురాబాద్ జూలై 02 (తెలంగాణ పత్రిక) :జమ్మికుంట మండలం బిజిగిరి షరీఫ్ గ్రామానికి చెందిన రాచపల్లి సమ్మయ్య అనారోగ్యంతో మృతిచెందగా యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు బిజిగిరి షరీఫ్ గ్రామంలోని మృతుడు రాచపల్లి సమ్మయ్య చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించి మృతుని కుటుంబ సభ్యులకు 50 కేజీల బియ్యం అందజేసి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఆయన కుమారులు రాచపల్లి, అంబేద్కర్ రాచపల్లి జగ్జీవన్ లను మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. రాచపల్లి సమ్మయ్య మృతి వారి కుటుంబానికి తీరని లోటని రాచపల్లి ఎడ్ల సమ్మయ్య ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆ భగవంతుని ఆశీర్వాదం ఎల్లవేళలా వారి కుటుంబానికి ఉండాలని కోరారు. ఆయన వెంట జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాచపల్లి రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సింగిరెడ్డి రంజిత్ రెడ్డి, రాచపల్లి రాజు తదితరులు ఉన్నారు.

## జనగామ ఎమ్మెల్యేను కలసిన బిఆర్ఎస్ నాయకులు



ధర్మసాగర్ జూలై 2 (తెలంగాణ పత్రిక): ఇటీవల ప్రమాదవశాత్తు జారిపడి గాయంతో బాధపడుతున్న జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి ని హైదరాబాదులో వారి నివాసంలో హనుమకొండ జిల్లా పరిషత్ మాజీ కో అప్టేట్ సభ్యులు జుబేదాలాల్ హైదరాబాద్ లో వారి నివాసంలో కలిసి యోగక్షేమాలు అడిగి తెలుసుకన్నారు.ఈ కార్యక్రమంలో ధర్మసాగర్ మాజీ ఎంపీటీసీ బొడ్డు శోభసోమయ్య మండల మహిళా నాయకురాల్లు కల్లెపు రాజమణి తోకల లక్ష్మి సురుగురి కవిత బొడ్డు బక్కన్న తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

→ ముఖ్యమంత్రి సహాయనిధి, కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణి





కోనరావుపేట జులై 2 (తెలంగాణ పత్రిక): నిరుపేదల సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు.బుధవారం కోనరావుపేట మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో 64 మంది లబ్ధిదారులకు 64 లక్షలఏడువేల నాలుగు వందల ఇరువై నాలుగు రూపాయల విలువ గల కళ్యాణ లక్ష్మి,షాదీముబారక్ చెక్కులు ,17 లక్షల 46 వేల విలువ గల 50 ముఖ్యమంత్రి సహాయని చెక్కులను ప్రభుత్వ విప్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అప్పుల ఊబిలో ముంచి ఆర్థిక విధ్వంసం చేశారని అన్నారు.గతంలో ఏటా 6 వేల కొట్లు కడితే నేడూ ప్రతీ నెలా 6 వెలు కొట్ల అప్పులకు చెల్లిస్తునట్లు తెలిపారు. ప్రజలకు అవసరమయ్యే గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఏ సంక్షేమ పథకాన్ని అయినా రద్దు చేయకుండా వాటిని కొనసాగిస్తూ నూతన పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడిన మూడు రోజుల నుండే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించి తద్వారా ఇప్పటి వరకూ సుమారు 1 కోటి 50 లక్షల ప్రయాణాలు చేస్తే నిర్వీర్యం అవుతున్న ఆర్టీసీకి సుమారు 6 వేల కొట్లు చెల్లించి అభివృద్ధి చేశామన్నారు.రాష్ట్రంలో 500 రూపాయలకే ఉచిత సిలిండర్,2 లక్షల రుణమాఫీ, రైతూ భరోసా కింద 9 రోజుల్లో 9 వేల కోట్ల చెల్లింద%శీ% జరిగిందన్నారు.పది సంవత్సరాలుగా పేద ప్రజలు ఎదురు చూస్తున్నా నూతన రేషన్ కార్డులను మంజూరు చేశామన్నారు. కొనరావుపేట మండల పరిధిలో సుమారు 3000 వేల వరకు నూతన రేషన్ కార్డులు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు..పేద ప్రజల కోసం ఇందిరమ్మ ఇల్లుపేద ప్రజల కోసం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు మంజూరు చేసి వారికి 5 లక్షలు, ఎస్సీ ఎస్టీ లకు 6 లక్షలు మంజూరు చేయడం జరుగుతు ందన్నారు. నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.. రానున్న రోజుల్లో మొదటి విడుతలో ఇల్లు రాని వారికి మరో విడుతాలో ఇల్లు మంజూరు చేస్తానని తెలిపారు. లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరి విషయంలో జాగ్రత్తగా ఉండాలని ఇప్పటికే సొంత ఇల్లు ఉన్నవారికి ఇందిరమ్మ ఇల్లు కేటాయించవద్దని ఇందిరమ్మ కమిటీ సభ్యులకు ప్రభుత్వ విప్ సూచించారు.త్వలోనే కొనరావు పేట మండల పరిధిలోని బ్రిడ్జిల నిర్మాణం చేపడతామని పేర్కొన్నారు.మల్కపేట రిజర్వాయర్ నుండి ఎల్లారెడ్డిపేట మండలం వరకు నీటిని విడుదల చేశామని,త్వరలోనే ఎడమ కాలువ కోసం భూసేకరణ చేపడతామని తెలిపారు.మాజీ ఎమ్మెల్యే స్వగ్రామానికి నీరు, రోడ్డు వేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు.రానున్న రోజుల్లో రేవంత్ రెడ్డి సర్కారుకు ప్రజలు అండగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వరలక్ష్మి, డిప్యూటీ తాహసిల్దార్ ప్రవీణ్ కుమార్, ఎంపీడీవో శంకర్ రెడ్డి,మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా,జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అజీమ్ పాషా, ప్రభాకర్, భాషెట్టి నాగరాజు, మాందాల లింబయ్య, ఉపాధ్యక్షులు చేపూరి గంగాధర్ గొట్టే రుక్మిణి, నాయకులు చందనగిరి గోపాల్, నాలుక సత్యం,మానుక సత్యం,దర్ర రవి,సదానందం,సింగం నారాయణ,వంగపల్లి దేవరాజు, అవుదుత శ్రీధర్, వీరబోయిన తిరుపతి,జింక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బాధితునికి అండగా ఫ్రెండ్స్ యూత్ సభ్యులు వైద్య ఖర్చులకు ఇరువై వేల ఐదు వందల ఆర్థిక సాయం



కోనరావుపేట జూలై 2 (తెలంగాణ పత్రిక): రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నిమ్మ పల్లి గ్రామానికి చెందిన గౌరు రమేష్ బతుకుదెరువు నిమిత్తం మస్కట్ వెళుతుండగా మార్గమధ్యంలో మెదడులో రక్తం గడ్డ కట్టగా ప్రాణాపాయ స్థితిలో ఉన్న రమేష్ ను కుటుంబ సభ్యులు కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం తరలించారు. పరీక్షించిన వైద్యులు మెదడుకు సంబంధించిన ఆపరేషన్ చేయడానికి లక్షల్లో ఖర్చు అవుతుందని తెలిపారు.కుటుంబ సభ్యులు దాతల సహాయం కోసం ఎదురు చూడగా గ్రామానికి చెందిన ఫ్రెండ్స్ యూత్ సభ్యులు తమవంతుగా రమేష్ వైద్య ఖర్చులకు 20,500 అందించి అండగా నిలిచారు. ఇంకెవరైనా దాతలు ముందుకు వచ్చి రమేష్ కుటుంబాన్ని ఆదుకోవాలని వారు కోరారు. ఇక్కడ దొంతరవేణి శ్రీనివాస్,వెంగలి తిరుపతి, అను ముల బాల్ రెడ్డి, మల్లారెడ్డి, దువ్వ పురుషోత్తం,సాగర్ తదితరులు ఉన్నారు.

## ఈ కష్టాలు ఇంకెన్నాళ్లు ఎమ్మెల్యే గారు



ఏన్కూర్, జూలై 02 (తెలంగాణ పత్రిక):ఏన్కూరు, కొణిజర్ల మండలంలో జన్నారం, ఆరికాయలపాడు మధ్య ప్రవహిస్తున్న నిమ్మ వాగు పై బ్రిడ్జి లేకపోవడం వల్ల వర్షాకాలంలో ప్రజలు రైతులు తీవ్ర అసౌకర్యానికి గురి అవుతున్నారు ఎమ్మెల్యే గారు ఈ కష్టాలు ఇంకెన్నాళ్లు అంటూ ప్రజలు మొరపెట్టుకుంటున్నారు . మా బాధలు పట్టించుకోని మా మరణ ఆలకించాలని ఏనుకూరు , గన్నవరం ప్రజలు కోరుతున్నారు.ఈ ఏడాది అయినా ఈ నిమ్మ వాగు పై బ్రిడ్జి నిర్మిస్తారా ? ఆలోచనలో పడ్డారు.రాష్ట్ర ప్రభుత్వం వాగుపై బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేసి బ్రిడ్జి నిర్మించాలని సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు, వాగు ఇరువైపులా ఏన్కూరు కొణిజర్ల రైతుల వ్యవసాయ భూములు తో పాటు జన్నారం, ఆరికాయలపాడు, గద్దలగూడెం, శ్రీనివాస్ నగర్, ఉప్పల చెలక, విక్రమ్ నగర్ తో పాటు రఘునాథపాలెం మండలం వెళ్ళటానికి వర్షాకాలంలో వాగు నిండుగా ప్రవహిం చడంతో రాకపోకలు నిలిచిపోతున్నాయని, గత అనేక సంవత్సరాలు నుండి ప్రభుత్వ అధికారులకు ప్రజాప్రతినిధులు విన్నవించిన ఇప్పటివరకు స్పందించకపోవడం బాధాకరమని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి బ్రిడ్జి మంజూరు చేయాలని, ప్రజలు, ప్రజాప్రతినిధులు బ్రిడ్జి మంజూరు కోసం కృషి చేయాలని కోరుతున్నారు.

## వెల్గటూర్ మండల కాంగ్రెస్ సీనియర్ నాయకుడిని పరామర్శించిన

→ ఎంపీ గడ్డం వంశీకృష్ణ



వెల్గటూర్ జూలై 02(తెలంగాణ పత్రిక) :వెల్గటూర్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు , ఆంజనేయ ఆలయ కమిటీ చైర్మన్ మెరుగు నరేష్ గౌడ్ తల్లి ఇటీవల మరణించగా బుధవారం వారిని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పరామర్శించారు. వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాటిపర్తి శైలెందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాటి గోపిక - జితేందర్ రెడ్డి, వైస్ ఛైర్మన్ గొల్ల తిరుపతి, డైరెక్టర్లు జూపాక ప్రవీణ్, బీసకోని హరీష్,జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు, మండల యూత్ కాంగ్రెస్ నాయకులు, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ కాన్సెలింగ్ కు 470 మంది విద్యార్థుల హాజరు



నంగునూరు, జులై 02 (తెలంగాణ పత్రిక): ఇంజనీరింగ్ కళాశాలల్లో బీటెక్ కోర్సుల ప్రవేశానికి రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం ప్రారంభమైన కౌన్సిలింగ్ బుధవారం కొనసాగింది. టీజీఈఏపి సెట్ - 2025లో పొందిన ర్యాంకుల ఆధారంగా కల్పించే ప్రవేశాల కోసం నిర్వహించే కౌన్సెలింగ్ లో భాగంగా ధ్రువ పత్రాల పరిశీలన రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటుచేసిన 36 హెల్ప్ లైన్ కేంద్రాల లో కొనసాగుతోంది. దీంట్లో భాగంగా సిద్దిపేట జిల్లా రాజగోపాలపేట లోని పాలిటెక్నిక్ లో ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ కేంద్రంలో బుధవారం ధ్రువపత్రాల పరిశీలన నిర్వహి ంచారు. స్లాట్ బుకింగ్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్న విద్యార్థుల ధ్రువపత్రాలను పరిశీలించి లాగిన్ ఐడి కేటాయించారు. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై టీజీఈఎపిసెట్-2025 లో అర్హత సాధించిన విద్యార్థులు ఇంజనీరింగ్ కోర్సులను అభ్యసించడానికి వీలుగా ఈ కౌన్సెలింగ్ ను ఈనెల ఆరవ తేదీ వరకు 2025 వరకు ప్రభుత్వ పాలిటెక్నిక్ లో నిర్వహిస్తామని హెల్ప్ లైన్ కేంద్రం సమన్వయకర్త, రాజగోపాలపేట పాలిటెక్నిక్ ప్రధానాచార్యుడు ఆలుగోజు గోవర్ధన్ తెలిపారు. అభినవ్ ఆధ్వర్యంలో కౌన్సెలింగ్ సిబ్బంది సయ్యద్ షెహబాజ్, రాజు, పాతూరి శ్రీనివాస్ రెడ్డి, కవిత, శ్రీనివాస్, విజయ్ కుమార్, రాజమౌళి , మధుబాబు, సంతోష్, నవీన్, వాణి, మంజుల విద్యార్థుల ధ్రువపత్రాలను పరిశీలించారు. స్లాట్ విధానంలో నిర్వహించే ఈ కౌన్సెలింగ్ లో విద్యార్థులకు చెందిన వివిధ రకాల ధ్రువపత్రాల పరిశీలన చేసి వెబ్ ఆప్షన్స్ కు సంబంధించిన సూచనలు చేశారు. బుధవారం నిర్వహించిన కౌన్సెలింగ్ లో 470 మంది విద్యార్థులు పాల్గొని ధ్రువపత్రాల పరిశీలన చేయించుకున్నారని ప్రధానాచార్యుడు గోవర్ధన్ వివరించారు.

## రాయిగూడ ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయునికి ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా చేతుల మీదుగా ఘనమైన సన్మానం

→ ఉట్నూర్ మండల కేంద్రంలోని కే బి కాంప్లెక్స్



తెలంగాణ పత్రిక-బోథ్ ఆదిలాబాద్ ఆర్సీ-జులై 03 :-ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రభుత్వ పాఠశాలులకు ప్రధానోపాధ్యాయులకు సమీక్ష సమావేశం ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్త నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి ఫలితాలలో 100% ఫలితాలు రావడంతో విద్యార్థిని విద్యార్థులకు ప్రశంత పత్రాలు అందజేసి, లకు సాల్వలతో సన్మానం చేశారు. సిరికొండ మండలం రాయిగూడ ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆత్రం భాస్కర్ పాఠశాలకు వంద శాతం మంచి ఫలితాలు రావడంతో ప్రశాంత అందజేసి చిరు సన్మానం చేసుకున్నారు.

## ప్రజల ఇబ్బందులను పట్టించుకోని అధికారులు





నర్సాపూర్ ప్రతినిధి జూలై:02( తెలంగాణ దినపత్రిక ): మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం లో అతరం నుండి సల్బతపూర్ మర్రిచ్చెట్టు తండా, పీర్ల తండా, కొత్తపల్లి, రహీంగూడ మీదుగా సోమకపేట వరకు కాంట్రాక్టర్ కంకర వేసి మధ్యలో వెళ్లిపోవడం ఏంటి అన్ని కౌడిపల్లి మండలం మైనారిటీ మోర్చా అధ్యక్షులు మోమిన్ ప్రశ్నించడం జరిగింది. వర్షం కాలం స్టార్ట్ అయింది ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. తొందరగా కాంట్రాక్టర్ రోడ్డు వేయకపోతే ఎంపీ రఘునందన్ అన్న దృష్టి కి తీసుకోని వెళ్తాము అన్ని చెప్పాడ జరిగింది. ఇప్పటికి అయిన అధికారులు స్పందించి వెంటనే రోడ్డు వేయాలి అన్ని మోమిన్ చెప్పడం జరిగింది.

## పేద కుటుంబానికి ఇండ్లు ఇవ్వడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

→ కుమురం భీం జిల్లా ఆర్టీఏ మెంబర్ లావుడ్య రమేష్







తెలంగాణ పత్రిక (ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి): ప్రతీ నిరుపేద కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చి ఆదుకుంటుందని ఆర్టీఏ మెంబర్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లావుడ్య రమేష్ అన్నారు. మండలంలోనీ రెబ్బెన,కిష్ణపూర్ గ్రామాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయి.ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేసారు.లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ దశల వారీగా అందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామనారు.కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుర్గం దేవాజీ,మాజీ సర్పంచ్ మల్లారెడ్డి,మోడెం రాజేంద్రప్రసాద్ గౌడ్,దుర్గం అన్నాజీ,అజ్మీరా అశోక్,మాజీ ఎంపీటీసీ దుర్గం రాము,వెంకట్ రెడ్డి, యువ నేత సోనాలే సంతోష్,గ్రామ పంచాయతీ సెక్రటరీ రవీందర్.గ్రామ ప్రజలు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారులి

# ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ప్రజలు, అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

→ జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జూలై 2 (తెలంగాణ పత్రిక) : కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎడతెరిపి లేకుండా విస్తారంగా కురుస్తున్న వర్షాల కారణంగా నదులు, వాగులు, చెరువులు పొంగిపొర్లే అవకాశం ఉంది. రోడ్లపైకి నీరు చేరే పరిస్థితులు ఏర్పడవచ్చు. ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని, బయటకు రావాల్సి వస్తే అప్రమత్తంగా ఉండాలని, అదేవిధంగా అధికారులు మరియు సిబ్బంది కూడా అప్రమత్తంగా ఉండి ప్రజలకు అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సూచించారు. సెల్ఫీలు తీసుకోవడానికి పొంగిపొర్లుతున్న వాగులు, చెరువులు, నదుల వద్దకు వెళ్లి ప్రమాదాలకు లోనుకావద్దని ఆయన సూచించారు. విపత్కర పరిస్థితులు తలెత్తినప్పుడు ప్రజలు తక్షణమే జిల్లా కలెక్టరేట్‌లో....... లేదా ఆర్డీవో కార్యాలయాల్లో ......ఏర్పాటు చేసిన హెల్ప్‌లైన్ నంబర్లకు, లేదా తమ మండల తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాలకు కాల్ చేసి సమాచారం అందించి సహాయం పొందవచ్చని కలెక్టర్ తెలిపారు. జిల్లా అధికారులు, డివిజన్ స్థాయి అధికారులు మరియు అన్ని మండల అధికారులు అప్రమత్తంగా ఉండి, వర్షాల కారణంగా ఏర్పడే పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ఎలాంటి అత్యవసర పరిస్థితులు ఏర్పడిన సందర్భంలో సంబంధిత రెవెన్యూ, పోలీసు, రోడ్లు, మున్సిపల్ మరియు పంచాయతీ శాఖలతో సమన్వయం చేసుకుని తక్షణమే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం పడుతున్న వర్షాల సందర్భంలో అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండటాన్ని అలవాటుగా చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సమయంలో వర్షాలకు తీసుకునే ముందు జాగ్రత్తలు, అప్రమత్తత చర్యలు రాబోయే గోదావరి వరదల సమయంలో కూడా ఉపయోగపడతాయని, ఎప్పుడైనా వచ్చే వరదలకు సకాలంలో స్పందించడానికి అధికారులు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండే విధంగా ప్రణాళికాబద్ధంగా పని చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రమాదాలను నివారించడానికి అధికారులు చేపట్టే చర్యలకు ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# జర్నలిస్టుల హక్కుల కోసం రాజులేని పోరాటమే లక్ష్యం టిడబ్ల్యూజెఎఫ్ షాద్‌నగర్ డివిజన్ నేతలు

→ అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్, కార్యదర్శి కె. నరేష్ ప్రకటన ఇళ్ల స్థలాలపై తప్పుడు ప్రచారాలు నిరాకరణ





షాద్‌నగర్, జూలై 2 (తెలంగాణ పత్రిక): జర్నలిస్టుల హక్కుల సాధన కోసం రాజులేని పోరాటమే తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ (టిడబ్ల్యూజెఎఫ్) లక్ష్యమని షాద్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్, కార్యదర్శి కె. నరేష్ స్పష్టం చేశారు. బుధవారం పట్టణంలోని దేవి గ్రాండ్ కాన్ఫరెన్స్ హాల్లో టిడబ్ల్యూజెఎఫ్ నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఫెడరేషన్ సీనియర్ నేతలు లక్కాకుల రమేష్ కుమార్, నరసింహారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల సమస్యలు, ముఖ్యంగా ఇండ్ల స్థలాల కేటాయింపు అంశంపై ప్రగాఢ చర్చ జరిగింది. అవకాశం లేని తప్పుడు ప్రచారాలు జర్నలిస్టుల మధ్య అపోహలు రేపుతున్నాయని, కొంతమంది కావాలనే అలాంటి పుకార్లను వ్యాప్తి చేస్తున్నారని అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్ తెలిపారు. మొదటి తరం జర్నలిస్టులకు 30 ఏళ్ల క్రితం ఇండ్ల స్థలాలు ఇచ్చారు. మలిదశ జర్నలిస్టులు ఇప్పటికీ ఎదురుచూస్తున్నారు. కానీ, ఇటీవల కొంతమందికి ఎమ్మెల్యే ద్వారా ఇండ్ల స్థలాలు వచ్చాయన్నది పూర్తిగా అపోహ" అని ఆయన తేల్చిచెప్పారు. జర్నలిస్టు సంఘాల మధ్య చిచ్చుపెట్టే కుట్రలు జరుగుతున్నాయని, అలాంటి కుట్రలు జర్నలిస్టుల ఐక్యతను దెబ్బతీసే ప్రయత్నమేనని నేతలు హెచ్చరించారు. అలాంటి ప్రవర్తన జరిగితే ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని వారు తెలిపారు. పత్రికా స్వేచ్ఛపై దాడులపై ఫెడరేషన్ ఆగ్రహం వ్యక్తం చేసింది. మీడియా సభ్యులపై కేసులు పెట్టి భయపెట్టే ధోరణి ప్రజాస్వామ్యానికి ముప్పుగా మారుతుందన్నారు. జర్నలిస్టుల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫెడరేషన్ నూతన కమిటీకి ఘన సత్కారం ఈ సందర్భంగా నూతన టిడబ్ల్యూజెఎఫ్ షాద్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి కె. నరేష్ లను సీనియర్ జర్నలిస్టులు శాలువాలు కప్పి, పూల మాలలు వేసి సత్కరించారు. లక్కాకుల రమేష్ కుమార్ ఆధ్వర్యంలో ఈ సత్కారం నిర్వహించారు. నూతన నాయకత్వం ఫెడరేషన్‌ను బలోపేతం చేయాలని, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు మల్లేష్, ఉపాధ్యక్షులు అలుగొండ శ్రీనివాస్, వెంకటయ్య, సభ్యులు వహీద్, రామకృష్ణ, రమేష్, నరేందర్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ సేవరత్నగా పాస్టర్ ప్రశాంత్ బెంజిమెన్ ఎంపిక




తెలంగాణ పత్రిక జూలై 02 : రాయికోడ్ జాతీయ ఉత్తమ సేవరత్న అవార్డు -2025 సంవత్సరమునకు గాను ప్రముఖ సంఘ, సమాజ సేవకులుగా రెవరెండ్ డాక్టర్ ప్రశాంత్ బెంజిమెన్ ఎంపికైనట్లు జాతీయ అవార్డు కమిటి సభ్యులు ప్రకటించారు. ఈ అవార్డు సెలెక్షన్ కమిటీ నేషనల్ చైర్మన్, బిఎస్ఏ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ అవార్డు ఎంపిక పత్రాన్ని ప్రశాంత్ బెంజిమెన్ పాస్టర్ గారికి హైదరాబాద్ లోని బహుజన సాహిత్య అకాడమి జాతీయ కార్యాలయంలో అవార్డు ఎంపిక కమిటీ సభ్యులు అందజేశారు. ఈ సంధర్భంగా బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ మట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల సాహిత్యాన్ని ముందుకు తీసుకుపోవడం కోసం బహుజన సాహిత్య అకాడమి వారు ప్రతి సంవత్సరం ప్రజా ఉద్యమకారులకు, సంఘసేవకులకు, రచయితలకు, కవులకు మరియు స్వచ్ఛంద సంస్థలకు ఈ అవార్డును అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ సంవత్సరం సెప్టెంబర్ 5వ తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తిరుపతిలో నిర్వహించే బహుజన సాహిత్య అకాడమీ 18వ నేషనల్ కాన్ఫరెన్స్ నందు 2025 జాతీయ సేవరత్న అవార్డును నిస్వార్థమైన స్వచ్ఛంద సేవకులు, సంఘ సేవకులు కుల మత వర్గాభేదాలు లేకుండా మనుషులంతా ఒక్కటేనని చాటి చెపుతూ నిరంతరం ప్రజలకు నిస్వార్థ సేవ చేస్తున్నటువంటి బెతెస్తా ప్రార్థన మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు రెవరెండ్ డాక్టర్ ప్రశాంత్ బెంజిమెన్ గారికి అభినందించి అందజేయనున్నట్లు తెలిపారు. ఈ అవార్డులో ప్రధానానికి సౌత్ ఇండియాలోని 6 రాష్ట్రాలైనా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్నాటక, కేరళ, తమిళనాడు, పుదిచ్చేరి రాష్ట్రాల నుండి సుమారుగా 600 మంది డెలిగేట్స్ ఈ కాన్ఫరెన్స్ కి హాజరవుతారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జాతీయ సేవారత్న అవార్డుకు ఎంపికైన సందర్భంగా ప్రశాంత్ బెంజిమెన్ పాస్టర్ మాట్లాడుతూ జాతీయ సేవారత్న అవార్డుకు ఎంపిక కావడం సంతోషం కలిగించిందని ఈ అవార్డు ఎంపిక ద్వారా ముందు ముందు ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలు చేయుటకు ప్రోత్సాహకంగా ఉందని రానున్న రోజులలో ఇంకా ఎక్కు వ మొత్తంలో సేవా కార్యక్రమాలు చేయడానికి నా వంతుగా శాయాశక్తుల కృషి చేస్తానని, అవార్డు రావడానికి ఎంపిక చేసిన కమిటీ సభ్యులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ అవార్డ్ ఎంపిక పత్రాన్ని అందజేసిన వారిలో బిఎస్ఏ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ, తెలంగాణ రాష్ట్ర కో-ఆర్డినేటర్ హను మాండ్ల విష్ణు, అవార్డు సెలకక్షన్ కమిటీ మెంబర్ సామ్రాట్ గోవ ర్ధన్, పల్వనూరి శేఖర్, కొనదొడ్డి నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

→ 50 మందికి రూ. 11.24లక్షల మేరకు లబ్ధి



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జూలై 2) : ఖమ్మం: ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటళ్లలో అత్యవసర వైద్య చికిత్స పొందిన పేదలను ఆర్థికంగా ఆదుకునేందుకు తన సిఫారసుతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి(సీ ఎంఆర్ ఎఫ్) చెక్కులను ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి బుధవారం గట్టయ్య సెంటర్ లో గల క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు తో కలిసి పంపిణీ చేశారు. ఖమ్మం, పాలేరు, మధిర, వైరా, సత్తుపల్లి నియోజకవర్గాలకు సంబంధించి మొత్తం 50 మందికి రూ. 11.24 లక్షల మేరకు లబ్ధి చేకూరింది. ఈ సందర్భంగా ఎంపీ రఘురాంరెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం పేదల ఆరోగ్యానికి భరోసానిస్తూ.. వేగంగా చెక్కులు మంజూరు చేస్తోందని చెప్పారు. అర్హులందరికీ లబ్ధి చేకూరేలా సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని అన్నారు. ఇప్పటివరకు తన సిఫారసుతో అర్హులైన 1100మంది పేదలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు, పదుల సంఖ్యలో ఎల్ఓసీ పత్రాలు మంజూరైనట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో.. కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కేజ్వీల్ రోడ్లపైకి వస్తే కట్టిన చర్యలు



ఎస్సై రంజిత్

ఎల్లారెడ్డి, జులై2(తెలంగాణ పత్రిక): కేజ్ వీల్ వాహనాలు రోడ్డుపై వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సదాశివనగర్ ఎస్సై రంజిత్ హెచ్చరించారు. మండల పోలీస్ కార్యాలయంలో బుధవారం ట్రాక్టర్ యజమాన్యులతో మాట్లాడుతూ ట్రాక్టర్లను కేజ్ వీల్స్ తో బీటీ రోడ్లు,సీసీ రోడ్ల పై నడపడం వల్ల రోడ్లు డ్యామేజి అవుతాయని అన్నారు. ట్రాక్టర్లను కేజ్ వీల్స్ తో బీటీ రోడ్లు,సీసీ రోడ్లపై నడిపే వారిపై కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. ప్రభుత్వం ఎంతో వ్యయంతో ప్రజలకు మెరుగైన, సుఖవంతమైన ప్రయాణం కోసం రోడ్లను ఏర్పాటు చేసిందని తెలిపారు. కొందరు ట్రాక్టర్ యజమానులు పొలాల్లో పని చేయడానికి కేజ్ వీల్స్‌ను రోడ్లపై ఉపయోగించడం వల్ల రోడ్లు ధ్వంసం అవుతున్నాయని, కావున ట్రాక్టర్ యజమానులు పొలాల్లో పనుల నిమిత్తం వెళ్ళేటప్పుడు తమ ట్రాక్టర్లను కేజ్ వీల్స్ తో రోడ్డుపై నడపవద్దని అలా నడపడం వల్ల రోడ్డు డ్యామేజ్ అయి రోడ్డు ప్రమాదాలు జరిగే అవ కాశం ఉందన్నారు. ట్రాక్టర్ కేజ్ వీల్స్ తో రోడ్లపైకి వచ్చే ట్రాక్టర్ యజమానులపై మో టారు వాహన చట్టం ప్రకారం చట్టపరమైన చర్ యలు తీసుకుంటామని కాబట్టి ఇట్టి విష యాన్ని ట్రాక్టర్ యజమానులు గమని ంచాలని అన్నారు.

# " మహిళ వైద్య సిబ్బందికు సన్మానం"



ఎల్లారెడ్డి, జులై2(తెలంగాణ పత్రిక): మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణించాలని సదాశివనగర్ మండల బిజెపి అధ్యక్షుడు కుంట రాంరెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం కల్వరాల్ సబ్ సెంటర్లో పనిచేస్తున్న మహిళ వైద్య సిబ్బందికి గ్రామ బిజెపి బూత్ నెంబర్ 99 అధ్యక్షులు నరేందర్, బూత్ నెంబర్ 100 అధ్యక్షులు నర్సారెడ్డి ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా వైద్య సేవలో భాగంగా నిరంతరం కృషి చేస్తున్న మహిళా ఉద్యోగుల సేవలు మరువలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆయుర్వేద చికిత్స పై రైతులకు అవగాహన సదస్సు



తుర్కపల్లి, జూలై 2 (తెలంగాణ పత్రిక) : తుర్కపల్లి మండల కేంద్రంలోని శ్రీ గంగా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆయుర్వేద చికిత్స పై రైతులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ చిన్న గోపి ఆయుర్వేద చికిత్స యొక్క గొప్పతనం గురించి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గంగా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బిర్రు బాల మల్లయ్య, భార్గవ రామారావు, కోటేశ్వరరావు, ఆకుల లక్ష్మి, రాజు చంద్రం, ఆకుల దేవయ్య, సిద్దాకుల బలరాం, కందుకూరి అమరాజు, సిద్దులు, మదిరే స్వామి, సుందరి కుమార్, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి 50కిలోల బియ్యం అందజేసిన గుంటి ఎల్లయ్య

→ నిరుపేద మాస్టిన్ కులస్తులను ప్రభుత్వం ఆదుకోవాలి..

→ మంత్రి పొన్నంకు సామాజిక సేవకులు గుంటి ఎల్లయ్య విజ్ఞప్తి...



చిగురుమామిడి, జూలై02 (తెలంగాణ పత్రిక): ఆపదలో ఉన్న నిరుపేదలకు నేనున్నాను అంటూ అండగా నిలుస్తున్నారు సామాజిక సేవకులు గుంటి ఎల్లయ్య. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రామంచ గ్రామానికి చెందిన గుంటి ఎల్లయ్య గ్రామంలో నిరుపేదలు ఎవరైనా మృతి చెందితే తక్షణమే స్పందించి వారి కుటుంబాలకు తనకు తోచిన విధంగా సహాయ సహకారాలు అందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. రామంచ గ్రామానికి చెందిన దర్శనం రామదాసు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి మృతికి గల కారణాలను తెలుసుకొని వారి కుటుంబ సభ్యులకు 50కిలోల బియ్యాన్ని అందజేశారు. అనంతరం గుంటి ఎల్లయ్య మాట్లాడుతూ రామంచ గ్రామంలో మాస్టిన్ కులస్తులు చాలామంది ఎలాంటి ఆస్తిపాస్తులు లేకుండా ఇళ్ల స్థలాలు, ఇండ్లు లేక వర్షాకాలంలో నానా ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. నిరుపేదలను గుర్తించి ప్రభుత్వం ఎక్కువ మొత్తంలో మాస్టిన్ కులస్తులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసే విధంగా మంత్రి పొన్నం ప్రభాకర్ చర్యలు తీసుకోవాలని ఎల్లయ్య విజ్ఞప్తి చేశారు. కూలి చేసుకొని కుటుంబాలను వెల్లదీస్తున్న మాస్టిన్ కులస్తులను ప్రభుత్వం గుర్తించాలని, డబుల్ బెడ్ రూమ్ లు ఇస్తామని గత ప్రభుత్వం వారిని మోసం చేసిందని ఎల్లయ్య ఆరోపించారు. పేదరికంలో ఉన్న తమను ఆదుకుంటూ అండగా నిలుస్తున్న ఎల్లయ్యకు మాస్టిన్ కులస్తులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దర్శనం స్వామి, దర్శనం రమేష్, దర్శనం చందు, దర్శనం పెద్ద నరసయ్య, దర్శనం చంద్రయ్య, దర్శనం చిన్నస్వామి, దర్శనం కృష్ణ తదితరులు ఉన్నారు.

# ఘనంగా వీణవంక లో రేణుకా ఎల్లమ్మ బోనాల ఉత్సవాలు బోనాలతో ఊరేగింపుగా కదిలిన మహిళలు





వీణవంక ప్రతినిధి, జులై 2(తెలంగాణ పత్రిక) : వీణవంక మండల కేంద్రంలో ఎస్ సి కాలనీ వాసుల ఆధ్వర్యంలో ఎల్లమ్మ బోనాలను బుదవారం ఘనంగా నిర్వహించారు . ఈ సందర్బ ంగా మహిళలు ఇంటికో భోనంతో నెత్తిపై ఎత్తుకుని ఊరేగింపుగా ఆలయానికి వెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. అనంతరం యాట పిల్లలను అమ్మవారికి సమర్పించారు. గ్రామంలో ప్రజలందరూ సుభిక్ష ంగా ఉండాలని, సుఖ సంతోషాలతో, పాడిప ంటలతో, అష్టైశ్వ ర్యాలతో, తులతూగాలని కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో , కుల పెద్దలు దాసరపు రాజెల్లయ్య , దాసారపు మదనయ్య , దాసారపు రాజేంద్రప్రసాద్ , దాసారపు ఓదెలు , దాసారపు రాజు, కుల సంఘం నాయకులు, కులస్తులు కుటుంబ సమేతంగా సంతోష సంబరాలతో బోనాల ఉత్సవాలలో పాల్గొన్నారు.

# ఆలయాల్లో దొంగతనాలకు పాల్పడుతున్న ముఠా అరెస్టు

→ వివరాలు వెల్లడించిన రాచకొండ సిపి సుధీర్ బాబు ఐపీఎస్






ఇబ్రహీంపట్నం జూలై 02( తెలంగాణ పత్రిక): -నగర శివారు ప్రాంతాల్లో ఉన్న దేవాలయాలను టార్గెట్ చేసుకొని చోరీలకు పాల్పడుతున్న దొంగలను రాచకొండ పోలీసులు అరెస్టు చేశారు. ఆంధ్రప్రదేశ్ కి చెందిన శివానంద, షరీఫ్ హైదరాబాద్ కు చెందిన క్రాంతి ముగ్గురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు రాచకొండ సిపి సుధీర్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ కొంత కాలంగా యాచారం, ఇబ్రహీంపట్నం, అబ్దుల్లాపూర్ మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దేవాలయాలను టార్గెట్ చేసుకొని దొంగతనాలకు పాల్పడినట్లు వెల్లడించారు. మద్యం మత్తులో నేరాలు చేస్తూ ఉప్పల్ లో ఒక బైకును చోరీ చేసి దొంగతనాలకు పాల్పడుతున్నారన్నారు. చోరీ చేసిన విగ్రహాలు ఉప్పల్ కు చెందిన క్రాంతి కుమార్ అనే వ్యక్తి కి అమ్ముతున్నారని అన్నారు. నగర శివారు ప్రాంతాల్లో సీసీటీవీ కెమెరా లేని దేవాలయాలనే వీరు టార్గెట్ చేస్తున్నారన్నారు. ప్రతి దేవాలయాల్లో కూడా సీసీటీవీ కెమెరా లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. నిందితుల వద్ద నుంచి మొత్తం 61 కేజీల,5 లక్షలు సొత్తు ను స్వాధీనం చేసుకున్నట్టు కమిషనర్ సుధీర్ బాబు వెల్లడించారు. ఈ యొక్క కార్యక్రమంలో మహేశ్వరం డీసీపీ సునీత రెడ్డి, ఇబ్రహీంపట్నం ఏసిపి కేపివి రాజు, సీఐ లు వెంకటేశ్వర్లు, విజయ్ కుమార్, మహేందర్ రెడ్డి, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం లో గాయత్రి మానసిక దివ్యాంగుల శిక్షణ పునరావాస ప్రత్యేక కేంద్రం ఏర్పాటు





(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జూలై 2) : ఖమ్మం స్థానిక సహకార నగర నందు గాయత్రీ మానసిక దివ్యాంగుల ప్రత్యేక శిక్షణ పునరావస కేంద్రాన్ని ఖమ్మం సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరావు చేతుల మీద ప్రారంభోత్సవం జరిగింది. జ్యోతి ప్రజ్వలన ఖమ్మం డివిజన్ సిపిఎం కార్యదర్శి వై విక్రమ్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ మిక్కిలిని నరేంద్ర పుల్లారావు సత్తెనపల్లి శ్రీనివాసరావు ఎన్ పి ఆర్ డి ఖమ్మం జిల్లా అధ్యక్షులు నాగరాజు మరియు సంస్థ అధ్యక్షులు చట్టు నందిని లక్ష్మీనారాయణ పావని ఉపేంద్ర సైదులు బాలకృష్ణ శ్రీనాథ్ మరికొందరు పాల్గొనడం జరిగింది.

# మోడల్ స్కూల్ కి వెళ్ళుటకు తాత్కాలిక దారి ఏర్పాటు



తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా జులై 02: పెబ్బేరు పట్టణంలోని మోడల్ స్కూల్ కాంపౌండ్ లో వర్షాకాలంలో నీరు ఆగి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు స్కూల్ లోకి వెళ్ళుటకు ఆటంకం కలుగుతుందని, గతంలోని సిబ్బంది ప్రస్తుత సిబ్బంది పలుమార్లు రాజకీయ నాయకులకు చెప్పిన ఫలితం లేకపోవడం వల్ల నిన్న పాఠశాల దగ్గరకు వచ్చిన రామాపురం బి ఆర్ ఎస్ నాయకులు మండ్ల గోకారి, ఎంకె మూర్తి దగ్గర ప్రిన్సిపాల్ నరేష్ కుమార్ పాఠశాల పక్కనుండి తాత్కాలిక దారి ఏర్పాటుకు సహకరించండి అని అడగ్గా, వారు స్పందించి ఈ రోజు అట్టి దారిని ట్రాక్టర్ తో శుభ్రం చేసి, రోడ్డు మరమ్మత్తులు చేయడం జరిగింది. అడిగిన వెంటనే సహకారం అందించిన మండ్ల గోకారి, మండ్ల మూర్తి కి ప్రిన్సిపాల్ నరేష్ కుమార్, వారి ఉపాధ్యాయ సిబ్బంది ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వేణుగోపాల్, గంగాధర్, మంజునాథ్, రామాపురం గ్రామ యువకులు పుట్ట నాగరాజు, శశింద్ర, శంకర్ తదితరులు పాల్గొన్నారు

Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No.8-82/1/1, Auto Nag... Published at H.No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist. Karimnagar-505001, Telangana

## మహిళా శక్తి కుట్టు కేంద్రాలు ప్రారంభించిన గాంధీ, రాగం




శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక జులై 2 :శేరిలింగంపల్లి నియోజకవర్గంలో మొట్టమొదటి ఇందిరా మహిళా శక్తి కుట్టు కేంద్రంను ప్రారంభించుకోవడం చాలా సంతోష కారం. శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరేఖ పూడి గాంధీ , శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్,శేరిలింగంపల్లి నియోజ కవర్గంలోని గచ్చిబౌలి డివిజన్ లోగల నల్లగండ్ల విలేజ్ లో మహిళా సమైక్య అధ్యక్షురాలు శ్రీమతి వీణ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి కుట్టు కేంద్రంను, కటింగ్ మెషిన్ ను పీఏసీ ఛైర్మెన్ శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరేఖ పూడి గాంధీ , మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ , శేరిలింగంపల్లి యుసిడి ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీమతి నాగమల్లేశ్వరి తో కలిసి పాల్గొని ప్రారంభించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో మొట్టమొదటి ఇందిరా మహిళా శక్తి కుట్టు కేంద్రంను ప్రారంభించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని, ప్రతిఒక్క మహిళా స్వయం సహాయక సంఘాలలో చేరి ప్రభుత్వం అందిస్తున్నటివంటి సంక్షేమ పథకాలతో పాటు ఆర్థికంగా ఎదగడానికి బ్యాంకుల ద్వారా రుణాలు సదుపాయం పొంది అభివృద్ధి చెందాలని సూచించారు. గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన గొప్ప పథకం ఇందిరా మహిళా శక్తి పథకమని అన్నారు. మహిళా సోదరిమణులకు అన్ని విధాలుగా అండగా ఉంటానని, ఏ చిన్న సమస్య వచ్చిన తమ దృష్టికి తీసుకువస్తే తప్పకుండ పరిష్కరిస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, మంత్రి ప్రగధ సత్యనారాయణ, విష్ణువర్ధన్ రెడ్డి,
ఎండ్ ఇబ్రహీం, సురేష్ నాయక్, ప్రభాకర్ రెడ్డి, రాజేందర్, కాజా, లక్ష్మణ్, కృష్ణ మరియు యుసిడి సిబ్బంది, మహిళా సమైక్య సభ్యులు మరియు స్వయం సహాయక సంఘాల యొక్క సభ్యులు, తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా హారిక నాయుడు జన్మదిన వేడుకలు పాల్గొన్న గన్నోజు గోవిందమ్మ




(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జూలై 2) :ఖమ్మం పట్టణంలో ఘనంగా హారిక నాయుడు పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా తెలంగాణ విశ్వబ్రాహ్మణ జిల్లా మహిళా అధ్యక్షురాలు గన్నోజు గోవిందమ్మ జన్మదిన వేడుక లో పాల్గొని హారిక నాయుడు కు శుభాకాంక్షలు తెలిపి,నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో మేలగాలని ఆమె అన్నారు అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు మిఠాయిలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో గన్నోజు గోవిందమ్మ కొర్లపాటి నీలవేణి కొమేరా సుగుణ ఎండి నసీమా దామాస్వరూప ఊరుకొండ చంద్రిక బిపాషా బండి విజయ వల్లూరు లక్ష్మి తోట మంజు మరికొందరు పాల్గొన్నారు.

## హిమాయత్ సాగర్ చెరువులో సాకలి చందుకు 20 కిలోల చాపల భ్యం

- అదృష్టం మొగ్గలించగా ఆనందంతో ఊగిన మత్స్యకారుడు
- వయసులోనే కష్టపడి ఎదుగుతున్న యువకుడికి అభినందనలు తెలిపిన బాలు ముదిరాజ్



రాజేంద్రనగర్, జూలై 2(తెలంగాణపత్రిక) :హిమాయత్ సాగర్ చెరువు మత్స్య వేటలో బుధవారం ఒక అరుదైన ఘట్టం చోటుచేసుకుంది. రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని ఈ చెరువులో ప్రతిరోజూ చాపల వేట చేస్తూ జీవనం సాగిస్తున్న సాకలి చందుకు, ఈసారి చక్కటి విజయభ్యం లభించింది. ఉదయం వేటకు వెళ్లిన ఆయనకు 20 కిలోల చాపలు దొరకడం విశేషం. ఈ సందర్భంగా ఆయన హర్షం వ్యక్తం చేస్తూ "ఇలాంటి వేట రాలేదండీ ఇప్పటివరకు, ఇది మా కుటుంబానికి కొంత ఊరటనిస్తుంది," అన్నారు. ఈ సందర్భంగా యువ నాయకులు బాలు ముదిరాజ్ మాట్లాడుతూ "చాపల వేటతో పాటు పండ్ల వ్యాపారం కూడా చేసుకుంటూ తను సంపాదించుకుంటున్నాడు. ఈరోజు 20 కిలోల చాపలు దొరకడం అతనికి ఎంతో ఆనందాన్ని ఇచ్చింది. సాధారణంగా ఇంత పరిమాణంలో వేట అరుదు. చెరువులో ఈ స్థాయిలో చాపలు దొరకడం విశేషమే. కృషితో జీవితం గడుపుతున్న చందు లాంటి యువకులు అందరికీ ఆదర్శంగా నిలవాలి," అని అభినందించారు. చెరువు పరిస్థితులు, వర్షాలు, నీటి నిల్వలు మత్స్యవృత్తిని అండగా నిలబెడుతున్న తరుణంలో, స్థానికుల కృషి ఇలా ఫలిస్తుండటం సంతోషకరమని పలువురు వ్యక్తీకరించారు.

## గిరిజనులు ఇందిరా సౌర గిరిజాల పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- కామారెడ్డి జిల్లా కలెక్టర్



కామారెడ్డి , జులై 2, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) : కామారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అధ్యక్షతన బుధవారం ఇందిర సౌర గిరిజల వికాసం పథకం పై సమావేశం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్వో ఎఫ్ ఆర్ పట్టాలను కలిగి పోడు భూములను సాగు చేసుకుంటున్న గిరిజనుల పంట భూములను లాభసాటి వ్యవసాయానికి అనుకూలంగా మలిచేందుకు ఇందిరా సౌర గిరిజల వికాసం పథకం ఎంతో తోడ్పడుతుందని అన్నారు. ఈ పథకం ద్వారా జిల్లాలో గిరిజన పోడు పట్టాలు పొందిన లబ్ధిదారులకు బోరు మోటర్, సోలార్ పంప్ సెట్లు మంజూరు చేసి వాటిని వినియోగంలోకి తీసుకువచ్చి వాటి ద్వారా కూరగాయలు, పండ్ల తోటలు సాగు చేసుకుని అభివృద్ధి చెందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. లబ్ధిదారులు ఈ పథకము కొరకు సంబంధిత మండల అభివృద్ధి అధికారి కార్యాలయము నందు దరఖాస్తు చేసుకోవలసినదిగా తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అటవీశాఖ అధికారి భోగా నికిత అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) చందర్ నాయక్, కామారెడ్డి ఆర్డిఓ వీణ, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి సతీష్ యాదవ్, డి ఆర్ డి ఓ సురేందర్, డిపిఓ మురళి, జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్, జిల్లా ఉద్యానవన అధికారి జ్యోతి, జిల్లా రవాణా అధికారి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా విద్యుత్ శాఖ అధికారి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అంగన్వాడి చిన్నారులకు గర్భిణీలకు నాణ్యత గల పౌష్టికాహారాన్ని అందించాలి

- కామారెడ్డి జిల్లా కలెక్టర్





కామారెడ్డి ,జులై2, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) : అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు, గర్భిణీలకు నాణ్యతతో కూడిన పరిశుభ్రమైన పౌష్టికాహారాన్ని మాత్రమే అందించాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ మహిళ మరియు శిశు అభివృద్ధి శాఖ అధికారులను ఆదేశించారు.
బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ మహిళా, శిశు సంక్షేమ శాఖ పై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ముందు శ్యామ్, మామ్ పిల్లల శాతం అంగన్వాడీల వారీగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న పౌష్టికాహారలోప పిల్లలకు ప్రత్యేక పౌష్టికాహారం అందించి క్రమం తప్పకుండా వారి ఎత్తు బరువులు కొలిచి వారు ఆరోగ్యవంతమైన పిల్లలుగా ఎదిగేల చర్యలు తీసుకోవాలి అన్నారు. వర్షాకాలం వ్యాధులు వ్యాపించే అవకాశం ఉన్నందున అంగన్వాడి పరిసరాలను శుభ్రంగా ఉంచుతూ వేడి ఆహార పదార్థాలను అందించాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాలను విసిట్ చేసేటప్పుడు చిన్నారులు హాజరు శాతం తక్కువగా ఉంటుందని ఇకనుండి అంగన్వాడి కేంద్రాల్లో రిజిస్టర్ అయిన పిల్లలందరూ తప్పకుండా అంగన్వాడి కేంద్రాలకు వచ్చేలా జిల్లా సంక్షేమ అధికారి, సిడిపిఓలు, సూపర్వైజర్లు ప్రతిరోజు అంగన్వాడి కేంద్రాలను విజిట్ చేయాలని అలాగే అంగన్వాడి కేంద్రాల్లో గుర్తించిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకు రావాలని అన్నారు.
అసంపూర్తిగా ఉన్న అంగన్వాడి భవనాల నిర్మాణం మరియు వాటర్, ఎలక్ట్రిసిటీ, టాయిలెట్స్ మొదలగు పనుల గురించి చర్చించి ఆయా నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ శాఖల అధికారులను ఆదేశించారు. వివిధ సందర్భాలలో గృహహింసకు గురైన మహిళలకు సఖి కేంద్రం ద్వారా సేవలు అందించాలని, అనాథ పిల్లల దత్తత, వివిధ సందర్భాల్లో రిస్కు చేసిన బాలలకు సంరక్షణ చర్యలు తీసుకోవాలని, న్యూట్రిషన్ రిహాబిలిటేషన్ సెంటర్లో చిన్నారులకు సౌకర్యాలు మెరుగుపరచాలని, దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీకి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్ నాయక్, డి ఎం అండ్ హెచ్ వో చంద్రశేఖర్,
ఈ ఈ పిఆర్, విద్యుత్తు. ఆర్డబ్ల్యూఎస్ అధికారులు,సిడిపిఓ లు, సూపర్వైజర్లు, మహిళా మరియు శిశు సంక్షేమశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో రైతులను రాజులను చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- రైతు భరోసా సంబరాలలో పాల్గొన్న
- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం




బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జులై, 02) :రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొన్ని నెలల్లోనే రాష్ట్రంలో ఉన్న 25 లక్షల రైతులకు 20వేల కోట్ల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందని,కేవలం9 రోజుల వ్యవధిలోనే 9000 కోట్ల రైతు భరోసానిచ్చి రైతంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలిచిందని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు
రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రంలో శివాజీ నగర్ హై స్కూల్ నుండి ర్యాలీగా అంబేద్కర్ చౌరస్తా వరకు వెళ్లి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు రైతు భరోసా కార్యక్రమం విజయవంతమైన సందర్భంగా రైతులు,మహిళలు పార్టీ శ్రేణులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి,మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్,ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, చిత్రపటాల కు పాలాభిషేకం నిర్వహించారు,ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొన్ని నెలల్లోనే రాష్ట్రంలో ఉన్న 25 లక్షల రైతులకు 20వేల కోట్ల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందని కొనియాడారు, కేవలం9 రోజుల వ్యవధిలోనే 9000 కోట్ల రైతు భరోసానిచ్చి రైతంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలిచిందని అభివర్ణించారు,కేవలం సంవత్సరంనర కాలంలోనే ఈ దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా లక్ష కోట్లు ఖర్చుపెట్టిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు. అదేవిధంగా 2004లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆనాడు 72,000 కోట్లను దేశవ్యాప్తంగా రుణమాఫీ చేసామని అన్నారు.రైతు బీమా,రైతు భరోస ఇస్తున్నటువంటి సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు కూస రవీందర్, ఉమ్మడి జిల్లా మాజీ డిసిఎంఎస్ చైర్మన్ ముదుగంటి సురేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి,సెస్ డైరెక్టర్ కొట్టపల్లి సుధాకర్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భీమ్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి సింగిల్ విండో చైర్మన్లు జోగినపల్లి వెంకట రామారావు వెసిరెడ్డి దుర్గారెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ వినోద్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులు ఇందిరమ్మ గృహాలను త్వరగా నిర్మించుకోవాలి

- కామారెడ్డి జిల్లా కలెక్టర్



కామారెడ్డి,జులై 2,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) : ఇందిరమ్మ గృహాలను త్వరగా నిర్మించుకోవాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్ వాన్ లబ్ధిదారులకు సూచించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కామరెడ్డి పట్టణ పరిధిలోని 13వ వార్డు టేక్రీయల్ లో ఇద్దరు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు కు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ అందించి ఇండ్ల నిర్మాణానికి ముగ్గు పోశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిరుపేదవారు కూడా గౌరవంగా సొంత ఇంటిలో నివసించేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిందని ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని గృహనిర్మాణ శాఖ అధికారుల సూచనల మేరకు నాణ్యతగా త్వరగా ఇండ్లు నిర్మించుకోవాలని సూచించారు. అలాగే ఎప్పటికప్పుడు నిర్మాణ పనులను పర్యవేక్షిస్తూ ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఇందిరమ్మ ఇండ్లు త్వరగా నిర్మించుకొనుటకు లబ్ధిదారులకు సహకారం అందించాలని హౌసింగ్ పీడీ విజయ్ పాల్ రెడ్డి ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి మున్సిపల్ కమిషనర్ రాజేందర్, గృహనిర్మాణ మరియు మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## వాకింగ్ వెళ్లి విద్యుత్ షాక్ గురై యువకుడు మృతి



కోదాడ: జూలై 02 ( తెలంగాణ పత్రిక ) : రోజు వారి వాకింగ్ ప్రమాదవశాత్తు ట్రాన్స్ఫార్మర్ విద్యుత్ కు షాక్ గురై యువకుడు మృతి చెందిన సంఘటన కోదాడ పట్టణంలోని ఉత్తమ్ పద్మావతి నగర్ లో బుధవారం చోటు చేసుకుంది స్థానిక కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం కోదాడ పట్టణంలోని ఎమ్మెస్ కళాశాల వెనక నివాసం ఉంటున్న షేక్ సల్మాన్ 23 రోజు మాదిరిగానే బుధవారం ఉదయం సాయంత్రం ఉత్తమ్ పద్మావతి నగర్ ఎదురుగా సర్వీసు రోడ్డు వెంబడి వాకింగ్ చేస్తుండగా ప్రమాదవశాస్తు కాలుజారి పక్కన ఉన్న ట్రాన్స్ఫర్ కు తగలడంతో విద్యుత్ షాక్ గురై అక్క డక్కడికి మృతి చెందినట్లుగా తెలిపారు. మృతి చెందిన వ్యక్తి పట్టణంలోనీ రెడీమేడ్ వస్త్ర దుకాణంలో పనిచేస్తున్నాడు, ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

### ఖమ్మం రూరల్ మండల/ ఏదులాపురం మున్సిపాలిటీ పర్యటనలో తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కామెంట్స్



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జూలై 2) :మీ అందరి ఆశీస్సులతో ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చి సంవత్సరంన్నర పూర్తి చేసుకుంది. ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం. పేదవారి కోరిక తీర్చాలనే ఆలోచన తోనే ఇందిరమ్మ ప్రభుత్వం పని చేస్తోంది ఎన్నికల ముందు ఇచ్చిన హామీలతో పాటు ఆనాటి ప్రభుత్వం చేసిన కొన్ని మంచి కార్యక్రమాల తో పాటు కొత్త కార్యక్రమాలు ఇందిరమ్మ ప్రభుత్వం లో అమలు చేస్తున్నామ్. ఇందిరమ్మ ప్రభుత్వం లో రూ. 12 వేలు రైతు భరోసా ఇస్తున్నాం
రైతు భరోసాను 9 రోజుల్లోనే 9 వేల కోట్లు రైతుల ఖాతాలో జమచేశాం
ఇంకా కొన్ని మంచి కార్యక్రమాలు చేయాల్సి ఉంది. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తాం. ప్రజల దీవెనలు ఇందిరమ్మ ప్రభుత్వం కి ఎప్పుడూ ఉండాలి

## కామారెడ్డి పర్యటనకు వచ్చిన పిసిసి ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్త కు సన్మానం



కామారెడ్డి ,జూలై 2,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :జహీరాబాద్ పార్లమెంట్ ఇన్చార్జిగా ఇటీవల నియామకమైన ఐవీఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్,పీసీసీ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్తా కామారెడ్డి పర్యటన కు వచ్చిన కల్కి మానవ సేవా సమితి, కామారెడ్డి రక్తదాతల సమూహం, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్) ల సంయుక్త ఆధ్వర్యంలో కల్కి ఆలయంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందనీ ఐ వి ఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు తెలియజేశారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను ఆకాంక్షించాలని, ఆర్యవైశ్యుల అభివృద్ధికి తోడ్పాటును అందించాలని విజ్ఞప్తి చేశారు,ఆలయానికి విచ్చేసిన పిసిసి జిల్లా అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావును సన్మానించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ గంప ప్రసాద్, ఆలయ సేవకులు ఎర్రం విజయ్,ఎర్రం సూర్య కాంతం, నాయకులు గోనె శ్రీనివాస్,కిరణ్, సర్వర్ లు పాల్గొన్నారు

## శంషాబాద్ ఎయిర్పోర్టులో లో విమానాల దారి మళ్లింపు




శంషాబాద్ ప్రతినిధి,జూలై 02, తెలంగాణ పత్రిక : వాతావరణం అనుకులించని కారణం చేత శంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో పలు విమాన సర్వీసులను అధికారులు దారి మళ్ళించారు. ల్యాండింగుకు వాతావరణం అనుకూలంగా లేకపోవడంతో పలు విమాన సర్వీసులను దారి మళ్లించినట్లు అధికారులు తెలిపారు. శంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ల్యాండ్ కావలసిన విమానలను బెంగళూరుకు దారి మల్లించడంతో విమాన ప్రయాణికులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. వాతావరణం సరిగ్గా లేని కారణంగా హైదరాబాద్ రావాల్సిన మూడు విమానాలను బెంగళూరు ఎయిర్ పోర్టుకు మళ్లించినట్టు అధికారులు తెలిపారు. ముంబై- హైదరాబాద్,
వైజాగ్- హైదరాబాద్,జైపూర్- హైదరాబాద్, లక్నో నుంచి రావాల్సిన విమానాలు బెంగళూరులో ల్యాండ్ అయ్యాయి. మరికొన్ని విమానాలను విజయవాడకు దారి మళ్ళించారు. బెంగళూరు నుంచి హైదరాబాద్ వచ్చే విమానాన్ని విజయవాడకు దారి మళ్ళించారు. దీంతో ప్రయాణికులు ఆందోళనకు గురయ్యారు.

# నిర్ణీత సమయంలో ఇందిరమ్మ ఇండ్ల పనులు పూర్తి చేసుకోవాలి : జిల్లా కలెక్టర్



**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జులై 02 (తెలంగాణ పత్రిక) :**వాన కాలం సమీపిస్తున్నందున నిర్ణీత సమయంలో ఇందిరమ్మ ఇండ్ల పనులు త్వరగా పూర్తి చేసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.బుధవారం రామన్నపేట మండలంలోని ఉత్తటూర్ గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ లబ్ధిదారులతో మాట్లాడుతూ...పురోగతిలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులు త్వరగా పూర్తి చేసుకోవాలన్నారు.ప్రభుత్వం ఇచ్చిన నిర్ణిత సమయ ంలో ఇందిరమ్మ ఇళ్ల పనులు పూర్తి చేసినందుకు లబ్ధిదారులను కలెక్టర్ ఈ సందర్భంగా సన్మాని ంచారు.వర్షాలు పడుతున్నందున ఇండ్ల నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.ఇండ్లకు అవసరమైన మెటీరియల్ ను తెచ్చుకోవడానికి డబ్బులు లేకపోతే మహిళా సంఘాల ద్వారా లోన్ ఇప్పించి పనులు త్వరగా పూర్తి అయ్యేలా చూడాలని సంబంధిత అధికారులను కోరారు.ఎంత తొందరగా ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసుకుంటుంటే ప్రభుత్వం ప్రతి సోమవారం మీ ఖాతాలో ఇందిరమ్మ ఇండ్ల డబ్బులు జమ చేస్తుందన్నారు.అనంతరం రామన్నపేట మండలం కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులైన కళ్ళెం.బిచ్చవమ్మ కు జిల్లా కలెక్టర్ ఇచ్చిన హామీ ప్రకారం లో బాగంగా బుధవారం రోజు ఆమె ఇంటి నిర్మాణాన్ని పరిశీలించి రూ.10,000/- ఆర్థిక సహాయం అందజేశారు.జిల్లా కలెక్టర్ వెంట ఎమ్మార్వో శాస్త్రీ,ఎం.పి.డి.ఓ యాకుబ్,సంబంధిత అధికారులు ఉన్నారు.

## భారీ వర్షాలపట్ల ప్రజలు అందరూ అప్రమత్తంగా ఉండాలి

### సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్



**కల్లూరు జూలై 2 (తెలంగాణ పత్రిక) :**తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు కాలువలు చెరువులు పొంగిపొర్లుతున్నాయని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ప్రజలను కోరారు.రాబోయే రెండు మూడు రోజుల పాటు కూడా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ తెలిపిందని కావున సత్తుపల్లి నియోజకవర్గంలోని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. ప్రజలు ఎవరైనా సరే అత్యవసరం అయితే తప్ప ప్రయాణాలు చేయవద్దని కోరారు. లోతట్టు ప్రాంతాల్లో నివాసం ఉండే ప్రజలకు కావాల్సిన ఏర్పాట్లను సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. ప్రజలకు ఏదైనా ఇబ్బందులు ఉంటే స్థానిక అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఎప్పటికప్పుడు వాతావరణ పరిస్థితిని అంచనా వేసి ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులను కోరారు. విద్యార్థులు, మహిళలు, వృద్ధులు,అత్యంత జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు.

## మున్సిపాలిటీ కార్మికులకు రైన్ కోట్లు వితరణ



**కల్లూరు జులై 2 (తెలంగాణ పత్రిక) :**మున్సిపాలిటీ పరిధిలో విధులను నిర్వర్తిస్తున్న ప్రతి కార్మికునికి వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని పోట్రు లక్ష్మయ్య మెమోరియల్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ (అధినేత) పోట్రు ప్రవీణ్ జన్మదిన వేడుకలు సందర్భంగా ఈ రెయిన్ కోట్లు వితరణ చేస్తున్నట్లు ట్రస్టు సభ్యులు తెలిపారు అనంతరం మున్సిపాలిటీలో విధులను నిర్వహిస్తున్న ప్రతి కార్మికులు మాట్లాడుతూ గడుస్తున్న ఈ రెండు రోజులు నుండి ఎడతెరప లేకుండా కురుస్తున్న వర్షాలకు మాకు ఈ రైన్ కోట్లు ఇచ్చి మా ప్రతి కార్మికుల్ని ఆదుకున్న పోట్రు లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ అండ్ చైర్మన్ (అధినేత) ప్రవీణ్ కు ముందుగా ప్రతి ఒక్కరు కూడా జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపినట్లు కార్మికులు తెలిపారు ఎన్నడూ లేని విధంగా ప్రవీణ్ జన్మదిన సందర్భంగా మాకు ఈ రైన్ కోట్లు ఇచ్చి మమ్మల్ని ఆదుకున్నట్లుగా వారు వారి వారి ఆనందాలను వ్యక్తం చేస్తున్నారు ఈ కార్యక్రమంలో పోట్రు లక్ష్మయ్య మెమోరియల్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు,పోట్రు కిరణ్ కాటేపల్లి రజనీకాంత్ కొత్తపల్లి వెంకటి ఖమ్మం పార్టీ రమేష్ కొరకొప్పు ప్రసాదు ఏనుగుల అంజి ఖమ్మంపాటి బసవయ్య మోదుగు రమేష్ నయీమ్ గద్దె నరేష్ ఖమ్మంపాటి పుల్లారావు బాలకృష్ణ బండారుపల్లి నాగేశ్వరరావు పోట్రు అభిమానులు స్నేహితులు తదితరులు పాల్గొన్నారు

## వంశీ మౌనంగా కారెక్కి వెళ్ళిపోయారు



**విజయవాడ :**వల్లభనేని వంశీ అందగాడుగా జైలుకు వెళ్లారు. వయసు మీద పడిన వృద్ధుడిగా బయటకు వచ్చారు. వంశీ తమకంటే అందగాడు కాబట్టి అసూయతో ఆయన మీద చంద్ర బాబు లోకేష్ తప్పుడు కేసులు బనాయిస్తున్నారు అని వంశీని విజయవాడ సబ్ జైలులో పరామర్శించిన సందర్భంగా వైసీపీ అధినేత జగన్ అన్న మాటలు. వంశీ ఏ తప్పూ చేయలేదని కమ్మ వారిలో తామే అంతా కనిపించాలని మరో నేత ఎదిగి రాకూడదు అన్న ఆలోచన వల్లనే ఇలా టార్గెట్ చేస్తున్నారు అని జగన్ అన్నారు.వీటి సంగతి అలా ఉంచితే వంశీని ఏకంగా 137 రోజుల పాటు విజయవాడ సబ్ జైలులో ఉంచారు. ఆయన ఫిబ్రవరి 16న హైదరాబాద్ లో అరెస్ట్ అయితే జూలై 2న రిలీజ్ అయ్యారు. ఆయనకు బెయిల్ ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడంతో అలా ఆయన బయటకు వచ్చారు.ఇక వంశీని కలిసేందుకు జైలు బయట ఆయన అభిమానులతో పాటు వైసీపీ నేతలు చాలా మంది ఉన్నారు అయితే వంశీ తన భార్య పంకజాక్షితో కలసి కారులో వెళ్ళిపోయారు. అభిమానులకు అభివాదం చేసుకుంటూ మౌనంగా ఆయన కారులో వెళ్ళిపోవడం పట్ల చర్చ సాగుతోంది.వంశీకి బెయిల్ వచ్చింది కానీ కేసుల గురించి ఎక్కడా మాట్లాడకూడని షరతులు ఉన్నాయేమో అని అంటున్నారు. మరో వైపు చూస్తే ఇప్పటికే అనేక కేసులను ఆయన ఎదుర్కొన్నారు. ఒక కేసులో బెయిల్ వస్తే మరో కేసులో కేసు పడేది. అలా పీటీ వారెంట్లతో ఆయన జైలులోనే మగ్గిపోవాల్సి వచ్చిందని వైసీపీ నేతలు చెబుతున్నారు.ఇవన్నీ పక్కన పెడితే జైలుకు వెళ్ళే ముందు వంశీ వేరు వచ్చిన తరువాత వంశీ వేరు అన్న మాట వినిపిస్తోంది. వంశీ రూపమే కాదు ఆయన ఆలోచనలో కూడా బాగానే మార్పులు వచ్చి ఉంటాయని అంటున్నారు.

## 'కొత్త దలైలామా..' చైనా మాట చెల్లకుంటే ప్రపంచంలో రగడే



**చైనా:**బౌద్ధుల ఆధ్యాత్మిక గురువు దలైలామా. టిబెట్ ప్రజల ఆరాధ్య దైవం. అలాంటి దలైలామా దాదాపు 70 ఏళ్లుగా భారత్ లోనే ఉంటున్నారు. హిమాచల్ ప్రదేశ్ లోని ధర్మశాలను తన స్థావరంగా చేసుకున్నారు.భారత్-చైనా మధ్య 1960ల ప్రారంభంలో యుద్ధానికి మూల కారణం దలైలామా అంశమే. చైనా నిర్బంధాన్ని ఎదిరించి దలైలామా తన శిష్యులతో భారత్ కు రావడం.. ఆయనను అప్పగించాలని డ్రాగన్ కోరినా తిరస్కరించడం చివరకు చైనా మన మీద యుద్ధానికి దిగడం అంతా చరిత్రే.మళ్లీ ఇప్పుడు దలైలామా వ్యవహారం దుమారం రేపుతోంది. ప్రస్తుత దలైలామాకు 90 ఏళ్లు. దీంతో కొత్త దలైలామాను ఎన్నుకోవాల్సిన సమయం వచ్చింది. అయితే, ఇందులో చైనా ప్రమేయం ఏమాత్రం ఉండదని ప్రస్తుత దలైలామా ప్రకటించడం వివాదానికి దారితీసింది.తన తదనంతరమూ దలైలామా సంప్రదాయం కొనసాగుతుందని, చైనా స్పందించింది.

# షీ టీమ్, భరోస,యాంటీ హ్యూమన్ ట్రాఫీంగ్ సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించాలి

→ ఈవిటీజింగ్ పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి
→ షీటీమ్ భరోస సిబ్బంది మహిళల రక్షణ చట్టాల గురించి స్కూల్, కాలేజీలలో అవగాహన కల్పించాలి
→ వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్



**తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా ప్రతినిధి జులై 02:** వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ షీటీమ్, భరోసా, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ సిబ్బందితో 2025 జనవరి 1 నుండి జరిగిన కేసుల పూర్వపరాలు పరిశీలించి బాధితులకు జరిగిన న్యాయం, ముద్దాయిల మీద పెట్టిన కేసులు గురించి రాబోయే రోజుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు కేసు మొదటి నుండి చివరి వరకు ప్రతి దశలో మెరుగుపడాల్సిన పరిస్థితి వారికి పోలీసు విభాగం రెవెన్యూ విభాగం నుండి వచ్చే సంక్షేమ పథకాలు ఆర్థిక సాయం, హెల్త్ చికిత్స అన్ని విధానాల గురించి సమీక్ష నిర్వహించిన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ షీటీమ్ సిబ్బంది మీ సహాయం కోరి వచ్చే మహిళలు పిల్లల పట్ల గోప్యత పాటించాలని సూచించారు. షీటీమ్స్ మరింత సిబ్బందిని కేటాయించాలని గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించేటప్పుడు ప్రజల రక్షణకు పోలీసులు ఇంకేమైనా చర్యలు తీసుకోవాలా అని అడిగి తెలుసుకోవాలని సూచించారు. స్కూళ్లకు కాలేజీలకు వెళ్లినప్పుడు పిల్లల యొక్క మానసిక పరిస్థితి గురించి అంచనా వేసి వారికి అర్థమయ్యే భాషలో మాట్లాడి వారి యొక్క బాగోగులు తెలుసుకోవాలని ఉపాధ్యాయులు పిల్లల పట్ల ప్రవర్తిస్తున్న తీరును పిల్లలను అడిగి తెలుసుకోవాలని సూచించారు. మహిళలకు, ఆడపిల్లలకు షీటీమ్ రక్షణ కల్పిస్తుందని భరోసా ఇచ్చే విధంగా విధులు నిర్వహించాలి. స్కూల్ లలో కాలేజీలలో షీటీమ్ ప్రోగ్రాం అయిపోయిన తర్వాత సంబంధిత టీచర్లతో పిల్లలతో కాసేపు సరదాగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకోవాలి. సంబంధిత స్కూల్ టీచర్లు కూడా స్కూల్ కు వచ్చే అమ్మాయిలలో ఏమైనా ప్రవర్తనలో మార్పు వస్తే వెంటనే సంబంధిత షీటీమ్ సిబ్బందికి తెలియపరచాలి. వాట్సాప్ ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్ యూట్యూబ్ రీల్స్ తదితర సోషల్ మీడియాలను చూడకుండా తల్లిదండ్రులు బాధ్యత వహించాలి. ప్రివెన్షన్ ఈజ్ బెటర్ దెన్ అమ్మాయిల విషయంలో ఏదైనా సంఘటన జరగకముందే సంఘటన జరగకుండా కౌన్సిలింగ్ చేయడం చాలా ముఖ్యమని తెలిపారు. అమ్మాయిల మైండ్ సెట్ మారే విధంగా కౌన్సిలింగ్ నిర్వహించాలని సూచించారు. యుక్త వయసులో తీసుకున్న నిర్ణయాలు భవిష్యత్తును అందాకారం లోకి నెట్టేస్తాయి. షీటీమ్ భరోసా సిబ్బంది అవగాహన కార్యక్రమాలు నిర్వహించేటప్పుడు ఫోక్సో కేస్ స్టడీలను తెలియపరచి అవగాహన కల్పించాలని సూచించారు. ఈవిటీజింగ్ జరిగే హాట్స్పాట్ వద్ద ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. షీటీమ్ జిల్లా నెంబర్, మరియు షీటీమ్ సిబ్బంది నెంబర్లు గ్రామాలలో, కాలేజీలు స్కూల్ ల వద్ద పిల్లలకు కనబడే విధంగా చిన్న చిన్న బోర్డ్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించకుండా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా దేవాలయాలు, నల్ల చెరువు, తాళ్ల చెరువు, ప్రజా వైద్యశాల పార్క్, రాజీవ్ పార్క్, ఏకో అర్బన్ పార్క్, బస్టాండ్ల వద్ద, పాఠశాలలు, కళాశాలల వద్ద ప్రత్యేక నిఘా ఉంచాలని తెలిపారు. భరోసా సెంటర్ సిబ్బంది కూడా తరచుగా షీటీమ్ కార్యక్రమంలో పాల్గొని మైనర్ అమ్మాయిలకు అందిస్తున్న సేవలు గురించి వివరించాలని సూచించారు. ప్రజల రక్షణకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందించాలని సూచించారు. మైనర్ అబ్బాయిలు అమ్మాయిలు కనబడితే కౌన్సిలింగ్ నిర్వహించాలని సూచించారు. కౌన్సిలింగ్ నిర్వహించే సమయంలో అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం హాట్స్పాట్ వద్ద విసిబుల్ పోలింగ్ విధులు నిర్వహించాలని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి డి ఎస్పీ, వెంకటేశ్వరరావు, వనపర్తి సిఐ, కృష్ణయ్య, ఆత్మకూరు సీఐ, శివకుమార్, సెల్ బ్రాంచ్ సీఐ, నరేష్, ఎ హెచ్ టి యు, ఎస్సై, అంజద్, షీటీమ్, ఏ హెచ్ టి యు, భరోసా సెంటర్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఖర్గే బహిరంగ సభను విజయవంతం చేయండి

**సత్తుపల్లి, జులై 02 (తెలంగాణ పత్రిక) :**ఈ నెల 4వ తారీఖున ఎల్బీ స్టేడియం లో జరుగుతున్న జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే బహిరంగ సభను విజయవంత చేయాలనీ సత్తుపల్లి ఎమ్మెల్యే, మహబూబాబాద్ జిల్లా ఇంచార్జ్ టిపిసిసి జనరల్ సెక్రెటరీ డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పిలుపునిచ్చారు. స్థానిక ఎమ్మెల్యేలతో కలిసి ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ నెల 4వ తారీఖున ఎల్బీ స్టేడియం లో జరుగుతున్న జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే బహిరంగ సభకు సంబంధించి మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తలతో సమావేశమై ఖర్గే బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. బహిరంగ సభకు చేసిన ఏర్పాట్లు పైన స్థానిక నాయకులతో కలిసి కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసి భారీగా ప్రజా ప్రభుత్వం కీ మద్దతు తెలుపుతూ వేలాది గా ప్రజలు తరలిరావాలని ఆదేశించారు. అదేవిధంగా రాబోయే స్థానిక ఎన్నికలలో నాయకులు, కార్యకర్తలు అందరు కలిసి పని చేసి ప్రతి ఒక్క స్థానిక ఎన్నికలలో మనం మాత్రమే విజయం సాదించాలి అని అన్నారు. పేదలకి, అణగారిన వర్గాలకి పెద్ద పీట వేసి క్యాస్ట్ సెన్సేషన్ చేస్తున్న ఒకే ఒక్క ప్రభుత్వం మన



ఇందిరమ్మ ప్రభుత్వం అని కావున పెద్దలు, కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే సభకు కృతజ్ఞతగా ప్రజలందరూ తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. కష్టపడిన ప్రతి కార్యకర్తకు మీ కష్టం ఫలితం వొచ్చిన ఇందిరమ్మ ప్రభుత్వం లో మీ అందరికి సమూచిత స్థానం కల్పించి, న్యాయం చేస్తారు అని తెలియజేటం జరిగింది. రాష్టంలో ఇందిరమ్మ ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలని ప్రతి ఇంటికి చెర వేసే బాధ్యత ప్రతి కాంగ్రెస్ కార్యకర్త తీసుకోవాలి అని అదే విధంగా సోషల్ మీడియా లో బి ఆర్ ఎస్ ప్రభుత్వం చేస్తున్న దుష్ప్రచారం



తిప్పికొట్టాలి అని కార్యాకర్తలను అదేశించారు. ఈ కార్యక్రమం లో డోర్నకల్ ఎమ్మెల్యే ఉప సభాపతి డాక్టర్ రామచంద్రనాయక్, మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళి నాయక్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు, మహబూబాబాద్ పార్లమెంట్ కాన్స్టెన్సీ టీపీసీసీ ఇంచార్జి మాజీ ఎమ్మెల్సీ పొట్లా నాగేశ్వరరావు, ఫారెస్ట్ కార్పొరేషన్ చైర్మన్ పోదెం వీరయ్య, టిపిసిసి జనరల్ సెక్రెటరీ బేబీ స్వర్ణ కుమారి, నాగ సీతారాములు , స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అమెరికాకు ఇరాన్ ఈసారి పెద్ద పనే పెట్టబోతుందా

**అమెరికా:**ఇటీవల పశ్చిమాసియాలో ఇజ్రాయెల్ – ఇరాన్ మధ్య జరిగిన భీకర యుద్ధం తీవ్ర సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. ఈ రెండు దేశాల మధ్య యుద్ధం ఒకెత్తు, ఈ మధ్యలోకి అమెరికా ఎంట్రీ మరొకెత్తు అన్నట్లుగా వ్యవహారం మారింది. రాత్రికి రాత్రి బంకర్ బ్లస్టర్ బాంబులతో ఇరాన్ లోని అణుకేంద్రాలపై దాడులు చేసిన అమెరికా... అనంతరం కాల్పుల విరమణకు ఒప్పించింది.ఆ కాల్పుల విరమణ అనంతరం ఇజ్రాయెల్ – ఇరాన్ కంటే ఎక్కువగా.. అమెరికా ఇరాన్ మధ్య మాటల యుద్ధం మొదలైంది. ఇజ్రాయెల్ ప్రభుత్వ పెద్దల నుంచి, సుప్రీం లీడర్ ఖమేనీ వరకూ ట్రంప్ లక్ష్యంగా విమర్శలు గుప్పించారు, హెచ్చరికలు చేశారు. మరోవైపు... అమెరికా దాడులు చేసిన అణు కేంద్రాలు త్వరలో పునఃప్రారంభం కావొచ్చనే చర్చ జరుగుతుంది.అవును... అమెరికా దాడులతో ఇరాన్ కు అణ్వాయుధాలు తయారు చేసుకునే సామర్థ్యం పోయిందని, ఇకపై ఆ దేశం అలాంటి సాహసం చేయదని, ఒకవేళ చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ట్రంప్ వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే! ఈ సమయంలో.. ప్రముఖ శాటిలైట్ ఇమేజింగ్ సంస్థ మాక్సర్ టెక్నాలజీస్ విడుదల చేసిన



చిత్రాలు ఓ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి.ఇందులో భాగంగా... ఫోర్డో అణు కేంద్రం ఉన్న కొండ ప్రాంతంలోకి ఒక కొత్త రహదారిని నిర్మించారని.. దాడులు జరిగిన ప్రదేశానికి సమీపంలోనే తవ్వకానికి వాడే యంత్రాలు, భారీ క్రేన్లు కనిపిస్తున్నాయని తెలుస్తోంది. అమెరికా దాడుల వల్ల జరిగిన నష్టాన్ని అంచనా వేయడానికి, లోపల ఉన్న పరిస్థితిని పరిశీలించడానికి ఇరాన్ ఈ పనులు చేపడుతున్నట్లు నిపుణులు భావిస్తున్నారు.ఇదే సమయంలో... అణుకేంద్రాల లోపలికి సిబ్బందిని, పరికరాలను పంపే ఏర్పాట్లు చేస్తున్నారంటూ ఇనిస్టిట్యూట్ ఫర్ సైన్స్ అండ్ ఇంటర్నేషనల్ సెక్యూరిటీ (ఐ.ఎస్.ఐ.ఎస్.) విశ్లేషించింది. ఇదే క్రమంలో... తాజా చిత్రాలను బట్టి చూస్తే ఇరాన్ ఇంజనీరింగ్ బృందాలు అక్కడ గుంతలు పూడ్చడం, రేడియోలాజికల్ నమూనాలను సేకరించడం వంటి పనుల్లో నిమగ్నమై ఉన్నాయని తెలుస్తోందని చెబ్బుతున్నారు.కాగా... బంకర్ బ్లస్టర్ బాంబులతో అమెరికా చేసిన దాడులు ఇరాన్ ను దశాబ్దాల వెనక్కి నెట్టేశాయని కొందరు నిపుణులు చెబుతున్నప్పటికీ.. అందుకు పూర్తి భిన్నమైన వాదనలు తెరపైకి వస్తున్నాయి. ఇందులో భాగంగా.. అమెరికా దాడులు ఇరాన్ అణు కార్యక్రమాన్ని పూర్తిగా ఆపలేవని.. ఇరాన్ తలుచుకుంటే కొన్ని నెలల్లోనే మళ్లీ యురేనియం శుద్ధిని ప్రారంభిస్తుందని ఐ.ఏ.ఈ.ఏ. డైరెక్టర్ జనరల్, రాఫెల్ గ్రోస్సీ వ్యాఖ్యానించారు.ఈ పరిణామాల నేపథ్యంలో... ఇరాన్ త్వరలో ఓ కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని అంటున్నారు. మరోవైపు.. ఒకవేళ ఇరాన్ అంత సాహసమే చేస్తే అమెరికాకు పెద్ద పనే పెట్టినట్లు అవుతుందని.. దీంతో, పశ్చిమాసియా మరో

# 'భార్య బిడ్డలతో బ్రతకాలని ఆశ ఉంది కానీ'... రియల్టర్ ఆత్మహత్య

**అన్నమయ్య జిల్లా :**"బ్రతకాలని ఆశ ఉంది.. భార్య పిల్లలతో బ్రతకాలని ఆశ ఉంది.. సమాజంలో గౌరవంగా బ్రతకాలని ఆశ ఉంది.. ఎన్నో కష్టాలు పడుతూ ఉన్నా.. ఏమారుతూ మోసపోతున్నా.. అప్పులపా లైపోయాను.. ఏదో అనుకుంటే ఏదో అయిపోయాను.. నా బిడ్డకు తోడుగా ఉండాల్సిన వాడిని.. నా బిడ్డకు శాపంగా మారి చనిపోవాలనుకుంటున్నా" అంటూ ఓ రియల్టర్ సెల్ఫీ వీడియో తీసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. అవును... అన్నమయ్య జిల్లా మదనపల్లెకు చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి రాజేంద్రప్రసాద్ (50) ఆత్మహత్య చేసుకున్నారు. ఉరి వేసుకొని ఆయన బలవన్మరణానికి పాల్పడ్డారు. అమ్మినేని వీధికి చెందిన రాజేంద్రప్రసాద్ కు భార్య, కుమార్తె ఉన్నారు. గత కొన్నేళ్లుగా రియల్ ఎస్టేట్ వ్యాపారంతో పాటు వడ్డీ వ్యాపారం చేస్తున్న ఆయన... రియల్ వ్యాపారంలో నష్టాలతో అప్పులు చేశారు.ఫలితంగా.. అధిక వడ్డీలతో ఆర్థిక ఇబ్బందుల్లో మునిగిపోయారు. వడ్డీలు కట్టాలంటూ డబ్బు ఇచ్చినవారు



వేధింపులకు గురిచేయడం మొదలుపెట్టారు! దీంతో.. చేసిన అప్పులు తీర్చలేక, కనీసం వడ్డీలు కట్టలేక మనస్తాపానికి గురైన రాజేంద్రప్రసాద్.. సెల్ఫీ వీడియో రికార్డు చేసి తన ఇంట్లో ఆత్మహత్య చేసుకున్నారు!"ఈ పరిస్థితి వస్తుందని నేను ఊహించలేదు. ఇది వరకూ ఒకసారి వచ్చింది, ఏదో బ్రతికేశాను. ఇప్పుడు పూర్తిగా బ్రతకనిచ్చే అవకాశం కనిపించడం లేదు.. బ్రతకాలని చాలా కోరిక ఉంది.. నా చావు వల్ల కొందరికి అన్యాయం జరుగుతుంది.. కొందరు బాగుపడిపోతారు.. వడ్డీలు కట్టలేకపోతున్నా.. అధిక వడ్డీలు, వడ్డీల మీద వడ్డీ.." అంటూ సెల్ఫీ వీడియోలో పేర్కొన్నారు.ఈ క్రమంలో... రాజేంద్రప్రసాద్ ఆత్మహత్య చేసుకున్నట్లు గుర్తించిన స్థానికులు రెండో పట్టణ పోలీసులకు సమాచారం అందించారు. దీంతో... పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతుడి సెల్ ఫోన్ ను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం.. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మదనపల్లె ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

# విద్యార్థిని ట్రాప్ చేసి అత్యాచారానికి పాల్పడిన లేడీ టీచర్

**ముంబై:** ఒక స్టూడెంట్‌ను లేడీ టీచర్ ట్రాప్ చేసింది. అతడికి ఆందోళన తగ్గించే మందులు ఇచ్చి ఏడాదిగా అత్యాచారానికి పాల్పడింది. విద్యార్థి ప్రవర్తనలో మార్పు గమనించిన తల్లిదండ్రులు అతడ్ని ఆరా తీయగా అసలు విషయం చెప్పాడు. దీంతో పేరెంట్స్ ఫిర్యాదుతో ఆ ఉపాధ్యాయురాలిని పోలీసులు అరెస్ట్ చేశారు. మహారాష్ట్ర రాజధాని ముంబైలో ఈ సంఘటన జరిగింది. ప్రముఖ విద్యా సంస్థలో 40 ఏళ్ల లేడీ టీచర్ ఇంగ్లీష్ బోధిస్తున్నది. వివాహిత అయిన ఆమెకు పిల్లలు కూడా ఉన్నారు.కాగా, 2023 డిసెంబర్‌లో స్కూల్ వార్షికోత్సవం సందర్భంగా డ్యాన్స్ బృందంలో ఉన్న 11వ తరగతి చదువుతున్న 16 ఏళ్ల మగ విద్యార్థి పట్ల ఆ ఉపాధ్యాయురాలు ఆకర్షితురాలైంది. 2024 జనవరిలో లైంగిక సంజ్ఞలతో అతడ్ని కవ్వించింది. అయితే తొలుత ఆ విద్యార్థి ఆసక్తి చూపలేదు. ఆ లేడీ టీచర్‌కు దూరంగా ఉన్నాడు. దీంతో తన ఫ్రెండ్ సహాయాన్ని ఆమె కోరింది. ఆ విద్యార్థితో ఆమె మాట్లాడింది. మధ్యవయసు మహిళలు, టీనేజ్ అబ్బాయిల మధ్య సంబంధాలు చాలా సాధారణమని చెప్పింది. దీంతో లేడీ టీచర్‌ను కలిసేందుకు అతడు అంగీకరించాడు. మరోవైపు ఆ విద్యార్థిని ఉపాధ్యాయురాలు కారులో ఒకచోటకు తీసుకెళ్లింది. బలవంతంగా అతడి బట్టలు విప్పి లైంగికంగా వేధించింది. కొన్ని



రోజులపాటు ఆ విద్యార్థి ఆందోళన చెందగా యాంటీ యాంగ్జైటీ మాత్రలు ఇచ్చింది. ఆ తర్వాత ఆ స్టూడెంట్‌ను ముంబైలోని ఫైవ్‌స్టార్ హోటల్స్, ఎయిర్‌పోర్ట్ సమీపంలోని స్టార్ హోటల్స్‌కు చాలాసార్లు కారులో తీసుకెళ్లింది. అతడికి మద్యం తాగించి పలుమార్లు లైంగిక దాడికి పాల్పడింది.కాగా, ఆ విద్యార్థిలో మార్పును అతడి పేరెంట్స్ గమనించారు. అతడ్ని నిలదీయగా లేడీ టీచర్‌తో ఉన్న రిలేషన్ గురించి చెప్పాడు. అయితే తమ కుమారుడి చదువు ప్రభావితం కాకుండా ఉండేందుకు కొంతకాలం వారు మౌనంగా ఉన్నారు. 12వ తరగతి బోర్డు పరీక్షల తర్వాత ఆ విద్యార్థి ఆ స్కూల్ నుంచి వెళ్లిపోయాడు. అయితే తన పనిమనిషి ద్వారా అతడ్ని ఆ టీచర్ సంప్రదించింది. తనను కలవాలని చెప్పింది.మరోవైపు ఈ విషయం తెలిసిన విద్యార్థి తల్లిదండ్రులు ఆ ఉపాధ్యాయురాలిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోక్సో చట్టంతోపాటు పిల్లల సంరక్షణ చట్టంలోని సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. దర్యాప్తు తర్వాత ఆ లేడీ టీచర్‌ను అరెస్ట్ చేశారు. ఆమె వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఆ ఉపాధ్యాయురాలికి సహకరించిన ఆమె ఫ్రెండ్‌పై కూడా కేసు నమోదు చేసినట్లు పోలీస్ అధికారి వెల్లడించారు.

## ప్రభుత్వ నిర్ణయాలతో స్వర్ణకారులకు ఉపాధి కరువు



**రామన్నపేట జులై 02 :** రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాలతో స్వర్ణకారులు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని యాదాద్రి భువనగిరి స్వర్ణకార సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కన్నెగంటి వెంకటేశ్వరాచారి అన్నారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలంలో మలబార్ గోల్డ్ కార్పొరేట్ సంస్థ సుమారు రూ.700 కోట్ల పెట్టుబడితో ప్రారంభించనున్న కర్మాగారాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించబోతుండడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. బుధవారం రామన్నపేటలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చేతి వృత్తులకు చేయూతను అందించాల్సిన ప్రభుత్వాలు, కార్పొరేట్ వ్యవస్థకు వెన్నుదన్నుగా ఉంటూ తరాలుగా కుల వృత్తులను నమ్ముకున్న స్వర్ణకారుల బ్రతుకులను చిన్నాభిన్నం చేసే ఇలాంటి నిర్ణయాల వల్ల స్వర్ణకార వృత్తిదారులు ఇంకా పనులు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు.ఓవైపు కార్పొరేట్ జ్యువెలరీ షాపుల మూలంగా ఉపాధి కోల్పోయి స్వర్ణకారులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటుండగా, మరోవైపు పెరుగుతున్న బంగారం ధరల మూలంగా పనులు లేక ఇప్పటికే అనేకమంది స్వర్ణకారులు ఆత్మహత్యలు చేసుకుంటున్న తెలిపారు. ఈ తరుణంలో ప్రభుత్వం చేపడుతున్న ఇలాంటి చర్యలను తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు వెల్లడించారు. ఇప్పటికైనా ప్రభుత్వం కార్పొరేట్ జ్యువెలరీ వ్యవస్థకు అందించదలచుకున్న మద్దతును ఉపసంహరించుకుని స్వర్ణకార వృత్తిదారులకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు శ్రీరామోజు నరసింహాచారి, చోల్లేటి చంద్రశేఖర్ చారి, మారోజు రాఘవాచారి, శుభకోటి, శశి, కృష్ణమాచారి పాల్గొన్నారు.

# 36 వేల అడుగుల ఎత్తు నుంచి అకస్మాత్తుగా జారిన విమానం

**జపాన్** విమానాల్లో సాంకేతిక సమస్యలు ఆందోళన కలిగిస్తున్నాయి. తాజాగా జపాన్ ఎయిర్‌లైన్స్ కు చెందిన ఓ విమానం సాంకేతిక సమస్య కారణంగా 36 వేల అడుగుల ఎత్తు నుంచి ఒక్కసారిగా కిందకు జారింది. దీంతో ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. విమానం ఒక్కసారిగా వేల అడుగుల నుంచి కిందకు జారడంతో ప్రయాణికులు స్పృహ కోల్పోయే ప్రమాదం ఉండటంతో సిబ్బంది వారికి ఆక్సిజన్ మాస్కులను అమర్చారు.సౌత్ చైనా మార్నింగ్ పోస్ట్ ప్రకారం.. జపాన్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన బోయింగ్ 737 విమానం జూన్ 30న చైనాలోని షాంఘై ఎయిర్‌పోర్ట్ నుంచి జపాన్‌లోని టోక్యోకు బయల్దేరింది. విమానం దాదాపు 36 వేల అడుగుల ఎత్తులో ప్రయాణిస్తున్న సమయంలో సాంకేతిక సమస్య తలెత్తింది. దీంతో విమానం పది నిమిషాల్లోనే 10,500 అడుగుల కంటే తక్కువ ఎత్తుకు వేగంగా జారింది. ఆ సమయంలో విమానంలో 191 మంది ప్రయాణికులు, సిబ్బంది



ఉన్నారు. ఈ ఘటనతో ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. విమానం ఒక్కసారిగా కిందకు జారడంతో అందులోని ప్రయాణికులు స్పృహ కోల్పోయే ప్రమాదం ఉండటంతో.. సిబ్బంది ఆక్సిజన్ మాస్కులను అమర్చారు.అయితే, పైలట్ చాకచక్యంగా వ్యవహరించి విమానాన్ని నియంత్రణలోకి తెచ్చుకున్నారు. అనంతరం ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్‌కు పరిస్థితిని వివరించి విమానాన్ని ఒకాసాలోని కాన్సాయ్ అంతర్జాతీయ విమానాశ్రయానికి మళ్లించారు. అక్కడ విమానం సేఫ్‌గా ల్యాండ్ కావడంతో ప్రయాణికులు ఊపిరిపీల్చుకున్నారు. ఎయిర్‌పోర్ట్‌లో ల్యాండ్ అయిన అనంతరం ప్రయాణికులు తమకు ఎదురైన ఈ భయానక అనుభవాన్ని సోషల్ మీడియా ద్వారా పంచుకున్నారు. ఇక ప్రయాణికులకు ఎయిర్‌పోర్ట్‌లో వసతి కల్పించిన అధికారులు.. మరో విమానంలో వారిని గమ్య స్థానాలకు తరలించారు. ఈ ఘటనపై అధికారులు దర్యాప్తు చేపట్టారు.

## అనంతగిరిగుట్టలో యువకుడు ఆత్మహత్య



**వికారాబాద్ టౌన్, జూలై 2 :** అనంతగిరిగుట్ట లో యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. వనపర్తి జిల్లా గోపాల్ పూర్ మండలం ఏరుట్ల గ్రామానికి చెందిన రమేష్ (32) హైదరాబాద్ లో ఒక కంపెనీలో ప్రైవేట్ ఉద్యోగం చేసుకుంటూ ఉండేవాడు. సోమవారం స్నేహితులతో అనంతగిరి వెళ్తున్నానని చెప్పి వచ్చినట్లు సమాచారం. స్నేహితులు ఎన్నిసార్లు ఫోన్ చేసినా తీయకపోవడంతో అనుమానంతో కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు.మృతుని కుటుంబ సభ్యులు అనంతగిరికి విచ్చేసి పార్కింగ్ లో వాహనం గుర్తించి వికారాబాద్ పోలీసులకు సమాచారం ఇచ్చి పర్యాటక ప్రాంతం అనంతగిరి ఫారెస్ట్ పార్కింగ్ వద్ద ఫారెస్ట్ వారితో తెలుసుకోవడంతో మృతుని బైక్ పార్క్ చేసి సోమవారం వాటర్ ఫాల్ ప్రాంతంకు వెళ్లి ఎంతకు రాకపోవడంతో ఫారెస్ట్ సిబ్బంది వాహనం నెంబర్ ఆధారంగా కుటుంబీకులకు సమాచారం ఇచ్చే ప్రయత్నం చేసినమని వారు పేర్కొన్నారు.ఈ సమాచారంతో కుటుంబీకులు మంగళవారం వికారాబాద్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో అతని వద్ద గల సెల్ ఫోన్ సిగ్నల్ ఆధారంగా పోలీసు వారితో వెతికినా వాతావరణం అనుకూలించకపోవడంతోఎలాంటి సమాచారం దొరకలేదు. బుధవారం ఉదయం. కుటుంబీకులు పోలీసులు వెతుకుతున్న క్రమంలో వెతుకుతుండగా చెట్టుకు ఉరేసుకొని కనిపించడంతో. సంఘటన వద్ద పరిశీలించిన అనంతరం పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఇంకా పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

# రూల్స్‌కు విరుద్ధంగా ఉన్న ఆ కారు నాకొద్దు, ఫైన్ వేయండి

**ఉత్తర్‌ప్రదేశ్** చాలామంది ఓపికపట్టలేక ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తారు. ఆపైన చలాన్‌లు ఎగ్గొట్టడానికి ప్రయత్నిస్తారు. అయితే యూపీ కి చెందిన ఓ మంత్రి మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరించారు. తనకు కేటాయించిన ఓ కారు నిబంధనలకు అనుగుణంగా లేకపోవడంతో ఆ కారులో వెళ్లేందుకు నిరాకరించారు. అంతేగాక ఆ కారుకు జరిమానా విధించాలని పోలీసులను కోరారు. ఈ మేరకు ఏకంగా వారణాసి పోలీస్ కమిషనర్ కే లేఖ రాశారు.వివరాల్లోకి వెళ్తే.. ఉత్తర్‌ప్రదేశ్ సాంఘిక, సంక్షేమ శాఖ మంత్రి అసిమ్ అరుణ్‌ఇటీవల వారణాసిలో పర్యటించారు. ప్రొటోకాల్ ప్రకారం ఈ పర్యటన కోసం అధికారులు ఆయన ఇన్నోవా కారును కేటాయించారు. ఆ కారుపై నిబంధనలకు విరుద్ధంగా బుగ్గ లైట్ ఉండటంతో మంత్రి ఆ కారులో వెళ్లేందుకు నిరాకరించారు. విషయాన్ని వారణాసి



పోలీస్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. రూల్స్‌కు వ్యతిరేకంగా ఉన్న ఆ కారుపై జరిమానా విధించాలని కోరుతూ లేఖ రాశారు.'రూల్స్ ప్రకారం కారుపై నీలం రంగు బుగ్గ లైట్లు ఉండకూడదు. వాటిపై కోర్టు నిషేధం ఉంది. అయినప్పటికీ చాలామంది తమ పరపతి చూపించుకోవడానికి ఇలాంటి లైట్లు, స్టిక్కర్లు వినియోగిస్తున్నారు. అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలి' అని మంత్రి తన లేఖలో కోరారు. వారణాసిలో ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన ఓ సదస్సులో పాల్గొనడానికి మంత్రి వెళ్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. మంత్రి అరుణ్ మాజీ ఐపీఎస్ అధికారి. ఆయన తండ్రి కూడా గతంలో యూపీ డీజీపీగా బాధ్యతలు నిర్వహించారు.

# చైనా పాత్రను కొట్టిపారేసిన దలైలామా

**న్యూఢిల్లీ:** బౌద్ధ మత గురువు దలైలామా) కీలక ప్రకటన చేశారు. దలైలామా సంప్రదాయం తన తర్వాత కూడా కొనసాగనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. తనతో దలైలామా వ్యవస్థ ఆగిపోదన్నారు. ప్రస్తుతం ఉన్న 14వ దలైలామా అసలు పేరు టెంజిన్ గ్యాస్టో. టిబెట్ ఆయన స్వంత దేశం. తన తదనంతరం కాబోయే దలైలామా ఎంపికలో డ్రాగన్ దేశం చైనా పాత్ర ఏమాత్రం ఉండబోదని ఆయన అన్నారు. భవిష్యత్తు పట్టాభిషే కాన్ని దలై లామాకు చెందిన గాడెన్ ఫోడ్రాంగ్ ట్రస్టు చూసు కుంటుందన్ని ఆయన తెలిపారు.దలైలామా వ్యవస్థ అంశంలో జోక్యం చేసుకునే అధికారం ఎవరికీ లేదని ఆయన ఆఫీసు ఓ ప్రకటనలో పేర్కొన్నది. హిమాచల్ ప్రదేశ్‌లోని మెక్‌లి యోడ్‌గంజ్‌లో జరిగిన బౌద్ధ మతస్థుల మూడు రోజుల కాన్ఫరె న్స్‌లో ఈ ప్రకటన చేశారు. ఈ సమావేశానికి ఎంతో మంది బౌద్ధ మత ప్రముఖులు, విద్యావేత్తలు హాజరయ్య రయ్యారు. దలైలామా వ్యవస్థ కొనసాగుతుందని విశ్వాసం వ్యక్తం చేస్తున్నట్లు టెంజిన్ తెలిపారు. ప్రపంచంలోని వివిధ దేశాలకు చెందిన బౌద్ధ సంఘాలు చేసిన విజ్ఞాపన మేరకు దలైలామా ఈ నిర్ణయం తీసుకున్నారు. గత 14 ఏళ్ల నుంచి దీనిపై ఎటువంటి బహిరంగ చర్చ జరగలేదన్నారు. 2011, సెప్టెంబర్ నుంచి దలైలామాకు ఇదే రకమైన మెసేజ్‌లు వస్తున్నట్లు చెప్పారు.ప్రస్తుత దలైలామాకు 90



ఏళ్లు నిండిన నేపథ్యంలో.. అధికార మార్పు అంశంపై బౌద్ధ వర్గాల్లో చర్చజరుగుతోంది. గ్రెగోరియన్ క్యాలెండర్ ప్రకారం జూలై ఆరో తేదీన దలైలామాకు 90 ఏళ్లు పూర్తి కానున్నాయి. టిబెట్ క్యాలెండర్ ప్రకారం మాత్రం ఆయనకు జూన్ 30వ తేదీనే 90 ఏళ్లు నిండాయి. తనకు 90 ఏళ్లు నిండిన తర్వాత టిబెట్‌లోని బౌద్ధ సంప్రదాయానికి చెందిన లామాలను సంప్రదిస్తానని, టిబెట్ బుద్ధిజంతో లింకున్న ప్రతి ఒక్కరితో దలైలామా వ్యవస్థ గురించి చర్చించనున్నట్లు ఆయన చెప్పారు.భవిష్యత్తు దలైలామాకు చెందిన నియామక ప్రక్రియ గురించి 2011, సెప్టెంబర్ 24వ తేదీన జారీ చేసిన స్టేట్మెంట్‌లో ఆ విధానం క్లియర్‌గా ఉందన్నారు. కొత్త దలైలామా నియమాక అధికా రాలు.. గాడెన్ ఫోడ్రాంగ్ ట్రస్టులో ఉన్న సభ్యుల వద్ద ఆ బాధ్యత ఉన్నట్లు తెలిపారు. దలైలామా వారసత్వంలో ఉన్న ధర్మ రక్షకులను కలుసుకుని దీనిపై నిర్ణయం తీసుకోవాల్సి ఉంటు ందన్నారు. ప్రాచీన సంప్రదాయానికి తగినట్లు శోధించి .. భవిష్యత్తు దలైలామా ప్రకటన చేయాలన్నారు. కాబోయే దలై లామాను ఎంపిక చేసే అధికారం కేవలం గాడెన్ ఫోడ్రాంగ్ ట్రస్టుకు మాత్రమే ఉందని, మరెవరికీ దీంట్లో జోక్యం చేసుకునే వీలులేదన్నారు.దలైలామా సంప్రదాయ కొనసాగింపు అంశంలో.. చైనా నుంచి ఎవర్నీ ఎంపిక చేయరాదు అన్న నిబంధన కూడా ఉన్నది. 2011, సెప్టెంబర్ 24 నాటి ప్రకటనలో ఈ విషయం ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ ప్రక్రియ నుంచి చైనాను దూరం పెట్టాలని అమెరికా, భారత్ భావిస్తున్నాయి. కానీ 1949 నుంచి చైనా ఆక్రమణలో టిబెట్ ఉన్న విషయం తెలిసిందే

## శాఖల మధ్య సమన్వయ లోపం.. ప్రజలకు శాపం




**అంబర్‌పేట, జూలై 2 :** జీహెచ్ఎంసీ, వాటర్‌వర్క్స్ రెండు శాఖల మధ్య సమన్వయలోపం ప్రజలకు శాపంగా మారుతోంది. ఈ రెండు శాఖల అధికారులు సమస్య తమది కాదంటే తమది కాదని ఒకరిపై ఒకరు నెపం వేసుకుంటుండడంతో అక్కడి ప్రజలకు పాలుపోవడం లేదు. కాదుకదా.. సమస్య తీరడం లేదు. కష్టాలు తప్పడం లేదు. ఇలాంటి పరిస్థితి బాగ్‌అంబర్‌పేట డివిజన్ వైభవ్‌నగర్ కాలనీ, గాయత్రి టవర్స్ వద్ద దాపురించింది. వివరాలు ఇలా ఉన్నాయి.ఈ గాయత్రి టవర్స్ వద్ద గత 15 రోజుల నుంచి డ్రైనేజీ మురుగు మ్యాన్‌హోల్ నుంచి పొంగి రోడ్డు పైకి వస్తున్నది. ప్రతి రోజు ఉదయం డ్రైనేజీ మ్యాన్‌హోల్ నుంచి పొంగిన మురుగు ఒక దగ్గర చేరి చిన్నపాటి మడుగులా తయారవుతున్నది. దీంతో అటు నుంచి రాకపోకలు సాగించే స్థానికులు, వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. మురుగుతో దుర్వాసన వెదజల్లుతున్నది. ఈ సమస్యను స్థానికులు అటు జీహెచ్ఎంసీ, ఇటు వాటర్‌వర్క్స్ అధికారుల దృష్టికి తీసుకువచ్చినా తమది కాదంటే తమది కాదని ఒకరిపై ఒకరు చెబుతున్నారు. వాటర్‌వర్క్స్ కు చెందిన మురుగు వచ్చి నాలాలో చేరుతుందని, అందుకే మురుగు బయటకు వస్తుందని జీహెచ్ఎంసీ అధికారులు చెబుతుండగా.. తమకు చెందిన డ్రైనేజీ మురుగును ప్రతి రోజు ఎయిర్‌టెక్ మిషన్‌తో తొలగిస్తున్నామని.. నాలాలో పూడికతీయకపోవడంతో మురుగు నిలిచిపోయి వెనక్కు వస్తుందని వాటర్‌వర్క్స్ అధికారులు అంటున్నారు. ఈ రెండు విభాగాల అధికారులు కూడా సమస్యను పరిష్కరించకపోవడంతో స్థానికులు ఇబ్బందులకు గురవుతున్నారు. అసలే వానాకాలం కావడంతో మురుగులో తాము బయటకు వెళ్లలేకపోతున్నామని వాపోతున్నారు. దీనికి తోడు చెత్తాచెదారం అక్కడే పడేస్తున్నారు. అది కూడా మరో సమస్యగా మారింది. ఈ సమస్యలపై సంబంధిత అధికారులకు ఎన్నసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడలేదంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కనుక్కోవాలని కోరుతున్నారు.

# 17 రోజుల్లో ఏడు అత్యాచారాలు

## మేకలు మేపుతున్న మహిళపై సామూహిక లైంగిక దాడి

**భువనేశ్వర్:** బీజేపీ పాలిత ఒడిశాలో మహిళలపై లైంగిక దాడులు కలకలం రేపుతున్నాయి. 17 రోజుల్లో ఏడు అత్యాచారాలు జరిగాయి. తాజాగా మేకలు మేపుతున్న మహిళపై ఇద్దరు వ్యక్తులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. దీంతో ఆ రాష్ట్రంలో మహిళల భద్రతపై ఆందోళన వ్యక్తమవుతున్నది. జూలై 1న బర్గఢ్ జిల్లా బైరి పోలీస్ స్టేషన్ పరిధికి చెందిన మహిళ, భలుమారా అడవి ప్రాంతంలో మేకలు మేపుతున్నది. ఒంటరిగా ఉండటాన్ని గమనించిన ఆ గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు ఆమెపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. బాధితురాలి ఫిర్యాదుతో నిందితులైన భజమాన్ భోయ్, సునంద పిహూను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.కాగా, బీజేపీ పాలిత ఒడిశాలో 17 రోజుల్లో ఏడు అత్యాచారాలు జరుగడం ఆందోళన రేపుతున్నది. జూన్ 28న గంజాం జిల్లాలో 7వ తరగతి చదువుతున్న విద్యార్థినిపై దూరపు బంధువు అత్యాచారానికి పాల్పడ్డాడు. బాలిక ఫిర్యాదుతో 22 ఏళ్ల నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. జూన్ 25న అదే జిల్లాలో 17 ఏళ్ల బాలికపై క్లినిక్ యజమాని లైంగిక దాడికి పాల్పడ్డాడు.మరో కేసులో మయూర్‌భంజ్ జిల్లాలో ఆలయం నుంచి ఇంటికి తిరిగి వస్తున్న



యువతి సామూహిక అత్యాచారానికి గురైంది. జూన్ 19న అదే జిల్లాలో 31 ఏళ్ల మహిళపై నలుగురు వ్యక్తులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు.జూన్ 18న కియోంఝర్ జిల్లాలో ఇంటి సమీపంలోని వరి పొలంలో 17 ఏళ్ల బాలిక మృతదేహం చెట్టుకు వేలాడుతూ కనిపించింది. ఆ యువతిపై లైంగిక దాడికి పాల్పడి హత్య చేసినట్లు కుటుంబ సభ్యులు ఆరోపించారు. జూన్ 15న గోపాల్‌పూర్ సముద్ర తీరంలో కాలేజీ విద్యార్థినిపై సామూహిక అత్యాచారం జరిగింది. ఈ కేసులో పది మంది నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు.

RNI No. APTEL/2008/23088
తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
గురువారం, జూలై 03, 2025
కరీంనగర్



# మీడియాతో ఆసక్తికర విషయాలను పంచుకున్న ధావన్



అభిమానులు ముద్దుగా 'గబ్బర్' అని పిలుచుకునే శిఖర్ ధావన్ అంతర్జాతీయ క్రికెట్ నుంచి త్వరగా రిటైర్ అయ్యారు. అయితే ఇంత త్వరగా వీడ్కోలు చెప్పాల్సి వస్తుందని ధావన్‌కు కూడా తెలియదు. కెరీర్ ప్రారంభంలో శిఖర్ ధావన్ ప్రదర్శన పెద్దగా ఆకట్టుకోలేదు. కానీ 2013లో శిఖర్ ధావన్ కెరీర్‌లో కొత్త మలుపు వచ్చింది. ప్రపంచం శిఖర్ ధావన్‌ను గుర్తించింది. తన టెస్ట్ అరంగేట్ర మ్యాచ్‌లోనే ఆస్ట్రేలియాపై అద్భుతమైన సెంచరీ చేసి.. తాను చాలా కాలం పాటు టీమిండియా కోసం ఓపెనింగ్ చేయబోతున్నానని నిరూపించాడు. శిఖర్ ధావన్ చాలా కాలం పాటు టీమిండియాకు ఓపెనింగ్ బ్యాటర్ గా వ్యవహరించాడు. కానీ త్వరలోనే శిఖర్ ధావన్ కెరీర్ ముగిసింది. అయితే భారత మాజీ క్రికెటర్ శిఖర్ ధావన్ తన ఆత్మకథ "ది వన్"ను ప్రకటించారు. తన ఆత్మకథ ప్రకటన సందర్భంగా ఓ ఆంగ్ల మీడియాతో శిఖర్ ధావన్ పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. తన కెరీర్ త్వరగా ముగియడానికి కారణమైన ఆ ఇద్దరు ఆటగాళ్లు ఎవరో శిఖర్ ధావన్ స్వయంగా ఇప్పుడు చెప్పుకొచ్చాడు.యువ ఆటగాడు ఇషాన్ కిషన్ డబుల్ సెంచరీ చేసినప్పుడు తన కెరీర్ ముగియబోతుందని అర్థమైందని శిఖర్ ధావన్ చెప్పుకొచ్చాడు. తనను జట్టు నుంచి తొలగించినప్పుడు ఎవరినీ సంప్రదించలేదని వెల్లడించాడు. జట్టు నుంచి తొలగించాక ఎవరికీ ఫోన్ చేయలేదని.. అయితే కొంతమంది సహచరులు మాట్లాడి మద్దతు ఇచ్చారన్నారు. అయినా దీని గురించి అస్సలు నిరాశపడలేదని.. దానిని ఆస్వాదిస్తున్నట్లు శిఖర్ ధావన్ చెప్పుకొచ్చాడు. శిఖర్ ధావన్ మాట్లాడుతూ.. "శుభ్‌మన్ గిల్ ఆ సమయంలో మూడు ఫార్మాట్లలో మంచి ప్రదర్శన చేస్తున్నాడు. అయితే నేను వన్డే జట్టులో మాత్రమే ఉన్నాను. అప్పుడు నా కెరీర్ ఎక్కువ కాలం కొనసాగదని నాకు అర్థమైంది." అని శిఖర్ ధావన్ చెప్పుకొచ్చాడు. వన్డే ఫార్మాట్ శిఖర్ ధావన్‌కు అత్యంత అద్భుతంగా ఉంది. 2013 ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో శిఖర్ ధావన్ ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్‌గా నిలిచాడు. ఆ తర్వాత శిఖర్ ధావన్ 2015 వన్డే ప్రపంచ కప్, 2017 ఛాంపియన్స్ ట్రోఫీలో అత్యధిక పరుగులు చేశాడు. శిఖర్ ధావన్ కెరీర్ చాలా అద్భుతంగా ఉంది. శిఖర్ ధావన్ టీమిండియా కోసం 34 టెస్టులు, 167 వన్డేలు, 68 టీ20 మ్యాచ్‌లు ఆడాడు. 34 టెస్ట్ మ్యాచ్‌ల 58 ఇన్నింగ్స్‌లలో బ్యాటింగ్ చేస్తూ ధావన్ 2315 పరుగులు చేశాడు. ఇందులో 7 సెంచరీలు, 5 అర్ధ సెంచరీలు ఉన్నాయి. వన్డేలలో ధావన్ 6793 పరుగులు చేశాడు. ఇందులో 17 సెంచరీలు, 39 అర్ధ సెంచరీలు ఉన్నాయి. టీ20లలో శిఖర్ ధావన్ 1759 పరుగులు చేశాడు. ఇందులో 11 అర్ధ సెంచరీలు ఉన్నాయి.

## హాఫ్ సెంచరీతో కదం తొక్కిన జైస్వాల్..
# తొలి సెషన్‌లో భారత్ స్కోర్ !



ఎడ్జ్‌బాస్టన్ వేదికగా జరుగుతున్న రెండో టెస్ట్ మ్యాచ్ హొరాహోరీగా సాగుతోంది. టాస్ గెలిచిన ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ ఈ మ్యాచ్ లో బౌలింగ్ ఎంచుకున్నాడు. ఇక ముందుగా బ్యాటింగ్ కు దిగిన భారత్%ొ% తొలి సెషన్ ముగిసే సమయానికి 98/2తో నిలిచింది. ఓపెనర్ యశస్వి జైస్వాల్ మరోసారి అద్భుతంగా రాణిస్తూ 62ి పరుగులతో క్రీజులో ఉన్నాడు.ఇతర బ్యాటర్లంతా తడబడుతున్నప్పటికీ, జైస్వాల్ మాత్రం స్థిరంగా కనిపించాడు. ఈ క్రమంలో జైస్వాల్ తన 11వ టెస్ట్ అర్ధశతకాన్ని నమోదు చేశాడు. ఇంగ్లాండ్‌పై నాలుగో అర్ధశతకం కావడం విశేషం. అతనికి తోడుగా ప్రస్తుతం క్రీజులో కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (1ి) ఉన్నాడు.ఓపెనర్లు కేఎల్ రాహుల్, జైస్వాల్ జాగ్రత్తగా ఆరంభించారు. అయితే రాహుల్ పూర్తిగా స్థిరపడలేకపోయాడు. క్రిస్ వోక్స్ తన అద్భుతమైన లెంగ్త్‌తో క్లీన్‌బౌల్డ్ చేయడంతో రాహుల్ 2 పరుగులకే వెనుదిరిగాడు.ఆ తర్వాత వచ్చిన కరుణ్ నాయర్ జైస్వాల్ కలిసి మంచి భాగస్వామ్యం నెలకొల్పారు. కానీ లంచ్‌కు ఒక ఓవర్ ముందు బ్రిడన్ కార్స్ కరుణ్‌ను అవుట్ చేశాడు.కాగా, ఈ మ్యాచ్ కు భారత్ ఈ మ్యాచ్ కోసం మూడు మార్పులు చేసింది. బుమ్రా, శార్దూల్ ఠాకూర్, సాయి సుదర్శన్‌లను తుది జట్టులోనుంచి తప్పించి%ొ% నితీష్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, ఆకాష్ దీప్‌లకు అవకాశం ఇచ్చింది.

# అరంగేట్రంలోనే అదరగొట్టిన కోడి యూసుఫ్



సౌతాఫ్రికాకు ఓ కొత్త స్టార్ ప్లేయర్ దొరికేశాడు. జింబాబ్వేతో జరిగిన టెస్ట్ మ్యాచ్ లో అరంగేట్రం చేసిన యువ పేసర్ కోడి యూసుఫ్ తన బౌలింగ్‌తో అదరగొట్టేశాడు. తన బౌలింగ్‌తో బ్యాట్స్‌మెన్‌ను బెంబేలెత్తించి ఏకంగా మూడు వికెట్లు తీశాడు. తన బౌలింగ్ చూస్తుంటే సౌతాఫ్రికా దిగ్గజ పేసర్ డేల్ స్టెయిన్ గుర్తుకు వస్తున్నాడని అభిమానులు అంటున్నారు. మరి ఈ కోడి యూసుఫ్ ఎవరు అతని బ్యాక్‌గ్రౌండ్ ఏంటో వివరంగా తెలుసుకుందాం. కోడి యూసుఫ్ రాకతో సౌతాఫ్రికా టీం బౌలింగ్ విభాగానికి కొత్త బలం వచ్చి చేరింది. ఈ 27 ఏళ్ల యువ పేసర్ జింబాబ్వేతో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో ఆరంగేట్రంలోనే అద్భుతంగా బౌలింగ్ వేసి అందరి దృష్టిని తన వైపు తిప్పుకున్నాడు. తన 14 ఓవర్ల స్పెల్‌లో కేవలం 42 పరుగులు ఇచ్చి మూడు కీలక వికెట్లు పడగొట్టాడు. జింబాబ్వే కీలక బ్యాట్స్‌మెన్లు అయిన తకుద్వనషే కైటానో, నిక్ వెల్చ్, వెల్లింగ్టన్ మసకద్జాను ఫెవీలియన్‌కు పంపాడు.సౌతాఫ్రికా తమ మొదటి ఇన్నింగ్స్‌ను 418 పరుగుల వద్ద డిక్లేర్ చేయగా, జింబాబ్వేను 251 పరుగులకే ఆలౌట్ చేయడంలో కోడి యూసఫ్ కీలక పాత్ర పోషించాడు. అతని ఈ బ్లాక్‌బస్టర్ అరంగేట్రం అభిమానులందరినీ ఆకట్టుకుంది. ముఖ్యంగా, అతని బౌలింగ్‌లో దక్షిణాఫ్రికా దిగ్గజ పేసర్ డేల్ స్టెయిన్ ను గుర్తుచేసే కొన్ని అంశాలు కనిపించాయని క్రికెట్ నిపుణులు అంటున్నారు. కోడి యూసఫ్ దక్షిణాఫ్రికాలోని క్నిస్నా పట్టణంలో ఏప్రిల్ 10, 1998న జన్మించాడు. ప్రస్తుతం తన వయసు 27 సంవత్సరాలు. జాతీయ జట్టులోకి రాకముందు, యూసఫ్ డొమెస్టిక్ క్రికెట్‌లో గౌటెంగ్, లయన్స్ జట్ల తరఫున ఆడాడు. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో యూసఫ్ తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. అతను ఆడిన 33 మ్యాచ్‌లలో ఏకంగా 103 వికెట్లు తీసి సత్తా చాటుకున్నాడు. ఈ అద్భుతమైన ప్రదర్శన కారణంగానే తనకు సౌతాఫ్రికా టెస్ట్ లో ఛాన్స్ దొరికింది. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో యూసఫ్ ఎనిమిది సార్లు నాలుగు వికెట్ల హాల్స్, నాలుగు సార్లు ఐదు వికెట్ల హాల్స్ సాధించాడు. ఈ సమయంలో తన ఎకానమీ 3.38గా ఉంది.కోడి యూసఫ్ దక్షిణాఫ్రికాకు చెందిన టీ20 లీగ్ %బూా%20లో కూడా ఆడుతాడు. అతను పార్ల్ రాయల్స్ జట్టు తరఫున ఐదు మ్యాచ్‌లలో మూడు వికెట్లు తీశాడు. అయితే బౌలింగ్ ఎకానమీ మాత్రం 10గా ఉంది. పర్సనల్ లైఫ్ విషయానికి వస్తే, యూసుఫ్ సెప్టెంబర్ 2023 లో ఆష్లిన్ యూసుఫ్‌ను పెళ్లి చేసుకున్నారు. యూసఫ్ 2018లోనే తన టీ20 కెరీర్‌ను ప్రారంభించాడు. మపుమలంగ జట్టు తరఫున కెన్యాతో జరిగిన మ్యాచ్‌లో కూడా ఆడాడు.

# సెప్టెంబర్ 5న ఆసియాకప్ 2025 ప్రారంభం!



సియా కప్ 2025లో ఈ ఏడాది సెప్టెంబర్‌లో జరగనున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు సెప్టెంబర్ 4 లేదా 5న టోర్నీలో ప్రారంభం కానున్నట్లు సమాచారం. ఇక ఈ టోర్నీ ఫైనల్ మ్యాచ్.. సెప్టెంబర్ 21న జరగనుంది! ఈ టోర్నీ తటస్థ వేదిక యూఏఈలో జరుగుతుంది! భారత్ – పాకిస్థాన్ జట్ల మధ్య మ్యాచ్.. సెప్టెంబర్ 7న దుబాయ్‌లో జరగనున్నట్లు సమాచారం. ఈ టోర్నీ టీ20 ఫార్మాట్‌లో జరగనుంది. క్రికెట్ అభిమానులకు గుడ్‌న్యూస్. భారత్, పాకిస్థాన్ దేశాల మధ్య తలెత్తిన ఉద్రిక్తతల మధ్య సందిగ్ధంలో మారిన ఆసియా కప్ 2025పై కీలక అప్‌డేట్ వచ్చింది. ఈ టోర్నీలో త్వరలోనే ప్రారంభం కానుంది. ఈ మేరకు ఈ ఏడాది సెప్టెంబర్ 4 లేదా 5న ఈ టోర్నీకి తెరలేవనున్నట్లు తెలుస్తోంది. ఇక ఫైనల్ మ్యాచ్ సెప్టెంబర్ 21న జరగనున్నట్లు సమాచారం. ఆసియా కప్ 2025లో భారత్ వర్సెస్ పాకిస్థాన్ మ్యాచ్.. సెప్టెంబర్ 7న దుబాయ్‌లో జరగనున్నట్లు తెలుస్తోంది. నిజానికి ఆసియా కప్ 2025కు భారత్ ఆతిథ్యం ఇవ్వాల్సి ఉంది. కానీ భారత్–పాకిస్థాన్‌ల మధ్య నెలకొన్న ప్రస్తుత ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో, ఈ టోర్నమెంట్‌ను తటస్థ వేదికైన యూఏఈలో నిర్వహించాలని ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) నిర్ణయించినట్లు తెలుస్తోంది. గతంలో ఛాంపియన్స్ ట్రోఫీ 2025 సమయంలో కుదిరిన ఒప్పందం ప్రకారం, భారత్–పాకిస్థాన్ మ్యాచ్‌లు తటస్థ వేదికలపై జరుగుతాయి. ఇదే రూల్‌ను ఆసియా కప్‌లో కూడా ఫాలో కానున్నారు.భారత్ వేదికగా 2026లో టీ20 ప్రపంచకప్ జరగనుంది. ఈ నేపథ్యంలో దానికి సన్నాహకంగా ఆసియా కప్ 2025ను టీ20 ఫార్మాట్‌లో నిర్వహించనున్నారు. ఈ ఆసియా కప్‌లో భారత్, పాకిస్థాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, అఫ్ఘానిస్థాన్, యూఏఈ జట్లు పాల్గొంటాయి. గ్రూప్ దశ, సూపర్ ఫోర్, ఆపై ఫైనల్ మ్యాచ్‌లతో ఈ టోర్నమెంట్ జరగనున్నట్లు సమాచారం. భారత్, పాకిస్థాన్ ఒకే గ్రూప్‌లో ఉంటాయని, దీంతో అభిమానులు కనీసం 2 సార్లు ఈ దాయాదుల పోరును చూసే అవకాశం ఉందని తెలుస్తోంది. అదే జరిగితే సెప్టెంబర్ 14న మరోసారి భారత్, పాక్ తలపడతాయి. దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. రెండు దేశాల మధ్య ఉద్రిక్తతల మధ్య కొన్నేళ్లుగా భారత్, పాకిస్థాన్ జట్ల మధ్య ద్వైపాక్షిక సిరీస్‌లు జరగడం లేదు. కేవలం ఐసీసీ టోర్నీలు, ఆసియా కప్‌లో మాత్రమే తలపడుతున్నాయి. కానీ పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత్ – పాకిస్థాన్‌ల మధ్య సంబంధాలు మరింత దిగజారాయి. దీంతో ఈ రెండు జట్ల మధ్య మ్యాచ్ ఉండకపోవచ్చని అంతా భావించారు. కానీ ఏసీసీ చొరవ.. ప్రసారకర్తలు, స్పాన్సర్‌ల విజ్ఞప్తి మేరకు ఈ టోర్నీలో పాల్గొనాలని భారత డిసైడ్ అయినట్లు తెలుస్తోంది.

# నెలకు రూ.4 లక్షలు చెల్లించాల్సిందే!



● షమీకి షాకిచ్చిన హైకోర్టు

టీమ్‌ఇండియా సీనియర్ పేసర్ మహ్మద్ షమీకి కలకత్తా హైకోర్టు బిగ్ షాకిచ్చింది. తన విడిపోయిన భార్య హసీన్ జహన్‌కు భరణంగా నెలకు రూ.4 లక్షలు చెల్లించాలని ఆదేశించింది. 2018లోనే భరణం హసీన్ కోసం కోర్టును ఆశ్రయించారు. అప్పట్నుంచి ఈ వ్యవహారంపై వాదనలలు జరగ్గా, ఈ మేరకు కలకత్తా హైకోర్టు తాజాగా తీర్పునిచ్చింది.అయితే ఇందులో రూ.1.50 లక్షలు తన మాజీ భార్య హసీన్‌కు, రూ.2.50 లక్షలు తన కూతురు ఐరాకు వ్యక్తిగత ఖర్చులు, ఇతర అవసరాలు వెళ్తుందని కోర్టు తీర్పులో పేర్కొంది. అయితే షమీ–హసీన్ దాదాపు ఏడేళ్ల నుంచి విడివిడిగా ఉంటున్నారు. ఈ క్రమంలో తాజా తీర్పు 2018 ఏడేళ్ల నుంచే వర్తిస్తుందని తెలిపింది. ఈ లెక్కన షమీ గత ఏడేళ్ల నుంచి నెలకు రూ.4 లక్షల చొప్పున భరణం చెల్లించాల్సి ఉంది. ఈ మొత్తం దాదాపు రూ.3.36 కోట్లు అవుతుంది. అయితే హసీన్ పిటిషన్‌పై గతంలో విచారణ జరిపిన జిల్లా సెషన్స్ కోర్టు షమీ నెలకు రూ. 50 వేలు (భార్యకు), రూ. 80 వేలు (కుమార్తెకు) చెల్లించాలని ఆదేశించింది. కానీ, ఈ తీర్పుపై హసీన్ అసంతృప్తి వ్యక్తం చేసింది. కుమార్తె భవిష్యత్ అవసరాల దృష్ట్యా భరణం నెలకు రూ.10 లక్షలు కావాలంటూ కలకత్తా హైకోర్టును ఆశ్రయించింది.హైకోర్టు సైతం ఆమె పిటిషన్‌ను పరిగణలోకి తీసుకుంది. ఇక షమీ ఆదాయం దృష్టిలో ఉంచుకొని, హసీన్‌కు భరణాన్ని పెంచాలని నిర్ణయించి, తాజాగా తీర్పు వెలువరించింది. అలాగే ఈ కేసును ఆరు నెలల్లోగా పరిష్కరించాలని కింది కోర్టుకు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.కాగా, మహ్మద్ షమీ–హాసిన్ జహాన్ 2014లో వివాహం చేసుకున్నారు. ఈ జంటకు 2015లో ఐరా జన్మించింది. ఆ తర్వాత షమీ, జహాన్‌కు మధ్య మనస్పర్థలు పెరిగాయి. ఈ నేపథ్యంలో షమీపై జహాన్ 2018లో గృహహింస కేసు సైతం పెట్టింది. అప్పట్నుంచి వీరిద్దరూ విడివిడిగా ఉంటున్నారు. కూతురు ఐరా కూడా హసీన్ దగ్గరే ఉంటోంది.

# టీమ్‌ఇండియా క్రికెటర్లకు అలెర్ట్

● హొటల్ నుంచి బయటకు రావొద్దని ఆదేశం



అండర్సన్– తెందుల్కర్ టెస్టు సిరీస్‌లో రెండో మ్యాచ్‌కు రంగం సిద్ధమైంది. బుధవారం మధ్యాహ్నం 3.30 గంటలకు ఈ టెస్టు మ్యాచ్ ప్రారంభం కానుంది. బిర్మింగమ్‌లోని ఎడ్జ్‌బాస్టన్ వేదికగా ఈ మ్యాచ్ జరగనుంది. అయితే ప్రస్తుతం బర్మింగమ్‌లో ఉన్న భారత క్రికెటర్లను భద్రతాపరమైన కారణాలతో హొటల్ నుంచి బయటకు రావొద్దని అక్కడి పోలీసులు సూచించారు. ప్రస్తుతం ఇది క్రీడా వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.ఇంగ్లాండ్ పర్యటనలో రెండో టెస్టు నేపథ్యంలో టీమ్‌ఇండియా క్రికెటర్లు ఇప్పటికే బర్మింగమ్ చేరుకున్నారు. ఈ క్రమంలో మంగళవారం బర్మింగ్‌హామ్ నడిబొడ్డున సెంటినరీ స్క్వేర్‌లో అనుమానాస్పద వస్తువు కనిపించడంతో భారత క్రికెట్ జట్టును హొటల్ లోపలే ఉండాలని పోలీసులు కోరారు. ఈ విషయాన్ని బీసీసీఐ వర్గాలు కూడా ధ్రువీకరించాయి. అనుమానాస్పద వస్తువు కారణంగా సెంటనరీ స్క్వేర్‌ను ఆధీనంలోకి తీసుకున్నట్లు బర్మింగ్‌హామ్ సిటీ సెంటర్ పోలీసులు తెలిపారు.అలాగే సమీపంలో పలు భవనాలను ఖాళీ చేయించామని ఆ వైపు రావొద్దని పోలీసులు కోరారు. భారత క్రికెట్ జట్టు సభ్యులు తమ హొటల్ సమీపంలో తిరిగే అవకాశం ఉండడంతో ముందు జాగ్రత్తగా వారిని బయటకు రావొద్దని కోరారు.




# నటనను వదిలేశానంటూ రూమర్లు

## - అలాంటిదేమీ లేదన్న నటి కోమలి ప్రసాద్

లుగు చిత్రసీమలో తనదైన ముద్ర వేసుకుని నటిగా మంచి గుర్తింపు తెచ్చుకుంది కోమలి ప్రసాద్. ఇటీవల నాని 'హిట్ 3' మూవీలో ముఖ్యపాత్ర పోషించిన ఈ ముద్దుగుమ్మ, త్వరలో 'శశివదనే' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. అయితే ఈ నేపథ్యంలో సోషల్ మీడియా వేదికగా ఆమె గురించి కొన్ని అబద్ధపు పుకార్లు చక్కర్లు కొడుతున్నాయి. నటనకు గుడ్ బై చెబుతూ డాక్టర్ వృత్తిలోకి మారిపోయింది అని పుకార్లు వినిపించడంతో, కోమలి తానే స్వయంగా స్పందించారు.. 'అందరికీ నమస్కారం. ఇటీవల నా గురించి డాక్టర్‌గా మారిపోయానని, నటనను పూర్తిగా వదిలేశానని కొన్ని అసత్య వార్తలు ప్రచారంలో ఉన్నాయి. కొందరు ప్రముఖ మీడియా సంస్థలు కూడా దీనిని నిజమైందన్నట్లుగా ప్రచారం చేయడం బాధాకరం. ఇది పూర్తిగా అసత్యం. నిజానికి ఎన్నో కష్టాలను ఎదుర్కొంటూ సినిమాల్లో నా స్థానం సంపాదించుకున్నాను. ఆ శివుని ఆశీస్సులతో నా నటనా ప్రస్థానం కొనసాగుతోంది. ఈ రకమైన రూమర్లు నాలోను, నా శ్రేయోభిలాషుల్లోను అనవసరంగా ఆందోళన కలిగిస్తున్నాయి. ఇలాంటి తప్పుడు వార్తలు వ్యాప్తి చెందకూడదని మనస్ఫూర్తి వేడుకుంటున్నాను. అందుకే ఈ పోస్ట్ ద్వారా నిజాన్ని మీ అందరితో పంచుకోవాలనుకున్నాను. నటన నాకు ఒక్క ఉద్యోగం మాత్రమే కాదు.. అది నా జీవన విధానం. చివరి శ్వాస వరకు నేను నటనతోనే జీవించాలనుకుంటున్నాను. ప్రస్తుతం కొత్త స్క్రిప్ట్‌లను ఎంతో జాగ్రత్తగా ఎంపిక చేసుకుంటున్నాను. త్వరలోనే మీ అందరినీ గర్వపడేలా చేసే కొత్త ప్రాజెక్ట్‌ల వివరాలతో మీ ముందుకు వస్తాను. నా ప్రయాణంలో వెన్నెముకలా నిలిచిన నా శ్రేయోభిలాషులకు, నన్ను నమ్మిన ప్రతి ఒక్కరికి నా హృదయపూర్వక ధన్యవాదాలు' అని కోమలి ప్రసాద్ తేల్చిచెప్పింది.

# వార్-2ను తెలుగులో రిలీజ్ చేయనున్న నాగవంశీ



యంగ్ టైగర్ ఎన్టీఆర్ భారీ యాక్షన్ మూవీ వార్ 2. బాలీవుడ్ స్టార్ హృతిక్ రోషన్ తో కలిసి స్క్రీన్ షేర్ చేసుకోబోతున్నాడుఇప్పటికే రిలీజ్ అయిన పోస్టర్స్, గ్లిమ్స్ సినిమాపై అంచనాలు భారీగా పెంచేశాయి. ఎన్టీఆర్, హృతిక్ మధ్య వచ్చే యాక్షన్ ఎపిసోడ్స్ ఫ్యాన్స్ కు విజువల్ ఫీస్ట్ ఇస్తాయని యూనిట్ కూడా బలంగా నమ్ముతోంది. యష్ రాజ్ ఫిల్మ్ నిర్మిస్తున్న ఈ భారీ చిత్రం ఏడాది ఆగస్టు 14 న ఈ సినిమా వరల్డ్ వైడ్ రిలీజ్ కానుంది. ఈ సినిమా తెలుగు రైట్స్ ను సితార ఎంటె÷-టంల్గ÷నమెంట్స్ నాగవంశి సుమారు రూ. 90 కోట్లకు కొనుగులు చేసారు. తెలుగు సినిమా చరిత్రలో ఒక నాన్ తెలుగు సినిమాకు ఈ ధర పలకడం హిస్టరీ. కేవలం ఎన్టీఆర్ నటిస్తుండడంతోనే ఆ రేట్ పలికిందనేది వాస్తవం. అనుగుణంగానే వార్ 2 తెలుగు స్టేట్స్ రిలీజ్ ను అదే స్థాయిలో రిలీజ్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నాడు నాగవంశీ. ఆగస్టు 14న తెల్లవారు జామున షోస్ వేసేలా ఎ÷-లాన్ చేస్తున్నాడట. ఇప్పటికే అందుకు అందుకోసం థియేటర్స్ తో చర్చలు కూడా చేస్తున్నారట. భారీ యాక్షన్ ఎంటె÷-టంల్గ÷నర్ గా వస్తున్న వార్ 2 ను తెలుగు రాష్టాల్లో్ర మొదటి రోజు బి÷-గగెస్ట్ నంబర్స్ ఉండబోతున్నాయి. అలాగే తమిళ సుపర్ స్టార్ రజనీకాంత్, లోకేష్ కనకరాజ్ కాంబోలో వస్తున్న పాన్ ఇండియా బి÷-గగెస్ట్ మల్టీస్టారర్ కూలీతో పోటీగా రిలీజ్ అవుతుంది వార్ 2.



# నెగెటివ్ ప్రచారానికి చెక్

## • మంచు విష్ణును ఫాలో అవుతానన్న దిల్ రాజు

నెగెటివ్ ట్రోలింగ్‌ని, ఫేక్ రివ్యూస్‌ని అరికట్టడంలో మంచు విష్ణుని ఫాలో అవుతాం అని ప్రముఖ నిర్మాత దిల్ రాజు అన్నారు.. 'కన్నప్ప' మూవీ విషయంలో ఆయన తీసుకున్న నిర్ణయం చాలా ఉపయోగపడేదని అభినందించాడు. ఇకపై మేము కూడా అదే ఫాలో అవుతామని చెప్పారు. మంచు విష్ణు నటించిన 'కన్నప్ప' జూన్ 27న ప్రేక్షకుల ముందుకు వచ్చిన సంగతి తెలిసిందే. అయితే ఈ సినిమా రిలీజ్‌కి రెండు రోజుల ముందే మంచు విష్ణు ఓ హెచ్చరికను జారీ చేశారు. 'కన్నప్ప' సినిమాని టా÷-గ్గం÷ట్‌గా చేసుకొని కావాలని ఎవరైన నెగెటివ్‌గా పోస్టులు పెట్టిన, వ్యక్తిగత టార్గెట్ చేసిన.. ఉద్దేశ్యపూర్వకంగా విమర్శలు చేస్తూ పరువుకు భంగం కలిగిస్తే కోర్టు ద్వారా చర్యలు తీసుకుంటాం' అని హెచ్చరిస్తూ పబ్లిక్ కాషన్ నోటీస్‌ని సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఇది మంచి ఫలితాన్ని ఇచ్చింది. రిలీజ్ తర్వాత ఫేక్ రివ్యూస్, నెగెటివ్ ట్రోలింగ్ పెద్దగా జరగలేదు. ట్వీటర్‌లో సినిమాపై, మంచు ఫ్యామిలీపై నెగెటివ్ పోస్టులు పెట్టలేదు. సినిమాకు విమర్శల కంటే ప్రశంసలే ఎక్కువగా వచ్చాయి. అయితే ఈ విషయంలో దిల్ రాజు విష్ణు పద్ధతికి ఫిదా అయ్యారు..ఆయన నిర్మించిన తాజా చిత్రం 'తమ్ముడు' జులై 4న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ నేపథ్యంలో తాజాగా ఆయన మీడియాతో ముచ్చటిస్తూ.. నెగెటిట్ ట్రోలింగ్‌పై స్పందించారు.. ' 'కన్నప్ప చిత్రబృందం మంచి నిర్ణయం తీసుకుంది. రిలీజ్‌కు ముందే అలా ఒక హెచ్చరిక జారీచేసింది.. దీంతో ఫేక్ రివ్యూస్, నెగెటివ్ ట్రోలింగ్, పైరసీ తగ్గిపోతుంది. అలా అని రివ్యూస్‌ని ఆపడం మా ఉద్దేశం కాదు. రివ్యూస్ రాయండి. కానీ రాసే ముందు ఒక్కసారి ఆలోచించండి. సినిమాపై కావాలని నెగెటివ్‌గా రాస్తే.. ఎక్కువగా నష్టపోయేది నిర్మాత మాత్రమే. హీరోలు, దర్శకులు ఈ సినిమా కాకపోతే మరో సినిమాతో హిట్ కొడతారు. కానీ నిర్మాత అయితే ఆ సినిమాకు డబ్బులు పోగొట్టుకోవాల్సిందే

# రామాయణం ఫస్ట్ పార్ట్ షూట్ పూర్తి

## • నేడు గ్లింప్స్ విడుదల అంటూ ప్రచారం




బాలీవుడ్‌లోని ప్రముఖ దర్శకుల్లో ఒకరైన నితేష్ తివారీ దర్శకత్వంలో రూపొందుతోన్న పాన్-ఇండియా మైథలాజికల్ మూవీ 'రామాయణ' .తొలి భాగం షూటింగ్ పూర్తి చేసుకున్నట్లు సమాచారం. భారీ స్థాయిలో రూపొందుతోన్న ఈ సినిమా దేశవ్యాప్తంగా ఉన్న సినీ అభిమానుల్లో భారీ అంచనాలు పెంచుతుంది. ఇందులో రణబీర్ కపూర్ శ్రీరాముడిగా, సాయి పల్లవి సీతగా కనిపించనుండగా, కన్నడ రాక్‌స్టార్ యష్ రావణుడి పాత్రలో నటిస్తున్నారు. అలాగే కాజల్ అగర్వాల్ మండోదరి పాత్రలో నటించనుందన్న వార్తలు వెలువడుతున్నాయి. తాజాగా షూటింగ్ పూర్తి చేసుకున్న సందర్భంగా సినిమా యూనిట్ కేక్ కట్ చేస్తూ జరుపుకున్న సంబరాలు సోషల్ మీడియాను హీటెక్కిస్తున్నాయి. ఫోటోలు, వీడియోలు ఇంటర్నెట్‌లో వైరల్ అవుతున్నాయి. ఈ చిత్రం రెండు భాగాలుగా తెరకెక్కుతోంది. తొలి భాగాన్ని 2026 దీపావళికి, రెండో భాగాన్ని 2027 దీపావళికి విడుదల చేయాలని మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. షూటింగ్ పూర్తయినందున, సినిమాకు సంబంధించిన గ్లింప్స్ వీడియోను జూలై 3న విడుదల చేయనున్నట్లు సమాచారం. ఈ ఈవెంట్‌కు టీమ్ మొత్తం హాజరుకానున్నారు. బెంగళూర్‌లో జరగనున్న ఈ కార్యక్రమం కోసం తారలంతా అక్కడికి బయల్దేరుతున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. చిత్రంలో లక్ష్మణుడిగా రవి దూబే కనిపించనుండగా, కైకేయిగా లారా దత్తా, శూర్పణఖగా రకుల్ ప్రీత్ సింగ్, హనుమాన్‌గా సన్నీ డియోల్, దశరథుడిగా అరుణ్ గోవిల్ కనిపించి అలరించనున్నారు. ఇక యష్ ఈ చిత్రంలో నటించడమే కాకుండా, సినిమాని నిర్మిస్తున్నారు. ఈ సినిమా తెలుగు, హిందీ, తమిళం, మలయాళం, కన్నడ భాషలతో పాటు పలు ఇతర భారతీయ భాషల్లో విడుదల కానుంది. భారీ స్థాయిలో నిర్మితమవుతున్న ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి మరిన్ని అప్‌డేట్స్ త్వరలో వెల్లడించనున్నట్లు చిత్ర బృందం తెలిపింది. రామాయణం రూపంలో భారతీయ సినీ చరిత్రలో మరో విజువల్ వండర్ రాబోతుందన్న ఊహలు జోరుగా వినిపిస్తున్నాయి.

# పొట్టి గౌనులో పెద్ద పాప



బాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చిన ఎంతో మంది స్టార్ కిడ్స్‌లో సారా అలీ ఖాన్ ఒకరు. ఈమె సినిమాలపై ఆసక్తితో 2018లో కేదార్‌నాథ్ సినిమాతో ఎంట్రీ ఇచ్చింది. ఆ సినిమాతో నటిగా మంచి గుర్తింపు తెచ్చుకుంది. అంతే కాకుండా ఆ సినిమా కమర్షియల్‌గా మంచి విజయాన్ని కట్టబెట్టింది. దాంతో సారా అలీ ఖాన్ కి బాలీవుడ్‌లో వరుస ఆఫర్లు వచ్చాయి. గత ఏడాది ఈమె నటించిన రెండు సినిమాలు ప్రేక్షకుల ముందుకు వచ్చాయి.వాటిల్లో మర్డర్ ముబారక్ లో సారా నటనకు మంచి మార్కులు పడ్డాయి. ఏ వాటన్ మేరే వాటన్ సినిమాలోనూ నటించి మెప్పించింది. ఇక ఈ ఏడాదిలోనూ సారా అలీ ఖాన్ బిజీ బిజీగా ఉంది. గత ఏడాదితో పోల్చితే ఈ ఏడాది ఎక్కువ సినిమాలు వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికే ఈ ఏడాదిలో స్కై ఫోర్స్ సినిమాలో నటించింది. ఆ సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది.ఇక సోషల్ మీడియాలో సారా అలీ ఖాన్ రెగ్యులర్‌గా అందమైన ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఏకంగా 45 మిలియన్‌ల ఫాలోవర్స్‌ను కలిగి ఉన్న సారా అలీ ఖాన్ తాజాగా షేర్ చేసిన ఫోటోలు వైరల్ అవుతున్నాయి. పొట్టి గౌనులో ఆకట్టుకుంది. ఈ రేంజ్‌లో అందాల ఆరబోత కేవలం సారా అలీ ఖాన్‌కే సాధ్యం అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.అందంగా కనిపించే సారా అలీ ఖాన్ అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. స్కిన్ టోన్ ఔట్ ఫిట్‌లో సాధారణంగా ముద్దుగుమ్మలు ఎబ్బెట్టుగా ఉంటారు. కానీ ఈ ఫోటోల్లో మాత్రం ఆమె చాలా అందంగా కనిపిస్తుంది. అంతే కాకుండా అంతకు మించి అన్నట్లుగా ముద్దుగుమ్మ ఆకట్టుకుంటూ ఉంది.

# విశ్వంభర గ్రాఫిక్స్ హాలివుడ్‌కు అప్పగింత



తెలుగు ఫిల్మ్ ఇండస్టీ నుంచి వస్తున్న మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియన్ మూవీలలో 'విశ్వంభర' ఒకటి. అగ్ర కథానాయకుడు మెగాస్టార్ చిరంజీవి ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ చిత్రంలో త్రిష కథానాయికగా నటిస్తుండగా.. వశిష్ఠ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం వీఎఫ్ఎక్స్ పనుల్లో బిజీగా గడుపుతుంది. సినిమా టీజర్‌పై విపరీతంగా ట్రోల్స్ రావడంతో గ్రాఫిక్స్‌పై మరింత కష్టపడుతున్నారు మేకర్స్. అయితే ఈ సినిమా గ్రాఫిక్స్‌కి సంబంధించి తాజాగా ఒక వార్త వైరల్‌గా మారింది. ఈ సినిమా గ్రాఫిక్స్ పనులను హాలీవుడ్‌కి చెందిన వీఎఫ్ఎక్స్ స్టూడియోకి అప్పగిించినట్లు తెలుస్తుంది. ఈ హాలీవుడ్ స్టూడియో విశ్వంభర సినిమాకు సాలిడ్ అవుట్ పుట్‌ని అందించబోతున్నట్లు తెలుస్తుంది. ఈ పనులు కంప్లీట్ అయిన అనంతరం సినిమా విడుదల తేదీని మేకర్స్ అనౌన్స్ చేయబోతున్నట్లు సమాచారం.

Editor, Printer, Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1, Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar-500001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdi and Dist: Karimnagar-505001, Telangana State. Editor: B.VENKATESHAM, Cell: 8341110 143